


LINK is the registered trade mark of Link Laboratories, Progressive Towers, Raj Bhavan Road, Hyderabad 500 004.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్

ఎడిటోరియల్ అడ్వయిజర్ : శివలెంక రాధాకృష్ణ ఎడిటర్ : వీరాజీ ముద్రాపకుడు, ప్రచురణకర్త : శివలెంక నాగేశ్వరరావు

విజయవాడ 12-1-'90 శక సం. 1911 పుష్యమాసం 22వ తేదీ

"మార్పు" - ప్రజల "తీర్పు"

ప్రపంచ వ్యాప్తంగా-కరడుకట్టిన ఏకపక్ష పాలన వున్న చోటల్లా ప్రజాస్వామ్య స్థాపన కోసరం-ప్రజలు నిరాయుధులై నిర్విరామ పోరాటం సాగిస్తున్న కాలంలో అదే ప్రపంచం మొత్తం మీద అతి పెద్దదైన భారతదేశంలో "రక్తతర్పణ"లు చేస్తూ బారులు తీరి నిలబడి-ప్రజలలో అరవై శాతం మంది "బ్యాలెట్ బాక్సు" లలో తమ "తీర్పు" పత్రాలు వేశారు! గవర్నమెంట్ అస్థిరమైనా, సుస్థిరమైనా దానికీ; సుస్థిరమైన స్థిమితమైన దేశ వ్యవస్థకి, ముడి పెట్టుకో పనిలేదని తొమ్మిదవ లోక్‌సభకు జరిగిన సార్వత్రిక ఎన్నికలు రుజువు చేశాయి! అంచనాలు తల్లక్రిందులైనాయి. ఊహాగానాలు వుత్తిత్తివైనాయి! "మాకే"మన్న ధీమా-"మేం లేకపోతే అంతా అయోమయమే" అనుకొని విర్రవీగిన వారి పొగరు అణిగిపోయాయి! దేశాన్ని ఛిన్నాభిన్నం చేసేది సార్వభౌములైన పాలకులే కాని అర్భకులు, అమాయకులు అయిన 'పయోజనులు' కారన్నది-రుజువైంది! 1977 తరువాత కేంద్రంలో మరోసారి ప్రతిపక్షాలకు మైనారిటీ గవర్నమెంటు రూపంలోనైనా అవకాశం వచ్చింది! ఈసారి ప్రతిపక్షాల ఐకమత్యానికి-సిద్ధాంత వైరమున్న, "భిన్నత్వంలో ఏకత్వం" అంటూ చెప్పే మాటలను రూపంలో పెట్టే ఒక "ఏర్పాటుకి"- కేంద్రంలో సింహాసనం లభించింది!- అవినీతి, ఆశ్రిత పక్షపాతం, ఆత్మవంచన పరదూషణ, దుబారాతనం లాంటి అవలక్షణాలున్న ప్రభుత్వాలను ప్రజలు ధైర్యసాహసాలను ప్రదర్శించి 'రిస్కు'ని కూడా తీసుకొని క్రిందకి యీడ్చేశారు! కేంద్రంలో రాజీవ్‌గాంధీ మొండి వైఖరికి కాంగ్రెస్ పతనం ఫలితం కాగా, ఆంధ్ర దేశంలో ఎన్.టి ఆర్ నియంతృత్వ ధోరణికి ఫలితంగా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు సభ్యుల సంఖ్య కూడా 30 నుంచి 2కి పడిపోయింది! కేరళలో నయనార్ ప్రభుత్వం మీద నిరసన వ్యక్తమై 20 స్థానాలకు 2 స్థానాలు మాత్రమే మిగిలాయి! కర్నాటకలో అతివీర భయంకరుడనుకున్న హెగ్డేకి శృంగ భంగమైంది! ప్రత్యర్థి పక్షానికి చెందినంత మాత్రాన "ఆడ కూతురు" అని అయినా చూడకుండా నిండు సభలో జయలలిత మీద 'దుశ్శాసనిజం' ప్రదర్శించిన కరుణానిధి గారి డి ఎమ్ కె పార్టీ మీద ప్రజలు తమ ఆగ్రహాన్ని తమిళనాడులో తీవ్రంగా చూపించారు-అయితే యిందుకు భిన్నంగా ఉత్తరాదిన కాంగ్రెస్ పార్టీని సోదిలోకి రాకుండా ప్రజలు తిరగ్గొట్టారు! పశ్చిమ బెంగాల్‌లో మాత్రం పరిస్థితి అక్కడి గవర్నమెంట్ పరిపాలనా పద్ధతిని మన్నించారు. ఇదంతా చూస్తూ వుంటే-ప్రజలు ఉన్న గవర్నమెంట్‌లతో విసిగివేసారి "మార్పు"కి కొత్త ద్వారాలు తెరిచారన్నది స్పష్టం!- ప్రభుత్వాల ప్రగల్భాల కన్నా పని ముఖ్యం అన్నది తేలిపోయింది.

కాంగ్రెసేతర ప్రభుత్వ స్థాపన ఒక్కటే లక్ష్యంగా యేర్పడ్డ కేంద్ర ప్రభుత్వంలో సమస్యల జ్వాలాతోరణం ధరించిన విశ్వనాథ ప్రతాప్ సింగ్ మైనారిటీ గవర్నమెంటుకి అధిపతియే అయినా, కేవలం "మూజువాణి" వోటుతో తొలిగండం గడిచి గట్టెక్కారు-యిది గొప్పగా ప్రశంసించదగ్గ సన్నివేశం! కాని దేశంలో తీవ్రమైన చలిగాలులు వీస్తున్నట్లుగానే కాశ్మీర్, పంజాబ్ రాష్ట్రాలలో సమస్యల తీవ్రత ఎక్కువైంది! జనతాదళ్ గవర్నమెంటు ఎన్నికల ప్రణాళిక అమలు గురించి మాత్రమే-వి పి సింగ్ ఆలోచించడం ప్రారంభిస్తే-ఆయన గవర్నమెంటు రథానికి రెండు "చక్రాలు"గా తిరుగుతున్న కుడి ఎడమలైన-గర్భ శత్రువులైన-బి జె పి, కమ్యూనిస్టు పార్టీలు-అవి ఎన్నికల సందర్భంగా చేసిన హామీలను గాలికి వదిలి వేయవు కదా!?....ఇది బహు జటిలమైన సమస్య!-వీటికి తోడు దేశంలో యువతరంలో తమ భవిష్యత్తుకి, వర్తమానానికి కూడా అన్యాయం జరుగుతున్నదన్న ఆవేదన, మొదట వి.పి సింగ్ గారి యు.పి. లోనే ఉద్యమంగా రగిలి అన్ని రాష్ట్రాలకు వ్యాపించి వున్నది. ఏ సమస్యకైనా "కాలమే మందు" అంటూ; అవే సమసిపోతాయి అన్నట్లుగా ఉపేక్ష చేయడం విజ్ఞత కాదు! కాకపోగా నేరం కూడా అవుతుంది దానికి తోడుగా శ్రీ విశ్వనాథ ప్రతాప్ సింగ్ మండల్ కమిషన్ సిఫార్సులను త్రవ్వితీసి తలకెత్తుకుంటాననడం-తలకుమించిన భారాన్ని పైన వేసుకోడమే అయింది! రెండు తలల పాములాంటి సమస్యలను నాగస్వరం వూది ఆడిద్దామనుకుంటే ఒక తల మాత్రం వూగుతుంది రెండోది పడగెత్తి బుసకొడుతుంది-అన్న విషయం వి పి సింగ్, దేవీలాల్ ప్రభృతి నాయకులు ఎరుగని సత్యం కాదు కనుక తస్మాత్ జాగ్రత్త చెప్పడం మన విధి

ఇక రాష్ట్రానికి వస్తె ఏ మాదిరి తీవ్ర అసంతృప్తి, అవనమ్మకం కేంద్రంలో వున్న గవర్నమెంటుని గద్దె దింపి వేసిందో-ఆదే మాదిరి "వ్యతిరేక ధోరణి"-సహించలేని నిస్పృహ రాష్ట్రంలో అతిబలంగా వున్న ఎన్ టి ఆర్ ప్రభుత్వాన్ని మొదలంటా నరికేసింది! ఈ సత్యాన్ని ఆబాలగోపాలం యివాళ ఎరుగుదురు కాని, డా మర్రి చెన్నారెడ్డి గారి ప్రభుత్వం పరిపాలనా సంరంభంలో మరిచిపోయే ప్రమాదముంది- కనుకనే జ్ఞాపకం చేయక తప్పదు! దేశం భౌగోళికంగా, నైసర్గికంగా, ఆర్థికంగా అదే వున్నది. గవర్నమెంటు మారంగానే యివన్నీ ప్రత్యర్థులు చేసిన వాటికి భిన్నంగా చేస్తే ఒక్కసారి మారిపోతాయి అనుకోకుండా-విజ్ఞత ప్రదర్శించి సంయమనం పాటించి- అంతరించి పోయే ప్రమాద దశలో వున్న కాంగ్రె

విడిప్రతి వెల నాలుగు రూపాయలు!

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

సంపుటము 82 స్థాపితం 1908 బొంబాయి : 1914 మద్రాసు సంచిక 19

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

(1938-1972 సంపాదకులు : శివలెంక శంభుప్రసాద్)

ఆంధ్రపత్రిక ప్రెస్, గాంధీనగరం, విజయవాడ-3, ఫోన్‌లు : 75667, 61247, 61248

న్‌కు "దీక్ష" పెట్టిన దక్షిణాదిని జాగ్రత్తగా కాపాడవలసిన అదనపు బాధ్యత కూడా చెన్నారెడ్డిగారి మీద, దక్షిణాది కాంగ్రెస్ మీదా వున్నది! శ్రీ ఎన్.టి.ఆర్ తెలుగువాడి ఆత్మాభిమానాన్ని-పరిపోషించిన వాడు-దక్షిణాది రాష్ట్రాలను ఒక మిత్రమండలిగా చేసి-ఒక "బాట"లోకి తేవాలన్న భగీరథ యత్నం (తెలుగు గంగ మరిచిపోకండి) చేసిన అమిత పిపాసి ఆయన!-అయితే తాను విశ్వామిత్రుడై సృష్టించిన "ప్రతిసృష్టి" లాంటి వెన్నో తప్పిదాలు-అతని పార్టీకి తీరని పరాభవంగా యీనాడు పరిణమించాయి!!-లోగడ పరిష్కరింపబడ్డ సమస్యలను తిరుగతోడకుండా పరిష్కరింపబడకుండా వున్న చిక్కు సమస్యలను ఎదుర్కోనడం మొదటి కర్తవ్యం! కేంద్రంలో మన స్వతంత్ర భారత చరిత్రలోనే అతి పెద్దదైన 'ఐ కాంగ్రె' ప్రతిపక్షం యివాళ -నిన్నటి దాకా 'చక్రం' త్రిప్పిన రాజీవ్‌గాంధీ నాయకత్వాన-అలాగే రాష్ట్రంలో ఆరుకోట్ల ఆంధ్రుల ప్రియతమ నాయకునిగా వాసికెక్కిన ఎన్ టి ఆర్ సారథ్యాన తెలుగుదేశం-ప్రతిపక్షాలుగా "కొలువు" తీరి వున్న సమయంలో ఆ రెండు పార్టీలు అవి వాగ్దానం చేసిన "నిర్మాణాత్మక సహకారాన్ని" అందించే రీతి వాటితో సందర్భోచితంగా మెలగడం-ప్రజాస్వామ్య దేశంలో అధికార పార్టీల కనీస ధర్మం!

ఇవన్నీ యిలా వుండగా చివరకు మరొక సంగతి ఉటంకించాలి. 60 శాతం మంది మొత్తం మీద వోటింగ్‌లో పాల్గొన్నారు ఈ వోట్లలో 'రిగ్గింగ్' కారణంగా వో పది శాతం దాకా వోట్లు పోలైనాయి అనుకుంటే సగం మంది వోటర్‌లు యీ చారిత్రాత్మకమైన పోలింగ్‌లో "డబ్బాల" జోలికిపోకుండా అలిగి-అటు మొహం త్రిప్పుకున్నారన్న మాట! గోదాలో నిలబడ్డ యిద్దరిలో ఏ ఒక్కరినీ ఎన్నుకొన్నా "దొందుదొందే" అనుకున్న, యిటువంటి వారి సంఖ్యాబలాన్ని, మనోబలాన్ని అది నుంచి పాలకపక్షాలు, దేశవిధాన నిర్ణేతలు, ప్రణాళికా నిర్మాతలు విస్మరిస్తున్నారు-ఎప్పటికైనా వీరే అదిమిపట్టిన "స్ప్రింగ్"లాగా వుండి ఒక్కసారి పెను తుఫాన్‌గా లేచే ప్రమాదం వుంటుంది-అంచేత అతి పెద్ద ప్రజాస్వామ్యమైన మన దేశంలో రానున్న రాష్ట్రాల శాసనసభల ఎన్నికలలోనైనా 80 నుంచి 85 శాతం వోట్లు పోలయ్యే రీతి అందరూ ప్రయత్నించడం అవసరం!

○

పదండి లోపలికి!

ఈ వారం ప్రత్యేకం :- మార్పు' - ప్రజల "తర్పు (సంపాదకీయం)- 4, మన్నెం శారద- సూపర్ హీరో (కొత్త సీరియల్ ప్రారంభం)-6, అందరికీ కావాలి సంక్రాంతి-8, వోహ్! ఏమా సంవత్సరం?' (తాజాకాలమ్)-10, ఒక ఆత్మకథ (దెయ్యాల కథల పోటీలో ప్రథమ బహుమతి పొందిన కథ)-12, 1990లో మీ అదృష్టం-22, హల్లో డాక్టర్ నేనేం చెయ్యాలి' (కొత్త శీర్షిక ప్రారంభం)-39, పదవులొద్దంటున్న పరాన్‌దొర- 40, పృధ్వికైనా, అగ్నికైనా దేశరక్షణే లక్ష్యం!- 54, శ్రీకాంత్ భార్య చెప్పిన కొన్ని విశేషాలు-78, పదివేల రూపాయల సాహితీ బహుమతులు (టానా ప్రకటన)-86

కథలు :- ఈ బ్రతుకు నీకొద్దు చెల్లీ!- 34, గూడెం బ్రతుకులు (కథల వర్క్‌షాప్ కథ-1)- 42, దారి-62, ష్యూరిటీ- 74, రిసెర్చి థ్రిలర్- 80, సంకల్పం (కథల వర్క్‌షాప్ కథ-2)-84

సీరియల్ నవలలు :- శాతవాహన- వజ్రసంకల్పం- 18, ప్రయాగ రామకృష్ణ-ద్రౌపది-26, క్రోక్విల్- ఆషాఢపట్టీ-48, లల్లాదేవి – శత్రు సంహారం -66



ముఖచిత్రం

నూతన సంవత్సర శాంతి శుభాకాంక్షలు

(మోడల్ శీనాదాస్ కె ఆర్ వి చక్ర)

పైవారం :

స్త్రీల వ్యాధులు- ప్రత్యేక వ్యాసం

వ్యాసాలు,శీర్షికలు :- మనలో మాట-7, యువతా కవితా-24 ప్రశ్నావళి-32 ఆత్రేయకు నివాళి-33 టిట్ ఫర్ టాట్-44 న్యాయచట్టం ప్రశ్నలు-జవాబులు-46, ఆయుర్వేద వైద్య సలహాలు- 60, ఉప బంగారం- 64 విద్యార్థులలో అశాంతి ఎందుకు?- 77 ఫోటో వ్యాఖ్య పోటీ ఫలితాలు-82 వీక్లీపోస్ట్-86 క్రీడారంగంలో ఎయిడ్స్ పుస్తకాల పేజీ-90 అపి- ఇపి- అన్న్-92 సాహితీపజిల్-94, సినిమా-సినిమా-96

సరికొత్త సీరియల్

సూపర్ హీరో

ఉదయం అయిదు గంటల వేళ!

చలిగాలి, ఎత్తయిన ఆ జూబ్లీ హిల్స్ ప్రాంతాన్నంతా పహారా కాస్తున్న సాయుధ పోలీసు దళంలా ఆక్రమించుకొని వుంది.



రాత్రి కురిసిన మంచు వలన చెమ్మగిల్లిన నేల, ముత్యాలని చేత బుచ్చుకొన్న ముత్తయిదువుల్లా ఆకులపై పేరుకొన్న మంచు బిందువులతో నిండిన చెట్లు, పరదా వెనుక వున్న అందమైన యువతిలా వుందా ప్రదేశమంతా.

ఒకప్పుడు దేనికీ పనికి రాదనుకొన్నట్లుగా గుట్టలు గుట్టలుగా బండలు నిండిన ఆ ప్రాంతమంతా రకరకాల బంగళాలు, మేడలూ వెలిసేయి. వాటి చుట్టూ అందమైన వృక్షాలు, పూల చెట్లు పోర్టికోలో పడవల్లాంటి కార్లు, ఐశ్వర్యం అంతా ఆ ప్రాంతానికి తరలి వచ్చిందా అని అనిపించకమానదు.

అదుగో అక్కడే మీరు సూపర్ హీరోని కలుసుకుంటారు వచ్చే వారం...

మరీ చిన్న వయస్సులోనే కలం పట్టిన శారదగారి నవలలు "గౌతమి", "చంద్రోదయం"- సస్పెన్స్ థ్రిల్లర్ అయిన "పిలుపు నీ కోసమే" మొదలైనవి- బహుమతులు- పాఠకుల ప్రశంసలు కూడా పుష్కలంగా అందుకున్నందువల్ల యివాళ కొత్తగా ఆమెని పరిచయం చేయనక్కరలేదు- తెలుగు పాఠకులకు ఆమె రచనలంటే చాలా యిష్టం. 'ట్వింకిల్ ట్వింకిల్ లిటిల్ స్టార్' "సిస్టర్- సిస్టర్" నవలల ద్వారా ఆమెకి మరింత పాప్యులారిటీ వచ్చింది- పాతిక నవలలు, రెండు వందల కథలు రాసిన రచయిత్రి "సూపర్ హీరో" నవలను పాఠకులకు అందిస్తున్నందుకు చాలా సంతోషంగా వుంది!- వీరి రచనలు చాలా కన్నడంలోకి అనువాదం పొంది మంచి మన్నన కూడా పొందాయి. "తనదైన బాణీ"తో మంచి "యితివృత్తం" ఎంచుకుని పది కాలాలపాటు నిలబడే రచన చెయ్యాలన్న పట్టుదల శారదగారికి జాస్తి!

"నాట్యం" అభ్యసించారు. "పెయింటింగ్స్" చెయ్యగలరు- యింజనీరుగా, రచయిత్రిగా రెండు బాధ్యతలు నిభాయిస్తున్న శ్రీమతి శారద "తనకి నవ్వుతూ నిష్కపటంగా నిజాయితీగా మాట్లాడాలని వుంటుందని-అదే తమ "స్వభావమని" తెలియజేశారు!- వారి "సూపర్ హీరో"ను యీ నాలుగు మాటలతో మీకు అందిస్తున్నాము!- ఇదిగో మీ రచయిత్రి!- మీ సీరియల్!!

- ఎడిటర్

మనలో మాట

అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు!- తెనుగువారి పెద్ద పండుగ సంక్రాంతికి మరిన్ని శుభాకాంక్షలు!

దీపావళి సంచిక నుంచి నేటి దాకా మిమ్మల్ని పలకరించలేకపోయినందుకు కారణాలు అన్నీ చెప్పలేనప్పుడు చెప్పే కారణమొక్కటుంటుంది-దాన్ని "అనివార్యకారణాలు" అంటూంటాం! పాఠక లోకానికి ప్రకటనకర్తలకు ఏజెంట్‌లకి కలిగిన అసౌకర్యానికి మన్నించి మనసారా- మీ ఆంధ్ర సచిత్ర వారపత్రికను తరతరాలుగా వస్తున్న - మీరందిస్తున్న ఆత్మీయత ప్రేమాభిమానాలతోనే అందుకోమని వేడికోలు!

సీరియల్స్, శీర్షికలు వీటి క్రమానికి భంగం వాటిల్లని రీతి యీ సంచికను చేస్తూనే మరిన్ని కొత్త శీర్షికలు జోడించాము దేశంలో ప్రపంచంలో ఎన్నెన్నో మార్పులు, ఉత్తేజంగా ఉద్వేలంగా కొన్ని (కొందరికి నిస్తేజంగా) వస్తున్నప్పుడు (1989లో) మీరు మమ్మల్ని ఎంతగా తల్చుకున్నారో- ఎడబాటుకి యెంతగా నొచ్చుకున్నారో- అన్ని దిక్కుల నుంచి మాకందుతూ వున్న ఉత్తరాల ద్వారా మేము ఎరుగుదుము- అందరికీ ఎన్నెన్నో కృతజ్ఞతలు!

"తెయ్యాల కథల" పోటీల ఫలితాలు ఆలశ్యమైనాయి- కాని ఈ సంచికలో వాటి ప్రచురణ కూడా ప్రారంభించాము!

- "సూపర్ హీరో"ని ఈ సంచికలో మీరు పరిచయం చేసుకుంటున్నారు పైసంచికనుంచి చదువుతారు.


ముఖ్యంగా టానా (అమెరికా) ఆంధ్ర సచిత్రవారపత్రికల సంయుక్త సాహితీ సంబరం పోటీల సంగతి మీకిక్కడ మనవి చేయాలి. ఆంధ్రపత్రిక దినపత్రిక ద్వారా "రూ 10 వేల" బహుమతి పోటీ వివరాలు చాలామంది రచయితలు తెల్సుకుంటూనే వున్నారు ఎన్నో ఎంట్రీలు నిత్యమూ మా కార్యాలయం చేరుతున్నవి కాని యితర రాష్ట్రాలలో వున్న రచయితలకు- కూడా అవకాశం యిచ్చే నిమిత్తం ఈ పోటీ గడువును జనవరి 15 దాకా పొడిగిస్తున్నాము. వివరాలు చూసి-పాల్గొనాలి అనుకుంటూ మరిచిపోయిన రచయితలు కూడా ఇప్పుడు ఈ పోటీలోని వివిధ సాహితీ ప్రక్రియలలో పాల్గొని దీన్ని జయప్రదం చెయ్యాలి! వివరాలకు ఈ సంచిక పేజీలు తిరగెయ్యండి!

అందరికీ వీక్లీ తిరిగి 'స్టాల్స్'లోకి వచ్చిందన్న వార్త అందదేమో మీరు చూడంగానే మీ స్నేహితులకి-బంధువులకి కూడా తెలియజేయండి!

'చేసిన తప్పులు దండంతోసరి' అన్న సామెత చందానా 'అయిన ఆలస్యానికి మన్నించమని' ఒక్క దండంతో సరిపెడుతున్నారా? అనకండి!- తెనుగువారి నిరంతర సాహితీ సాంస్కృతిక ప్రగతిలో అంతర్భాగంగా కొనసాగాలన్నదే మా ధ్యేయం! మా తపన! మా నిరంతర సమరం అని మనవి చేస్తూ శలవ్!

మీ
ఎడిటర్

వ్యంగ్య చిత్ర ఆదిశంకరుడు !



అక్షర ప్రపంచంలో తన వొంకర గీతల ద్వారా - దిగ్భ్రాంతిని - తన కొంటె రేఖా చిత్రాల ద్వారా రాజకీయ రంగంలో సంచలనాన్ని సృష్టించిన, వ్యంగ్య చిత్ర బ్రహ్మ పద్మవిభూషణ్ శ్రీ "శంకర్" 87వ ఏట యిక 'చాలు' ఈ జీవితం అంటూ యిహలోక యాత్ర చాలించారు! యమర్జన్సీలో ఆగిపోయిన ఆయన "శంకర్స్ వీక్లీ" అటు తర్వాత మరి లేవకపోవడం మనందరి దురదృష్టం - స్వాతంత్ర్య సమరయోధునిగా కూడా శ్రీ శంకర్‌ని మనం గౌరవించాలి. వారి వ్యంగ్య చిత్రాల యీటెలు, బాకులు బ్రిటీష్ పాలకుల గుండెల్లో సూటిగా గ్రుచ్చుకొనేవి. 1948లో 'శంకర్స్ వీక్లీ' రావడం భారత పత్రికారంగంలో నూతన శకోదయం - "పంచ్" న్యూయార్కర్ పత్రికల ప్రియులు శంకర్స్ వీక్లీని అంతకన్నా సన్నిహితంగా తమ గుండెల కదుముకున్నారు - కృష్ణమీనన్, జవహర్‌లాల్ నెహ్రూల కొంటె బొమ్మలు యివాల్టికి మన కళ్లముందు కదులాడుతాయి. కేవలం గీతలే గాక వాటి వెనుక భావం తొణికిసలాడటంచేత 'శంకర్'కి మరొకరు దగ్గరిసా వెళ్లలేకపోయారు. ఆయనకి ఆయనేసాటి! పిల్లలంటే ఆయనకి గల మక్కువ - 1958 నుంచి 100 దేశాలు పాల్గొనే అంతర్జాతీయ బాలల చిత్ర సంబరంగా ప్రపంచంలోనే ఎనలేని కీర్తి నందుకున్నది!

ఆయన కార్టూన్‌లు ఒక భాండాగారం అయితే ఆయన పిల్లలకోసం సేకరించి స్థాపించిన బొమ్మల మ్యూజియం - శంకర్‌గారి పేరును చిరస్థాయిగా నిలిపేటంత గొప్పది. రచయిత, వేత్త, వ్యంగ్య చిత్రకారుడు - అందరి మన్ననలు పొందినవాడు అయిన 'శంకర్' గారి పూర్తి పేరు కేశవ్‌శంకరపిళ్లై! కేరళ మాత ఆయనను కన్న ధన్యురాలు! 'శంకర్' గారి మాదిరి వ్యంగ్య చిత్రాల అవసరం యివాళ మనకి చాలా ముఖ్యం. ఆయన ఏకలవ్య శిష్యులెవరైనా - వారి 'గీత'ల మహిమను చిన్న పిసరైనా ద్యోతకం చేయగలరేమో వేచి చూడాలి! శ్రీ శంకర్ పిల్లల పుస్తకాల ప్రచురణకు 'ట్రస్టు' స్థాపించారు - పిల్లలందరికి చాచానెహ్రూ లాగే ఈయన గూడా ప్రియమైన తాతగారు శంకర్!! - మరుపురాని మహావ్యక్తి "శంకర్" వారికిదే మా నివాళి!

ఎడిటర్.

అందరికీ కావాలి సంక్రాంతి

ప్రాంతీయ భేదం లేకుండా మనదేశంలోని ప్రజలంతా ఎంతో వైభవంగా, ఉత్సాహంగా జరుపుకునే పండుగ ఈ "సంక్రాంతి". మేషాది పన్నెండు రాశులలోనూ సూర్యుడు ఒక రాశి నుండి మరో రాశిలోనికి ప్రవేశించడాన్నే "సంక్రాంతి" అంటారు. అయితే ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకొన్న ఈ పండుగను వివిధ ప్రాంతాల్లో వివిధ పద్ధతుల్లో జరుపుకుంటారు.



"సంక్రాంతి వేళలో..."

(చిత్రం: పి.పి.నాయుడు)

మహారాష్ట్రలో ఈ పండుగను "తిల్ సంక్రాంతి" అని పిలుస్తారు. ఈ పండుగ రోజు ఉదయాన్నే నది ఒడ్డుకు వెళ్ళి నువ్వుల పిండిని వంటికి రాసుకుని స్నానం చెయ్యడం అక్కడి ప్రజల ఆచారం. బ్రాహ్మణు లను తమ ఇళ్ళకు పిలిపించి వారికి నువ్వులు, బెల్లంతో నింపిన పాత్రను దానమిస్తారు ఆ విధంగా చేయుట వలన తమ పితృ దేవతలు సంతోషిస్తారని వారి నమ్మకం. ఆ రోజు సాయంత్రం ప్రతీ వారూ చెరకు ముక్కలు, నువ్వులు కలిపి తయారు చేసిన పదార్థాన్ని భుజిస్తారు

బెంగాల్‌లో ఈ సంక్రాంతిని 'పంటల పండుగ'గా జరుపుకుంటారు సంక్రాంతి వచ్చే సమయానికి పంటలు చేతికిరావడంతో రైతులంతా ఈ పండుగను ఎంతో వైభవంగా జరుపుకుంటారు. తమ పశువులను శుభ్రంగా కడిగి, బొట్లు పెట్టి పూజిస్తారు.

ఉత్తరప్రదేశ్‌లో సంక్రాంతిని "మొక్కల .పండుగ"గా వ్యవహరిస్తారు. అక్కడి ప్రజలు ఈ పండుగ రోజున త్రివేణీ సంగమం వద్ద స్నానాలు చేసి, సూర్య నమస్కారములు చేస్తారు. నువ్వులనూ, బెల్లమునూ కలిపి తయారు చేసిన పదార్థాన్ని ఇంటింటికి పంచి ఆనందిస్తారు. బ్రాహ్మణు లకు ఆవులను దానమిస్తారు.

కర్నాటకలో సంక్రాంతి రోజున ప్రజలంతా నువ్వులను బెల్లంతో కలిపి పాకం పట్టగా తయారయ్యే "నకురల్" అనే పదార్థాన్ని భుజిస్తారు. వీధి వీధినా భోగి మంటలు వేస్తారు. పిల్లలకు భోగి పళ్ళను పోసే ఆచారం అక్కడక్కడా కానవస్తుంది.


తమిళనాడులో 'సంక్రాంతి'ని "పొంగల్' అని పిలుస్తారు. సూర్యభగవానుని పూజించే రోజుగా తమిళులు ఈ పండుగను జరుపుకుంటారు. బియ్యం, పాలు, పంచదారతో తయారు చేసిన 'పొంగలి' అని పిలువబడే పాయసాన్ని సూర్యునికి నైవేద్యం పెట్టి, ఆ ప్రసాదాన్ని ఆరగిస్తారు.

ఇంక మన ఆంధ్రప్రదేశ్‌లో ఈ సంక్రాంతి మూడు రోజుల పండుగగా జరుపుకుంటారు. మొదటి రోజు 'భోగి' అని, రెండవ రోజు 'మకర సంక్రాంతి'గానూ, మూడవరోజు 'కనుమ'గానూ జరుపుకుంటారు. ఉదయాన్నే లేచి స్నానాలు చేసి కొత్త బట్టలు ధరించి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటారు యువకులు భోగి మంటలు వేస్తారు. ఆడవారు 'బొమ్మల కొలువు' పెడతారు.

ఇక దక్షిణ భారతదేశంలోని తిరునల్వేలి, మధుర జిల్లాలలో ఈ సంక్రాంతి పండుగ నాడు ఎడ్ల కొమ్ములకు బంగారు ఆభరణాలు కట్టి, వాటికి (ఎడ్లకు) హుషారిచ్చి పరుగెట్టిస్తారు. ఆ ఎడ్లను లొంగదీసి ఆభరణాలను తెచ్చి ఇచ్చిన వ్యక్తిని అక్కడి ప్రజలు ఎంతో గొప్పగా గౌరవిస్తారు.

అయితే సంక్రాంతి పండుగను కొన్ని ఇతర దేశాలలో కూడా జరుపుకోవడం గమనించదగిన విషయం. ఈజిప్టులో సంక్రాంతిని "నమ" అనే జలదేవత జ్ఞాపకార్థం జరుపుకుంటారు. గ్రీకు దేశంలో "బేకన్" అనే దేవతను కొలిచే రోజుగా ఈ "సంక్రాంతి పండుగ"ను జరుపుకుంటారు.

– మోదేకుర్తి సత్యనారాయణ


మీరు నమ్మే ఫారెక్స్
ఇప్పుడు రుచిలో సర్వోత్తమం!
నాలుగు నెలలు నిండిన తర్వాత, మీ పాపాయికి
క్రొత్త రుచికరమైన ఫారెక్స్‌ను పరిచయం చేయండి.
ఒక చిన్న చెంచాడు ఫారెక్స్‌ను 3-4 చిన్న చెంచాల
వెచ్చటి నీటితో కలిపి ఇవ్వడం ప్రారంభించండి.
ఫారెక్స్ మరింత రుచికరమైనది.
మునుపటికంటే మరింత ఎక్కువ పుష్టికరమైనది.
Delicious
Farex®
CEREAL WITH MILK
9 months
• ఎక్కువ రుచికరం
• ఎక్కువ పుష్టికరం
ఫారెక్స్®-పెరుగుదల కోసం రుచికరమైన విధానం.
GX/65/244 TEL

తాజా కాలమ్

వీరాజీ

వోహ్! ఏమా సంవత్సరం?!

పాడు సంవత్సరం పోతే పోయిం దంటాం కాని 1989ని అట్లా అనలేం! ఓ క్షణం ఆలస్యంగా మనల్ని విడిచివెళ్ళిన ఆ సంవత్సరం - చాలా రకాలుగా చరిత్రాత్మకం! చిరస్మరణీయం! ముందుకే గాని వెనక్కి వెళ్ళని కాలచక్రరథం వదిలి వెళ్లిన ముద్రలలోనే 'మనిషి - తన భవిష్యత్ సాధాల ప్రణాళికలకు ప్రాతిపదికలు చూసుకుంటాడు ఎంత విచిత్రం! - అన్నిరకాల అన్నిచోట్లా 1989 మార్పుల జెండా ఎగరవేసింది! - అంతేనా కేంద్రంలో అస్థిమిత అస్థిర మైనారిటే గవర్నమెంట్ పురిటిసంధిని మాత్రం దాటింది!

చిత్రవిచిత్రాలు చేసింది 1989. అధిక సంఖ్యాకులు నిరక్షర కుక్షులు వందలాది కులాల షెడ్యూలు కులాల ఎన్నెన్నో మతాల అభిమతాల వారసులు వున్న భారత ద్వీప కల్పంలో ప్రజాస్వామ్యం రక్తతర్పణ గావించుతూ జేగీయమానంగా నిలబడ్డది! కిరీటాలు రాలిపోయాయి. రథాలు విరిగాయి. జెండాలు తలకాయలు కూడా వాలిపోయాయి! వాడిపోయాయి. కాలప్రవాహంలో చాలా వారాలు ఈమధ్య దొర్లిపోయాయి కాని తాజా పరిణామాలు మాత్రం 1989 చివరి మూడు మాసాలలో అలా వస్తూనే వున్నాయి!

తూర్పు ఐరోపాలో చివరికి రుమేనియా సహా ఎర్ర జెండా రెపరెపలు కనపడకపోగా జర్మనీలో బెర్లిన్ గోడ స్వేచ్ఛాజీవుల అర్భకపు చేతులలో తునాతునకలైంది! 1989 క్రిస్మస్‌లో అమెరికాలో పశ్చిమ జర్మనీలో తూర్పు జర్మనీలో("చంద్రమండల మృత్తిక".. వెనుకటికి అపురూపంగా ప్రదర్శించబడ్డ చందాన) బెర్లిన్ గోడ పెచ్చులు పెళ్లలు అందాల అద్దాల కేసుల్లో అతిమూల్యమైన కానుకలుగా భాసిల్లాయి! దీనిమీద కోట్ల రూపాయల వ్యాపారం సాగింది.

సోవియట్-యూనియన్ కిమ్మనలేదు. ఈ మహా దేశాల సమూహం లోపలనే పెరిస్త్రోయికా, గ్లాస్ నోస్తల టానిక్ ప్రజలకు యిచ్చిన మహాబలం రకరకాల "యిన్ హిబిషన్స్"ను - బంధనాలను - సంకోచాలను త్రెంచివేసుకుంది! - జాతులు మళ్లీ పైకి వస్తున్నాయి! 1989లో వెయ్యేళ్ల నాడు సోవియట్ యూనియన్‌లో ప్రవేశించిన క్రీస్తుమతం సహస్రాబ్ది ఉత్సవాలను అధికారిక వేడుకలుగా చేసుకున్నది! ఆర్తొడాక్స్ చర్చికి మూలపీఠంగా వున్న ట్రినిటీ దేవాలయత్రయం- బంగారు మలామా ధగధగలు ఆశియా ఐరోపా ఖండాలను పెనవేసిన కొండచిలువలా వున్న యీ విస్తార దేశంలోని రిపబ్లిక్‌లన్నింటా కనపడ్డాయి.

వింత మైత్రి

భూమ్మీద కాకుండా సముద్రంమీద (మాల్టాలో)నౌకాతలంమీద - అమెరికా రష్యాలు ప్రపంచ శాంతికి శిఖరాగ్ర సమావేశాలు జరుపుకునే ముందు - తన దేశకాలమాన పరిస్థితులను బాగా పసిగట్టిన "జీనియస్" మిహాయిల్ గార్బాచేవ్ - గ్లాస్‌నోస్తను అవతరింపజేసిన - "నియో కమ్యూనిస్ట్"- నేరుగా వాటికన్ నగరానికి వెళ్లి 68 కోట్ల క్యాథలిక్కులకు ఆరాధ్యుడైన పోప్‌పాల్‌తో



గర్భశత్రువులు అయిన మార్క్సిస్టు, బి. జె. పి.లు తమ బద్ధ శత్రువైన కాంగ్రెస్‌కు ప్రతిగా వి. పి. సింగ్‌కు మద్దతు ఇవ్వటంతో ఏర్పడ్డ జనతాదళ్ గవర్నమెంట్లులో సమాచార మంత్రి అయిన తెలుగుదేశం ఉపేంద్ర - ఆయనకి కుడిభుజంగా బాసటగా నిలిచి పుష్పగుచ్ఛం అందిస్తున్న దృశ్యం.

తనదాకా వస్తే...

తూర్పుబెర్లిన్: స్వంత ఆస్తులు వుండకూడదని ప్రబోధించిన వారిలో ఆయనొకరు. సమసమాజం, శ్రమకు తగ్గ ఫలితం కావాలని ఢంకా బజాయించిన వారిలో ఆయనొకరు. తూర్పు జర్మని కమ్యూనిస్టు పార్టీకి మొన్న మొన్నటివరకు నాయకత్వం వహించిన వ్యక్తి ఆయన. అటువంటి 'మహాపురుషుడు' 14 ప్రైవేటు కార్ల యజమాని. ఆ వ్యక్తి ఎవరో కాదు తూర్పు జర్మని కమ్యూనిస్టు పార్టీ మాజీ అధ్యక్షుడు ఎరిక్ హోనేకర్. ఆయన ఇప్పటికి విలాసవంతమైన జీవితం గడుపుతున్నారు. నమ్మిన ఆశయాలకు దూరమైన తర్వాత ఒక మనిషి ఏ స్థితికి దిగజారగలడో అందుకు ఆయనొక నిదర్శన. హోనేకర్ మిగిలిన మాజీ నాయకులలా కటకటాల వెనుక వుండకపోవడానికి ఏకైక కారణం ఆయన అనారోగ్యమే. చివరికి అనారోగ్యమే ఆయనను రక్షించింది.



డా. రూబియాని "ఎత్తుకుపోయి" గవర్నమెంటును బెదిరించి జైలునించి బయటపడ్డ జె. కె. ఎల్. ఎఫ్. భయంకర టెర్రరిస్టులలో ఒకడైన మహమ్మద్ అబ్దుల్ షైక్.

చేతులు కలిపి - "మీరు మా దేశం వచ్చి మా ప్రజల్ని పావనం చేయండి" అంటూ కోరాడు!

వోహ్! వాటే ఇ యగ్ దట్ వాజ్! - అన్నీ వింత మైత్రుల సన్నివేశాలే!

కాంగ్రెసేతరులు !

మన శత్రువు శత్రువు మన స్నేహితుడన్న చందాన భారతదేశంలో కమ్యూనిస్టులు - బి.జె.పి. వారూ చెరో కొమ్ము కాస్తూ జనతాదళ్ మైనారిటీ గవర్నమెంట్‌ని పల్లకీ కెత్తిన బోయీలుగా నిలబడ్డ చరిత్రాత్మక ఘట్టంలో - "కాంగ్రెసు"ను అంతా కలిసి మరోసారి (1977 తర్వాత) వోడించామన్న తృప్తి పొందిన సన్నివేశాలే ఎక్కువ!

రాజాగావాసికెక్కిన వి.పి. సింగ్ గారు ప్రధానమంత్రి పదవిని అలంకరించుతూ వుండగా - వారి సొంత రాష్ట్రం యు.పి.లో రిజర్వేషన్‌ల వ్యతిరేక ఉద్యమం భుగభుగమంటున్నది - పంజాబ్‌లోని స్వర్ణ దేవాలయానికి వెళ్లిన వి.పి. సింగ్‌గారు సిక్కుల మధ్యగా కవచం లేకుండా గొప్పగా వెళ్తూన్నప్పుడు "బింద్రన్‌వాలాని కల్పుకోవయ్యా! అతనొక్కడే పంజాబ్ సమస్యని పరిష్కరిస్తాడూ" అంటూ ఒక వృద్ధ సిక్కు నేరుగా వచ్చి సలహా యిచ్చాడు! "హమ్ జరూర్ మిలేంగే" అన్నాడాయన - యిది పంజాబ్ సమస్య జటిలతకు మచ్చుతునక.

ముఫ్తీ మహమ్మద్‌గారు దేశీయాంగ శాఖ నిలా అందుకున్నాడో లేదో అలా కాశ్మీర్‌లో అతని కుమార్తెను టెర్రరిస్టులు ఎత్తుకుపోయారు! - ఐదుగురు "మహా టెర్రరిస్టుల" విడుదల విజయోత్సవం తరువాత మాత్రమే వాలామెను విడిచిపెట్టారు! దేశంలో అంతర్భాగమా? కాశ్మీర్ అన్న అనుమానం మనకెప్పుడో వుంది! కాని భారతదేశ సమగ్ర స్వరూపంలో ఉన్న "ఉగ్ర దృశ్యాల" మచ్చులు మాత్రమే యివి అని వి.పి. సింగ్‌గారికి మాత్రం అప్పుడే అవగాహన అయ్యేలోగానే రిజర్వేషన్‌ల వ్యతిరేక ఉద్యమాన్ని విద్యార్థులు ఉత్తరాది నుంచి దక్షిణాదికి విస్తరింపజేశారు! వీరందర్నీ ప్రగతి నిరోధకులుగా గవర్నమెంటు ఖండిస్తుందేమోమరి?

దేశంలోని అతి ముఖ్య సమస్యల పరిష్కారంలో వి.పి. సింగ్ గవర్నమెంటు ఏమి చేయగలదోనన్న కుతూహలం లేదా అపనమ్మకం మాత్రమే రాజీవ్‌గాంధీని ప్రతిపక్షాల వరుసలో నిబ్బరంగా కూర్చోనిస్తున్నది! అయితే అతని 'కన్ను' వి.పి.సీటు



అనేక లోక్‌సభల నారియుతేరిన వృద్ధమూర్తి రంగాతో వెంకటరామన్

మీదకన్నా - రానున్న అసెంబ్లీ ఎన్నికల మీదనే ఎక్కువగా వున్నదన్నది స్పష్టం. ఢక్కామొక్కీలు తిన్న తర్వాత యిప్పుడు రాజీవ్‌గాంధీకి 'రాజకీయ పరిణతి' లక్షణాలు బాగా పంటబడుతున్నాయేమోనని కొందరైనా అంటున్నారు! హుందాగా తన వోటమిని స్వీకరించి రెండు నిమిషాల సేపు టి.వి. తెరమీద కనపడి - లోగడ తాను ఆ తెరకే చేసిన అన్యాయాన్ని ప్రక్షాళనం చేసినట్లు చిన్న ప్రసంగం చేసి శలవు తీసుకున్న యిందిరా తనయుడు రాజీవ్‌గాంధీని మహిళాలోకం - అప్పుడే క్షమించటానికి తొందరపడిపోయింది! కాని కాగల కార్యం గంధర్వులే తీరుస్తారనుకుంటున్నాడు యీ నెహ్రూ మనుమడు!


దేశంలో 9వ సారి లోక్‌సభ సమావేశమైనప్పుడు - మున్నెన్నడూ లేనంత పెద్ద ప్రతిపక్షం - మున్నెన్నడూ లేని మైనారిటీ ప్రభుత్వం ఎదురుగా కూర్చున్నది. ఓటరు మహాశయా నమస్కారం !

రిజర్వేషన్ల సమస్య

తను చేసిన తప్పులు సహా అన్నీ గవర్నమెంటు గురించి తెల్సిన రాజీవ్‌గాంధీని - అన్నీ తెలుసుకోవలసిన - ఏమి. చెయ్యాలో మిత్రపక్షాలను అడగవలసిన స్థితిలోవున్న వి. పి. సింగ్ గారు ఏమి ఎదుర్కొంటారో చూడాలని అందరూ ఎదురుచూస్తున్నారు. "ప్రైమ్ మినిస్టర్స్ మే కమ్ అండ్ గో బట్ డెమోక్రసీ విల్ కంటిన్యూ ఫరెవర్" అంటున్నాడు ఇంగ్లీషులో ఆలోచించి, మాతృభాషలో అనువదించే మధ్యతరగతి భారతీయ "పెట్టీ బూర్జువా" ఇప్పుడు.

"చట్టసభల్లో రిజర్వేషన్లు పొడిగించే రాజ్యాంగ సవరణలో ప్రధానమంత్రి పదవి - ముఖ్యమంత్రి పదవి కనీసం మరో రెండు

(72 వ పేజీ చూడండి)



"ముందా కళ్లు తుడుచుకోండి" అంటూ వంశీ మధ్యలోనే ఆమె మాటలు త్రుంచేశాడు.

ఆమె కళ్లుతుడుచుకుని చెప్పసాగింది

"మా ఫ్రెండ్ పెళ్లికి అటెండయి తిరిగి మా ఊరెళ్లిపోదామని బస్ కోసం వెయిట్ చేస్తూంటే ఇద్దరు రౌడీలు నా వెంట పడ్డారండీ! వాళ్లని ఎలాగో తప్పించుకుని ఈ బిల్డింగ్ దగ్గరికొచ్చేసరికి మీరు దేవుడిలా కనిపించారు! నన్నాదుకున్నారు. థాంక్స్"

"దేవుడు" అన్న మాట ఆమె నోటి నుండి వినగానే అతను కాస్త ఇబ్బందిగా కదిలాడని ఆమె గమనించింది కాని మళ్లీ ఆమాటే మరిచిపోయింది.

ఆమే తిరిగి అంది -

"ఇవాళ రాత్రి మీ ఇంట్లో తల దాచుకోనివ్వండి. ఉదయమే వెళ్లిపోతాను - సారీ ఫర్ ది ట్రబుల్."

అతడు నొచ్చుకుంటూ "దానికేముంది? ఇవాళ కాకపోతే రేపు కూడా ఉండండి! ఆ మర్నాడు వెళ్దురు గానీ" అన్నాడు

ఆమె తేరుకుంది.

"ఇంత ఇంట్లో మీరొక్కరే ఉంటున్నారా?" అనడిగింది- ఆ యిల్లు కాదు మేడ చాలా పెద్దది.

క్లుప్తంగా "అవును" అన్నాడు వంశీ! కాసేపు ఇద్దరూ మౌనంగా ఉన్నారు! అతనే మళ్లీ చెప్పాడు-"నా పేరు

రు. 1300 లు. మొదటి బహుమతి గెల్చుకున్న కథ



వంశీ ప్యాంటు జేబుల్లో చేతులుంచుకుని నడుస్తున్నాడు. తల వంచుకుని నడుస్తున్న అతని ముఖంఅలసటగా ఉంది. అతని లోపల ఎన్నో ఆలోచనలు సుడులు తిరుగుతున్నాయన్నట్లుగా అనిపిస్తున్నది

సాయం సంధ్య రాత్రిగా మారి రాత్రి అర్ధరాత్రిగా మారడానికి ఆయుత్తమవుతున్నది. చీకటి చిక్కగా క్రమంగా అలుముకుంటోంది. ఆ అంధకారాన్ని చూస్తూంటే వంశీకి ఉల్లాసం రాసాగింది కాబోలు అలసట మరిచి చిన్నగా విజిల్ వేస్తూ నడవసాగాడు!

ఆ చిన్న లైబ్రరీకి సమీపంలో ఉన్న సిమెంట్ బెంచ్‌పై కూర్చుని పేంటు జేబులో చేయి దూర్చాడు. తీరా అలా చేశాక గుర్తుకొచ్చింది తను సిగరెట్లు మానేసి చాలా కాలమైందన్న విషయం తనకిపుడు సిగరెట్లంటే ఏమాత్రం పడదు కదా! అనుకుంటూ మళ్లీ ఆలోచనలకి ఉపక్రమించాడు. ఈసారి చిరాగ్గాకాక నిమ్మళంగా ఆలోచించసాగాడు!

"దెయ్యాలకొంప, దెయ్యాల కొంప అంటూ అందరూ తనని ఎందుకా అందమైన బిల్డింగ్‌లో ప్రాక్టీస్ పెట్టనివ్వరు? ఎందుకలా లేనిపోని నమ్మకాలని, భయాలను పట్టుకుని వేళ్లాడతారు? తను ఇన్నాళ్లూ ఆ పెద్ద భవనం దగ్గరికెళ్లి, అందులో రాత్రి పూట కాసేపు విశ్రాంతి తీసుకుని వస్తున్నాడు కదా? తనకే నాడూ దయ్యమూ, గియ్యమూ. ..ఇలాంటివేమీ కనిపించలేదే?"

కాసేపటి తర్వాత మళ్లీ లేచి తన కిష్టమైన ఆ "బిల్డింగ్" వైపు నడిచాడు వంశీ ఆ మేడ అల్లంత దూరంలో ఉండగా బిల్డింగ్ దగ్గర చలికి వణికిపోతూ నిల్చుని ఉన్న ఒక స్త్రీమూర్తిని చూసి అతని కనుబొమలు విచిత్రంగా ముడిపడాయి

"ఎవరామె?" అతనికి కుతూహలం యెక్కువైంది

ఆమె ఎవరో తెలుసుకోవాలన్న కోరికతో ముందుకెళ్లమని లోపల ప్రోత్సాహం కలుగుతూవుంటే మరో ప్రక్క ఏదో బెరుకుతనం అతణ్ణి వెనక్కి లాగుతోంది! ఈలోగా ఎటుతిరిగీ అతని అడుగులు ముందుకే వెళ్లి ఆమెను సమీపించసాగాయి.

అతడామెని ఇంకా పూర్తిగా సమీపించకముందే అతన్ని చూసిన ఆమె పారిపోలేదు పైగా పరిగెత్తుతున్నట్లుగా అతన్ని ఎదురు సమీపించింది.

చూడగానే ఆకట్టుకునే సౌష్టవం ఆమెది. కాస్త బెరుకుని మరిచిపోయి వంశీ ఆమెని పరిశీలనగా చూశాడు ఆమె వీధిలైటు వెలుగులోకి వచ్చింది.

సన్నగా, పొడవుగా, తెల్లగా ఉంది ఆ అమ్మాయి. వయసు ఇరవై లోపే ఉంటుందేమో! లేతగా ఉంది మొహం అమాయకత్వం గోచరిస్తోంది. దేనికో భయపడుతున్నట్లుగా బెదురుచూపులు చూస్తోంది ఆమె పెదవులు కాస్త భయంతో వణుకుతున్నాయి!

"ఈ ఇల్లు మీదే అనుకుంటాను? దయచేసి నాకీ రాత్రి మీ ఇంట్లో ఆశ్రయమివ్వగలరా? ప్లీజ్...." అలా అంటూండగానే ఆమె కళ్లనుండి నీళ్లు కారుతూవుండగా దుఃఖాన్ని ఆపుకోబోయింది.

వంశీకి చాలా జాలేసింది!

"అరరె! ఏడ్వకండి. మీకేం భయం లేదు! రండి మేడ లోపలికి వెళ్దాం" అన్నాడు-అతను ముందు దారి తీస్తుండగా ఆమె అతని వెనుక నడిచింది.!

వంశీ ఆమెని ఒక గదిలోనికి తీసికెళ్లాడు ఆ గది చాలా పెద్దది. అందులో మూలగా ఉన్న మంచంపై ఆమెని కూర్చోమని చెప్పి తను అక్కడే ఉన్న కుర్చీలో కూర్చున్నాడు!

"అసలేమైందంటే...." నంటూ ఆమె సంకోచంగా మొదలెట్టింది.

వంశీ "మెడిసిన్" చేశాను. ఈ బిల్డింగ్‌లోనే ప్రాక్టీస్ పెట్టాలని నా ఉద్దేశం



"దెయ్యాల కథల" పోటీలో విజేత

పరిచయం

ఆంధ్ర సచిత్ర వార పత్రిక "దెయ్యాల కథల" పోటీలో ప్రథమ బహుమతి రు. 1,300/-లు పొందిన కథ "ఒక ఆత్మ కథ" రచయిత్రి ఆకుమళ్ల పద్మ రాజ్యలక్ష్మి (20) ఈలువహాల పాఠకులకు సుపరిచితురాలే! ఇగ్రీ చదువుతున్నారు ఆంధ్ర సచిత్ర వారపత్రిక, యితర వార పత్రికల్లో కూడా వీరి రచనలు ప్రచురింపబడ్డాయి రేడియోలో రెండు స్వీయ కవితలు, మూడు కథానికల ప్రసారం జరిగిందని తెలిపారు

కథలు వ్రాయడం, చదవడం పద్మ రాజ్యలక్ష్మిగారి హాబీ రచయితలలో శ్రీ మల్లాది వెంకట కృష్ణమూర్తి, రచయిత్రులలో శ్రీమతి యద్దనపూడి సులోచనా రాణి, సినీ నాయకులలో శ్రీ ఎస్ పి బాలసుబ్రమణ్యం అన్నా తనకె అభిమానం అంటున్నారు

కానీ అందరూ ఇక్కడ వద్దంటున్నారు. ప్చ్."

అతను ఎం.బి.బి.యస్. చదివానని చెప్పగానే గౌరవంగా చూస్తూ కుతూహలంగా "ఎందుకని?" వద్దంటారు అని అడిగింది.

"మీకు దెయ్యాలంటే నమ్మకం ఉందా?" - టక్కున అన్నాడతను.

అతను అకస్మాత్తుగా వేసిన ఈ ప్రశ్నకి ఆమె ఉలిక్కిపడ్డది. బెదురుగా చూసింది.

ఆమె ఉలికిపాటు చూసి అతనిలో ఏదో అనుమానం మొదలైంది.

"ఏమో? నేనెపుడూ వాటి గురించి ఆలోచించలేదు. మరి."

"ఈ ఇంట్లో దెయ్యాలు తిరుగుతుంటాయని చాలా మంది నమ్మకం. అందుకే నన్నిక్కడ ప్రాక్టీస్ పెట్టొద్దంటున్నారు." అంటూ "నేను సిగరెట్ "వెలిగించుకుంటే మీకేమైనా అభ్యంతరమా?" అన్నాడు.

"వెలిగించుకుంటే" అన్న పదాన్ని నొక్కి పలుకుతూ.

"అబ్బే, లేదులెండి! మీ యిష్టం" అంది మర్యాదగా చూస్తూ.

ఒక ఆత్మకథ

వంశీ వెంటనే ప్యాంటు జేబులోకి చేయి దూర్చుకున్నవాడల్లా టక్కున ఆగిపోతే ఆమె ప్రశ్నార్థకంగా చూసిందతనివేపు!

అతను చిరునవ్వుతో చెప్పాడు. "నేను సిగరెట్స్ మానేసి చాలా కాలమైంది." అని.

అతడు చిరునవ్వుతో అన్నా ఆ నవ్వులో ఏదో "వెలితి" తోచింది ఆమెకి! అది నవ్వులాంటిదే కాని నవ్వు కాదు.

"ఇంతకీ మీ పేరు చెప్పలేదు?" అన్నాడు.

"సుషమ."

"భయపడకండి. ఇది మీ సొంత ఇల్లే అనుకుని ఫ్రీగా ఉండండి. హాయిగా నిద్రపోండి. నేనా ప్రక్క గదిలో పడుకుంటాను. ఏమైనా అవసరం వస్తే పిలవండే! గుడ్‌నైట్" అని చెప్పేసి ప్రక్కగదిలోకి వెళ్ళిపోయాడు అతను.

వెళ్ళిపోతూ ఒకసారి వెనుదిరిగి ఆమె కాళ్ళవైపు చూసినవాడల్లా తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాడు.

"అవును! ఈమె దెయ్యంకాదు. అలా లేదుమరి ఈ ఇంట్లో నాకు తప్ప మరొకరికి స్థానం లేదు." అనుకున్నాడు.

వెళ్ళిపోతున్న అతని ముఖం చూస్తూ సుషమ "ఎంత తేటగా ఉందతని ముఖం?" అనుకుంది.

ఆమె గనక ఆ క్షణంలో అతని లాగే అతని కాళ్ళవైపు చూసి ఉంటే భయంతో అక్కడికక్కడే గుండె ఆగి మరణించేది లేదా కెవ్వున కేకవేసి మూర్ఛయినా పోయేది. కాని చూడలేదు. అతడు తనకి అండగా ఉన్నాడన్న ధైర్యంతో నిశ్చింతగా నిదురపోయింది.

ఉదయమవుతూనే బద్ధకంగా లేచింది.

ఒళ్ళు విరుచుకుంటూ ఆవలించింది. ధైర్యంగా నడిచి ప్రక్క గదిలోనికొచ్చింది.

అతను కనిపించలేదు. గది అంతా ఖాళీగా ఉంది. ఆ బిల్డింగ్ అంతా కొన్ని ఏళ్ళుగా మనిషి సంచారం లేక సంస్కారం లేని ఇల్లులా ఉంది. ఒక్క నిమిషం ఆ వాతావరణానికి తట్టుకోలేకపోయింది.

ఏదైనా పనుండి త్వరగా వెళ్ళిపోయాడేమో అతను అనుకుంటూ వెలుపలికొ

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

రు. 1300; రు. 1000; రు. 700;లు గెలుచుకున్న కథలు

"దెయ్యాల కథల పోటీ"కి 484 కథలందాయి ! వస్తువు కొత్తది కనుక రచయితలంతా ఉత్సాహంగా పాల్గొన్నారు ! మొదటి "వడపోత"లో 50 కథల పై చిలుకుగా ప్రచురణార్హమైన కథలు మిగిలాయి కాని అక్కడ నుంచి ప్రారంభమైంది అసలు ఇబ్బంది వీటి నుంచి పది కథలను ఎంపిక చేసే సరికి మహా కష్టమైపోయింది. చాలా తమాషా తమాషా కథలు వున్నాయి ! కొన్ని మాత్రం కేవలం భీభత్సం సృష్టించాయి- ఏది ఎమైనా రచయితలంతా (ఈ మాట ఉభయలింగమని రచయిత్రులు, రచయితలు అంటూ విడివిడిగా రాయనక్కరలేదని మా నమ్మకం) యీ కొత్త రకం కథల పోటీని జయప్రదం చేశారు

ఈ కథల పోటీలో మొదటి బహుమతి రు 1300 లు అతిసున్నితమైన కథ "ఒక ఆత్మ కథ" అన్నది గెల్చుకున్నది- వర్ధమాన రచయిత్రి కుమారి అకుమళ్ల పద్మారాజ్యలక్ష్మి శైలి, శిల్పం కూడా యింకా పండక పోయినా హృదయాలను "తాకే" యీ చిన్న కథ మా పాఠకులందరికీ అమితంగా నచ్చుతుందని ఆశిస్తున్నాము ! ద్వితీయ బహుమతి చూరగొన్న "ఆరోప్రాణం" అన్న కథని కళాకారులు మాత్రమే గాక అందరూ చదివి మెచ్చుతారు అనుకుంటున్నాము రు 1000 లు ద్వితీయ బహుమతి గెలుచుకున్న పై కథ- రచయిత పేరు శ్రీ పైడిముక్కల ఆనంద్ కుమార్ మూడవ బహుమతి రు 700 లు అందుకున్న కథ "చందనా ! చందనా " పంపినవారు 'విధాత'- అది వారి కలం పేరు అసలు నామధేయం యస్ యం ఎ అన్సారి

ఈ కథలు ప్రచురణ యీ సంచిక నుంచి ప్రారంభిస్తాము ఈ మూడు కథలు మాత్రమే గాక మరి కొన్ని కథలను కూడా ప్రచురణకోసం తీసుకుంటున్నాము- వాటిని కూడా వరుసగా పాఠకులకు అందించుతాము ఈ పోటీలో పాల్గొన్న 484 గురికి కూడా మా 'కృతజ్ఞతలు' బహుమతులందుకున్నవారికి - ప్రచురణార్హత పొందిన కథల రచయితలకి- అందరికీ యీ సందర్భంగా మా శుభాకాంక్షలు !

ఆంధ్ర సచిత్ర వార పత్రిక 1989 దెయ్యాల కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎన్నికైన కథలు. వీటిని వీలువెంబడి రానున్న సంచికలలో వేస్తాము. అయితే యిదే వరుసలో కాదు

-ఎడిటర్

1) భూతం (భూతకాలం) 2) బంగారు నాణెం 3) అంతరాత్మ 4) ఆపరేషన్ ఆపరేషన్ అపెండిసైటిస్ 5) ఎవరు దెయ్యం? (నేనే దెయ్యాన్ని) 6) దారి తప్పిన మనుషులు 7) మూడో అమావాస్య 8) కన్నీటి శిధిలాలు 9) మంచి మిత్రులు (తొణికిన స్వప్నం) 10) కన్నె దెయ్యం (దయ్యమా! ఓ దెయ్యమా!) 11) అత్తయ్య సన్నిధి 12) మఱ్ఱిచెట్టు 13) సౌదామిని 14) జిన్ జిలామె 15) ఎవరీ విజేత? (చచ్చి సాధించాడు!) 16) మోహినీ కటాక్షం !

చ్చింది!

అలా ఆమేడ వదిలి నడుస్తూండగా దారిలో పాతస్నేహితురాలు విమల కనిపించింది! ఆశ్చర్యానందాలతో "అరె! విమలా మీరీవూళ్లోనే ఉంటున్నారా?" అంది.

విమల కూడా తేరుకుని స్నేహితురాల్ని గుర్తు పట్టి- "అవును! రా! రా! మా ఇంటికి పోదాం "అంటూ పిల్చుకుపోయింది!

చిన్నప్పుడు పదో తరగతిలో విడిపోయిన వాళ్లు అయిదేళ్ల తర్వాత తిరిగి ఇదే కలుసుకోవటం వాళ్లిద్దరూ!

సుషమ రౌడీలు వెంటపడిన విషయం చెబితే "నువ్వు ఊరికి వంటరిగా వెళ్లొద్దు, నేనో, మా నాన్నో వచ్చి రేపో, మాపో వదిలి పెడతాము అందాకా వుండు " అన్నది విమల.

ఎట్టకేలకు సాహసించి వంశీ విషయం కూడ సుషమ చెప్పబోతుండగా విమల రారా అంటూ షాపింగ్ కి బయలుదేరదీసింది

సాయంత్రమంతా షాపింగ్ చేసి రాత్రవుతుండగా ఇంటికొస్తుండగా సుషమ విమలకి వంశీ విషయం యిక ఉండబట్టక చెప్పేసింది

చెప్పి "ఓసారి అతన్ని బిల్డింగ్ దగ్గర కెళ్లి కలుసుకుని థాంక్స్ చెప్పి వెళదామేం" అన్నది

విమల సుషమని కాసేపు నిలువు గుడ్లేసుకుని చూస్తూ వుండిపోయింది - ఆమెకి తేరుకొనేసరికి చాలా సేపే పట్టింది.

దీపావళి దగ్గర పడుతూండటంతో అక్కడక్కడా టపాసులు కాల్చటం అప్పుడే మొదలు పెట్టారు. గృహిణులు దీపాలు వెలిగిస్తున్నారు- ఆ వెలుగు నీడల మధ్య సుషమని బాగా చూస్తూ తేరుకున్నది విమల

కాసేపటికి అంది విమల -

"ఈరోజు నుంచే మొదలైంది లాగుంది బాణాసంచా కాల్చడం. ఇక ఇవాల్టినుంచీ దీపావళి అయిపోయేదాకా అతన్ని చూడటం జరగని పని సుషమా" అన్నది రహస్యంగా అన్నట్లు.

అదేం "ఎందుకని?" ఆశ్చర్యంగా అడిగింది సుషమ !

"అతను ఈ చప్పుళ్లకి మిరుమిట్లకి దూరంగా ఉంటాడు వెలుగంటే భయం కదా?"

"ఏం. ఎందుకని? .ఆశ్చర్యంగా వుందే?"

విమల మాట్లాడలేదు. ఏదో అనుమానం ప్రవేశిస్తూండగా కాస్త భయంగా అడిగింది సుషమ."

"ఎందుకేమిటి? నీకింకా అర్థం కాలేదా? అతను మనిషి కాడే తల్లీ! ప్రేతాత్మ."

సుషమ కెవ్వున అరిచింది - మూర్ఛ పోయేదే కాని తమాయించుకుంది.

"ఏ .ఏమిటి? నువ్వు. నువ్వు చెప్పేది నిజమా?"అంది అదురుతున్న పెదవులతో - స్నేహితురాలి దగ్గరకి జరుగుతూ...

జై-కలలు



హిందీ చలనచిత్ర రంగంలో శ్రీదేవి స్థానాన్ని అందుకోవాలనుకున్న జయప్రద ఆ స్థానాన్ని పొందలేదు సరికదా ఎప్పటికైనా పొందలేకపోతానా అని కలలు కంటోందట.

ఇంతవరకు బాగానే వుంది. కాని మీనా కుమారితో తనను పోల్చుకోవటమే అనేకమందిని బాధిస్తోందిట. మీనాకుమా రెక్కడ, నువ్వెక్కడ అన్నా పట్టించుకునే స్థితిలో లేదట. ఆ విధంగా ఆనందపడుతోం దేమో!

శ్రీకాంత్ నహతాతో చక్కర్లుకొట్టి అందరి నోళ్ళల్లో నాని చివరకు అతడి రెండో భార్యగా స్థిరపడిన జయప్రద తన భర్త సీతా పురితో తిరుగుళ్లు మొదలెట్టాడని అంటున్నా నమ్మటంలేదుట. తనతో తప్ప ఎవ్వరితో మొగుడు చక్కర్లు కొట్టడని నమ్మకమేమో! ఛ్...!

ఒక ఆత్మకథ

"భయపడకు సుషమా! నేను చెప్పింది నిజమే, కాని అతను చాలా మంచివాడు. నిజానికి చనిపోయి అయిదేళ్లు కావస్తూంది!" అంటూ వంశీ గురించి చెప్పసాగింది విమల -

"ఎంతో కష్టపడి మెడిసిన్ చదివాడు. ఆ బంగళాలో ప్రైవేట్‌గా పెద్ద ప్రాక్టీస్ పెట్టాలని అతనికి ఎంతగానో వుండేది." కానీ అతని తల్లిదండ్రులు, స్నేహితులు అందరూ అది 'దయ్యాల కొంప' అన్నారు. అలా ముద్రపడిన బిల్డింగ్ కావటంచేత అతన్ని అందులో ప్రాక్టీస్ పెట్టొద్దని వారిం చేవారు పాపం.

"దయ్యాలు లేవు, భూతాలు లేవు. ఆ బిల్డింగ్ చాలా బావుంది. నేనో రాత్రి వెళ్లి అక్కడ దయ్యాలున్నాయేమో చూసి వస్తాను అనక ఆ బిల్డింగ్‌ని వదిలి పొరుగూరు పారిపోయిన ఓనర్స్‌ని సంప్ర దించి కొనితీరుతాను అన్నాడట ! అందు లోనే ప్రాక్టీస్ పెడతాను అన్న పంతంతో అతను."

ఒకనాటి రాత్రి వంటరిగా ఆ బిల్డిం గ్‌లోకి వెళ్లాడు.

అతని ఫ్రెండ్స్ అతణ్ణి ఈ పని నుంచి వారించాలనుకున్నారు. వారే దయ్యా ల్లాగా వేషాలు వేసుకుని ఆ బిల్డింగ్‌లో అతనికి కనిపించి భయపెట్టారు.

దీంతో బిల్డింగ్‌లో దయ్యాలున్నాయని నిర్ధారించుకుని అక్కడ ప్రాక్టీస్ పెట్టే ఉద్దేశం అతను మానుకుంటాడని వాళ్లు ఆ ప్లాను వేసారు. కానీ దురదృష్ట వశాత్తూ దయ్యాల వేషాల్లోని ఫ్రెండ్స్‌ని ఆ చీకట్లో చూసి వంశీ షాక్ తిన్నాడు. ఆ భయంతో గుండె ఆగి మరణించాడు అక్కడే !

పాపం! మేలెంచితే కీడు వాటిల్లింది. ఈ అయిదేళ్లలో అతని ఆత్మ నీకే కాదు, చాలా మందికి కనిపించింది. అయితే అతను చాలా మంచివాడు. ఇప్పటికీ అతని మాటల్లో ఎంతో అమాయకత్వంతోపాటు స్నేహశీలత కూడా ఉంటుంది అంటారు అతను తటస్థపడితే సిలాగా చూసినవాళ్లు."

విమల చెప్పిన కథంతా విన్నాక సుష మలో కాస్త భయం తగ్గింది.

అయినా ఆమెకి ఇంకా పూర్తిగా గుండె దడ తగ్గలేదు. ఓ ప్రక్క అతన్ని తల్చుకుంటే జాలిగా కూడ వుంది. రాత్రి అంతా తాను తాను .... అనుకుంటే గుండె ఝల్లుమంటూంది !

"ఏం? ఇంకా అతన్ని కలుసుకోవాలనే అనుకుంటున్నావా?" విమల నవ్వుతూ ప్రశ్న వేసింది.

"అబ్బే...లేదు" లేదు పద పద! సుషమ అడుగులు వడి వడిగా వేసింది.

మరుసటి రోజు రాత్రి విమల కూడా సుషమతోపాటు బయలుదేరింది వాళ్ల ఊర్లో వదిలి రావటానికి!


బస్సు ఆ మేడ ముందు నుంచి తాపీగా వెళుతుండగా సుషమ వద్దనుకుం టూనే ఆ బిల్డింగ్ వైపు చూసిందల్లా అలాగే చూస్తూ వుండిపోయింది కాసేపు. మసక చీకటిలో కన్నీళ్లతో నిల్చుని ఉన్న వంశీ కనపడుతున్నాడు!

సుషమకి గుండెను ఎవరో పిండినట్ల యింది!


అతనో ప్రేతాత్మ అనిపించలేదు. అత నింకా జీవమున్న తనలాంటి మనిషి అను కుంది. వ్యత్యాసమే తోచలేదు! చిన్నపిల్ల వాడిలా ఏడుస్తున్న ఆ "వంశీ"ని మాతృ మూర్తిలా ఒక్కసారి గుండెల్లోకి తీసుకుని లాలించాలనిపించింది. - కాని బస్సు వేగం అందుకొని -

ఆమె కోరిక బలీయమవుతూండగానే ఆ బిల్డింగ్‌ని, ఆ రోడ్డుని దాటి వెళ్లి పోయింది !

"వంశీ! వంశీ!" ○



మీ పాపాయికి
అందించండి సెరిలాక్ లాభం



తొలిసారిగా ఘన పదార్థాలను ఇస్తూ

4 నెలల నుంచి మీ పాపాయికి, పాలతోబాటు ఘన పదార్థాలు కావాలి. సెరిలాక్ లాభాన్ని అందించండి.


పోషకాహార లాభం ; సెరిలాక్ ప్రతి మోతాదులోనూ మీ పాపాయికి కావలసిన పోషక పదార్థాలు, ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు, కొవ్వు పదార్థాలు, విటమిన్లు, ఖనిజాలూ అన్నీ వున్నాయి. అన్నీ సమపాళ్లలో వున్నాయి.

రుచి లాభం ; పాపాయిలకు సెరిలాక్ రుచి ఇష్టం.

సమయం ఆదా లాభం ; సెరిలాక్ ముందుగా వండినది. దానిలో పాలూ పంచదార వున్నాయి. దానిని నెచ్చటి నీటితో కలిపితే చాలు.

ఎంపిక లాభం ; ఎంచుకునేందుకు మూడు రకాల సెరిలాక్ వుంది.

మీ పాపాయికి సమతూకంలో పోషకాహారాన్ని అందించేందుకూ తయారుచేయటంలో పరిశుభ్రతను పాటించేందుకూ డబ్బా మీది సూచనలను జాగ్రత్తగా పాటించండి.



6 మాసాలు నించి

4 మాసాలు నించి

6 మాసాలు నించి

ఉచితం
సెరిలాక్ బేబీ కేర్ బుక్
వ్రాయండి.సెరిలాక్
పోస్ట్ బాక్స్ నెం 3
న్యూ ఢిల్లీ 110008

Nestlé

ISL/5112/41L

సెరిలాక్ రక్షణ: పోషకాహారంతో పరిపూర్ణం-ఎంతో రుచికరం

సీరియల్

వజ్రసంకల్ప శాతవాహన

(గత సంచిక తరువాయి)

"భూతగణాధిపా...., స్వాహా!
"కాలనేమీ...., స్వాహా!
"కాలకంఠీరవా... , స్వాహా!
"కాలభైరవా.. ., స్వాహా!"

నగ్నదేవత కంఠంలో మార్దవంలేదు.

గాంభీర్యం లేదు.

ఒక భయంకరమైన జీరతో ఆమె కంఠస్వరం ఆ గదిలో మార్మోగుతోంది.

ఆ కంఠస్వరానికి అష్టదిక్కులూ భయంతో కంపిస్తున్నాయి.

భూనభోంతరాళాలు బద్దలౌతున్నట్టుగా వున్నాయి.

మంత్రోచ్చారణ ఆపేసి నగ్నదేవత ఒక్కసారిగా వికటాట్టహాసం చేసింది.

గుండెలు పగిలేలా....!

దిక్కులు పిక్కటిల్లేలా. .!

శతకోటి భేరీధ్వనులు ఒక్కసారిగా కర్ణరంధ్రాలను చొచ్చుకుపోతున్నట్టుగా...!

మైలమ్మ ఆపలేదు.

గుండెలవిసిపోయేలా అలా వికటాట్టహాసం చేస్తూనే వుంది.

ఆ గది వికృతమైన నవ్వుతో ప్రతిధ్వనిస్తూనే వుంది.

* * * *

నీళ్లలో పడిపోయిన మల్లి మునుగుతూ తేలుతూ చక్కిలిగిలి పెడుతున్నట్టుగా వెకిలిగా నవ్వుతోంది.

ఆమె శరీరంచుట్టూ కమ్ముకుంటున్న కొలని అలలు ఆమెకు చక్కిలిగిలి పెడుతున్నాయి.

నీటిలో మునిగిపోకుండా వుండడానికి ఆమె ఎలాంటి ప్రయత్నమూ చేయడంలేదు. ఆ శరీరం తనది కానట్టుగా, తనకా శరీరంతో నిమిత్తమే లేనట్టుగా దానిదారిని దాన్ని నీళ్ళకు వదిలేసి యోగినిలా తనలో తను నవ్వుకుంటోంది.

వజ్రపాణి ఈదుకుంటూ ఆమెవైపుకు వచ్చాడు.

రెండు చేతుల్లోనూ ఆమెను తీసుకుని బొమ్మలా పైకెత్తాడు.

మల్లి పకపకా నవ్వింది.

దేనికలా నవ్వుతూందన్న స్పృహ ఆమెకే లేదు.

నవ్వు తననుంచి విడదీయరానిదన్నట్టుగా నవ్వుతోంది.

వజ్రపాణికూడా ఆమెతోపాటే నవ్వుతు

న్నాడు.

కాని, అతని నవ్వు ఆమె నవ్వులాంటిదికాదు.

తాననుకున్నది అనుకున్నట్టుగా జరిగిపోతూందన్న ఆనందంతో కూడుకున్న నవ్వు

మహా స్వార్థపూరితమైన నవ్వు

అతని చేతులామె నగ్నశరీరంమీద ఇష్టానుసారంగా విహరిస్తున్నాయి

అతని పెదవులు పిచ్చిగా ఆమె చెంపలమీద ముద్రలువేస్తున్నాయి


అతని చర్యలు తనకు చక్కిలిగిలి పెడుతున్నట్టుగా ఆమె నవ్వుతూనే వుంది

వజ్రపాణి ఆమెను రెండు చేతుల్లో అలాగే పట్టుకుని నీళ్లలో స్వైరవిహారం చేస్తున్నాడు.

నిజానికా కొలను పెద్దలోతుగా లేదు

ఆమెనలా పొదివిపట్టుకుని నీళ్లలో విహరించడం అతనికేమాత్రం కష్టంగాలేదు

ఆమె నగ్నదేహాన్ని తాకి కలువలు పులకిస్తున్నాయి



వజ్రసంకల్పం

ఇంతవరకూ సాగిన కధ-*17* : విశ్వధరవర్మకు తండ్రి అనంతరం మిగిలిన బీడు భూమిలో బావి త్రవ్వుచుండగా దొరికిన అపురూపమైన వజ్రాన్ని అతని దాయాది అయిన వజ్రపాణి చేజిక్కించుకుంటాడు. ఈ సందర్భంగా విశ్వధరవర్మ పెద్ద కొడుకు రాజేంద్రవర్మ, అతని కుటుంబం వజ్రపాణి కత్తికి ఎరవుతారు. విశ్వధరవర్మ చిన్నకొడుకు నరేంద్రవర్మకు ఉరిశిక్ష పడుతుంది. నరేంద్రవర్మ భార్య మగబిడ్డను ప్రసవిస్తుంది. వజ్రపాణి హవేలీలో బందీ అయిన మల్లి ఒళ్లుతెలియని మత్తులో అతనికి దాసోహమవుతుంది.

కొలనులో నిలబడ్డ నగ్నసుందరీమణు ల 'శిల్పాలు ఆమెలోని సౌందర్యాన్ని అసూయతో గమనిస్తున్నాయి.

వజ్రపాణి ఆమెను తీసుకుని కొలను మధ్యలో వున్న ఓ చంద్రశిలావేదికవైపు తేలు కుంటూ వెళ్లాడు.

చంద్రశిలావేదికను చేరుకుంటూనే ఆమెను ఒక్కసారిగా పైకెత్తి వేదికపైన వదిలేశాడు

చంద్రశిలావేదికపైన తడిశరీరంతో పడుకున్న మల్లి జలకన్యలా మెరిసిపోతోంది. ఆమె శరీరంపై వున్న ఆభరణాలు నీటిలో తడిసి చిత్రంగా ప్రకాశిస్తున్నాయి. చంద్రశిలావేదికపైన మల్లి నగ్నశరీరం ప్రతిబింబిస్తోంది.

వజ్రపాణి సగం నీళ్లలో నిలబడి మెరుస్తున్న కళ్ళతో ఆమెలోని అణు వణు వునూ పరిశీలనగా చూస్తున్నాడు.

అతని కళ్లలో క్రమంగా మృగతృష్ణ ఎర్రగా పేరుకోసాగింది

అతను ఒక్కసారిగా చంద్రశిలావేదికమీదికి చేరుకున్నాడు.

ఆ మరుక్షణం ఆశగా ఆమెమీదికి ఒరిగిపోయాడు.

మల్లి మరోసారి చక్కిలిగిలి పెడుతున్నట్టుగా కిలకిలా నవ్వింది.

మరి కొద్దిక్షణాల్లో ఆమె కన్యాత్వం అతను హరించబోతున్నాడు.

మల్లికేమీ జ్ఞాపకంలేదు.

తానొక నూతన వధువని ఆమెకు జ్ఞాపకంలేదు.

మరొకరికి తాను భార్యనని జ్ఞాపకంలేదు.

తనని మనువాడేముందు జీవితాంతం తనకు తోడుగా వుంటానని తన మావ కాళీమాతముందు తనతో బాసచేయడం ఆమెకు జ్ఞాపకంలేదు.

ఆ బాసచేసిన మనిషే మోసంతో తనని వజ్రపాణి హవేలీ చేర్చిన సంగతి జ్ఞాపకంలేదు.

ఆ వజ్రపాణి హవేలీలో తన మావతో తొలిరాత్రి మధురానుభూతికోసం పూలపాన్పుమీద కూర్చుని అసహనంతో తానెదురు చూడడం జ్ఞాపకంలేదు.

తానలా ఎదురు చూస్తుండగా వజ్రపాణి రాహువులా తనని కబళించి ఈ విచిత్రమైన మందిరానికి తేవడం అంతకన్నా జ్ఞాపకంలేదు.

తన ఎదురుగా వున్నవాడు పరపురుషుడనీ, మోసంతో అతను తనను మనువాడినవాడికోసం తాను భద్రంగాదాచిపెట్టుకున్న కన్యాత్వం హరించబోతున్నాడని ఆమెకు తెలీదు.

ఆ క్షణంలో ఆమె ఒక బొమ్మ.

అక్కడున్న రకరకాల నగ్న శిల్పాలలో ఆమెకూడా ఒక నగ్నశిల్పం.

తానొక భయంకరమైన కుట్రకు బలికాబోతూందన్న వూహైనాలేకుండా కేవలం ఓ పసిపాపలా తనలోతాను నవ్వుకుంటూందామె.

క్షణాలు వేగంగా గడిచిపోతున్నాయి

క్షణాలు గడిచిపోతున్నాయన్న జ్ఞానం ఆమెకు లేదు.

వజ్రపాణి ఆమెవైపుకు మరికాస్త ఒరిగాడు.

మరోసారి కిలకిలా నవ్విందామె.

అయితే, ఈసారి చాలా కొద్దిక్షణాలు మాత్రమే పూచింది.

ఆమె మెదడు స్పృహలేకుండా మత్తుగా నిద్రపోతున్నప్పటికీ ఆమెలో స్పర్శజ్ఞానం మాత్రం పనిచేస్తూనే వుంది

కొద్దిసేపటిక్రితమే తననితాను భర్తకు అర్పించుకోవడానికి అర్రులుచాచిన ఆ అమాయకురాలు తనకు తెలియకుండానే మరొక వ్యక్తికి లొంగిపోయింది

ఒక్క క్షణం !

అంతే !

కన్యాత్వంతో ఆమెకున్న చిట్టచివరి బంధం శాశ్వతంగా తెగిపోయింది.

ఆ బంధం తెగిపోయేముందు ఆమె అప్రయత్నంగా పెట్టిన కేక ఆ కొలనులో తరంగాలు సృష్టించింది.

* * * *

నగ్నదేవత మైలమ్మ హఠాత్తుగా వికటాట్టహాసం ఆపేసింది.

అప్పటివరకూ ఆమె వికృతమైన నవ్వుతో దద్దరిల్లిపోయిన ఆ గదిలో వున్నట్టుండి నిశ్శబ్దం అలుముకుంది.

ఆమె తలవంచి హోమగుండంవైపు చూసింది.

తర్వాత నెమ్మదిగా మంత్రదండంతో హోమగుండంచుట్టూ మూడుసార్లు తిప్పింది.

తనలో తాను ఏదో గొణుక్కుంటూ మళ్లీ ముగ్గులో కూర్చుండిపోయింది.

హోమగుండంవైపు తీవ్రంగా చూస్తూ మరోసారి మంత్రదండాన్ని చుట్టూ తిప్పింది.

"శివాయ నమః !

ఫాలనేత్రాయ నమః !

గరళకంఠాయ నమః !"

నెమ్మదిగా మంత్రాక్షరాలుచ్చరిస్తూ మంత్రదండాన్ని ఆపకుండా హోమగుండం చుట్టూ తిప్పుతోంది.

ఆమె ఆశించిన ఫలితం కనిపించలేదు.

ఆమె స్వరం తీవ్రతరమైంది.

మరింత గట్టిగా మంత్రాక్షరాలుచ్చరిస్తూ పక్కనే బంగారు పళ్లెంలో పెట్టబడివున్న, సాంబ్రాణి తీసి హోమగుండంలోకి విసిరికొట్టింది.

భగ్గుమన్న శబ్దంతో సాంబ్రాణి పటపటా కాలిపోసాగింది.

హోమగుండంలోంచి దట్టమైన పొగలేచింది.

క్షణాలమీద ఆ గదంతా సుగంధంతో నిండిపోయింది.

మైలమ్మ భీకరస్వరంతో మంత్రోచ్చారణ చేయసాగింది.

హఠాత్తుగా ఆమె కళ్లు పెద్దవయ్యాయి.

ఆమెతోపాటు ఆమె వెనక నిలబడివున్న దాసీల కళ్లు కూడా పెద్దవయ్యాయి.

హోమగుండంలోంచి నెమ్మదిగా కిందినుంచి ఎవరో పైకెత్తుతున్నట్టుగా జ్వాలామాలికల మధ్యలోంచి ఓ పీఠం పైకి లేవసాగింది.

ఏదో అద్భుతమైన ఇంద్రజాలం చూస్తున్నట్టు ఇద్దరు దాసీలూ ఒక్కసారిగా వూపిరి

బిగబట్టారు.

హోమగుండంలోంచి పైకిలేస్తున్న ఆ పీఠాన్ని చూస్తూనే మైలమ్మ ముఖం వెలిగిపోనారంభించింది.

ఆమె మంత్రోచ్చారణ మరింత తీవ్రం చేసింది.

హోమగుండంలోంచి అలా నెమ్మదిగా పైకిలేచిన పీఠం ఒక స్థాయికొచ్చాక నిశ్చలంగా నిలబడిపోయింది.

ఆ పీఠం పైన పెట్టబడివున్న వస్తువులోంచి వెలువడుతున్న కాంతి ఆ గది మొత్తాన్ని ప్రకాశింపజేస్తోందా అన్నట్టుగా వుంది.

ఆ కాంతిరేఖలు మైలమ్మ మొహంమీదికే నేరుగా ప్రసరిస్తూ ఆమె మొహాన్ని మరింత వికృతంగా మార్చేశాయి.

హోమగుండంలోంచి వెలువడిన పీఠం మీదినుంచి నలువైపులా ధగధగాకాంతులు విరజిమ్ముతున్న ఆ వస్తువు ....ఒక వజ్రం !

బ్రహ్మాండమైన వజ్రం !

ప్రపంచంలో అన్నింటికంటే పెద్ద వజ్రం!

విలువెంతవుంటుందో ఎవరూ లెక్కకట్టి చెప్పలేని మహావజ్రం !

ఆ వజ్రాన్ని చూస్తూనే మైలమ్మ మరోసారి భయంకరంగా వికటాట్టహాసం చేసింది.

సరిగ్గా అదే సమయంలో ఆ గది తలుపులు హఠాత్తుగా తెరుచుకున్నాయి.

మైలమ్మ ఆ శబ్దం విని చటుక్కున ఆవైపు తలతిప్పి చూసింది.

గుమ్మంలో వజ్రపాణి నిలబడివున్నాడు.

అతని బలమైన చేతుల్లో మల్లి నగ్నస్వరూపం నిస్త్రాణంగా పడివుంది.

ఆమెలో ఏమాత్రం స్పృహలేదు.

నీటిలో తడిసిన ఆమె శరీరంమీద నీటి బిందువులు ఇంకా మెరుస్తూనే వున్నాయి.

నీటిలో తడిసి చిందరవందరగా కిందికి వేలాడుతున్న ఆమె కురుల్లోంచి నెమ్మదిగా నీటి చుక్కలు రాలుతున్నాయి.

వజ్రపాణిని చూస్తూనే మైలమ్మ వికృతమైన మొహం ప్రసన్నంగా మారింది.

"వచ్చావా...? రా....!"

మైలమ్మ కంఠం గరగరలాడింది.

"బలికి సర్వం సిద్ధంగా వుంది !"


ఆమె అనుజ్ఞ కాగానే మల్లినలా రెండు చేతులమీదా ఎత్తుకునే వజ్రపాణి మౌనంగా ఆ గదిలో అడుగుపెట్టాడు.

అతను లోపలికి రావడం చూస్తూనే ఇద్దరు దాసీలూ అప్రయత్నంగా ఒకడుగు వెనక్కి వేశారు.

జరగబోతున్న ఘోరాన్ని తలచుకోగానే వాళ్ల హృదయాలు కంపించాయి.

(ఇంకా వుంది)

వజ్ర సంకల్పం నేపథ్యంలో.....



న్యూయార్కుకు చెందిన గొప్ప వజ్రం-'టిఫానీ'

భారతీయులు కోహినూర్ గురించి ఎంత గొప్పగా చెప్పుకుంటారో అంత గొప్పగానూ ఓ వజ్రం గురించి అమెరికన్లు చెప్పుకుంటారు. అదే టిఫానీ వజ్రం. అయితే కోహినూర్‌కున్నంత అద్భుతమైన చరిత్ర టిఫానీకి లేదు. టిఫానీ గొప్పతనం యేమిటంటే -అది బంగారు రంగు వజ్రాల్లో అన్నింటికంటే పెద్దది కావడమే!

అయితే, టిఫానీ అమెరికాలో దొరికిన వజ్రం కాదు. దక్షిణాఫ్రికాలోని కింబర్లీ గనుల్లో అది 1878లో దొరికింది. మరుసటి సంవత్సరమే న్యూయార్కుకు చెందిన ఓ జ్యూయెలరీ కంపెనీ టిఫానీ అండ్ కో వాళ్ళు దాన్ని కొనుగోలు చేశారు. అప్పట్నుంచి దానికి టిఫానీ వజ్రం అనే పేరు స్థిరపడిపోయింది.

ముడి వజ్రంగా వున్నప్పుడు అది 287.42 కేరెట్లుండేది. టిఫానీ అండ్ కో వాళ్ళు దాన్ని పారిస్ పంపించి తమ కంపెనీకి చెందిన డాక్టర్ జార్జ్ కుంజ్ అనే జెమ్మాలజిస్టు పర్యవేక్షణలో సానబెట్టించారు. ప్రస్తుతం ఈ వజ్రం 128.51 కేరెట్లుంది. ఈ వజ్రానికి మొత్తం తొంభై ముఖాలుంటాయి.

1893లో షికాగోలోనూ, 1939-40లో న్యూయార్క్ వరల్డ్ ఫెయిర్‌లోనూ, 1971లో దాని జన్మస్థానమైన కింబర్లీలోనూ ఈ వజ్రాన్ని ప్రదర్శించారు. ఇప్పటికీ అది టిఫానీ అండ్ కో వాళ్ళ చేతుల్లోనే వుంది. మీరెప్పుడైనా న్యూయార్క్ వెళ్తే అక్కడే ఈ వజ్రాన్ని చూడొచ్చు.

1990 తో మీ అదృష్టం - సంవత్సర ఫలాలు

మేషరాశి : (అశ్వని, భరణి, కృత్తిక 1 పా)

ఇది నూతన వత్సరం 1990 ఆంగ్ల వత్సరం 'మేషరాశి' జాతకులు ఆయురారోగ్య ఐశ్వర్యాదులతో విలసిల్లుదురు గాక! గ్రహానుకూలత గలదు గాన సర్వులూ విభవాభి రాములగుదురు గాక!

చతుర్థ పంచమములందు 'గురుని' స్థితి 9, 10 రాశులందు శని గమనం దశమ రాహు గ్రహస్థితి ఆనందదాయకం ఆరోగ్యదాయకం జనవరి 14 తా నుండి వ్యాపార వ్యవహారాలందు మొదటి 6 నెలల కన్నా తరువాతి ఆరునెలలందు సుకరం క్షేమకరం ఇప కార్యానుకూలత యత్న కార్యసిద్ధి ఆరోగ్య వృద్ధి, కొందరి యింట శుభకార్య నిమిత్తం లగ్నం నిశ్చయింపబడుట ధనలబ్ధి నవంబరు 14 నుండి వత్సరాంతం వరకు శుక్ర బుధులు కూడ దోహదం చేయనున్నారు పత్రికాధిపతులకు పాత్రికేయులకు పంపిణదారులకు చాల యోగ్యమైన కాలం ఆదాయాన్ని మించిన ఖర్చులున్నా బాధకరంకాదు గౌరవ ప్రతిపత్తి గల సంవత్సరమె

వృషభరాశి : (కృత్తిక 3, 4 పా, రోహిణి, మృగశిర 1, 2 పా)

నూత్న వత్సరం ఈ రాశి జాతకులకు శుభదాయకం ద్వితీయ గురుడు మొదటి ఆరు నెలలపాటు ధన కారకుడు వృత్తి యందు వికాసమున్నది క్రితం చేసిన ఉద్యోగ యత్నాలు ఫలదాయకాలు స్త్రీ సంతతికై శ్రమించిన ఉద్యోగ ప్రయత్నాలు శుభదాయకం తాము చేసే ఉద్యోగమందు మార్పులు రానే వచ్చాయి రావలసిన ధబ్బు అందనే అందిందిగా! కొందరు అదే ఉద్యోగమందు ఏవో మార్పుల రీత్యా మంచిగా చెరుటకు ఆస్కారమయింది గదా! 'శని' మొదటి నాల్గు నెలల వరకు అష్టమ శనిగా భావింపబడును ఇబ్బందులు 1989 చివరవరకు చవి చూడుట జరుగును ఆరోగ్య లోపం కూడ లేకపోలేదు ఇక క్రమానుగతంగా భాగ్యరాశి యందున్న రాహువుతో 'శని' చేరగనే వృత్తియందు ధనలబ్ధి యందు ఆరోగ్యమందు గృహయందు యత్న కార్యసిద్ధి యందు నవంబరు, డిశంబరు నెలల వరకు మేలే అప్పులు తీర్మానం కాగలవు రాబడిని మించని ఖర్చులు ఏ తరంగాన మేలె

మిధునరాశి : (మృగశిర 3, 4 పా, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా)

రాశియందు స్థితుడైన గురుడు ఏమంత ఉపకారి గాడు ఆరోగ్యరీత్యా జాగ్రత్తపడుట అవసరం దీర్ఘ వ్యాధులకు గురియగువారు బహు జాగరూకత వహించవలె జనవరి 14 తా నుండి ఏప్రిల్ నెలాఖరు వరకు ఔషధ సేవ తప్పదు కొందరు శస్త్రచికిత్సకు కూడ గురికాగలరు 'శని' పూర్తి పరిధి అనుకూలుడే ఎమ్మట అష్టమ శని స్థితి గ్రహని కగుట బహు జాగ్రత్తగా ఉండాలి ఔషధ సేవ తప్పదు చేసే ఉద్యోగానికి ఆటంకం రావచ్చు రాజకీయరంగాన కొంత చికాకు జరగవచ్చు ఆగస్టు నుండి డిశంబరు వరకు యంత్ర కలాపం అవసరం

కర్కాటకరాశి : (పునర్వసు 4వ పా, పుష్యమి, ఆశ్లేష 4 పా లు)

కర్కాటక రాశి వారికి పరీక్షా కాలం తిరిగి తిరిగి శ్రమించి కొంత యిబ్బందుల జనవరి నుండి ఏప్రిల్ వరకు గురికాగలుగుతారు వ్యయ గురుడు అధిక వ్యయానికి దారితీయగలడు ఒకవేళ శుభ నిమిత్తమునకైనా ఖర్చులు తప్పవు ధనలోపం ఏర్పడుట యత్న కార్యం సానుకూలం కాపటం వృత్తియందు యిబ్బందులు ఒకవేళ 'గురు దశావిపాకం జరుగుచున్న కొంతలో కొంత మేలే ఆదాయాన్ని మించిన విపరీతపు ఖర్చులకు గురి కావలసి రావచ్చును రాజకీయంగా కూడ చికాకులు మే, జూన్, జూలై 16 తా ల నుండి డిశంబరు వరకు బహు జాగరూకతతో సంచరించవలసిన కాలమే దూర ప్రాంతాలకు వెళ్లవలసిన అగత్యం ఏర్పడును ప్రయాణమందైనా జాగ్రత్త వహించాలి ఆదాయాన్ని మించిన వ్యయమే

సింహరాశి : (మఘ, పుబ్బ, ఉత్తర 1 పా.)

సింహరాశి జాతకులకు, స్త్రీపురుషాదులకు శుభదాయక వత్సరం ఆరోగ్యదాయకం వ్యాపారదాయకం సర్వవిధాలా అనుకూలదాయకం దూరబారాల నుండి బంధు మిత్రులు, ఆప్తులు, అయినవారు యింటికి రాగలరు ఒకవేళ శుభ ప్రస్తావనలుండవచ్చును, కొందర యింట, ఆగస్టు అక్టోబరు, నవంబరు నెలలందు లగ్న నిశ్చయం కావచ్చు ధనలోపం లేకపోవచ్చు అప్రయత్నంగా ధనం అందవచ్చు ఎంతో కాలంగా యిచ్చిన అప్పులు ఆగస్టు, సెప్టెంబరు నవంబరు నెలలందు వసూలు కావచ్చు గురు, శని, శుక్ర గ్రహానుకూల్యత వలన 1990 సం సింహరాశి వారికి సర్వ శుభదాయక మగు గాక!

కన్యారాశి : (ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2 పా)

గత రెండున్నర సంవత్సర బాధ నుండి తప్పించుకొనుట 1990 జనవరి 14 తా నుండియే ప్రారంభం ఈ రాశి జాతకులు అర్ధాష్టమ శని వేద బాధతో సతమతమయినారు గదా! ఇక ఏప్రిల్ నుండి మబ్బు వదిలిన సూర్యునిలా ప్రకాశింపనున్నారు ఆరోగ్య ఐశ్వర్య, ఆనంద యత్న కార్యసిద్ధియందు మేలనుట మేలగుట నిశ్చయం ఎంతో కాలంగా వదలిన వ్యవహారాలు సానుకూలం కాగలవు పాత్రికేయులకు పంపిణదారులకు చిత్రరంగాను కూలురకు, గాయక వర్గానికి వాయిద్యగాహకులకు మే జూలై, నవంబరు నెలలు లాభదాయకాలు ముద్రణా రంగాన పరిచయం గలవారికి కర్మాగారాలందు శ్రమించువారికి అనుకూలం ధనదాయకం లాభదాయకం

తులారాశి : (చిత్త 3, 4 పా, స్వాతి విశాఖ 1, 2, 3 పా)

తులారాశి 1990 లో మూడు పూలు ఆరు కాయలుగా విస్తరించును 1989 కన్నా పదింతలు మెరుగనిపించును రాజకీయ రంగాన ప్రసిద్ధి ఏర్పడుట గ్రహించియే ఉన్నారు 1990 సర్వ శుభదాయక వత్సరంగా భాసిస్తుంది ధన కనక వస్తు వాహన సంపదకు ఆస్కారం ఆరోగ్య వృత్తి సుఖశాంతులు సుఖ సంపదలకు ఆకరమైన వత్సరం సంఖ్యా శాస్త్ర రీత్యా 1వ నెం రవి అధిపాయియగుటయున్న వారు సర్వ విషయములు పొందుదురు నూతనోద్యోగ ప్రాప్తికి ఆస్కారం మరి, ప్రయత్న లోపం చేయరాదుగా! శని మకరరాశి స్థితినందగనే రాహుతో యుతి చేయగనే ఏప్రిల్ 14 తా ప్రాంతము నుండి చేసిన యత్నాలు సర్వ శుభదాయకాలు దశమ గురుడు ఒక్క అయిదు నెలలపాటు అంతగా యోగించకున్నా, ఏకాదశ రాశి స్థితి నందగానే జూన్ నుండి డిశంబరు వరకు ఆరోగ్య ఐశ్వర్య సుఖశాంతులకు మేలై అనుగ్రహప్రదుడగు

వృశ్చికరాశి : (విశాఖ 4వ పా, అనూరాధ, జ్యేష్ఠ 4 పా లు)

కొంత కాలంగా బాధపడినారు గదా! 7 న్నర సం శని బాధకు గురి అయినారని బాధపడినారుగా! ఆదాయం వృద్ధి కాక యిబ్బందిపడినారుగా!

యిచ్చిన అప్పులు వసూలు కాక బాదాకరంగా శ్రమించినారుగా' యిక బాద నివారణమై సుఖ శాంతులతో వత్సరమంతా విలసిల్లుటకు ఏప్రల్ 14 తా నుండే ప్రారంబం జూన్ జూలై నెలలందు పూర్వం అనుబవించిన యిబ్బందులు సమసిపోవును అప్పులు వసూలగును ఉద్యోగ యత్నాలు సానుకూలమగును ఇంట శుబ ప్రస్తావనలుండును నవంబరు డిశంబరు నెలలందు కొందరు విదేశములకు వెళ్లవలసిన అగత్యం ఏర్పడుట నిశ్చయం గృహ నిర్మాణ కార్యక్రమమందు కొందరు నిమగ్నులగుదురు పాత్రికేయులకు, పంపిణీ దార్లకు రాజకీయరంగ విజేతలకు అనుకూల వత్సరం 1990

ధనుర్రాశి : (మూల, పూర్వాషాఢ, ఉ షాఢ 1వ పా)

సర్వ విదముల మేలైన సంవత్సరం 1990 గతంలో కనీసం 1న్నర సం పడిన బాద ఇబ్బంది, కష్టనిష్ఠూరాలు ఇక క్రమంగా, క్రమానుగతంగా సమసిపోగలవు 'యత్నే పలీ అన్న న్యాయాన, ఎంత కష్టిస్తే అంత శుబదాయకం సుఖదాయకం ప్రయాణ సూచన ఉన్నదా' సాగించండి అదిక లాబమున్నది అయితే ఒక్క మాట ప్రయాణరీత్యా జాగరూకత అవసరం 'రోడ్డు ప్రమాదం ఉండవచ్చు, జాగ్రత్త!' మే, జూన్ ఆగస్టు నెలలందు కొందరకు ఉద్యోగప్రాప్తి గురు, శుక్ర గ్రహానుకూలత వలన కొందరకు నూతన వ్యాపార ప్రాప్త ఒకవేళ అది జాయింటు వ్యాపారానుకూలం కొందరు చిత్ర నిర్మాతలు అదిక ఐశ్వర్య వంతులగుదురు, పంపిణీదారులకు అదికలాబయుతం 1990

మకరరాశి : (ఉత్తరాషాఢ 2, 3, 4 పా లు శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా లు)

1990 లో ఈ రాశి జాతకులు సకల విదముల లాబప్రదులగుదురు శని దాశావిపాకమున ఉన్న వారికి మరీ లాబదాయక వత్సరం జనవరి 14 తా నుండి మొదటి నాల్గు నెలలందు 'ఆడింది ఆటగా పాడింది పాటగా నుండును చిత్ర నిర్మాతలకు మేలైన వత్సరం పంపణీదారులకు అనుకూలం పత్రికారంగాన శ్రమించు వారికి లాబయుతం 1990 మరీ ఏప్రిల్ మే, జూ న్ జూ లై నెలలు శని రాహు గురు, శుక్ర గ్రహముల ఆనుకూల్యత వలన దన విషయంలో లోపం రాదు నూతన వృత్తి కొందరకు లాబ్యమగుట నిశ్చయం నల్లని వస్తు విక్రేతలకు మరీ లాబదాయకం స్త్రీలకు రాజకీయరంగ ప్రసిద్ధులకు రచయితలకు మేలైన వత్సరం 1990

కుంభరాశి : (ధనిష్ఠ 3, 4 పా, శతభిష, పూర్వాభాద్ర 1, 2, 3 పా)

1990 లో ఈ రాశి జాతకులకు అప్రయత్న దనలబ్ధి అనుకొన్న విదంగా సర్వ రంగాలలో విజయం సంబవం వృత్తియందు పెంపు నూతనోద్యోగ ప్రాప్తి కొందరకు దీర్ఘ వ్యాదులు సమసిపోవుటకు ఆకరం ఈ సంవత్సరం జనవరి 14 తా నుండి దూర ప్రాంతాలకు వెళ్లవలసిన అవసరం కొందరకు ఏర్పడుతుంది గురుడు సర్వానుకూలుడు అగుట చేత జూన్ నుండి డిశంబరు వరకు చిత్రరంగ ప్రసిద్ధులకు నూతన వృత్తి ఏర్పడుట చిత్ర రంగ నిర్మాణదక్షులగుట శ్రమకు తగిన పలితం లబ్యమగుట ఆరోగ్యం పెంపొందుట నిశ్చయం మొత్తమునకు కృషితో నాస్తి దుర్భిక్షమ్ అని గ్రహింపగలుగుతారు అలా ఇలా తిరుగుటలో గాని దూర ప్రయాణమందు జాగరూకత అవసరం కుంబరాశి జాతకులకు శుబదాయకం 1990 వత్సరమే

మీనరాశి : (పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, రేవతి)

ఈ రాశి జాతకులకు బహు విద పలదాయక వత్సరం శుబదాయక వత్సరం దనదాయక వత్సరం కార్యసిద్ధిదాయకం 1990 బహు దూర ప్రాంతాల నుండి బందుమిత్రులు పరిచితులు జనవరి 10 తా నుండి రానున్నారు ఇంట శుబం జరుగుటకు ఆగస్టు అక్టోబరు నవంబరు నెలలందు అనుకూలం గత రెండు సం ల నుండి పడిన యిబ్బంది దనలోపం పూర్తిగా సమసిపోవుటకు అనుకూలం చతుర్థ, పంచమ రాశులందు స్థితుడైన గురుని ఆశీస్సులున్నాయి పత్రికారంగాన శ్రమించు వారికి ఉద్యోగ ప్రయత్న నిమగ్నులకు అనుకూలం శని లాబ స్థానమున స్థితుడు అనుకూలమే జనవరి 14 తా నుండి వరసగా డిశంబరు వరకు క్రమానుగతంగా ఉద్యోగ వృత్తులందు చిత్ర నిర్మాణమందు అనుకూల వత్సరం 1990 సర్వ శుబదాయక వత్సరం

- విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

యువతా! కవితా!

కళ్ళు

కళ్ళు
అభిమానంతో
చెమర్చగలవు...
అనురాగంతో
కాంతులీనగలవు...
రౌద్రంతో
నిప్పులు కురిపించగలవు!
అవే కళ్ళు –
లోకాన్నీ
శోకాన్నీ
కూడా
ఆప్యాయంగా
ఆశ్వాదించగలవు!

– చల్లా దుర్గాప్రసాద్

సోషలిజం ! (?)

పర పాలనలో
బానిసత్వం
స్వపరిపాలనలో
గూండాయిజం
ఈ రెంటికీ తేడా
సోషలిజం ! (మా?)

- కె. వి. ఎస్. ప్రసాద్

రావమ్మా! లక్ష్మి!

పొలం కడిమిలో పంట సిరులు
గట్టు మీద జనుము పూలు
గరువు మీద గుమ్మడి పూలు
నూతన వధువు బుగ్గలపై
సిగ్గులుగ్గా కదులుతూ వుంటే
సంక్రాంతి లక్ష్మి
కదలి రావమ్మ!


వాకిళ్ళ ముగ్గిళ్ళ గొబ్బెమ్మల
ముద్దాడేవల్లి కమల్లో వెలుగులా
ప్రకృతిని వికసింప చేస్తూ
పల్లె పదాల పలుకులతో
రమణీయంగా రంజింప చేస్తూ
సంక్రాంతి లక్ష్మి సస్య లక్ష్మివై
సమరస మధురిమలతో
మాయింట కదిలి రావమ్మ!

-ఉత్పల వరద రాజా

సత్యం ధర్మం న్యాయం

'సత్యం'
నిత్యం ఓటమి చవిచూసినా
తుదకు సత్యం గెలుపే తథ్యం!
'ధర్మం'
అధర్మంతో అవమానింపబడ్డా
తర్వాత అధర్మంలోని మర్మాన్ని
నిలువునా ఒలుచు దాని చర్మాన్ని!
'న్యాయం'
అన్యాయం చేసే పనిని చూసి సహించలేకున్నా
సహనమను ఆయుధంతో అన్యాయాన్ని ఎదిరిస్తూ
నిలకడతో నిరూపించు నిజమైన న్యాయాన్ని!

–శ్రీవాటి శ్రీనాథ్



డబ్బు - మనిషి!

డబ్బులేని వాడిని, దరిద్రుడంటారు
డబ్బుకూడ బెడ్తున్న వాణ్ణి,
పిసినారం టారు
'డబ్బును దానంజేస్తే వెర్రివాడంటారు
డబ్బును ఖర్చు పెట్టుకుంటే పైలా
పచ్చీసుగా డంటారు!

-కె. శ్యామల

ఉపమానం

ఆకలేస్తే
ధర్మం అగుపించదు!
దాహమేస్తే
నీతి తలకెక్కదు!
అక్షయం– వాడి
విలాసమనే ఆకలి
ఎడారి– వాడి
సంపాదనా దాహం!

–అచ్చిబాబు

ప్రేమ పుష్పం!

పెదవులు రెండూ కలిస్తే
పదం పలుకుతుంది!
చేతులు రెండూ కలిస్తే
ధ్వని జనిస్తుంది!
అదే,
మనసులు రెండూ కలిస్తే
ప్రేమ పుష్పం వికసిస్తుంది!
పరిమళాలు చిందిస్తుంది!!


–భాస్కరభట్ల రవికుమార్

నేను కవిని

నేను కవినే... ఎందుకంటే
సాధ్యం కానిది ఊహిస్తూ...
ఊహలో నే జీవిస్తుంటాను
ఊహలను రాతలుగా మార్చి
రాతలను చేతలుగా
మార్చాలను కుంటాను
ఊహలకు కలం కలిపి చెక్కి
సజీవంగా మార్చాలనుకుంటాను
మలచడానికి ఊహలను
ఆహ్వానిస్తుంటాను.
మరి నేను కవిని కాక మరెవరిని?

- ఏ. వి.కనకదుర్గ

పంపు నడిస్తే పండేను పంటలు, పంపు ఆగితే సాగవే పనులు



రైతు ప్రాణమే పంటలు.
ఆ పంటలకు ప్రాణం నీళ్లు. అదునులో పంటకు తగినంత నీళ్లు పెట్టకపోతే మంచి విత్తనాలు, మంచి ఎరువులు, చెమటోడ్చి చేసిన శ్రమ... అన్నీ వ్యర్థమే.

పొలంలో పంటలకు నీళ్లు పెట్టాల్సిన అదునులో బావిలో నీళ్లు వున్నాగాని, పంపు కాలిపోతే విరిగిపోతే, పాడయిపోతే, లేదా దొంగలించబడితే రైతు సర్వనాశనమైపోతాడు.

ఇలాంటి ఆపదలో రైతుకు చేయూత ఇస్తుంది న్యూ ఇండియా వారి వ్యవసాయ పంపుసెట్ భీమా.
వ్యవసాయ పంపుసెట్ భీమా పథకం క్రింద, సబ్‌మర్సిబుల్ పంపుసెట్‌తో సహా అన్ని రకాల పంపుసెట్ల భీమా చేయబడుతుంది.

వ్యవసాయ పంపుసెట్ భీమా రేటు :
మోటారు యొక్క హార్స్ పవర్‌ను బట్టి ఏడాదికి కనీసం 50 రూపాయలు.

న్యూ ఇండియా వారి 1000 కంటే ఎక్కువ కార్యాలయాలు దేశమంతటా విస్తరించి ఉన్నాయి.

ఎక్కువ వివరాల కోసం మీకు దగ్గరిలోని కార్యాలయానికి రండి, లేదా ఏజెంటును కలవండి. మీ సేవకై మారుమూల పల్లెల్లో కూడా న్యూ ఇండియా వారి గ్రామీణ ప్రతినిధులు ఉన్నారు.

వ్యవసాయ పంపుసెట్ భీమా కోసం

న్యూ ఇండియా ఎష్యురెన్స్

జనరల్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అనుబంధ సంస్థ

ఆపదలో మీకు ఆసరా

సీరియల్

ద్రౌపది

ప్రయాగ రామకృష్ణ



(గతసంచిక తరువాయి)

ఇంతవరకూ సాగిన కథ - 22 : ద్రౌపదితో ఖాండవ ప్రస్థం చేరిన పాండవులు నారదుని సలహాపై రాజసూయయాగం నిర్వహిస్తారు. మయసభలో తనకు జరిగిన పరాభవానికి ప్రతీకారంగా దుర్యోధనుడు పాండవుల సంపదను హరించి, ద్రౌపదిని నిండుకొలువులో అవమానిస్తాడు. ధృతరాష్ట్రుడి వల్ల దాస్యవిముక్తి పొందిన పాండవులు అనుద్యూతంలో ఓడిపోయి అడవుల పాలవుతారు. పన్నెండేళ్ల అరణ్యవాసానంతరం పాండవులు మత్స్యదేశాధీశుడు విరాటరాజు కొలువులో మారు పేర్లతో ఆశ్రయం సంపాదిస్తారు. సైరంధ్రిని చెరబట్టేందుకు యత్నించిన సుధేష్ణ తమ్ముడు కీచకుడిని భీముడు నర్తనశాలలో వధిస్తాడు. అనంతరం ఉపకీచకులు కూడా భీముని చేతిలో హతులవుతారు.

'విరాట మహారాజు బావమరది కీచకుడు ఓ చక్కని చుక్కని కామించాడుట. ఆమెకు కోపం వచ్చి గంధర్వులైన తన భర్తలతో చెబితే వాళ్లు ఓనాడు రాత్రి వాణ్ణి రహస్యంగా చంపేశారట! ఆ చంపడం కూడా చాలా వింతగా వుంది. ఆయుధాలేం ఉపయోగించలేదు. కాళ్లూ, చేతులూ, తలా మొండెంలోకి దూర్చేసి మాంసం ముద్దలా చేశారుట. కీచకుడి తమ్ములందర్నీ కూడా ఆ రాత్రే చంపేశారుట! సూతకులమంతా నాశనమైందనీ, విరటుడి కుడి భుజం వాలిపోయిందనీ.. ఇలా ఎక్కడ చూసినా ఈ కథే చెప్పుకుంటున్నారంతా. విరటుడు మనకు విరోధి కాబట్టి ఇదంతా మీకు విన్నవించుకుంటున్నాం' అన్నారు గూఢచారులు.

'అది సరే పాండవుల సంగతేం చేశారు?' అని ఆతురతగా ప్రశ్నించాడు దుర్యోధనుడు.

'మీ ఆజ్ఞ ప్రకారం నేలంతా గాలించాం. కొండలు, కోనలు, అడవులు, మడుగులు, ఒకట్రేమిటి కంటికి కనిపించిన ప్రతి ప్రదేశంలోనూ వెదికాం. కాని పాండవుల జాడేమీ దొరకలేదు. మాకు చూడగా వాళ్లు ఈ పాటికి ఏ అడవి మృగం వాతనో పడివుంటారనిపిస్తోంది' అన్నారు గూఢచారులు.

దుర్యోధనుడు ఆలోచనలో పడ్డాడు.

అజ్ఞాతవాసం కాస్తా పూర్తి చేసుకుని పాండవులు తమ రాజ్యం ఇమ్మని అడగకముందే ఎలాగైనా వాళ్లను బయట పెట్టాలనుకున్నాడు తను. అలా అయితే మళ్లీ వాళ్లను అరణ్యవాసానికి పంపించవచ్చనుకున్నాడు. కాని- వాళ్లు చచ్చినచోట గడ్డి కూడా మొలిచి వుంటుందంటున్నారు గూఢచారులు.

తనకుమాత్రం నమ్మబుద్ధి కావడం లేదు. ఇదేదో ఆ కృష్ణుడు ఆడిస్తున్న నాటకంగా తోస్తోంది.

'తాతా! ఎలాగైనా పాండవులను కనుక్కునే ఉపాయంమీరే చెప్పాలి. అది కూడా ఈవేళా రేపట్లో అయితేనే మనకు ప్రయోజనం...' అన్నాడు దుర్యోధనుడు, భీష్ముడు దగ్గరకు వెళ్లి ప్రాధేయ పూర్వకంగా.

'దుర్యోధనా!నాకు మీరైనా, పాండవులయినాఒక్కటే! నువ్వు కౌరవపతివై అడుగుతున్నావుకనుక వున్నమాట చెబుతున్నాను. దైవ మానుషబలాలు రెండూ వున్నాయి పాండవులకు. అన్నదమ్ముల ఐకమత్యానికి వాళ్లని చెప్పి మరో కళ్లను చెప్పాలి. పులులూ, సింహాలూఢీకొస్తుంటే తమను తాము రక్షించుకోలేని అసమర్థులేంకాదు వాళ్లు...' అన్నాడు భీష్ముడు.

'అందుకోసమే మిమ్మల్ని అర్థిస్తున్నాను- వాళ్లను కనుక్కునే విధానమేమిటో ఆలోచించి చెప్పండి' అన్నాడు రారాజు అసహనంగా.


'...ధర్మరాజు ఏ దేశంలో వుంటే ఆ ప్రజలందరూ నీతి నియమాలు తప్పకుండా నడుచుకుంటారు. విద్యావంతులై సకల సద్గుణాలూ కలిగి, సద్ధర్మపరులౌతారు. అతనున్న దేశంలో ధనధాన్యాలకు తరుగుండదు. ఇంకో విశేషమేమిటంటే అజాతశత్రుడున్న దేశంలో ఆవులు బాగా మెరుగెక్కి ఇబ్బడి ముబ్బడిగా పాలిస్తూ వుంటాయి. ఈ లక్షణాలన్నీ ఏ దేశానికి వుంటే అక్కడ వెతకాలి పాండవుల కోసం' అన్నాడు భీష్ముడు.

దుర్యోధనుడు ఆశ్చర్యంగా చూశాడు తాతగారివైపు. ధర్మరాజును పొగుడుతున్నాడో, లేక ఆధారాలు చెప్పి అతనెక్కడున్నాడో కనుక్కోమని సవాలు విసురుతున్నాడో అర్థం కాలేదు అతనికి. కూర్చున్న చోటునుంచి చటుక్కున లేచాడు దుర్యోధనుడు. అతని కనుసైగను అర్థం చేసు

కుని కర్ణుడూ, దుశ్శాసనుడూ దగ్గరకు వచ్చారు.

'...నా ఊహ నిజమైతే భీముడొక్కడే సింహబలుణ్ని చంపి వుండాలి. బహుశా కీచకుడు మోహించిన సుందరి ద్రౌపది అయి వుంటుంది. గంధర్వుడనే నెపంతో భీముడే కీచకుణ్ని రాత్రి సమయంలో రహస్యంగా చంపి వుంటాడు. భీముడూ, శల్యుడూ, బలరాముడూ మినహా ఇతరులెవరూ కీచకుణ్ని చంపలేరు. శల్యుడూ, బలదేవుడూ మత్స్య రాజధానికి చాలా దూరంలో వున్నారు కనక పాండవులే విరటుడి రాజ్యంలో వుండి వుండాలి. పైగా భీష్ముడు చెప్పిన లక్షణాలన్నీ ఆదేశానికే వున్నాయి. విరటుడు ఎలాగా మనకు శత్రువే కాబట్టి వెళ్లి అతని గోవుల్ని పట్టుకోండి. అతని ఉప్పు తింటున్నందుకయినా పాండవులు విరటుడికి సహాయపడేందుకు వస్తారు. అప్పుడు అజ్ఞాతవాసం బయటపడిందని చెప్పి మళ్లీవాళ్లను అరణ్యాలకు పంపిద్దాం' అన్నాడు దుర్యోధనుడు.

రారాజు తెలివికి వాళ్లిద్దరూ మురిసిపోయారు. సైన్యాన్ని సంసిద్ధం చేసేందుకు దుశ్శాసనుడు కదలి వెళ్తుంటే త్రిగర్త దేశాధిపతి సుశర్మ వచ్చాడు అక్కడికి. దుర్యోధనుడి సరికొత్త పథకాన్ని కర్ణుడు ఉత్సాహంగా సుశర్మకు వివరించాడు. సుశర్మ సంతోషంతో ఉక్కిరిబిక్కిరవుతూ 'కౌరవేశ్వరా! ఇదివరకోసారి కేకయ సాళ్వుల నిద్దర్నీ తోడు చేసుకుని కీచకుడు యుద్ధంలో నన్ను ఓడించాడు. వాణ్ణి ఎప్పుడో ఒకప్పుడు పరాభవించాలనుకుంటూంటే తీరా చచ్చి వూరుకున్నాడు. ప్రతీకార వాంఛతో వున్నాను నేను అందుకని విరటుడి మీదకు నన్ను పంపు. వాడి సంపదలన్నీ తెచ్చి నీచేతుల్లో పోస్తాను. అతని



పశువులన్నిటినీ పట్టుకుంటాను. పాండవుల అజ్ఞాతవాసాన్ని బయట పెడతాను' అన్నాడు.

'దుశ్శాసనా! సైన్యాలన్నిటినీ రెండు భాగాలు చెయ్యి. త్రిగర్తేశ్వరుడు ముందు వెడతాడు. అతను వెళ్లిన మర్నాడు మనం వెడదాం' అని రారాజు ఆజ్ఞ జారీ చేశాడు.

'అలాగే ప్రభూ!' అన్నాడు దుశ్శాసనుడు వినయంగా.

దుర్యోధనుడు కొంచెంసేపు ఆలోచన్లో వుండి, ఆ తర్వాత కర్ణుడి వైపు తిరిగి 'సుశర్మ ముందు వెళ్లి దక్షిణ దిక్కున వున్న గోవుల్ని పట్టుకుంటాడు. విరటుడు అతన్ని ఎదిరించడానికి తన సైన్యంతో వస్తాడు. ఈ లోగా మనవాళ్లు కొంత మంది వెళ్లి ఉత్తరం వైపున వున్న గోవుల్ని పట్టుకుంటారు. ఇంక అప్పుడు పాండవులు తప్పనిసరిగా యుద్ధానికి వస్తారు. మనకు దొరికిపోతారు' అన్నాడు.

కర్ణుడు దుర్యోధనుడ్ని అభినందించాడు.

బహుశ అష్టమినాడు సుశర్మ విరాట రాజు గోవులమీద దాడి చేస్తాడు.

నవమినాడు ధృతరాష్ట్ర కుమారులు సైన్యాన్ని వెంటపెట్టుకుని వెళ్తారు.

త్రిగర్త సైన్యం మత్స్య దేశం మీద పడి గోవులన్నింటినీ ఆక్రమించిందన్న సంగతి విరటుడికి తెలిసింది. గబగబ అంతఃపురానికి వెళ్లి వీరాలంకారం చేసుకుని బయలు దేరాడు. ఆయన తమ్ములు శతానీకుడూ, మదిరాశ్వుడూ చతురంగ బలాలను కూడ దీసుకుని అన్నను అనుసరించారు. మదిరాశ్వుని కొడుకు సూర్యదత్తుడూ, విరాటుడి పెద్ద కొడుకు శంఖుడూ కూడా శస్త్రాస్త్రాలు ధరించి తండ్రులతో పాటు బయలు దేరారు.

ఇంతలో కంకుభట్టు, వలలుడు, దామగ్రంధి, తంత్రీపాలుడూ వచ్చి మీతో పాటు మేమూ యుద్ధానికి వస్తామన్నారు.

విరటుడు సరే అని శతానీకుడ్ని దగ్గరకు పిలిచి 'వీళ్ళకు కావల్సిన రథాలూ, ఉత్తమ ఆయుధాలూ ఇవ్వు' అని ఆజ్ఞాపించాడు.

శతానీకుడు ఆ నలుగురినీ అంగరాగాలతోనూ, ఆభరణాలతోనూ అలంకరింప చేశాడు. మంచి అశ్వాలు వూన్చిన రథాలూ, అయుధాలూ ఇచ్చాడు. ఎవరి రథాలను వాళ్ళే నడుపుకుంటూ బయలు దేరారు అన్నదమ్ములు నలుగురూ.

గోపాలకులు చూపిన దారి వెంట వెళ్తున్నారు వాళ్ళు. కొంత దూరం వెళ్లేసరికి శత్రు సైన్యాలు కనిపించాయి. వాళ్ళను చూడగానే విరాట సైన్యంలో సింహనాదాలు చెలరేగాయి. రెండు సముద్రాలు హోరుమంటూ ఒకదాన్నొకటి ఎదుర్కొన్నట్టు విరాట సైన్యాలూ త్రిగర్త సైన్యాలూ కలబడి పోరాడటం మొదలుపెట్టాయి. పోరు పెరిగిపెరిగి యుద్ధభూమి అంతా రక్తంతో నిండిపోయింది.

సుశర్మా, అతని తమ్ముడూ కలిసి విరాటుడి సారధినీ, గుర్రాలనూ చంపి అతని రథం విరగ్గొట్టారు. అమాంతంగా విరాటుడ్ని ఎత్తుకువెళ్ళి తన రథంలో పెట్టుకున్నాడు సుశర్మ. కంకుభట్టు చూశాడది. వలలుడి దగ్గరకు వెళ్ళి 'సుశర్మ విరాటుడ్ని పట్టుకుపోతున్నాడు. అతని ఆశ్రయంలో ఇన్నాళ్ళూ మనం బ్రతికాం. వెళ్ళు— మన మహారాజును త్వరగా విడిపించుకురా, అని తొందర పెట్టాడు.

వలలుడు శరీరాన్ని పెంచి ఒకే ఒక్క గెంతులో సుశర్మ రథం మీదకు దూకాడు అతని వెనకాలే కంకుభట్టూ వెళ్ళాడు. వలలుడు సుశర్మతో తలపడుతుంటే ఈ లోగా అతని సారధినీ, గుర్రాలనూ కంకుభట్టు గుట్టు చప్పుడు కాకుండా కూల్చేశాడు. అది చూసేసరికి విరాటుడికి ఉత్సాహం వచ్చింది. రథంమీద నుంచి కిందకు దూకి గదతో సుశర్మను ఒక పెట్టు పెట్టాడు.

సరిగ్గా అదే సమయాన-

ఓ పెద్ద చప్పుడైంది. కొండమీద పిడుగు పడ్డంత చప్పుడైంది. యుద్ధ భూమంతా దద్దరిల్లిపోయింది. సైన్యాలన్నీ స్తంభించిపోయి చూశాయి. అది కొండా కాదు, పిడుగూ కాదు. వలలుడు సుశర్మ రథం మీద కురికి అతణ్ణి పట్టుకుని కాళ్ళూ చేతులూ విరిచి కట్టి జబ్బ చరిచి సింహనాదం చేసిన చప్పుడు. త్రిగర్త సైన్యాలకు గుండె ఆగినంత పనైంది. ప్రాణాలు అరచేత పట్టుకుని పారిపోయారు. విరటుడు సంతోషంతో ఉక్కిరిబిక్కిరయ్యాడు.

'నా మానం, ప్రాణం రక్షించారు మీకెలా కృతజ్ఞతలు చెప్పాలో తెలీడం లేదు. ఈ శరీరం సిరీ కూడా మీ వల్ల దక్కినవే' అన్నాడు విరాట మహారాజు కంకుభట్టు చేతులు పట్టుకుని.

'మహారాజా! మీరు శత్రువులను జయించి మీ రాజ్యానికి తిరిగి వెళ్ళడమే మీ భృత్యులమైన మాకు గౌరవం. అయినా ఇందులో మేము చేసిందేముంది!' అన్నాడు కంకుభట్టు.

ఆ మాటలు విని మరీ ఆశ్చర్యపోయాడు విరాటుడు.

'నాయనలారా! మీ యుద్ధ చాతుర్య ప్రదర్శనానికి కారణం ఉపకారమో, కృపాధిక్యమో, ఆర్త రక్షణమో, కీర్తి ప్రయత్నమో, స్నేహమో నాకు తెలియదు. ఈ పాక శాస్త్ర ప్రవీణుడు ప్రదర్శించిన అద్భుత పరాక్రమం ఎక్కడా కనివిని ఎరుగను నేను, అసలు నన్ను గెలిపించినవాడే ఇతను. ఇతని ఋణం ఎలా తీర్చుకోవాలో తెలియడం లేదు' అన్నాడు.

'మహారాజా! మమ్మల్ని పరాయివాళ్ళుగా ఎందుకు తలుస్తున్నారు? ఇన్నాళ్ళూ మీరు చూపిస్తూ వచ్చిన ఆదరణకే మేము ఎంతో ఋణపడి వున్నాం' అన్నాడు వలలుడు



వెండితెర శశిరేఖగా టి.వి. తెర ద్రౌపది

టి.వి. మహాభారతంలో ద్రౌపది పాత్రను పోషిస్తున్న రూపాగంగూలీ త్వరలో తెలుగు వెండి తెరపై దర్శనమివ్వబోతున్నదట.

హైదరాబాదుకు చెందిన యిద్దరు వ్యక్తులు 'శశిరేఖ శపధం' అనే చిత్రాన్ని నిర్మిస్తున్నారు. టి.వి.లో గంగూలీ హావభావాలు వారికి నచ్చాయేమో తమ చిత్రంలో బుక్ చేసుకున్నారు.

టైటిల్ పాత్రను రూపాగంగూలి పోషిస్తున్న ఈ చిత్రం షూటింగ్ ప్రారంభమైంది.

'ఆపద సమయంలో మిత్రులను ప్రాణాలొడ్డి రక్షించేవాడే ఉత్తమ పురుషుడు' అన్నాడు కంకుభట్టు. విరటుడు కృతజ్ఞతానందాలతో కరిగిపోతూ చేతులు జోడించాడు.

కంకుభట్టు ముందుకు వంగి 'మహారాజా! మిమ్మల్నొక్కటి మాత్రం అడుగుతాను. కాదనకండి! సైన్యాలతో సహా ఈ త్రిగర్త పతిని విడిచిపెట్టండి. సిగ్గుతో తలవంచుకుని వున్న సుశర్మను చూస్తే జాలేస్తోంది' అన్నాడు.

విరటుడు కంకుభట్టు కోరిక మన్నించి వెంటనే సుశర్మను విడిచిపెట్టాడు. రాజధానిలో విరటుడి విజయం గురించి చాటింపు వేశారు.

విరాట మహారాజూ కంకుభట్టూ ఇద్దరూ విశ్రాంతి కోసమని ఆ రాత్రి సైకత ప్రదేశానికి వెళ్ళారు.

తెల్లవారితే నవమి.

* * * * * * *

'..... అన్నయ్యా! మా గురువుగారిని నేను వెళ్ళి తీసుకువస్తాను' అంటూ పరుగెత్తింది ఉత్తర. ఆమె పాదం పడిన చోటల్లా పద్మరాగ ప్రభలు చిమ్మింది. సన్నగా, పచ్చగా, నాజూగ్గా వున్న ఆ పిల్ల నడుస్తూంటే ఆమె చెంపలు వెలిగిస్తూ నాట్యం చేస్తున్న వజ్రాల కర్ణాభరణాలకు, అందెల రవళి తాళం వేస్తున్నట్టుంది. మేఘాల్లో మెరిసే మెరుపు తీగలా నర్తనశాలలో ప్రవేశించి బృహన్నలకు మ్రొక్కింది. 'ఉత్తరా! ఏమిటంత హడావిడిగా వచ్చావు?' అని ఆదరంగా అడిగింది బృహన్నల.

'కౌరవులు మా గోవులను తోలుకుపోతున్నార్ట! గోపాలకులు వచ్చి చెబితేకాని తెలియలేదు మాకు. మా అన్నయ్య యుద్ధానికి సన్నద్ధుడై కూడా తగిన సారధి లేడని విచారపడుతూంటే సైరంధ్రి మీ సంగతి చెప్పింది. సారథ్యం చెయ్యడం మీకు బాగా చేతనౌన్ట కదా! ఉత్తర కుమారుడికి ఎలాగైనా మీరే సాయపడాలి. మీరు నా మాట కాదంటే నామీద మీకు వాత్సల్యం లేనట్టే!' అని ముద్దుగా అడిగింది.

బృహన్నల ఉత్తర మాటలకు మురిసిపోయి 'సరే పద' అంది. ఇద్దరూ కలిసి ఉత్తర కుమారుడి దగ్గరకు వెళ్ళారు.

'.......నీ సంగతంతా సైరంధ్రి చెప్పిందిలే. ఇంక నువ్వు కాదనడానికి వీల్లేదు. పద పద రథ మెక్కు! ఈ వేళ కౌరవులతో యుద్ధం చెయ్యాలి' అన్నాడు రాకుమారుడు, బృహన్నలను మాట్లాడనివ్వకుండా.


బృహన్నల సిగ్గూ, బిడియం అభినయించింది.

'రాజనందనా! ఆటకో పాటకో అయితే నన్ను పిలిచినా అందం చందం కాని యుద్ధానికి పిలవడం ఏం న్యాయం' అంది చేతగాని దానిలా బృహన్నల.

ఉత్తర కుమారుడు నవ్వేడు 'ఖాండవనం దహించేటప్పుడు అర్జునుడికి సారథ్యం చేసి గెలిపించిన నీ మగతనం మాటేమిటి?' అన్నాడు.

బృహన్నల మాట్లాడలేదు.

'సర్లే-ఆ సంగతి వదిలిపెట్టు ముందర బంగారు కవచం తొడుక్కో. రథానికి గుర్రాలను కట్టు. గోవుల్ని చిటికలో మరలించుకు రావాలి. మనం విజయులపై



తిరిగొస్తే అభినందించడానికి పౌరులంతా ఎదురు చూస్తున్నారు' అంటూ నానా హడావిడీ చేసేస్తున్నాడు ఉత్తరుడు.

బృహన్నల గబ గబ రత్నహారాలతో మెరుస్తూన్న గుర్రాలను రథానికి పూన్చి, మణికాంతులు కురుస్తూన్న సింహపతాకాన్ని ఎత్తింది

'కురు వీరుల్ని గెలిచి వాళ్ళ వస్త్రాలలో చిత్ర వర్ణాలు కలవన్నీ ఏరి బొమ్మ పొత్తికలకు తీసుకురండేం' అని అడిగింది ఉత్తర.

'మీ అన్నయ్యను విజయ లక్ష్మి వరించాలేకాని, అదెంతపని గుడ్డ ముక్కలు నేను తీసుకురానూ' అంది బృహన్నల. ఆ మాటలు ఉత్తర కుమారుడు విన్నాడో లేడో తెలియదు.

అతని మొహం మాత్రం ఉక్రోషంతో ఎర్రబడలేదు.

రథమెక్కుతూ 'పోనీ' అన్నాడు.

పౌరాంగనలు వాళ్ళిద్దరి మీదా మంగళాక్షతలు చల్లారు.

రథం బయలు దేరింది.

వెళ్ళి కౌరవుల సమీపంలో ఆగింది

ఒళ్ళంతా చెమటలు పట్టాయి ఉత్తరుడికి.

అయ్యబాబోయ్! అతి భయంకరమైన వీరులు భీష్ముడు, ద్రోణు డు, కృపుడు శస్త్రాస్త్రాలు ధరించి గోవుల్ని చుట్టి నిలబడి వున్నారు. దుర్యోధనుడు నడికాలంలో సూర్యుడిలా మండుతున్నాడు. అగ్నిహోత్రుడి నాలుకల్లా వాళ్ళ రథాల మీద ఎగురుతున్న జండాలు చూస్తేనే ఉత్తర కుమారుడికి ప్రాణాలెగిరిపోయాయి.

నీళ్ళు నిండిన కళ్ళు పైకెత్తి ఉత్తరుడు దీనంగా బృహన్నల వైపు చూసాడు. 'బృహన్నలా! భయమేస్తోంది. కాళ్ళూ, చేతులూ వణుకుతున్నాయ్ ఇంతమందిని ఒకేసారి ఎదిరించాల్సొస్తుందనుకోలేదు నేను. తెలియక వచ్చాను. నీకు పుణ్యముంటుంది రథం వెనక్కి తిప్పు' అని బ్రతిమాలాడు

అతని ఖంగారు చూసి బృహన్నల చిరునవ్వు నవ్వింది.

'......ఇప్పుడేగా నిమిషంలో గోవులను విడిపించుకు వస్తానని ఆడవాళ్ళందరి ముందరా ప్రతిజ్ఞ చేసొచ్చావు. ఇప్పుడే సైన్యాన్ని చూసి బెదిరిపోవడం బాగుంటుందా?' అంది.

'ఆడవాళ్ళు నవ్వినా నాకేం ఫరవా లేదు. ప్రాణాలతో ఇంటికి చేరితే సరి....' అన్నాడు ఉత్తరుడు.

శంఖాల ధ్వని విన్నా సైన్యం నడుస్తుంటే రేగిన ధూళి చూసినా అతను భయపడుతున్నాడు.

బృహన్నల నవ్వి 'నువ్విలా భయపడిపోవడం ఏమీ బాగాలేదు. ఎవరో వచ్చి మన ఆవుల్ని తోలుకుపోతుంటే చూస్తూ వూరుకోడానికి మనమేమైనా పిరికిపందలమా? అంతగొప్పది, ఇంత గొప్పది అంటూ సైరంధ్రి నా గురించి నీకు చెప్పింది. నువ్వేమో నీకు నేను తగిన తోడని పొగిడి తీసుకువచ్చావు. పురజనులంతా మనల్ని దీవించి పంపారు. ఇన్ని జరిగాక ఆవుల్నెవరికో వప్ప చెప్పి వట్టి చేతుల్తో తిరిగి వెడితే బాగుంటుందా! కాస్త ధైర్యం తెచ్చుకో' అంటూ రథాన్ని కదిలించింది.

'ఆవులు ఆవులు ఆవులు-నువ్వూ నీ ఆవులూ ఏమైనా నాకనవసరం నన్ను మాత్రం వెళ్ళిపోనీ' అంటూ రథం మీద నుంచి కిందకు దూకి పారిపోవడం మొదలుపెట్టాడు ఉత్తరుడు.

అది చూసే సరికి అసహ్యం వేసింది బృహన్నలకు. అతన్ని పట్టుకోవడానికి తనూ కిందకు దూకింది. బృహన్నల పరుగెడుతుంటే ఆమె ఒంటి మీది ఎర్రటి వస్త్రాలు గాలిలో తేలుతూ అగ్ని శిఖల్లా వున్నాయి. జుట్టు విడిపోయి నల్లత్రాచులా వుంది. పరుగెత్తి పరుగెత్తి చివరికి ఎలాగైతేనేం ఉత్తరుణ్ణి పట్టుకుంది. అతను చేతులెత్తి బృహన్నలకు దండం పెట్టాడు

'నన్ను విడిచిపెట్టు. మా అమ్మకు నేనంటే చాలా ఇష్టం. నా కోసం ఎదురు చూస్తూ వుంటుంది. వెయ్యి మాడల బంగారం, వజ్రవైడూర్యాలు, మంచి గుర్రాలు పూన్చిన రథం, పది మదపుటేనుగులు నేను ఇంటికి వెళ్ళగానే ఇస్తాను నీకు. నన్ను వదిలెయ్' అని పెద్దగా ఏడవడం మొదలుపెట్టాడు.

అతన్ని చూస్తే బృహన్నలకు నవ్వొచ్చింది.

'నువ్వేం కౌరవులతో యుద్ధం చెయ్యక్కర్లేదు. నాకు సారధిగా వుండు, చాలు. నీ కళ్ళెదుటే వాళ్ళందరినీ ఎలా చెదరగొడతానో చూడు' అని బలవంతంగా ఉత్తరుణ్ణి రథం ఎక్కించింది.

రథం శమీ వృక్షం వైపు పరుగెత్తింది.

'బృహన్నలా! మన రథాన్నీ జమ్మిచెట్టు దగ్గరకు తీసుకొచ్చావెందుకు?' అని అడిగాడు ఉత్తరుడు.

'పాండవులు తమ ఆయుధాలన్నీ కట్ట కట్టి ఈ చెట్టు మీద పెట్టారు. వాటిల్లో గాండీవం వుంది. అది ఒక్కటే తీసుకురా. కౌరవుల సంగతేమిటో తేల్చేద్దాం' అంది నవ్వుతూ బృహన్నల.

గబ గబ చెట్టెక్కాడు ఉత్తరుడు.

ఆయుధాల కట్ట విప్పాడు

అవన్నీ పెద్ద పెద్ద పాముల్లా కనిపించాయి.

భయపడుతూ చూచాడు.

చూస్తున్నంత సేపు అతని కాళ్ళు వణుకుతునే వున్నాయి.

'సారథీ! ఇదేదో కొండ చిలువలా వుంది. దీనికాంతిని చూడలేకపోతున్నాను...' అని భయంతో కళ్ళు రెండూ గట్టిగా మూసుకున్నాడు.

బృహన్నల తలపైకెత్తి '.....దాన్నే గాండీవమంటారు. దేవదానవ సమూహాలన్నిటినీ అర్జునుడు దానితో అవలీలగా జయించగలడు. ఈ విల్లును బ్రహ్మ నూరు వేల సంవత్సరాలూ, ప్రజాపతి అరవై నాలుగు వేల ఏళ్ళూ, ఇంద్రుడు నాలుగు వందల సంవత్సరాలూ, చంద్రుడు ఐదు వందల ఏళ్ళూ, వరుణుడు నూరు సంవత్సరాలూ ధరించారు. వరుణుడి దగ్గర నుంచి అగ్నిదేవుడు దీన్ని వేడుకపడి తీసుకున్నాడు. ఖాండవ దహనం చేసినందుకు మెచ్చుకుని అతనా విల్లును అర్జునుడికిచ్చాడు. అర్జునుడు దాన్ని అరవై అయిదు సంవత్సరాలు ధరిస్తాడు. ఆ గాండీవం త్రిలోక పూజ్యమైంది' అంది.

అంత చెప్పినా బృహన్నలెవరో తెలుసుకోలేకపోయాడు తెలివి తక్కువ ఉత్తరుడు.

'బృహన్నలా! ఇంత గొప్ప గొప్ప ఆయుధాలన్నీ ఇక్కడ పెట్టి పాండవులెక్కడికెళ్ళారు! వాళ్ళ జాడ తెలీడం లేదు పాపం' అన్నాడు గొంతు నిండా విషాదం నింపుకుని.

బృహన్నల అక్కడే చెట్టుకింద కూర్చుని మెల్లగా నవ్వుతూ 'నేనెవర్నో తెలుసా?' అంది.

'తెలీదు'

'నేనెవర్నో అయితే పాండవుల ఆయుధాలు ఇక్కడున్నాయని నాకెలా తెలుస్తుంది?'

'ఏమోమరి'

ఉత్తరుడు అమాయకంగా మొహం పెట్టాడు.

'తెలీకపోతే పోన్లే! చెట్టు మీద వున్న గాండీవం, బంగారు రెక్కల బాణాలు వున్న అమ్ముల పొదులూ, కవచ ఖడ్గాలూ తీసుకుని నువ్వు కిందకు దిగిరా' అంది బృహన్నల.

ఉత్తరుడు వాటిని తీసుకుని, మిగిలినవి అక్కడే పెట్టి కిందకు దిగాడు.

బృహన్నల రాకుమారుణ్ణి దగ్గరకు పిలిచి 'నీకో సంగతి చెప్పనా' అంది.

రాకుమారుడు ఆత్రంగా 'చెప్పు' అన్నాడు.

'పాండవులు మీ పట్టణంలోనే వున్నారు' అంది బృహన్నల.

ఉత్తరుడు ఆశ్చర్యపోతూ బృహన్నల కేసి చూశాడు.

'........పాండవులు పన్నెండేళ్ళు అరణ్యవాసం చేశారు. పదమూడవ ఏడు అజ్ఞాతవాసం చేస్తూ మీ దగ్గరే వున్నారు' అంది బృహన్నల. ఉత్తరుడు చకితుడయ్యాడు.

బృహన్నల ఎవరో అడగాలనిపించి, అడగబోయి చేతకాక వూరుకున్నాడు.

'ఇవిగో నీ ఆయుధాలు' అని ఉత్తరుడు బృహన్నల చేతికిచ్చాడు.

(ఇంకా వుంది)



ప్రశ్నావళి

— కె. రామలక్ష్మి

కె సత్యవల్లి, పెనుగొండ

పాత రోజుల్లో దొంగతనం చేస్తే మెడకు గుదిబండ తగిల్చేవారట మరి యువతుల హృదయాలను దొంగిలిస్తే?

★ పెళ్ళాం అనే గుదిబండ తగులుకుంటుందండీ బాబూ– మెడకి! (అయితే ఇదంత ప్రమాద కరమైనది కాదు– సులభంగా వదుల్చుకుంటున్నారు కద– యీ రోజుల్లో!

ఒక స్త్రీ ప్రేమించిన వ్యక్తిని ప్రియుడు' అంటుంది పెళ్ళి చేసుకొంటే 'భర్త' అంటుంది మరి ప్రేమించి పెళ్ళి చేసుకొంటే ఏమని ఎలవాలి?

★ ప్రియతమా? అనదా??

నాది నీది అనే సమస్య లేకుండా మానవుడు రాణించ గలడా?

★ ఎలా? నా/ నీ లేకుంటే – సన్యాసుల్లో కలవాలి!

ఆత్మాభి మానానికి అహంబావానికి అంతరం ఏమిటి?

★ ఆత్మాబిమానం – తనపై తన కున్న నమ్మకం అయితే అహంభావం – తనని మించిన వారుండ రన్న తలవాపు నిజమైన కళాకారులకి రెండూ వుండడం సహజమే

ప్రేమకు ఫుల్‌స్టాప్ ఎక్కడ?

★ వుండదు

మానవుడు ఆశావాది కాకపోతే?

★ సమాజమే వుండదు

శ్రీ కొండ నవీన్, గూడూరు

అభివృద్ధి చెందిన దేశాలు ముఖ్యంగా పాటించినది – మేదావుల సహకారం సామాన్యులకు అందుబాటులో వుండడం కాని అభివృద్ధి చెందుతున్న దేశాలకి ఎవరి సహాయం కావాలి?

★ మేదావులదే కాని ఏం లాబం ఇలాంటి చోట మేదావులని జేబులో పడేసుకుని సామాన్యులకి దూరంగా అదికారం దూరంగా వుంచుతారు పబ్బం గడుపు కొంటారు అందుకే అబివృద్ధి చెందిన దేశాలు – అబివృద్ధి చెందుతూనే వుంటాయి అబివృద్ధి చెందవలసిన వలా నత్తనడకలు నడుస్తూనే వుంటాయి

శీలం నరసింగరావు, అలమండ సంత

మీ పార్టీ నాయకు లెవరు?

★ ఇంకా పార్టీ పెట్టందే?

రాజకీయంపై మీ అభిప్రాయం ఏమిటి?

★ రాజకీయాలు హుందాగా వుండాలి తెలివిగల వారి చేత వుండాలి సహృదయుల అండదండలు కల్గి వుండా లి అప్పుడే అవి ప్రజానీకానికి కొంతైనా దగ్గిరగా వుండి పని చేస్తాయి కాని ఇలాంటి రాజకీయాలు – అరుదు

వి. వి. ఎల్ రావు, హైదరాబాదు

● గెలుపు చేతి కందాలంటే ఏం చేయాలి కె రా గారూ?

★ జాగ్రత్త పడాలి ముందు, సార్, "పట్టుకో దలచిన పక్షిని భయపెట్ట కూడదని కదా అంగ్ల సామెత'

● మనిషి కోరికలన్నీ తీరితే ఎలా వుంటుంది?

★ సగం తీరినా మనిషి కష్టాలు– డబులవుతాయి! ఇక పూర్తిగా తీరితే– చెప్పాలా?!

పోలోజు వెంకటాచారి, హైదరాబాదు

● నేటి పరిస్థితులలో విద్యార్థులలో అశాంతికి కారణం ఏమిటంటారండీ?

★ పుస్తకాల బరువేగాని బుర్రకి పనిలేక పోవడం– మార్కుల వేటేగాని విజ్ఞాన సముపార్జనకు స్థానం లేకపోవటం, చదువయ్యాక చేసేదేమీ లేదని– తెలిసి పోవటం

● పద్దెనిమిదేళ్ళకే ఓటు హక్కు లాభం ఎవరికి? నష్టం ఎవరికి?

★ లాబం మొత్తం రాజకీయ వేత్తలకి నష్టం బాద్యత తెలియని– పట్టించుకోని పద్దెనిమిదేళ్ళ కుర్రకారుకి

● నేటి యువత భరతమాత గుండెల్లో రేపుతున్న కలత?

★ నిజమే– మొన్న యువజనోత్సవాల 'వైభవం' విన్నాం కద ●

"ఆత్రేయ"కు నివాళి
నాకు నచ్చిన "మనసు పాట"



"రేపంటి రూపం కంటి పూవింటి తూపులవంటి
నీకంటి చూపుల వెంట నా పరుగంటి!"
చిత్రం : మంచి-చెడు
గాయనీ-గాయకులు : ఘంటసాల, పి. సుశీల,
నటీనటులు : ఎన్.టి. రామారావు, బి. సరోజాదేవి.

గొడవర్తి సూర్యమోహనరావు,
ముంగండ.

"మనసు గతి ఇంతే
మనిషి బ్రతుకింతే"
చిత్రం: ప్రేమనగర్
నటుడు : అక్కినేని నాగేశ్వరరావు
గాయకుడు : ఘంటసాల
"మనసు లేని బ్రతుకొక నరకం"
చిత్రం : సెక్రటరీ
నటుడు : అక్కినేని నాగేశ్వరరావు
గాయకుడు : రామకృష్ణ

పొన్నలూరి జానకిరామ్,
గుంటూరు.

"నీకోసం వెలసింది ప్రేమమందిరం"
చిత్రం : ప్రేమనగర్
నటులు : అక్కినేని నాగేశ్వరరావు, వాణిశ్రీ
గాయకులు : ఘంటసాల, పి. సుశీల

సిహెచ్. సత్యనారాయణ,
(పాలకొల్లు)

"ముద్దబంతి పూవులో
మూగ కళ్ల వూసులో"
చిత్రం : మూగమనసులు
నటుడు : అక్కినేని నాగేశ్వరరావు
పాడినవారు : ఘంటసాల

కె. సత్యనారాయణ,
పెనుకొండ.

"పాడమనినన్నడగ వలెనా
పరవశించి పాడనా"
చిత్రం : డాక్టర్ చక్రవర్తి
గాయని : పి. సుశీల
నటి : గీతాంజలి

చయనం మహాలక్ష్మి,
చీరాల.

"నవ్వుతూ బ్రతకాలిరా
తమ్ముడు
నవ్వుతూ చావాలిరా"
చిత్రం : మాయదారి మల్లిగాడు
పాడినవారు : ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం
నటుడు : కృష్ణ


టి. శ్రీనివాసరావు, (తుని)

"ప్రేమ ఎంత మధురం
ప్రియురాలు అంత కఠినం"
చిత్రం : అభినందన
గాయకుడు : ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం
నటుడు : కార్తీక్

కె. ప్రభాకరరావు,
భద్రాచలం.

"ప్రేమ లేదనీ-ప్రేమించరాదనీ"
చిత్రం : అభినందన
పాడినవారు : ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం
నటుడు : కార్తీక్

మహర్షి (కొత్తగూడెం)



ఈ బ్రతుకు నీకొద్దు చెల్లీ!



జోగారావు సుందానె

అందరూ నిద్రపోతున్నారు. సుమ లేచింది. చప్పుడు కాకుండా గదిలోనికి వెళ్ళింది. సూట్‌కేస్‌ని తీసుకుంది. పిల్లిలా నడుస్తూ యింటి తలుపు తీసి బయటకు అడుగుపెట్టింది. ఎదురుగా పెంపుడుకుక్క కనిపించింది. దానికి "ఉష్" అంటూ నోరు మూయించింది వెనుతిరిగి చూసింది. యింటివాళ్ళకు ఎటువంటి అనుమానం రాలేదు.

సుమ నడుస్తోంది

మధ్యలో వెనక్కి తిరిగి చూస్తూ గబగబా నడుస్తోంది

నిశ్శబ్ద వాతావరణంలో తను పోతున్న సంగతి ఒక్కసారి జ్ఞాపకానికొచ్చి సుమ ఒళ్ళు జలదరించింది అయినా ధైర్యాన్ని కూడగట్టుకొని అడుగులు వేస్తోంది

స్టేషను దగ్గరకు వచ్చింది

ఆరో నెంబరు ప్లాట్‌ఫారంపై కోరమండల్‌ఎక్స్‌ప్రెస్ సిద్ధంగా వుందని అనౌన్సుమెంటు వినిపించింది గబగబా బుకింగ్ కౌంటర్‌కు వెళ్ళి మద్రాసుకు ఒకటిక్కెట్టు తీసుకుంది పరిగెత్తుతున్నట్టే పోయి జనరల్ కంపార్టుమెంట్లోకి అడుగెట్టింది బండి కదిలింది

"హమ్మయ్య" అని వూపిరి పీల్చుకుంది

★ ★ ★ ★ ★

వెండర్ల అరుపులతో నిద్రలేచిన సుమ అటూ యిటూ చూసింది సూట్‌కేస్‌ని ఎవరో ఎత్తుకుపోయారు

ఆమె మెదడు మొద్దుబారింది ఏం చెయ్యాలో తోచడంలేదు

అది మద్రాసు స్టేషను

బయటకు అడుగుపెట్టిన సుమ అక్కడి వాతావరణం చూసి అయోమయంలో పడింది ఏంతోచక తత్తరబిత్తరవుతోంది

ఒంటరిగా నిలబడ్డ అందమైన సుమ దగ్గరకు ఒక

వ్యక్తి వచ్చి అడిగాడు "ఎక్కడికెళ్ళాలమ్మా?"

అర నిముషంపాటు తడబడింది సుమ.

"టి. నగర్‌కా?"

అందమైన ఒంటరి అమ్మాయిలు చెప్పే అడ్రసు సాధారణంగా టి. నగర్. సినీ నటి కావాలన్న ఉద్దేశ్యంతో మద్రాసు వచ్చేవాళ్ళు ప్రతిరోజు కోకొల్లలు.

అవునన్నట్టు తలూపింది.

"ఎవరింటికి?"

"ప్రముఖ నటి వందనగారింటికి"

"ఓహో అలాగా, రండి నేను తీసుకెళ్తాను"

ఆమె జంకింది ఒక్క క్షణం. ఒక అపరిచిత వ్యక్తి రమ్మనగానే వెళ్ళిపోవడం...

"ఫర్వాలేదు రండి.... వందనగారిల్లు నాకు తెలుసు"

సుమ అతన్ని తేరిపార చూసింది. ఇతన్ని నమ్మి వెంటవెళ్ళాలా?

అసలీ నగరమే తనకి క్రొత్త... ఎవరో ఒకరి సహకారం తీసుకోవడం తప్పనిసరి.

అతడు సుమని 'టీ' స్టాల్ వద్దకు తీసుకెళ్ళాడు. 'టీ' యిచ్చాడు.

ఆమె తాగనంది. "మీరు నీరసంగా వున్నారు- ఫర్లేదు త్రాగండి" అన్నాడు.

మొహమాటపడుతూనే త్రాగింది సుమ.

అతడు 'టీ'స్టాల్‌వాడితో మాట్లాడుతున్నాడు. వాడు సుమని చూసి నవ్వుతున్నాడు. ఆమెకు సిగ్గువేసింది. ఆ నవ్వు తనని అవమానపరుస్తున్నట్టు అనిపించింది.

ఇంతలో ఒక మీసాలవాడు సుమదగ్గరగావచ్చి నఖశిఖ పర్యంతం చూసి అతని దగ్గరగా వెళ్ళి ఏదో మాట్లాడి భుజం తట్టి వెళ్ళిపోయాడు. సుమకు భయమేసింది. వీడు తననేమైనా చేస్తాడా?

అతడు ఒక ఆటో బేరమాడాడు సుమ ఆటో ఎక్కింది. మద్రాసునగర రోడ్ల మీదుగా ఆటో దూసుకు పోతోంది.

వందనగా రిప్పుడు యింట్లో వుండరు... ఇంతకీ మీరు సినీ నటికావాలని వచ్చారా?"

సుమ నిశ్శబ్దంగా వూరుకుంది.

"నాకు తెలుసులెండి మీలాంటి అందమైన అమ్మాయిలు మద్రాసు ఎందుకొచ్చేది"

సుమకు ఏమీ తోచడంలేదు. తనుగాని ట్రాప్ చెయ్యబడ్డం లేదుగదా?

వీడు తనని...

ఆటో ఒక స్టూడియో ముందు ఆగింది.

మీటర్‌చూసి తనే డబ్బులు చెల్లించాడు.

"మీ రిక్కడే వుండండి..... నేను గేట్‌మెన్‌తో మాట్లాడివస్తాను" అన్నాడు అతడు.

ఆ తర్వాత గేట్‌మెన్‌తో ఏదో మాట్లాడివచ్చి "రండి" అంటూ స్టూడియోలోకి అడుగుపెట్టాడు.

తిన్నగా ఒక స్థలానికి తీసుకెళ్ళాడు. అక్కడ అట్టతో తయారుచేసిన బిల్డింగ్ వుంది, ఆ ప్రదేశం బాయ్. లైట్స్‌మేన్. టెక్నీషియన్లు. డైరెక్టర్లతో సందడిగా వుంది. మూలగా ప్రముఖ నటి వందన మ్యాగజైన్ చదువుతూ కన్పించింది.

అతడు సుమను అక్కడకు తీసుకెళ్ళాడు.

"నమస్తే"

తలెత్తి చూసింది ప్రముఖ నటి వందన.

"ఈమె మీకోసం వచ్చింది"

"నేనండి సుమని... మీతో గత మూడేళ్ళుగా ఉత్తరాలు..."

"ఓ నువ్వా?... ఏమిటి విశేషం... బాగున్నావా?" అంటూ ఆప్యాయంగా పలకరించి-

'కూర్చో' అంటూ కుర్చీ చూపించింది.

"నేనొస్తానండి" అంటూ ప్రముఖ నటి వందనకు నమస్కరించి వెళ్ళిపోయాడు అతడు.

ఇంతలో 'షాట్ రెడి' అంటూ వచ్చి చెప్పాడు అసిస్టెంట్ డైరెక్టర్.

"ఇక్కడే కూర్చో సుమా, వస్తాను నేను" అంటూ షాట్‌లోకి వెళ్ళింది నటి వందన.

సుమ అక్కడి భారీ సెట్టింగులను చూసి ఆనందంతో ఉక్కిరి బిక్కిరయ్యింది. తన అభిమాన నటి వందన నటన ప్రత్యక్షంగా అతి దగ్గర్నుండి చూసే అవకాశం లభించినందుకు ఉబ్బితబ్బిబ్బయింది. ఆమె కళ్ళ ముందు బంగారు భవిష్యత్తు మెదిలింది.

నవచిత్ర ప్రొడక్షన్స్ వారి కొత్త సినిమా ద్వారా నటిగా పరిచయమై... చక్కగా నటించి.... చిత్రం హిట్టయితే.... తను అగ్రశేణి తారగా వెలిగి....

గొప్పపేరు ప్రఖ్యాతులు ఓహ్ బ్రహ్మాండమైన పగటికలల మధ్య ఊగిసలాడుతోంది సుమ

లంచ్ బ్రేక్

నటివందన వచ్చి కుర్చీలో కూర్చొని అడిగింది– చెప్పమ్మా ఏమిటి విశేషాలు

నవచిత్ర ప్రొడక్షన్స్ వారు క్రొత్త నటీనటులు కావాలని ప్రకటించారు – గ్లామర్ విషయానికొస్తే మీరు నన్ను ప్రస్తుతం చూస్తునే వున్నారు టేలెంట్ అంటే నాకు స్కూలు నాటకాల్లో అనుభవముంది ఉత్తమనటిగా బహుమతులు కూడా లభించాయి అంది సుమ

అంటే నువ్వు సినీ నటికావాలని వచ్చావన్నమాట అడిగింది నటి వందన అంతా విని

అవునండీ ఈ విషయంలో మీ సహకారం తప్పకుండా లభిస్తుందని చిరునవ్వు నవ్వింది నటి వందన

అది సరేలే నువ్వు టెన్త్ క్లాస్ ఫైనల్ పరీక్ష యిచ్చినట్లు గతంలో ఉత్తరం రాసినట్లు గుర్తు ఏమయింది

ఇంకా రిజల్ట్స్ రాలేదండి

మీ తల్లి దండ్రులెలావున్నారు?

బావున్నారండి అంటూ, ఏమిటీ అసందర్భ ప్రసంగం అనుకుంది సుమ

లంచ్ బ్రేక్ తర్వాత మరో అరగంట షూటింగుంది– అది పూర్తి చేసుకొని మనం బయల్దేరుదాం అన్నట్లు నువ్వేమైనా తిన్నావా?

ఈ బ్రతుకు నీకొద్దు చెల్లీ

తిన్నానన్నట్లు తలూపింది సుమ

నీ వాలకం చూస్తుంటే, నువ్వు ఏమీతిననట్లు కన్పిస్తున్నావ్ అంటూ 'బాయ్ అని కేకవేసి ఈమె కోసం ఏదైనా టిపిన్ తీసుకురా అంది

బాయ్ టిఫిన్ తెచ్చాడు నటి వందన బలవంతం మీద సిగ్గు పడుతూనే టిపిన్ చేసింది సుమ షూటింగ్ మొదలయింది అరగంట తర్వాత పద సుమా అంది నటి వందన

* * * * * *

చిన్నసైజు బంగళా ముందు కారు ఆగడం చూసి ఒక్కసారి ఆశ్చర్య పోయింది సుమ

తన అబిమాన నటి చలన చిత్ర పరిశ్రమకి 'అగ్రనటి యింత చిన్న సాదా బంగళాలో నివసిస్తుందా? అనుకుంది

కారు రాకను గమనించిన ఒక మధ్య వయస్కురాలు బంగళా నుండి పరుగెత్తుకొనివచ్చి నమస్కారం అమ్మగారు అంది

నటి వందన కారులో నుండి దిగింది

ఇంతలో మరికొంతమంది ఆడవాళ్ళు వచ్చి నమస్కరించారు వారికి చిరునవ్వుతో ప్రతి నమస్కరిస్తూ బంగళాలోకి ప్రవేశించింది అక్కడ చాలా మంది ఆడవాళ్ళున్నారు కొందరు ఇరవై పాతికేళ్ళ వయసు వారు మరి కొందరు నలభై పైపడిన వారు ఇంకొందరు అరవైలో పడిన వారు యిలా

ఎలావుంది అలివేణికి అడిగింది నటి వందన

ప్రస్తుతానికి బాగానే వుందమ్మగారు

జ్వరం పూర్తిగా తగ్గిందా ఏదీ అంటూ ప్రశ్నించింది • మధ్యవయస్కురాలు నటి వందనను అలివేణి దగ్గరకు తీసుకెళ్ళింది ఆమె మెషనుపై ఏదో కుడుతోంది

ఇప్పుడే జబ్బుపడి లేచావు కొంచెం విశ్రాంతి తీసుకుంటే మంచిది లె లే వెళ్ళి కాస్త చేరగిలబడు ఆయాసం వస్తుంది అంది నటి వందన అలివేణి లేచి నటివందనకు నమస్కరిస్తూ వెళ్ళిపోయింది

ఏమైనా డబ్బు కావాల్సి వుంటుందా? అడిగింది, నటి వందన

ప్రస్తుతానికి అక్కర్లేదమ్మా

అవసరమయినపుడు ఆలస్యం చేయక వెంటనే కబురు పంపు ఇక నే వస్తాను అంటూ బయల్దేరింది నటి వందన

అక్కడున్న ఆడవాళ్ళందరూ ఆమెకు వీడ్కోలు చెప్పారు

సుమకిదంతా అయోమయంగా వుంది ఏమీ అర్థం కావడం లేదు

కారులో అడిగింది సుమ నటి వందనని వీరు

సినిమా తార కావాలని యిల్లూ వాకిళ్ళు, బర్త

సంసారం, తల్లిదండ్రుల్ని విడిచి పిచ్చి వ్యామోహంతో, తమ అందం మీద గొప్ప నమ్మకంతో మద్రాసు వచ్చి,వేషాలిప్పిస్తామని మోసం చేసే నాయాళ్ళ చేతుల్లో రకరకాలుగా వంచింపబడిన ఆడవాళ్ళు కొందరు ఎక్స్‌ట్రాలుగా జీవించడానికి ప్రయత్నించారు అయినా అక్కడ కూడా ఎన్నో విధాలా మోసపోయారు లెక్కలేనంత మంది ఫుట్‌పాత్‌ల మీద అడుక్కుంటున్నారు మరి కొంతమంది వేశ్యాగృహాల పాలయ్యారు వీరిని సక్రమ దారిలో పెట్టి క్రొత్త ఆశను మొలకెత్తించడం సాధ్యంకాని పని అయితే అందులో చిన్న భాగంగా నేను చేస్తున్న కృషి నీవు ఇందాక చూసిన ఆడవాళ్ళంతా ఈ సినిమా వ్యామోహంలో వంచితులే

అంతా విన్న సుమ గతుక్కుమంది కలలన్ని ఒక్కసారి పటాపంచలయ్యాయి ఏమీ తోచడం లేదు ఆమెకు


కారు ఒక చక్కటి రెండంతస్థుల బంగళాలోకి ప్రవేశించింది నటి వందన దిగి దగ్గరకు వచ్చిన పనిమనిషికి చెప్పింది ఈమెకు ఒక రూము ఏర్పాటు చెయ్యి అని ఆ పై సుమతో నువ్వు స్నానపానాదులు చేసి రెస్టు తీసుకో, నేను వస్తాను అంటూ రెండో అంతస్థులో ని తన గది వైపు వెళ్ళింది

ప్రయాణపు బడలిక తీర్చుకోవడానికి కళ్ళు మూసిన సుమకు, తెలివొచ్చే సరికి రాత్రి ఎనిమిదయింది భోజనానికి రమ్మని కబురొచ్చింది క్రింద డైనింగ్ హాల్లో నటి వందన సుమ కోసం ఎదురు చూస్తోంది సుమని ప్రక్కన కూర్చోబెట్టుకొని కొసరికొసరి వడ్డించింది- నటి వందన భోజనమైన తర్వాత తన గదిలోకి వెళ్ళింది సుమ

కొంత సేపటికి వందన వచ్చింది చేతిలో ఒక డైరీతో సుమ ప్రక్కనే మంచంపై కూర్చుంటూ సుమా, సినీనటి కావాలన్న ఉద్దేశ్యంతో యిక్కడి కొచ్చావు యీ సినీజనారణ్యం ఎలాంటిదో నీకు ఒక ఉదాహరణతో సహా చూపించాను ఇకయిది నాడైరీ ఒక్క మాటలో చెప్పాలంటే ఇది నా జీవితం నేనో గొప్ప నటిని ఎంతో సుఖంగా వున్నానని నువ్వు అనుకున్నావన్న సంగతి నాకు తెలుసు నువ్వే కాదు నా ప్రతి అభిమాని నన్ను యిలానే వూహిస్తారు- వూహిస్తున్నారు నేను నటిని కావచ్చు ముందుగా మనిషిని ఈ సినీజగత్తులోకి అడుగుపెట్టి నేనేం కోల్పోయానో, హంస పాన్పు అనుకొని బావిస్తున్న నా జీవితం ఎలాంటిదో నీకు తెలియాలి అందుకే నీకీడైరీ యిస్తున్నాను చదువు అంటూ డైరీ మంచంపైపడేసి వెళ్ళిపోయింది

సుమ ఆత్రంగా ఆ డైరీ విప్పి చదవ సాగింది

జూన్ పదహారు సినిమాల్లో నటిస్తాననగానే ఎగిరిపడి నానా రభస చేసిన నాన్న, నాకు కాస్త పేరు ప్రతిష్ఠలు రాగానే వెదుక్కుంటూ వచ్చాడు కనీసం తిట్టి గెంటివేద్దా మనుకున్నాను అయినా ఆ పని చేయలేక పోయాను అది నా అసమర్థతో లేక



తండ్రి మీద ప్రేమో చెప్పలేను

జూన్ ఇరవైతొమ్మిది చెల్లిని పట్టుకొని నాన్న నా దగ్గరకు వచ్చేసాడు చిన్నప్పుడే చనిపోయిన అమ్మను జ్ఞాపకానికి తెచ్చుకొని, ముఖ్యంగా రక్తం పంచుకు పుట్టిన చెల్లెలితో కలసి వుండే అవకాశం లభించినందుకు ఒక విధంగా సంతోషించాను

జూలై పద్నాలుగు నా వ్యవహారాలన్ని నాన్నే చూసుకోవడం మొదలు పెట్టారు జలాయిగా తిరిగే నాన్న, ప్రస్తుతం నా డబ్బుమీద అజమాయిషీ చలాయిస్తున్నారు

ఆగస్టు ఒకటి చెల్లెలి పెళ్ళి ప్రస్తావన తెచ్చాడు నాన్న నేను అభ్యంతరం చెప్పలేదు నా చెల్లెలు బ్రతుకు బాగుండటం కన్నా నాకు కావాల్సిందేముంది?

ఆగస్టు ముప్పయి ఒకటి ఇంగ్లీషు మందుల మధ్య నాన్న మునిగి తేలుతున్నాడు, డబ్బు నీళ్ళలా ఖర్చు చేస్తున్నాడు ఇప్పుడు నేనేం చెయ్యాలి?

సెప్టెంబరు పదిహేను త్రాగుడుకు అలవాటు పడ్డ నాన్న బారినుండి తప్పించుకోవడానికి సెక్రటరీని పెట్టుకున్నాను వ్యవహారాలన్నీ అతన్నే చూడమన్నాను

అక్టోబరు రెండు చెల్లెలికి సంబంధాలు చూస్తున్నాను వీలయినంత త్వరలో పెళ్ళి చేస్తే

అక్టోబరు పద్దెనిమిది చెల్లెలు లతకు సంబంధం చూసా ను అబ్బాయి డాక్టర్ మంచి ప్రాక్టీస్

నవంబరు పద్నాలుగు బ్రహ్మాండంగా జరిగింది చెల్లెలికి పెళ్ళి కాస్త రిలీఫ్ దొరికింది

డిశెంబరు అయిదు నాన్న డబ్బు కోసం ప్రాణాలు తీసేస్తున్నాడు గొప్ప అల్లరి పెడుతున్నాడు తలనెప్పిగా తయారయ్యాడు

డిశెంబరు ఇరవై ఏడు నాన్న యింత నీచానికి దిగజారుతాడని అనుకోలేదు కాల్‌షీట్లు యిప్పిస్తానని ప్రొడ్యూసర్ల దగ్గర డబ్బులు గుంజుతాడా?

జనవరి పదమూడు సునీల్‌ని చూస్తే మనసులో ఏదో అనిర్వచనీయమైన అనుభూతి ఫస్ట్‌నైట్ ఫస్ట్‌లవ్ అంటే యిదే నేమో.

జనవరి ఇరవై తొమ్మిది నా కోరిక విన్న సునీల్ ఆశ్చర్యపోయాడు నాకంత అదృష్టమా అన్నాడు అవును మరి అతనో వర్ధమాన హీరో నేనో అగ్రనటిని

ఫిబ్రవరి పదకొండు ఇతడు అసలు తండ్రి యేనా? కన్న కూతురు బ్రతుకు పాడు చేసే హక్కు యితనికున్నట్టు సునీల్‌ని త్రాగిన అవస్థలో పదిమంది ముందు యిష్ట మొచ్చినట్టు తిట్టి, అవమాన పర్చడం

ఫిబ్రవరి ఇరవై రెండు సునీల్ మొహం మాడ్చుకున్నాడు మాట్లాడడం మానేశాడు యీ బంధం తెగిపోయిందా?

ఫిబ్రవరి ఇరవై నాలుగు నా సొమ్ము తినేవాళ్ళే నన్ను ద్రోహం చేస్తున్నారు నాన్నకి అడిగినంత డబ్బిస్తే నా జోలికి రావడం మానుకుంటాడేమో?

ఫిబ్రవరి ఇరవై ఎనిమిది భగవాన్ కన్నతండ్రి నోట ఈ మాట మల్టీస్టార్ ఫిలిం కావచ్చు

మరింత పేరు రావచ్చు అలాగని టైటిల్ రోల్ కోసం ప్రొడ్యూసర్ ప్రక్కన పడుకోవాలట

మార్చి మూడు క్రొత్త ప్రొడ్యూసర్లు వచ్చి అర్ధనగ్నంగా నటిస్తే కోరినంత పారితోషికం యిస్తామన్నారు నా వల్ల కాదన్నాను నాన్న యిష్టమొచ్చినట్లు తిడుతూ గుండెలో గునపాలు దించాడు

మార్చి తొమ్మిది నాకు ఒక తోడు కావాలి నేనీ జీవితంలో అలసిపోయాను అన్ని సమయాల్లో చక్కటి సలహాలిచ్చే నా సెక్రెటరీ సుధాకర్‌నే పెళ్ళి చేసుకుంటే

మార్చి ఇరవై ఒకటి నాన్నకు నేను సుదాకర్‌ని చేసుకోబోతున్న విషయం ఎలా తెల్సింది? అయినా యితడు తండ్రి కాదు నరరూప రాక్షసుడు లేకపోతే మరేమిటి? నేను చెడుతిరుగుళ్ళు తిరుగుతున్నానని అందరితో చెబుతాడా?

ఏప్రిల్ పదహారు మైగాడ్ ఏమిటీ శిక్ష? ఇతడు తండ్రి రూపంలో దాపురించిన కసాయవాడు లేకపోతే నా గుండెను ఈ విదంగా చిత్రవద చేస్తాడా? నాకూ సుదాకర్‌కి తొడ సంబందం వుందని కట్టుకథ చెప్పి ఆబూతు పత్రిక దగ్గర మందు పార్టీకి డబ్బులు వసూలు చేస్తాడా?

ఏప్రిల్ ఇరవైతొమ్మిది నా పరువు గంగలో కలసిపోతోంది నాన్నను నిలదీసి అడిగాను అసలు ఏమిటి నీ ఉద్దేశ్యమని నువ్వు పెళ్ళి చేసుకుంటే నీ

ఈ బ్రతుకు నీకొద్దు చెల్లీ

అందం తగ్గిపోతుంది రూపంలో మార్పులొస్తాయి నీకు రాబడి తగ్గిపోతే నేనెలా బ్రతకాలంటాడు ఏం లాజిక్ పేరాన్న ముక్కలంటారు వీరేనా?

మే ఇరవై జీవితం నిస్సారంగా నిస్తేజంగా సాగిపోతోంది అసలెందుకీ బ్రతుకు? మాతృత్వపు అనుభూతుల్ని పొందలేని జన్మ ఒక జన్మేనా? ఎవరి కోసం బ్రతకాలి? అసలేమిటి ఈ బ్రతుక్కి అర్థం?

జూన్ ఒకటి ఏ పని చేయడానికి బుద్ధి పుట్టడం లేదు ఇక్కడ్నుండి పారిపోవాలనిపిస్తోంది ఆచూకీ తెలియనంత దూరంగా

డైరీ చదువుతున్న సుమ నిద్రలోకి జారిపోయింది

* * * *

తెల్లవారింది నిద్ర లేచిన సుమ స్నానపానాదులు ముగించి తిరిగి గదిలోనికి వచ్చేసరికి ఎదురుగా కన్పించిన తల్లిదండ్రుల్ని చూసి అవాక్కయింది ఆశ్చర్యపోయింది "నేనే పిలిపించాను సుమా. ఈ డైరీ చదివిన తర్వాత కూడా నువ్వు యింకా ఈ ముళ్ళ జీవితానికి యిష్టపడతావని నేను అనుకోవడం లేదు నా మాట విని తల్లితండ్రులతో తిరిగి వెళ్ళిపో బుద్ధిగా చదువుకో పెళ్ళి చేసుకుని హాయిగా సంసార జీవితం గడుపు ఈ ముళ్ళ దారిలో అరిటాకు వంటి నీ జీవితం చిన్నాభిన్నమౌతుంది గాని చిరునవ్వులు చిందించలేదు అనుభవాల పాఠాల ద్వారా చెబుతున్న ఈ మాటల్ని విను చెల్లీ ఇవి నగ్న సత్యాలు పచ్చి వాస్తవాలు ఈ బ్రతుకు నీకొద్దు' అంటూ గురవయ్యా టిక్కెట్లేవి అడిగింది నటి వందన

టిక్కెట్లిచ్చాడు గురవయ్య ఆపై 'అమ్మా' అంటూ నసిగాడు

"ఓహో నీకు ఈ నెల జీతం యింకా యివ్వలేదు కదూ సెక్రటరీకి నేను చెప్పినట్లు చెప్పి డబ్బులు తీసుకో" అంది నటి వందన

గురవయ్యనే చూస్తోంది సుమ

"నిన్ను మద్రాసు స్టేషను నుండి నా దగ్గరకు తీసుకొచ్చిన వ్యక్తి యితను నీలాంటి వాళ్ళు ఈ సినీ జనారణ్యంలో క్రూరమృగాల బారి పడకుండా ఉండాలనే ఉద్దేశ్యంతోనే, ఓ యిద్దర్ని నెలసరి జీతాల మీద అక్కడ నియమించాను ఎవరైనా ఒంటరి అమ్మాయిలు మద్రాసు స్టేషన్లో దిగితే వీరు సరాసరి నా దగ్గరికే తీసుకొస్తారు ఇక నువ్వు బయల్దేరు అవతల ట్రైన్‌కి టైమవుతోంది మీ తల్లితండ్రులు తప్పకుండా వస్తారనే నమ్మకంతో టిక్కెట్లు కూడా తీయించాను వీరిని భద్రంగా ట్రైన్ ఎక్కించు గురవయ్య" చెప్పింది నటి వందన


"నన్ను క్షమించు అక్కా" అంది సుమ

నటి వందన సుమ నుదుటిపై ముద్దు పెట్టుకొని వీడ్కోలు పలికింది కారు బయల్దేరింది ○

సరి "కొత్త" శీర్షిక ప్రారంభం!

హల్లో డాక్టర్! నేనేం చెయ్యాలి?

డా. కొత్త రవీంద్రబాబు



పి. వెంకటాచారి, బోడుప్పల్

హైస్కూలు స్థాయిలో సెక్స్ ఎడ్యుకేషన్ అవసరమా? యువతపై నేడొస్తున్న రచనల ప్రభావం ఏమిటి?

సెక్స్ ఎడ్యుకేషన్ అవసరమే! పాత రోత కొత్త వింత అన్నట్టు యిప్పుడొస్తున్న రచనలను యువత వెర్రి గబడి చదువుతున్నారు. చదవడం మినహా పెద్దగా ప్రభావితులవుతున్నారనుకోడంలేదు. అయితే యువతకు నచ్చేట్లు రాయాలనే తపనతో రచయితలు తల్లకిందులవుతున్నారు.

పి. జగన్నాథరావు, పెద్దాపురం.

నిరాశతో కృంగిపోతున్న యువతకు మీ సందేశం?

సోమరితనం కన్నా వ్యసనం లేదు! మీకు మీ చుట్టుపక్కలవున్నవారికి ఉపయోగపడే పని చేస్తుంటే చాలు - మన దేశం తప్పక అభివృద్ధి పథంలో ముందంజ వేస్తుంది.

ఏ. సత్యనారాయణ, బసవాపురం.

నాకు 19 సంవత్సరములు. 4 అడుగుల 6 అంగుళాలు మాత్రం వుంటాను.

రాక్సిన్ బిళ్లలు రోజుకు రెండు చొప్పున రెండు మూడేళ్లు వాడండి. సరి అయిన డాక్టరును సంప్రదించండి.

జి. బాబూరావు, శ్రీకాకుళం.

అన్నం తినాలనిపించదు. కడుపులో తిప్పుతుంది.

బెస్టోజైమ్ సిరప్ భోజనం తర్వాత చెంచా మందు నీళ్లు కలిపి తీసుకోండి. ఉపశమనంగా లేకపోతే డాక్టరును సంప్రదించండి.

ఎం.ఆర్., విశాఖపట్నం.

నాకు 22 సంవత్సరములు. హస్తప్రయోగం అలవాటు ఉన్నది. పెళ్లి చేసుకోవాలనుకున్న అమ్మాయితో కలువలేకపోతున్నాను.

మీ అలవాటు గురించిన న్యూనతాభావం కొంత, తప్పు పని చేస్తున్నానేమోనన్న భయం కొంత మిమ్మల్ని మానసికంగా కృంగదీస్తున్నాయంతే!

న్యూనతాభావం పోగొట్టుకుని ఎంచుకున్న అమ్మాయిని వివాహం చేసుకోండి. మీ జీవితం సాఫీగా పట్టాలమీద దొర్లే రైలులా సాగిపోతుంది

కె.ఎస్. మోహన్, తెనాలి.

నత్తి, వణుకు, దడ, కంగారు, నరాల బలహీనత.

ముందు ఒంటరిగా వున్నప్పుడు బిగ్గరగా మాట్లాడడం అలవాటు చేసుకోండి. నత్తిపోయిన తర్వాత యితరుల ముందు అంటే యిద్దరో ముగ్గురో వాళ్లముందు మాట్లాడడం, చదవడం అలవాటు చేసుకోండి. క్రమేపీ భయంపోయాక ఇతరుల ముందు మాట్లాడండి

కాఫీ, టీ, సిగరెట్టు మాని మనసు ప్రశాంతపరచుకుంటే నరాల బలహీనత తగ్గిపోవచ్చు.

కె.వి. ప్రసాద్, రాజమండ్రి.

అనుమానం, భయం ఎక్కువ.

డెప్సొనిల్ 25 మిల్లిగ్రాముల బిళ్ల రాత్రిపూట వేసుకోండి నెల రెండు నెలల్లో మార్పు కనపడవచ్చు.

కె. రాంబాబు, తాడికొండ.

అంగం లోపల చిన్నగుల్లలు ఏర్పడి కొరుక్కు పోతున్నట్లు ఉన్నది ఎన్ని మందులు వాడినా తగ్గడం లేదు

వి.డి. ఏమైనా వుందేమో డాక్టరుగారిచేత చూపించుకోండి. వి.డి. లేకపోతే గుల్లల వలన ప్రమాదం లేదు.

వి. శంకర్, ద్రాక్షారామం.

మీసం సరిగా రాలేదు. అందుకు హస్తప్రయోగం కారణమా? న్యూనతకు గురిఅవుతున్నాను.

మీ అలవాటుకు మీసం రాకపోవటానికీ సంబంధం లేదు. న్యూన తపడవద్దు.

కొంత మందిలో ముఖంమీద వెంట్రుకలు తక్కువగా వుంటాయంతే!

షేక్ ఆరిఫ్ బాషా, నెల్లూరు.

నా మిత్రుని వయసు 24 సంవత్సరములు. హస్తప్రయోగం అలవాటయింది. అంగస్తంభన తర్వాత వంకరగా వుండి శీఘ్రస్కలనం అవుతుంది. వివాహం నిశ్చయించారు.

మీ స్నేహితుడు న్యూనతాభావం పోగొట్టుకుని వివాహం చేసుకోవచ్చు. అంగం వంకరగా వున్నట్లు కనిపించినందుకు భయపడనవసరం లేదు. వివాహానంతర శీఘ్రస్కలనం వలన ఇబ్బంది కల్గితే తగిన సలహా ఇస్తాను - నా దగ్గరకు వస్తే - లేదా మీ దగ్గర్లో ఎవరైనా సైకియాట్రిస్టుకు చూపించండి.

కె. ఆర్. ప్రసాద్, వేల్పూరు

ప్రశ్న. బిడ్డకు తండ్రి నేనో కాదో ఎలా తెలుసుకోవాలి?

జవాబు: మెడికల్ కాలేజీలో ఫారెన్సిక్ ప్రొఫెసర్‌ను కలవండి. మీది నిష్కారణ సందేహమని అనుకుంటున్నాను.

ఎ. రమాదేవి, నర్సరావుపేట

ప్రశ్న. మధుమేహం వుంది. థైరాయిడ్ ఆపరేషన్ జరిగింది. కీళ్ళ నొప్పులకు మందు చెప్పండి.

జవాబు: ఇండో కేప్ ఎస్ ఆర్ రోజా వొక గొట్టం వేసుకోండి. కొన్ని ఇంగ్లీషు మందులు, కొన్ని ఆయుర్వేద మందులు వాడడం మంచిదికాదు.


నివాస్, కాకినాడ

ప్రశ్న : నా ముక్కు బాగాలేదు. ప్లాస్టిక్ సర్జరీ ఎక్కడ చేస్తారు? ఎంత ఖర్చవుతుంది?

జవాబు: ప్లాస్టిక్‌సర్జన్స్ గవర్నమెంట్ హాస్పిటల్‌లోనూ, ప్రైవేట్‌గానూ వున్నారు. విజయవాడలో యిద్దరున్నారు. డాక్టరు రాజారావు, డాక్టరు లక్ష్మి. ప్రైవేట్ ప్రాక్టీషనర్స్ అయితే డబ్బు విషయం ముఖాముఖిగా మాట్లాడుకోండి.

○

మీ ప్రశ్నలు శీర్షిక పేరు రాసి మీ పేరు, పూర్తి చిరునామాతో కార్డుమీద ఆంధ్రసచిత్ర వారపత్రిక, గాంధీనగర్, విజయవాడ - 3కి పంపాలి. ప్రశ్నలు క్లుప్తంగా, సూటిగా వుండాలి. - ఎడిటర్.



పదవులొద్దు అంటున్నపఠాన్ దొర!

క్రికెట్ ఆటే తన జీవిత సర్వస్వమని భావించే పాకిస్తాన్ క్రికెట్ హీరో ఇమ్రాన్ ఖాన్ రాజకీయాల్లోకి ప్రవేశించనంటున్నాడు

రాజకీయ రంగం కంటే క్రికెట్ రంగమే తనకు యిష్టమంటున్న ఇమ్రాన్ ఖాన్ వివిధ విషయాలపై వెలిబుచ్చిన అభిప్రాయాలు చూస్తే అతని వ్యక్తిత్వం ఏమిటో యిట్టే అర్థమైపోతుంది.

బౌలింగ్ లోనే కాకుండా బ్యాటింగ్ లో కూడా విశేషమైనప్రతిభ కనబరిచి తన దేశానికి మంచికీర్తి ప్రతిష్టలు ఆర్జించిపెట్టిన ఇమ్రాన్ ఖాన్ గత రెండు సంవత్సరాలుగా పత్రికలు తన రాజకీయ రంగ ప్రవేశం గురించి వ్రాస్తున్నవన్నీ కట్టుకథలే అని కొట్టిపారేస్తున్నాడు. క్రికెటర్ ని ఎకాఎకిన సినిమా యాక్టర్ అయిపోవాలని కోరినట్లుంది, తనను రాజకీయాల్లోకి ప్రవేశించమని అడగటం అంటున్నాడు ఇమ్రాన్. పత్రికలు తనను ఏ విధంగా చిత్రీకరించుకున్నా ఫరవాలేదు అంటూ పార్టీ రాజకీయాలు ముదిరిపోని ఒకానొక సమయంలో మంత్రి పదవి ఆశచూపి తనను రాజకీయాల్లోకి రమ్మని కోరారని కాని తాను తిరస్కరించానని అన్నాడు.

37 ఏళ్ల వయసులో మంత్రి పదవి వస్తుంటే ఎందుకు వద్దన్నారన్న ప్రశ్నకు చాలా మంది కొన్ని కారణాలవల్ల రాజకీయాల్లో చేరతారని, రాజకీయాల్లో చేరి ఏదైనా సాధించవచ్చుననే నమ్మకం వుంటే నేనూ చేరే వాడినే కాని అటువంటి ఊబిలో నేను దిగదలుచుకోలేదని, ప్రైవేటు వ్యక్తినైన నేను జీవితాన్ని స్వతంత్రంగా గడపాలన్న ఉద్దేశ్యంతో నా జీవితాన్ని పబ్లిక్ చేయుటం యిష్టంలేదని అన్న ఇమ్రాన్ మాటల్లో రాజకీయాలంటే అతనికి వున్న ఏవగింపు విదితమవుతుంది.

రాజకీయాల్లో....

క్రికెట్ ఆడుతూ మీరు పబ్లిసిటీ పెంచుకుంటున్నారు కదా....అన్నప్పుడు అదేం కాదు. ఒకసారి ఆటపూర్తయిందంటే ఆ తర్వాత నేను నా యిష్టం వచ్చింది చేస్తాను. కాని రాజకీయాల్లో అలా కాదు కదా! నియోజకవర్గపు ప్రజల బాగోగులు కనుక్కుంటుండాలి. ఇదంతా తలనొప్పి వ్యవహారం అంటూ రాజకీయాలపట్ల వున్న వ్యతిరేకతను తెలియజేశాడు.

తన రక్తంలో జీర్ణించుకుపోయిన క్రికెట్ కు చాలా సంవత్సరాలుగా పాకిస్తాన్ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న ఇమ్రాన్ ను మీ అవసరం దేశానికి ఎంతో అవసరం అన్న ప్రశ్నకు రాజకీయాల్లోనే చేరి సేవ చేయవలసిన అవసరం లేదని అంటూ తన క్రికెట్ బృందంలోని సర్ ఫరజ్ నవాజ్ రాజకీయాల్లో వున్నట్లు ఉదహరించారు.

పాక్ మాజీ ప్రధాని జనరల్ జియా-ఉల్-హక్, కోరిక మేరకు క్రికెట్ రంగం నుంచి వైదొలగిన ఇమ్రాన్ మళ్లీ తమ బృందానికి నాయకత్వం చేపట్టిన విషయం అందరికీ విదితమే.

ఎవరు ఎక్కువ పాప్యులర్?

ప్రస్తుత ప్రధాని శ్రీమతి బెనజీర్ భుట్టో రాజకీయాల్లోకి ఆహ్వానిస్తే వెళ్తారా? అన్నప్పుడు ప్రతి వారికీ తమ పరిధులు తమకు వుంటాయన్న విషయాన్ని ప్రధాని (ఆడ గాని, మగగాని,) గుర్తిస్తే చాలు. ఏది ఏమైనా రాజకీయాల్లోకి ప్రవే



శించాలన్న ఉబలాటం నాకు లేదు అని ఘంటాపథంగా చెప్పాడు ఇమ్రాన్ ఖాన్.

పాక్‌లో బెనజీర్ కంటే కూడా మిమ్మల్ని గొప్పగా చెప్పుకుంటున్నారన్న వాదనను ఆయన ఖండిస్తూ నిజానికి బెనజీరే గొప్ప అని పేర్కొన్నాడు.

మీ ప్రాణానికి ప్రాణమైన క్రికెట్ మీద ప్రధాన మంత్రిగా ఆమెకు శ్రద్ధ లేకపోవటం ఎందువలనంటారు అని అడిగినప్పుడు ప్రధాన మంత్రి గుణగణాలను అంచనా వేసే పని నాదికాదు. కొంత మందికి సమయం లేకపోవచ్చు.మరి కొంత మందికి క్రికెట్ మీద అవగాహన లేకపోవచ్చు అని క్లుప్తంగా సమాధానమిచ్చారు.

క్రికెట్‌లో కూడా రాజకీయాలు చోటు చేసుకుంటున్న మాట అవాస్తవం కాదని, పోటీలో గెలిస్తే రాజకీయాలు చోటు చేసుకోవని, ఓడిపోతేనే సమస్యలు ఎదురవుతాయని, అయినప్పటికీ తమ బృందంలో అటువంటి సమస్యలేవీ లేవని నొక్కి చెప్పాడు.

భారత్-పాకిస్తాన్ జట్ల మధ్య జరిగే పోటీలో అదనపు కృషి అవసరమవుతుందా అన్న ప్రశ్నకు ఒక మంచి టీమ్‌ను ఓడించాలన్న సవాలులో ఆ అదనపు కృషి చేయవలసి వస్తుందని అంటూ ఈ సందర్భంగా తాను మంచి టీమ్‌గా పరిగణించే వెస్టిండీస్‌ను ఉదహరించారు. శ్రీకాంత్ విషయానికి వస్తే టెన్షన్ అనేది అక్కడ చేరిన అభిమానుల మూలంగా ఎదురవుతుందని, అది సర్వసాధారణమని అన్నాడు ఇమ్రాన్.

ప్లేబాయ్ ?

మిమ్మల్ని 'ప్లేబాయ్' అంటుంటారు కదా మీరేమంటారు?అని అడిగినప్పుడు ప్లేబాయ్ పని ఆడవాళ్లను ఆటపట్టించటం. కాని నేను క్రికెట్‌కు అంకితమైపోయిన మనిషిని. నేను ప్లేబాయ్ ఎలా అవుతాను? అని ఎదురు ప్రశ్న వేసి ఆ విధంగా చేస్తే ప్రతిష్ట దెబ్బతినిపోదూ! నేను ఆ విధంగా వుండను. నేను ప్రపంచంలోని క్రీడాకారులలో సెక్స్‌సింబల్‌ని అని అనుకోవటం లేదు అన్నాడు ఈ క్రికెట్ హీరో.

పెళ్లి విషయం ప్రస్తావించినప్పుడు 'నాకు తెలియదు. విధివ్రాత అలావుంది. ఇంతవరకు ఏ అమ్మాయిని చూడలేదు. ఎటువంటి పిల్లను చేసుకోవాలో నాకే తెలియదు' అని చిన్నపిల్లాడిలా సమాధానమిచ్చాడు 37 యేళ్ల ఇమ్రాన్. ఈ వయసులో 14 ఏళ్ల పిల్లల మాదిరి ఊహించుకోవటం కష్టమే అన్నాడు.

ఆడవారిని వంటయింటికే పరిమితం చేయరాదని, వారి స్వేచ్ఛకు వారిని వదిలివెయ్యాలన్నది తన అభిప్రాయమని అంటూ తన నలుగురు సోదరీమణులు గ్రాడ్యుయేట్లేనని తెలిపాడు.

భూత, భవిష్యత్ కాలాల కంటే వర్తమానం మీదే ఎక్కువ దృష్టి కేంద్రీకరిస్తానని అంటున్న ఇమ్రాన్‌ను ఇంకెంత కాలం క్రికెట్ రంగంలో రాణించాలనుకుంటున్నారన్న ప్రశ్నకు కొంత వయసు వరకే మనం "ఆటలు" ఆడగలం. నేను ఎక్కువకాలం క్రికెట్ ఆడను అని సమాధానమిచ్చాడు.

క్రికెటంటే ప్రాణమిచ్చే ఇమ్రాన్ ఖాన్ తన సారథ్యంలో మరింకెంతో మంది యువ క్రీడాకారులను ప్రోత్సహించి, తన దేశానికి మరిన్ని కీర్తిప్రతిష్టలను ఆర్జించి పెట్టగలడని ఆశిద్దాం!

-తిలక్

కథలవర్క్‌షాప్-5 'వరదలొచ్చాయి' కథ-1

గూడెం బ్రతుకులు

పెండ్యాల ప్రభాకరరావు



"రెండు పొద్దులాయె ఇదేం వానోనయ్యా జీబ్బురుమంటూ కురుస్తోంది ఆకసానిగ్గాని ఎవరన్నా చిల్లి గొట్టిన్రేమో నన్నట్లు పడ్తాందేంటి?" స్వగతం లాగ ఐలయ్య పైకే అన్నాడు

"ఔన్రా' ఐలూ ఈ వానొచ్చి రెండు దినాలై పనికి పోక గుడిశల నూకలు నిండుకున్నయ్ పిల్లలు గంజినేక ఒకటే ఏడుపు పగలే చీకటి సూరీడు అగపడి రెండు దినాలాయె ఈ వాన ఎప్పుడు ఆగుద్నో, పనికెప్పుడు పోతమో? నూకలెప్పుడు తెస్తమో? పిల్లలు ఏడుపు ఎప్పుడు మాన్తరో? - నిస్పృహగా అన్నాడు ముసలయ్య

ఆ వర్షం అలాగే అంతకంతకు పెరుగుతోంది గానీ తరగడంలేదు నేలంతా విపరీతమైన బురద బురద ఈదురుగాలి, ఎముకల్ని కొరికే చలి చిలికి చిలికి గాలీవానా విజృంబించి ఏర్లు, కాలువలు చెరువులు పొంగి గట్లు తెగి అనంత జలవాహినిలా రోడ్ల మీద పొలాల మీద, నీళ్ళు పారుతున్నాయి ఉన్న మహారాజులు పెద్ద పెద్ద ఎత్తైన లోగిళ్ళలో వెచ్చగా పడుకుంటున్నారు రెక్కాడితేగాని డొక్కాడని బక్కజనం ఆకలికి అలమటించి పోతున్నారు తిండిలేదు చింకి చివికిన పాత గుడిశలు వానని చలిని ఆపలేక ఇప్పుడా- అప్పుడా అన్నట్లున్నాయి ఎటు చూసినా నీరే, కానీ, త్రాగడానికి మాత్రం నీళ్ళు లేవు వాన తెరపివ్వాలని కనపడని బగవంతుడికి వేలవేల దణ్ణాలు పెడుతున్నారు

ఆ ఒక్క గూడెమే కాదు సీమ సీమంతా కనుచూపు అందేంత వరకు ఒకే జలరాశి అక్కడక్కడ మెరక మీద కట్టుకున్న గ్రామాలు మాత్రం అనంత సముద్రంలో తేలుతున్న ఓడల్లాగ కనిపిస్తున్నాయి

ఒరే ముసలయ్యా సాంబూ ఎల్లయా బెగిరండ్రా' పెద్దవాగుకి గండి పడిందంట్రా మనందరం మిట్టమీదకు లగెత్తాల్రా' అంటూనే అందిన చెంబూ ముంతా పట్టుకొని పిల్లల్ని ఒక చేత్తో లాక్కుంటూ మిట్ట మీదికి పరుగు తీశారు గూడెవాళ్ళంతా

మిట్టమీద 'ఇస్కూలుబడి అని పిలువబడే బారకాసులాంటి రెల్లుకప్పు జలాజంత్రం గుడిశలో ముసలీ ముతకా, పిల్లా పీచూ, గూడెవాళ్ళంతా చేరారు

చూస్తూండగానే గూడెం అంతా పెను ప్రవాహంలో కొట్టుకు పోయింది వాళ్ళ చింకి గుడిశలన్నీ బ్రతుకమ్మల మాదిరిగా తేలుకుంటూ పోతున్నాయి ఎక్కడెక్కడ నుంచో గొడ్డూ గోదా, మానవ కళేబరాలు సినిమా రీళ్ళ లాగా వాళ్ళ ముందరే కొట్టుకు పోతున్నాయి కూకటి వ్రేళ్ళతో పెకలించబడ్డ మహావృక్షాలు, వాటినంటుకొని లెక్కలేనన్ని పాములు ప్రవాహ వేగానికి వాలుగా పోతున్నాయి పాములు మిట్టలాంటి ప్రాంతాలకు ఎగబ్రాకుతున్నాయి ఎక్కడి నుంచొచ్చాయో నీళ్ళలో ఈదుకుంటూ, పదులూ వందలుగా కుక్కలు మిట్ట మీదకు చేరాయి ఆకలికి చలికి తట్టుకోలేక కాబోలు మోరలెత్తి ఏడ్పులు ఏడుస్తున్నాయి వాతావరణం అంతా అత్యంత

వర్క్‌షాపు-5 కథలు

వరదలొచ్చాయి అన్న అంశం మీద వర్క్‌షాపుకి చాలా కథలు వచ్చాయి వాటిలో నుంచి రెండు కథలు తీశాం. 'సంకల్పం అన్న కథలో గొప్ప సంకల్పం వుంది. గూడెం బ్రతుకులు-అన్న కథలో మంచి "ఎక్స్‌పోషర్" వున్నది ఈ రచయిత లిరువుర్ని అభినందిస్తున్నాం -లక్కీడిప్‌లో యీ క్రింది వారి పేర్లు వచ్చాయి.

1 యన్.కె.నాగేశ్వరరావు (పెనుగొండ)
2. దామెర్ల గీత (నెల్లూరు)

-ఎడిటర్

భీభత్సంగా, భయానకంగా మారిపోయింది. జలదిగ్బంధనమంటే అదే కాబోలు.

నాలుగోనాటికి తుఫాను వాతావరణం కొంత తగ్గుముఖం పట్టినా వరద ఉధృతం మాత్రం ఇంకా ఉపశమించ లేదు. అవ్వాళ్ల మిట్ట మీదుగా హెలికాప్టరు ఒకటి ఎగురుతూ వచ్చింది. నాలుగుసార్లు చాలా క్రిందుగా వచ్చింది. బక్క ప్రజలంతా సహాయం కోసం ఆశగా, లేని శక్తిని కూడదీసుకుని గువ్వకోలుగా అరిచారు. క్రిందుగా ఎగురుతున్న హెలికాప్టరునుండి అక్కడి ప్రజల ఆక్రందన సన్నివేశాల్ని ఫోటోలు తీస్తున్నారు. వీడియో రీళ్లలో బంధిస్తున్నారు. చాలాసార్లు చక్కర్లు కొట్టిన హెలికాప్టరు పెద్ద రొద చేసుకుంటూ మరోచోట దృశ్యాల్ని చిత్రీకరించ డానికి వెళ్ళిపోయింది. ఆ మిట్టమీది ప్రజలంతా చేసిన హాహాకారాలు దాని రొదలో కలిసిపోయాయి.

ఆరోజు రాత్రి టీ వీలో తెలుగు, హిందీ, ఇంగ్లీషు వార్తల్లో వరద భీభత్సాన్ని గురించి శాఖోప శాఖలుగా వివరించి చెప్పడమే కాకుండా అత్యంత వివరణాత్మకంగా దయనీయ దృశ్యాలను చూపించారు. ఈరోజు ఫలానా మంత్రివరేణ్యులు, జిల్లా అధికారులతో కలసి ఆ యా భీభత్స దృశ్యాల్ని హెలికాప్టరు నుండి తిలకించి చలించి, దిగ్భ్రాంతి చెంది తన ప్రజల కోసం కన్నీరు మున్నీరుగా విలపించారని ఉద్ఘాటించారు. వరద నష్టం కొన్ని వందల కోట్లని మానవ నష్టం విలువ అనంతమని మంత్రివరేణ్యులు అంతులేని దుఃఖంతో గద్గద స్వరంతో టీ వీ లో ప్రకటించారు.

బయట నాగరిక ప్రపంచంలో జరుగుతున్నదేదీ మిట్టమీద, మరో అటువంటి ప్రదేశాల్లో ఆకలి కల్లాడుతూ చలికి తల్లడిల్లుతూ కలుషిత వాతావరణం వల్ల వచ్చే రోగాల్తో కొట్టు మిట్టాడుతున్న ప్రజలకు తెలియలేదు.

ఐదవ నాటికి వరద కొంత తగ్గింది. చిన్న చిన్న పడవల్లో, బెల్లం వండే పెద్ద పెద్ద జంగిడీలలో కొద్ది కొద్దిగా జనం మసలడం మొదలు పెట్టారు. ఊళ్లో నీళ్లు నడుం లోతులో ఉన్నాయి. కొందరు ఆ నీళ్లలోనే అడపా దడపా తిరగడం చూశారు మిట్టమీది గూడెంవాళ్లు.

"ఒరే ముసలయ్యా! మనకే కడుపులో పేగులు లుండగట్టుక పోతున్నయే! పిల్లగాళ్ల కెట్లుంటుందిరా? చచ్చినట్టు పడున్నార్రా! మనం ఆళ్లకోసమైనా ఏదైనా సెయ్యాల్రా" అన్నాడు ఐలయ్య.


"అవున్రా పెశిడెంటు గారింటికెల్లి నూక లడుగుదాంరా! అనిక్కి కూలీ జేసి తీరుసుకుందాం" పంత పాడాడు ముసలయ్య.

ఆ మిట్ట మీది బళ్లో తల దాచుకుంటున్న గూడెపు కుటుంబాలో ఇరవై దాకా ఉంటాయి. వాళ్లలో కాస్త ఓపిక ఇంకా మిగిలి ఉన్న వాళ్లో పదిమంది యువకులు పంచలెగ గట్టి నీళ్లలో దిగారు.

ఇంకా ప్రెసిడెంటు గారి ఇంటి పెద్ద పెద్ద అరుగులు సగం దాకా నీళ్లలోనే ఉన్నాయి. గూడెపు వాళ్లు దణ్ణాలు పెట్టి "బాబయ్యా! పిల్లలు కడప్రాణాలు పట్టిన్రయ్యా. దరమ పెబువులు తవరే ఆదుకోవాలయ్యా. ఒక్కటంటే ఒక్క మూట నూకలు కొలిపించండయ్యా. చచ్చి మీకడుపున బుడతమయ్యా" అన్నారు.

ప్రెసిడెంటు తాపీగా లంకాకు చుట్ట చివర కొరికి తుపుక్కున ఉమ్మి "ఒరే! సన్నాసుల్లారా. ఇంతైనా బుద్ధి లేదేంరా మీకు? నేను మీకిప్పుడు నూకలు గొల్చి అనిక్కి మీకాడ దాని మందం పన్జేయించు కోకుండ మీరే సంపాయించుకొనే ఉపాయం జెప్త. ఊరి సివర్న గవురుమెంటోడి గోదాముందా? దాని వాచీమెన్ను నీళ్లు జూస్తనే తుపాకి దెబ్బకందకుండ లగెత్తిండా? ఇప్పుడెవ్వడూ గోదాంకి నాదుడ్లేడు గంద? మీక్కావలసి నంత బియ్యం దెచ్చికుంటె అడిగెటోడ్లేడ్రా! పొండి, పోయి గవుర్మెంటోడి గోదాంల బడి అందినంత దెచ్చుకొని పేణాలు నిలబెట్టుకోండి. ఈవానల, వరదల, మిమ్మల్ని చూసెటోడు లేదు. పొండింక" అన్నాడు.

గూడెపోళ్లు భయపడ్డారు. గవర్నమెంటు గోదాము కొల్ల గొట్టడమే? భయం భయంగా ఒకళ్ల మొహాలొకళ్లు చూసుకున్నారు. అలవాటులేని పని. ఏమవుతుందో ఏమోనని సంకోచం అనిపించింది. ఒకళ్ల నొకళ్లు సంప్రదించుకున్నారు. పిల్లల, ఆడవాళ్ల,



ఓయ్! సి.ఐ.ఏ. ఏజెంటూ! నువ్వు దిగిపోయి నీ కుర్చీ నాకిచ్చీ!

ఇది ఓ వాగ్బాణం అనుకోండి దీన్ని మరో వాగ్బాణంతో మీరు ఉపసంహరించాలి– ఆ "రిపార్టీ" గుచ్చుకోవాలే గాని బాధించకూడదు. రసభరితంగా వుండాలే గాని అశ్లీలం కొట్టవచ్చి నట్లుండరాదు కార్డు మీద మాత్రం రాయాలి ఈ వాక్యం పైన రాసి మీ ప్రతి వాక్యం దాని క్రింద రాయండి మీ పూర్తి చిరునామా ముఖ్యం ప్రచురించిన రెంటికి రు 25, రు 15 చొప్పున బహుమతి వుంటుంది!- ఈ విషయంలో సంపాదకునిదేతుది నిర్ణయం

20-1-'90 లోగా అందేలాగ రిపార్టీలు పంపించాలి

చాలా మంది వెంటనే "రిపార్టీ"ల వర్షం కురిపించారు కొన్నిమాత్రం ఎంపిక చేసి వేస్తున్నాం బహుమతులు పొందిన రెండూకాక– మరికొన్ని యిక్కడ వేశాము తతిమ్మా వారి "వాగ్బాణాలు" స్థలాభావం చేత వేయలేక పోయాం. లాటరీ తీసి కొందరి పేర్లు మాత్రం వేస్తున్నాం! ఒకసారి బహుమతి రాలేదని నిరుత్సాహపడక మళ్ళీ ప్రయత్నించండి

– ఎడిటర్

బందలు చెయ్యి భోజనం మానేయ్! నే మాత్రం దిగను కాక దిగను

★ రు. 25 బహుమతి పొందిన రిపార్టీ :

- "కుర్చీకి నల్లులున్నాయని దిగమన్నానంతే! దానికే ఇంత కంగారా? బ్రదర్..."

- జి. యు యమ్ నాగేంద్రన్ (తణుకు)

★ రు. 15 బహుమతి పొందిన రిపార్టీ :

"గుమ్మడికాయ దొంగ అంటే భుజాలు తడుముకుంటున్నట్టు ."

- దుర్గం శారద (కరీంనగర్)

మరి కొన్ని వాగ్బాణాలు

"ఎలా దిగమంటావు . నా చెప్పులు మీ ప్రతిపక్షంవాళ్ళు ఎత్తుకుపోయారు!"

కె శ్రీనివాసులు (నూనెపల్లి)

"మేనక వచ్చేసింది మేకప్ చేసుకుందువు రావయ్యా అంటే...."

- ఎస్. శ్రీనివాసరావు (పొదిలి)

"ఇప్పుడే అందిన వార్త . తమరి పదవి పోయిందట!"

-ఎస్ వి మహేష్‌బాబు (ప్రొద్దుటూరు)

లక్కీ పేర్లు

హెచ్ ఎస్ సురేష్‌కుమార్ (సూళ్ళూరుపేట), కె శ్రీవాణి (గుళ్ళపల్లి) మహేన్ (వరంగల్) వి కామేశ్వరరావు (పార్వతీపురం), స్వాతిశ్రీరంగం (నాగపూర్), కరీమున్నీసా (ఒంగోలు) ఎ కె ఎస్ సిహెచ్ మూర్తి (భద్రాచలం), వి రాధ (దొమకొండ) జి వి రాఘవేంద్రరావు (మచిలీపట్నం) కె వి రంగారావు (కందుకూరు)

గూడెం బ్రతుకులు

ముసలివాళ్ళ వదనాలు, తిండిలేక కళ్ళల్లో ప్రాణాలు పెట్టుకున్న వారి దీన వదనాలు జ్ఞాపకం వచ్చాయి ఏదో తెగువ ధైర్యం, గత్యంతరం లేని పరిస్థితిలో కర్తవ్యం వెన్ను తట్టింది పోలో మంటూ ఊరి చివర గవర్నమెంటు గోడౌనుకు వెళ్ళారు ఆశ్చర్యం! అప్పటికే అక్కడ కొంత దోపిడీ జరిగింది గోదాము షట్టర్లు పూర్తిగా విరగ గొట్టబడి ఉన్నాయి ఇవతల నీళ్ళల్లో పూర్తిగా తడిసిన బస్తాలు మెట్ల లాగా వేసి ఉన్నాయి గోదామంతా తడిసిన బియ్యపుబస్తాల వల్ల విపరీతమైన దుర్వాసనగా ఉంది కొన్ని కోట్ల లక్షల ఈగలు జొబ్బున వాలుతూ జుగుప్సాకరంగా ఉంది

అప్పటికే కొల్లగొట్టబడిన గోదాము గూడెపు వాళ్ళకు కొంత ధైర్యాన్నిచ్చింది లోపల్కి ంచి తలా ఒక పావుమూట, మొల లోతు నీళ్ళలో మోయ గలిగినంత మాత్రం మోసుకొని పోయారు ఎల్లా లందరికీ సామూహికంగా వండి పెట్టారు తామింత తిన్నారు తరువాత గవర్నమెంటు గోదామని పూర్తిగా కొల్లగొట్టినట్టుగా వాళ్ళ పొటోలతో సహితంగా పేపర్లలో పడ్డ వార్త గూడెపువాళ్ళ కింకాతెలియదు

వరద బాగా తగ్గుముఖం పట్టడంతో పత్రికల వాళ్ళూ, రేడియో టీ వీ జర్నలిస్టులు రావడం గ్రామ ప్రెసిడెంటు ఏర్పాటు చేసినట్టు సామూహిక అన్నదానం సమాచారం అన్ని ప్రచార సాధనాల్లో చోటు చేసుకుంది

తర్వాత కథ మామూలే బృందాలుగా ప్రభుత్వాల ప్రతినిధులు రావడం వరద నష్టం అంచనాలూ, ప్రచారాలు, భిన్న భిన్న ప్రజాప్రతినిధులు ఒకళ్ళ మీద ఒకళ్ళు దుమ్మెత్తి పోసుకోవడాలు రాజకీయ రమారానికి బోలెడంత కథా వస్తువు దొరికింది వాళ్ళకి

గుడిశలు కట్టుకోవడానికి గ్రామపెద్దల ద్వారా డబ్బు పంపిణీకి ఏర్పాట్లు జరిగాయి ప్రెసిడెంటు మళ్ళీ గూడెపు వాళ్ళని పిలిపించి ఒరేయ్! పోరంబోకులో ఉన్న తాళ్ళల్లో, తలా ఒక తాడి నరికి తెచ్చుకోండి పాపం గుడిశ లేసుకోండి పెద్దవాగు బంటున్న రెల్లు గడ్డంతా కోసుకోండి అదంతా మీకే గుడిశలు గప్పుకోండి" అన్నాడు గూడెపు వాళ్ళంతా వినమ్రంగా చేతులెత్తి గ్రామ పెద్దకు దణ్ణాలు పెట్టారు

గవర్నమెంటు కట్టించిన గుడిశలుగా రంగుల్లో పేపర్లనిండా పడ్డాయి వివిధ ప్రజా ప్రభుత్వాలకు వరదల వల్ల కొన్ని వందల కోట్ల ధనం ఖర్చైందని, బడుగు ప్రజల జీవితోద్ధరణ పలానా ప్రజా ప్రభుత్వమే చేసిందని, వరద బాధితులందరికీ పక్కా ఇళ్ళు, పోయిన వస్తు సామగ్రి కొనుక్కోవడానికి కుటుంబానికి రెండు వేల రూపాయలు, ఒక నెల గ్రాసం ప్రభుత్వం మంజూరు చేసినట్టుగా ప్రచారం జరిగింది ఈ సంగతులేవీ అటువంటి గూడేల ప్రజలకు ఇంకాతెలియదు పాపం ○



మీ సొగసైన కళ్ళకు మాత్రమే!
EYETEX
EYELINER
7 ml
ఐటెక్స్
ఐలైనర్
మీ కళ్ళ అందానికి మెరుగునిచ్చే ఐలైనర్. మరకలు పడనిది, కారిపోనిది. అవసరమైనప్పుడు తీసి వేయవచ్చు.
ఐటెక్స్ – 48 సంవత్సరములుగ మీ నమ్మకానికి పాత్రమైన ఉన్నతమైన చిహ్నం.
అరవింద్ లాబరేటరీస్, మద్రాసు 600 033.
Imageads 2627-T.



ప్రశ్నలు జవాబులు

అడ్వోకేట్
బి. భాస్కరరావు
ఎం.ఏ.ఎల్ ఎల్ బి



ఎమ్.ఎన్. రావు, కాండ్లా (గుజరాత్)

ప్రశ్న : కోర్టులో సరైన న్యాయం - డబ్బు, పలుకుబడి, హోదా ఉన్న వ్యక్తికి జరుగుతుందా? సామాన్యుడికా? నాకు తెలిసినంతవరకు డబ్బున్న వ్యక్తి తాను ఎన్ని ఘోరాలు చేసినా మంచి పేరున్న న్యాయవాదిని పెట్టి కోర్టులో గెలుస్తాడు మీరేమంటారు?

జవాబు : సాధారణంగా కోర్టులు సాక్ష్యాధారాలు పరిశీలించి తీర్పులు ఇస్తాయి. అపరాధి శిక్షనుంచి తప్పించుకొనవచ్చును. నిరపరాధికి శిక్ష పడవచ్చును. డబ్బున్నవాడు ప్రముఖ న్యాయవాదిని పెట్టుకొనగలడు. డబ్బులేనివానికి ఉచిత న్యాయ సహాయం కోర్టు అందజేస్తుంది. డబ్బున్న వ్యక్తి ఎన్ని ఘోరాలు చేసినా మంచి పేరున్న న్యాయవాదిని పెట్టి కోర్టులో గెలుస్తాడు అన్న మీ అభిప్రాయం సరి కాదు. ప్రధానమంత్రి ఇందిరా గాంధీ హత్య కేసులో హంతకులకు మరణశిక్ష తప్పలేదు కదా?

ప్రధానమంత్రి ఇందిరాగాంధీ హత్యకేసులో ఢిల్లీ హైకోర్టు నిందితులు కేహార్ సింగ్, బల్ బీర్ సింగ్ మరియు సత్వంత్ సింగ్ లకు విధించిన మరణ శిక్షను ధృవపరిచారు. వీరు సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకున్నారు. సుప్రీంకోర్టు ధర్మాసనం (ముగ్గురు జడ్జీలు) బల్ బీర్ సింగ్ పెట్టుకున్న అప్పీలు 1988లో ఆమోదించి బల్ బీర్ సింగ్ కు విధించిన మరణశిక్షను రద్దు చేశారు. కాని కేహార్ సింగ్ మరియు సత్వంత్ సింగ్ పెట్టుకున్న అప్పీలు కొట్టివేశారు. ఇందిరాగాంధీ మీద కాల్పులు జరిపిన సబ్ ఇన్ స్పెక్టర్ బియాంత్ సింగ్ కూడా కమెండోల కాల్పుల వలన మరణించాడు సుప్రీంకోర్టు తీర్పులో ఇలా అన్నారు.

"ప్రజల చేత ఎన్నుకొనబడిన ప్రధానమంత్రి అయిన ఒక మహిళను హత్య చేసారు అన్న విషయం గుర్తుంచుకొనాలి. మన దేశంలో మనం ఒక పద్ధతిని ఆమోదిస్తూ వచ్చాం. 'నాయకత్వంలో మార్పు బేలట్ ద్వారా ఆమోదించాము కాని బుల్లెట్ ద్వారా కాదు. నిందితుల చర్యవలన ప్రసిద్ధి చెందిన నాయకురాలి ప్రాణాలు తీసి వెయ్యడమే కాకుండా గత నలభై సంవత్సరాల నుండి పని చేస్తున్న ప్రజాస్వామ్యమనే పద్ధతిని దిగజార్చివేసింది ఇంకా తీవ్రమైన విషయం మరి ఒకటి వుంది బియాంత్ సింగ్ మరియు సత్వంత్ సింగ్ ను ప్రధాన మంత్రి యొక్క భద్రత గురించి వినియోగించియున్నారు. ఆమెపై ఎవరైనా దాడి చెయ్యకుండా రక్షణకోసం వీరిని నియమించారు. ఇక వీరే ఇటువంటి నేరము చేసినట్లయితే శిక్ష గురించి విచారించడానికి కారణము కనపడదు. అంతే కాకుండా ఒక నిరాయుధురాలైన మహిళపై ఈ ఇద్దరూ దాడి చేసి బుల్లెట్ల వర్షం కురిపించారు ఆమె శరీరం లోపలకు చాలా బుల్లెట్లు చొచ్చుకొని పోయినవి. ఆమెకు రక్షణ కల్పించడానికి ఈ ఇద్దరినీ నియమించినప్పుడు ఆమె మీద కారుణ్యం లేకుండా దాడి చేసినట్లయితే శిక్షను తగ్గించడానికి వీలు లేదు. ప్రధానమంత్రి ఇందిరాగాంధీ రక్షణ కొరకు రక్షకభటుడుగా నియమించబడిన నిందితుడు (సత్వంత్ సింగ్) దారుణమైన హత్యచేశాడు. ఇది అతి అరుదైన కేసులలో అరుదైనది కనుక ఈ నేరమునకు మరణశిక్ష విధించాలి. వీరితో కుట్ర జరిపి వీరిని పురిగొల్పిన మరొక నిందితుని (కేహార్ సింగ్) శిక్ష విషయంలో కూడా దయ చూపవలసిన అవసరంలేదు. కనుక సెషన్స్ కోర్టు విధించిన శిక్ష, మరియు హైకోర్టు ధృవపర్చిన తీర్పు న్యాయముగా వున్నదని మా అభిప్రాయం" అని సుప్రీంకోర్టు ధర్మాసనం (ముగ్గురు జడ్జీలు) 1988లో తీర్పు చెప్పారు.

ఈ కేసులో పేరున్న ప్రముఖ న్యాయవాదులు వాధించి, వాదించి మరణశిక్షను తప్పించలేకపోయారు. కాబట్టి డబ్బున్న వ్యక్తులు ఎన్ని ఘోరాలు అయినా చేసి మంచి పేరున్న న్యాయవాదులను పెట్టుకోవచ్చు. కాని గెలవడం కష్టం!

కాళహస్తి వెంకటశేషగిరిరావు, (నెల్లూరు)

ప్రశ్న : క్లయింటును మోసం చేస్తున్న లాయర్ పై కేసు వెయ్యవచ్చునా?

జవాబు : మన భారత రాజ్యాంగములో న్యాయముముందు అందరూ సమానులే అని నిర్దేశింపబడి వున్నది. యధార్థముగా తన క్లయింటును లాయర్ మోసము చేసినట్లయితే తగిన సాక్ష్యాధారములతో కోర్టులో కేసు పెట్టవచ్చును. ఈ విధంగా ఒక అడ్వకేటు నేరము చేసినట్లు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు 1987 లో తీర్పు చెప్పింది.

తంగెళ్లమూడి వెంకటకృష్ణారావు, కాజీపేట.

ప్రశ్న: మేము ఇద్దరం అన్నదమ్ములం. మా తాతగారికి ఇంటి స్థలం 500 గజాలు వున్నది. వారికి ఇద్దరు కుమారులు. మా తండ్రిగారు, మా పినతండ్రిగారు. వారు మరణించారు ఈ స్థలం భాగు చేయించి ఒక తాటాకు పాక వెయ్యడం జరిగింది. నా పేరు మీద మున్సిపాలిటీలో పన్ను కట్టడం, కరెంట్ కనెక్షన్ మరియు బోర్ వెల్ వెయ్యడం జరిగింది. ఈ దశలో మా పినతండ్రి భార్య తన భర్త యొక్క సగం వాటా వస్తుందని ఆ స్థలం అమ్మి సగం ధనము ఇమ్మని అడుగుచున్నది. ఆమెకు మగ సంతానం లేదు. ఈ సమస్య పరిష్కారమునకు సలహా ఇవ్వ ప్రార్థన.

జవాబు: మీ పినతల్లికి ఆమె భర్త వాటాలో భాగము వస్తుంది. ఆమెకు ఆ భాగము ఇచ్చి వెయ్యండి. మీరు ఆ భాగముమీద ఖర్చుపెట్టినట్లయితే ఆ డబ్బు ఆమె ఇచ్చుకొనవలెను. కృష్ణా రామా కేసులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు 1987లో తీర్పు ఇచ్చింది. హిందూ వారసత్వ చట్టము (1956)లోని సెక్షను 6 ప్రకారం భర్త మరణించిన తరువాత అతని భార్యకు, కుమారులతో సమానంగా వారసత్వపు ఆస్తిలో భాగము వస్తుందని హైకోర్టు తీర్పు చెప్పింది. కాబట్టి మీ పినతల్లికి ఆ విధంగా ఇవ్వవలెను. ●

కూపన్

ఆంధ్రసచిత్రవారపత్రిక

ప్రశ్న పంపినవారి పేరు...


పూర్తి చిరునామా...

.... పిన్ కోడ్..

హాస్యనవలిక!

ఆషాఢపట్టి

'క్రోక్వైల' నర్సింహా



రాజేంద్ర ఎదురు చూసిన అవకాశం ఒక రోజున మరొక రూపంలో వచ్చింది. రాత్రివేళ ఆవు కట్లు తెంపుకొని పోయింది.

తెల్లారి ఆ విషయం తెల్సుకున్న రాజేంద్ర, రజనీ ఎంతో గాబరా పడ్డారు.

దాన్ని వెతికి రమ్మని రాజేంద్రని ఆ రోజు శలవు పెట్టించి మరీ పంపింది. ఉదయం నుంచీ మధ్యాహ్నం వరకుదాని జాడ ఎక్కడ దొరకలేదు-

పట్నంలోకి గాని వెళ్లిందో ఏమో నన్న అనుమానంతో రాజేంద్ర రోడ్ల వెంట వెత కసాగాడు.

సాయంత్రం దాకా రోడ్ల వెంట తిరు గుతూనే వున్నాడు.

అయితే ఒక విషయం చెప్పడానికి బాస్ కూడా రాజేంద్రకోసం రోడ్లవెంట స్కూట ర్ పై వెతకసాగాడు.

దూరంగా నడిచివెడుతున్న వ్యక్తి రాజేంద్ర అని గుర్తించి బాస్ రయ్యిన స్కూటర్ ని అటువేపు పోనిచ్చాడు.

తీరావెళ్లి చూస్తే అతను రాజేంద్ర కాదు. చేతిలో ఒక కర్ర మరో చేతిలో పలుపుతాడు పట్టుకొని వున్న ఆ వ్యక్తి మున్సి పాల్టి కుక్కల్ని పట్టటానికి నియమించినవాడు.

ఆ విషయం తెల్సుకున్న బాస్ తెల్ల మొహం వేసుకొని వెనక్కి తిరిగి వెళ్లసా గాడు.

యింతలో మరో సందులోనుండి

"బాస్ ఆగండి" అన్న పిలుపు వినిపిం చింది. ఆ మాటలు విన్న బాస్ స్కూటర్ రక్కున ఆపాడు. ఆ విధంగా పిల్చింది రాజేంద్ర అని గుర్తించలేకపోయాడు బాస్.

ఉదయం నుండి తిండి తిప్పలు లేకుండా రోడ్ల వెంట పిచ్చి పట్టిన వాడిలా తిరుగుతున్న రాజేంద్ర దుమ్ముకొట్టుకొని గుర్తుపట్టకుండా వున్నాడు.

(గతసంచిక తరువాయి)

బాస్ దగ్గరకు రాజేంద్ర చేరుకున్నాడు.

"ఆవు కనిపించిందా."

"ఆవు కనిపించలేదు గాని, ఉదయం నుండి తిరుగుతున్న నాకు నక్షత్రాలు కనిపి స్తున్నాయి సార్."

"నీవేం భయపడకు. నీ ఆవు భద్రంగా ఉంది ఒక చోట"

"ఎక్కడ సార్."

"చెబుతా ముందు స్కూటర్ ఎక్కు. కాస్త టీ త్రాగి వెడదాం" అని అంటూ బాస్ స్కూటర్ని హోటల్ వైపు పోనివ్వసా గాడు.

హోటల్లో టీ త్రాగి కాస్త రిలీఫ్ అయ్యాక చెప్పాడు, బాస్.

"రాజేంద్ర మీ ఆవు రోడ్ల వెంట తిరు గుతుంటే మున్సిపాల్టి సిబ్బంది బందిలదొడ్లో కట్టివేశారు."

"ఈ విషయం మీకు ఎట్లా తెల్సు సార్!"

"ఏదో విధంగా తెల్సింది. అవన్నీ నన్ను అడక్కు."

"దాన్ని ఏ విధంగా విడిపించాలిసార్."

"ఫైన్ కట్టాలి."

"ఎంత వేస్తారో ఏమో సార్" అని భయపడ్డాడు రాజేంద్ర.

"ఏం ఫర్వాలేదు. నేను విడిపిస్తాగానీ ఏం భయపడకు. చూడు రాజేంద్ర మొన్న నీకు చెప్పిన ప్లాన్ అమలు చేయటానికి నీకు యిది మంచి అవకాశం. ఆలోచించుకో. ఆ తరువాత నీ యిష్టం" బాస్ బెదిరింపుగా అన్నాడు.

బాస్ మాటలకు ఎదురు చెబితే ఏం కష్టాలు వస్తాయోనని భయపడిన రాజేంద్ర సరేనన్నాడు.

బాస్ ఆవు విషయంలో ఎందుకు యింత శ్రమ తీసుకుంటున్నాడో రాజేంద్రకు అర్థం కావటంలేదు.

నిజమే మరి. భార్య పెట్టిన కండిషన్ ఎవరికి చెప్పుకోలేడుగా మరి.

తనని, తన తమ్ముడ్ని అవమానం చేసిన రాజేంద్ర ఆవుని పది రోజుల్లో కాలనీ నుండి పంపించివేయాలని, అందాక తనకు రాత్రివేళ చాపా, దిండు శిక్ష తప్పదని భార్య ఆజ్ఞ జారీచేసిందని,

ఆరోజు నుండి శిక్ష అనుభవిస్తున్నావని చెప్పుకోలేడుగా పాపం బాస్!

"రాజేంద్ర యిప్పుడు మనం వెంటనే బయలు దేరి వెళ్లి ఆవుని విడిపించుకొని వద్దాం.

యింటికి వెళ్లిన తర్వాత క్యాంప్ కి వెళ్లా లని చెప్పి నీవు ఈ రాత్రికి ప్రయాణం అవు. ఆ తరువాత కధ నేను నడిపిస్తాను" అని చెప్పి స్కూటర్ ని ముందుకు పురికిం చాడు బాస్.!

* * * * *

ఆవుని వెంట తీసుకొని వచ్చిన రాజేం ద్రని చూసి రజని ఎంతో సంతోషించింది.

అలసిపోయి వచ్చిన భర్తకి సపర్యలు చేయ కుండా ఆవుతో ముచ్చట్లు పెడుతూ కాల క్షేపం చేయసాగింది. అది చూసిన రాజేంద్ర కోపంతో చిందులు వేసాడు. స్నానం చేసి, భోజనం పూర్తి చేసి విశ్రాంతిగా వున్న టైంలో యింటి ముందు స్కూటర్ ఆగిన శబ్దం వినిపించింది.

భర్త దగ్గర కూర్చున్న రజని లోపలకు వస్తున్న బాస్ని చూసింది. వెంటనే లోపలకు వెళ్ళిపో యింది.

యింట్లోకి వచ్చిన బాస్ కుర్చీలో కూర్చుంటూ-

"రాజేంద్ర నీవు వెంటనే బయలుదేరు. క్యాంప్ కు వెళ్లాలి- త్వరగా తయారవు" అంటూ

తొందరపెట్టాడు. గత్యంతరం లేనిరాజేంద్ర గబ గబా సూట్ కేస్‌లో రెండు జతల బట్టలు పెట్టుకొని ప్రయాణం అయ్యాడు!

"రెండు రోజుల్లో తిరిగి వస్తాను జాగ్రత్త. నీకు తోడుగా శ్రీ లక్ష్మిగార్ని పడుకోమను." అని చెప్పి రాజేంద్ర బాస్ స్కూటర్ మీద బస్టాండ్ వైపు వెళ్లిపోయాడు.

కాలనీ నుండి బయలుదేరిన స్కూటర్ వేగంగా బస్టాండ్ వైపు వెళ్ళసాగింది

"నా యాక్షన్ ఎలా వుంది రాజేంద్ర"

"ఏంటి యిప్పుడు చేసిందంతా నటనేనా సార్" అని రాజేంద్ర .ఆశ్చర్యం ప్రకటించాడు.

"అసలు విషయం బస్టాండ్‌లో చెబుతా పదా."

పది నిముషాల వరకు యిద్దరి మధ్యా మౌనం ఏర్పడింది.

స్కూటర్ బస్టాండ్‌లో పార్క్ చేసిన తర్వాత పావుగంట వరకు ఎవరికోసమో ఎదురు చూశాడు బాస్. యింతలో ఒక వ్యక్తి వచ్చి బాస్‌ని కల్సుకున్నాడు. వాళ్ళిద్దరు పది నిముషాల వరకు ప్రక్కకు వెళ్ళి ఏదో మాట్లాడుకున్నారు.

అప్పటికి రాత్రి 11గంటలు దాటింది. మరో గంటలో చెప్పిన పని 'పూర్తి 'చేయాలి అని చెబుతు బాస్, మరో వ్యక్తి రాజేంద్ర దగ్గరకు వచ్చారు.

"రాజేంద్ర మీ యింటి అడ్రస్ రాసివ్వు అతనికి."

ఎందుకు అని అడగకుండా వ్రాసి యిచ్చారు రాజేంద్ర. "వస్తా సార్" అని చెప్పి ఆ అజ్ఞాత వ్యక్తి వెళ్లిపోయాడు. అతను వెళ్ళిపోయాక రాజేంద్ర, బాస్ యిద్దరు కలసి బస్టాండ్ క్యాంటిన్‌లోకి నడిచారు.

అక్కడ టీ త్రాగిబయటకు వచ్చారు.

రాత్రివేళ వచ్చే ఎక్స్‌ప్రెస్ బస్‌లతో బస్టాండ్ అంతా ఎంతో హడావిడిగా వున్నది.

క్యాంటిన్‌లో సినిమా పాటలు బిగ్గరగా విని పిస్తున్నాయి.

బాస్ తనప్లాన్ ఏంటో అసలుచెప్పలేదు.

అడుగుదాం అంటే ధైర్యం చాలటం లేదు రాజేంద్రకు. ఎంతో కష్టంగా అర్ధరాత్రి 1 గంట వరకు కాలక్షేపం చేశారు యిద్దరు.

బస్టాండ్ అంతా నిర్మానుష్యంగా ఉంది.

మిగిలిపోయిన ప్రయాణికులు బల్లలమీద నిద్ర పోసాగారు.

యింతలో బాస్‌తో మాట్లాడిన వ్యక్తి వాళ్ళ దగ్గరకు వచ్చాడు. అతన్ని చూసిన బాస్ వెంటనే లేచి నిలబడి-

"ఏమైంది వెళ్ళిన పని" అని అడిగాడు.

"ఓ.కే సర్."


అయితే పద అంటూ రాజేంద్రను తీస్కుని బస్టాండ్ నుండి రోడ్ మీదకు వచ్చాడు బాస్!

రోడ్‌కి అవతలవైపున చీకట్లో ఒక స్తంభానికి రాజేంద్ర ఆవు కట్టేసి వున్నది. దాన్ని చూసిన రాజేంద్ర ఆశ్చర్యపోయాడు.

"రాజేంద్ర నీవు యితని వెంట ఆవుని తీస్కుని వెంకటాపురం వెడుతున్నావు. అక్కడ రేపు ఉదయం నుండి సంత జరుగుతుంది. ఈ రాత్రి మొత్తం మీరు ప్రయాణం చేసి అక్కడికి చేరుకుంటారు. తెల్లారి ఆవుని సంతలో అమ్మి వేయండి. ఎంత రేటు వచ్చినా సరే అందులో






ఎవ్వరు విడదీయగలరు
ఎంచబడిన చక్కని విర్జినియా
పొగాకుల మేళవింపు.
నిజమైన కమ్మని ఆహ్లాదం.
పొగత్రాగేవారలకే తెలుసు దీనిలో
ఆనందం.
విడదీయలేని అనుబంధం—బర్కిలీ
ఫిల్టర్.
BERKELEY
FILTER
STATUTORY WARNING
CIGARETTE SMOKING
IS INJURIOUS TO HEALTH
BERKELEY
FILTER
ఎంచబడిన పొగాకుతో, కమ్మని రుచితో.

ఆషాఢపట్టీ

సగం డబ్బు నీ వెంట వచ్చిన అతనికి యివ్వు." అని ఆర్డర్ జారీ చేసి రాజేంద్ర చేతిలో వున్న సూట్ కేస్ తీసుకొన్నాడు బాస్.

మారు మాట్లాడకుండా ఆవు వెంట నడవసాగాడు రాజేంద్ర. వాళ్ళు ఆ విధంగా వెళ్లిపోయిన తరువాత స్కూటర్ స్టార్ట్ చేసుకొని బాస్ యింటికి వెళ్ళిపోయాడు.

* * *

పట్నానికి 20కిలోమీటర్ల దూరంలో వున్న వెంకటాపురం గ్రామానికి తెల్లవార్లు నడిచి ప్రయాణం చేసి చేరుకున్నాడు. ఆవుని ఈ విధంగా అమ్ముతున్నందుకు ఒకవైపు సంతోషంగా వున్నా- మరొకవైపు బాధగా ఉంది రాజేంద్రకు తనకు ప్రియమైన భార్యకు అత్యంత యిష్టమైన ఆవుని ఈ విధంగా దొంగతనంగా అమ్ముతున్నందుకు. భార్యకు నచ్చ చెప్పలేదు. బాస్‌ను ఎదిరించి ఉద్యోగం చేయలేడు. చివరకు ఏం జరుగుతుందో మరి.

* * *

తెల్లారి 7గంటలు కావస్తుంది!

నిద్రలేచిన రజనీ వంపునీళ్ళు వడతానికి బయటకు వచ్చింది. రాత్రి కట్టేసి వున్న ఆవు కనిపించలేదు. కాసేపటి వరకు కంగారుపడ్డది. ఏం చేయాలో అర్థం కాలేదు. రాత్రి గేటు వేసిన గుర్తు లేదు. ఈ విషయం ఎదురింటి బ్రహ్మానందానికి చెప్పింది.

"ఏం ఫర్లేదమ్మా నిన్న కూడా యిదే విధంగా వెళ్ళిందికదా. రాత్రికి అదే తిరిగి వస్తుందిలే నీవేం కంగారు పడకు." అని ధైర్యం చెప్పాడు.

ఆ మాటలు విన్న రజనికి కొస్త ధైర్యం వచ్చింది.

* * *

సంత మొదలైంది.

చుట్టుపక్కల గ్రామాల నుండి వందల సంఖ్యలో గేదెలు, ఆవులు అమ్మకానికి వచ్చాయి.

కొనుగోలుదార్లు, అమ్మకందార్లతో సంత కిటకిట లాడుతుంది.

ఉదయం పది గంటల వరకు ఆవుని కొనేందుకు ఎవరూ బేరగాళ్లు రాలేదు.

రాజేంద్రకు ఆ వాతావరణం అంతా చికాకుగా ఉంది.

'ఎవరొస్తే వాళ్లకి ఎంత ధరకైనా అమ్మివేద్దాం' అని నిర్ణయించుకున్నాడు.

ఈ విషయం తన వెంట వచ్చిన అతనితో చెబితే "కాసేపు చూద్దాం సార్ ! మంచి బేరం రాకపోదు" అని చెప్పాడు.

సరే అతని మాట ఎందుకు కాదనాలని మరో గంటసేపు చూచాడు రాజేంద్ర.

ఇంతలో ఆవు దగ్గరకు ఇద్దరు ఆసాములు వచ్చారు.

ఆవు చుట్టూ తిరిగి, అన్ని పరీక్షలు చేసి చూశారు. వాళ్ల ఆ విధంగా చూస్తుంటే -

కట్నం ఇచ్చిన ఆడపెళ్లివారు పెళ్లికొడుకుని పరీక్షించినట్లుగా అనిపించింది రాజేంద్రకు.

అర్ధగంట బేరం జరిగింది.

చివరకు మధ్యవర్తి చేత రేటు నిర్ణయించుకొని ఆవుని అప్పగించాడు రాజేంద్ర !

అప్పటికి మధ్యాహ్నం 12 గంటలు దాటింది.

ఆకలి దహించివేస్తుంటే వున్న హోటల్లో ఫలహారం చేసి బయటపడ్డారు.

అర్ధగంట ఎదురుచూసిన తర్వాత కిక్కిరిసివున్న ప్రయివేట్ బస్ ఒకటి వచ్చి ఆగింది.

అందులోకి జొరబడి ప్రయాణం చేసి పట్నం చేరుకున్నారు.

వీళ్ల రాకకోసం ఎదురుచూస్తున్న బాస్‌కి బొగ్గు బావిలో కార్మికుల వలే బస్ దిగుతున్న రాజేంద్ర, అతనివెంట వెళ్లిన వ్యక్తి దర్శనం ఇచ్చారు.

వాళ్లిద్దరినీ కలుసుకొన్నాడు బాస్.


వెంటనే హోటల్‌కి వెళ్లి టీ త్రాగారు.

అమ్మిన రేటులో సగం డబ్బు వెంట వచ్చిన వ్యక్తికి ఇప్పించాడు బాస్.

అతను నమస్తే చెప్పి వెళ్లిపోయాడు.

బాస్ వెంటనే లేచి హోటల్ ప్రక్కనే వున్న లాడ్జ్ వైపు నడిచాడు. లాడ్జ్‌లో ఒక రూం బుక్ చేసి ఉంచాడు.

రాత్రిదాకా ఆ రూమ్‌లో కాలక్షేపం చేయాలని చెప్పి, రూమ్ తాళం చేతులు ఇచ్చి వెళ్లిపోయాడు.



"ట్రాపుఫిట్‌నెస్" కంపెనీవారు శరీర వ్యాయామం కోసం కొత్తగా రూపొందించిన "ప్రారో-20" అనే సాధనంపై ఒక వ్యక్తి వ్యాయామం చేస్తున్న చిత్రం.

రూంలోకి వెళ్లిన రాజేంద్ర తన సూట్ కేసునుండి టవల్ తీసి బాత్రూం వైపు నడిచాడు.

* * * *

రాత్రి 8 గంటలు.

లాడ్జి రూమ్‌లో వున్న రాజేంద్ర, బాస్ మందు పార్టీలో ఉన్నారు. బాస్ మంచి హుషార్‌గా ఉన్నాడు.

ఆవుని ఎందుకు అమ్మాల్సివచ్చిందో వివరించి చెప్పాడు బాస్ మత్తులో.

ఆ మాటలు విన్న రాజేంద్రకు మత్తు దిగిపోయింది.

రాత్రి పది గంటల వేళ సూట్ కేస్ పట్టుకొని బయటకు వచ్చి రూం ఖాళీచేశారు.

రిక్షామీద ఇంటికి చేరుకున్నాడు రాజేంద్ర.

ఇంటికి వెళ్లగానే రజనీ ఎదురు వచ్చి మన ఆవు రాత్రినుండి కనిపించటంలేదని ఏడుస్తూ చెప్పింది.

"ఏం పర్వాలేదు, రేపు ఉదయం వెతుకుదాం" అని సమాధానం చెప్పి బెడ్‌రూమ్ వైపు నడిచాడు రాజేంద్ర.

* * * *

తెల్లారి 6 గంటలు కావస్తోంది...

రాజేంద్ర ఇటిముందు "అంబా" అనే అరుపు వినిపించసాగింది.

నిద్ర లేచిన రజనీ వెంటనే తలుపు తీసుకుని బయటకు వచ్చింది.

ఎదురుగా ఆవు ఆనందంగా చిందులు వేస్తూ దర్శనం ఇచ్చింది.

ఈ విషయం వెంటనే నిద్రపోతున్న భర్తకు వెళ్లి చెప్పింది రజనీ.

ఆ మాటలు విన్న రాజేంద్రకు దెబ్బకు నిద్రమత్తు దిగిపోయింది.

పాపం రాజేంద్రకు, బాస్‌కు ఒక విషయం తెలియదు జంతువు తన ఇంటిని గుర్తు పెట్టుకుంటుందని -

బాస్‌కు ఈ విషయం తెలిస్తే ఎట్లా అని జుట్టు పీక్కున్నాడు రాజేంద్ర !


అతన్ని చూసిన ఆవు గుర్రుమని కోపంగా బుసలుకొట్టసాగింది !

చేసిన పనికి క్షమించమని చెంపలు వేసుకున్నాడు రాజేంద్ర.

ఇది చూసి రజనీ ఆవుమీద చేయివేసి గర్వంగా నవ్వుకుంది !

(అయిపోయింది)

పృథ్వికైనా.



ప్రయోగం తర్వాత "పృథ్వి"

భూతలం నుండి భూతలం మీద గల లక్ష్యాన్ని ఛేదించగల క్షిపణి 'పృథ్వి'ని మనదేశం సెప్టెంబర్ 29వ తేదీన రెండవసారి విజయవంతంగా ప్రయోగించింది.

శ్రీహరికోట షార్ రాకెట్ ప్రయోగ పరీక్షా కేంద్రంలోని డిఫెన్సువారి "లాంచింగ్ ప్యాడ్" నుండి యీ ప్రయోగం జరిగింది.

భారత రక్షణ విభాగం సాంకేతిక సలహాదారుడైన డాక్టర్ పి.ఎస్.అరుణాచలం అజమాయిషీలో, డి.ఆర్.డి.ఎల్. డైరెక్టర్ డాక్టర్ అబ్దుల్ కలామ్ గారి నేతృత్వంలో 1983లో "పృథ్వి", "త్రిశూల్", "ఆకాష్", "నాగ్", "అగ్ని"- అని పిలువబడే రకరకాల క్షిపణుల తయారీకి ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. సుమారు రు. 400 కోట్ల బడ్జెట్‌తో ఈ అయిదు రకాల ఆగ్నేయాస్త్రాల ప్రాజెక్టులను రూపొందించారు.

వెయ్యికిలోల బరువుగల అత్యంత శక్తివంతమైన "మందుగుండు సామాగ్రి"ని ఉపరితలం మీద నుంచి 150 కిలోమీటర్ల దూరం వెళ్లి పేల్చి వేయుగల 'పృథ్వి'ని 1988 ఫిబ్రవరి 25వ మొదటిసారి ప్రయోగించారు.

గగన తలంలో శత్రు వైమానిక వాహనాలను నాశనం చేయుగల 'త్రిశూల్'ను 1987లో పరీక్షించారు. కాగా 1989 మే 22వ 'అగ్ని'ని ఒరిస్సాలోని బలాసోర్‌లో గల ఛాందీపూర్ ప్రయోగ కేంద్రం నుండి దిగ్విజయంగా ప్రయోగించారు.

ప్రయోగ పరీక్షకు మిగిలి వున్న 'ఆకాష్'ను యీ సంవత్సరాంతానికి, 'నాగ్'ను వచ్చే సంవత్సరంలోనూ పరీక్షించవలసి వుంది!

ఈ ప్రాజెక్టులన్నిటికి మకుటం లేని మహారాజుగా పేర్కొన బడుతూన్న ఎస్.ఎల్.వి-3 రాకెట్ విజయవంతంగా

అగ్నికైనా, దేనికైనా దేశరక్షణే లక్ష్యం!

ప్రయోగించటంలో సహకరించిన డాక్టర్ అవుల్ పకీర్ జైనులాబుద్దీన్ అబ్దుల్ కలామ్‌గారు ఆంధ్రసచిత్రవార పత్రిక పాఠకుల కోసం ఇంటర్వ్యూ ఇచ్చారు.

డా. కలామ్‌తో బాటు 'పృథ్వి' వెహికల్ డైరెక్టర్ శ్రీ సారస్వత్ కూడా యీ సంభాషణలలో పాల్గొన్నారు! ఇంటర్వ్యూలోని భాగాలు:

జగన్‌మిత్ర: నమస్కారం సార్! మీకూ, మీ టీముకూ ఆంధ్రసచిత్ర వార పత్రిక తరఫున, నా తరఫున హృదయపూర్వకమైన అభినందనలు.

ఆయన (నవ్వుతూ) ధన్యవాదాలు చెప్పారు.

ప్రశ్న: డాక్టర్! భారతదేశం ఈ క్షిపణుల్ని రూపొందించుకోవడంలో గల ముఖ్యోద్దేశమేమిటి?


జవాబు: మనకున్న ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ దళాల ఉపయోగం కోసమే! ముక్తసరిగా .... మనదేశ రక్షణ కోసం!

ప్ర: మరైతే....భారతదేశం 1962లో చైనాతోనూ, 1975లో పాకిస్తాన్‌తోనూ యుద్ధం చేయాల్సి వచ్చింది కదా.... ఆ చేదు అనుభవాలను దృష్టిలో వుంచుకుని మన క్షిపణుల కార్యక్రమం వెంటనే చేపట్టాల్సింది పోయి, రమారమి ఒక దశలో పాతికేళ్ళ తర్వాత... మరో దశలో పదేళ్ళ తర్వాత.... అంటే 1983లో యీ క్షిపణుల ప్రాజెక్టును చేపట్టడం జరిగింది. మన శాస్త్రవేత్తలు యింతకాలం ఎందుకని ఉపేక్షించారు?

జ: నాకు తెలియదు. నేను 1982లో డి.ఆర్.డి.ఎల్.కు వెళ్ళాను. 1983లో యీ ప్రాజెక్టును అప్పగించారు.

ప్ర: అంటే అన్నేళ్ళపాటు స్తబ్దుగా ఉండిన డిఫెన్సు రీసెర్చివారు..... మీరు వెళ్ళిన నాలుగేళ్ళకే త్రిశూల్ని ప్రయోగించారు కదా......దానికి....కారణాలేమైనా... అంటే ...ఎవరైనా మిమ్మల్ని వొత్తిడి చేశారా?

జ: ఆ.... అవును... వొత్తిడి చేశారు. ఇదిగో (సారస్వత్‌ను చూపిస్తూ) యిలాంటి యువ శాస్త్రవేత్తలందరూ నన్ను గమ్యం వైపు పరుగులు పెట్టిస్తున్నారు (నవ్వుతూ..) అవునా సారస్వత్?! (సారస్వత్ మొహంలో తృప్తి ఆనందం).....ఈ విజయాలు నావికాదు.. వీరివి.... నావారివి..... మనందరివీనూ (గంభీరంగా....) దేశరక్షణకు అవసరమయ్యే క్షిపణుల్ని..... ఏరకం అయినా... తయారు చేసుకోవడంలో మనం ఏ దేశానికీ తీసిపోమనేది నా ఉద్దేశం-ఇవి మన శక్తి సామర్థ్యాలనూ,



ప్రయోగపరీక్షకు ముందు 'పృథ్వి'

భారత మేధాసంపత్తినీ ప్రపంచానికి తెలియజేస్తాయి... ఏ మంటారు (నాతో).

భయమెందుకు?

ప్ర: వెల్ డాక్టర్.....కాకపోతే యిక్కడ మరో అపవాదుంది.....ఇటీవల పాకిస్తాన్ ప్రయోగించిన హెచ్.ఎ.టి.ఎఫ్-1 మరియు 2 క్షిపణుల్ని దృష్టిలో ఉంచుకుని.....

జ: నో.....వై షుడ్ వుయ్ ఫియర్. మనకెందుకు భయం!? మన శక్తి సామర్థ్యాలకూ, మేధస్సుకూ మెరుగులు దిద్దుకుంటూ....ఇతర దేశాల మీద ఆధారపడకుండా ముందుకు సాగిపోయే మనకు మేధస్సునూ, టెక్నాలజీనీ దిగుమతి చేసుకునే ఎవర్ని చూసయినా భయపడాల్సిన పన్లేదు. యస్!!

ప్ర: అగ్ని ప్రయోగ కాలంలో అమెరికా తన నిరసన తెలుపుతూ.....ప్రయోగాన్ని నిలుపు చేయాలని తాపత్రయ పడినట్టు వార్త.....

జ: అదెలా సాధ్యం...... మన దేశం మీద బయటి వారి అజమాయిషీ ఏమిటి? మనది ఫ్రీ అండ్ ఇండిపెండెంటు కంట్రీ.....మనం క్షిపణుల్ని తయారు చేసుకోవడం వారికిష్టం లేకపోవచ్చు.....అంత మాత్రం చేత మన రక్షణావసరాల్ని మనం సమకూర్చుకోవడం మానేస్తామా?

ప్ర: డాక్టర్! మన ప్రయోగాల



డి.ఆర్.డి.ఎల్. డైరెక్టర్ డాక్టర్ అబ్దుల్ కలామ్‌తో ప్రత్యేక ఇంటర్వ్యూ

పట్ల సార్క్ దేశాల (ఇండియా మినహా.... పాకిస్తాన్, నేపాల్, శ్రీలంక, మాల్దీవులు, భూటాన్, బంగ్లాదేశ్) స్పందన ఎలా ఉంది?

జ: నో కామెంట్......

ప్ర: డాక్టర్...మీరు యిష్టపడని మరో ప్రశ్న.....

జ: నా ఇష్టాయిష్టాలకు తావులేదు గాని....చెప్పండి.

ప్ర: భారతదేశం శాంతి కాముక దేశం అంటారు కదా.....

జ: ఇప్పటికీనూ......ఇక ముందు కూడా!

వృత్తికైనా.

ప్ర: మరైతే......ప్రపంచ దేశాల్లోని చాలా మంది శాంతి కాముకులు ప్రపంచ శాంతి కావాలంటూ.....అణ్వస్త్రాలు, మారణాయుధాల ఉనికిని తగ్గించాలంటూ పెద్ద యెత్తున నినాదాలు చేస్తున్నారు.....మారణాయుధాల తగ్గింపుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి......? మనదేశమూ అటువంటి ప్రయత్నాల పట్ల హర్షం వెలుబుచ్చుతోంది.... అయితే మరోప్రక్క మారణాయుధాల తయారీకి పాటుపడుతోంది...... ఇది ద్వంద్వ విధానం అనీ 'హిపోక్రసీ' అని.....నేనంటే మీరెలా రియాక్టవుతారు?

జ: వెల్....(దీర్ఘంగా ఆలోచించి).. ఒక్కటి గుర్తుంచుకోండి.....బలవంతుడు ఎప్పుడూ మరో బలవంతుడ్ని మాత్రమే గుర్తిస్తాడు....అదే యిప్పటి సూత్రం!!

పరిణతి కోసమే....

ప్ర: మన దేశపు క్షిపణులు పాకిస్తాన్‌లోని లక్ష్యాలను ఛేదించడానికి వీలుగానే తయారవుతున్నాయనే మాట......

జ: అబద్ధం.... పాకిస్తాన్ను దృష్టిలో పెట్టుకునే మన రక్షణ కార్యక్రమాలు సాగుతున్నాయన్న వార్తల్లో నిజం లేదు. మన పరిణతి కోసమే యిదంతా! అయినా... అవన్నీ మాకనవసరం. క్షిపణుల తయారీయే మా పని! ఎలా ఉపయోగించాలనేది ప్రభుత్వ నిర్ణయం!

ప్ర: ఈ సంస్థకు రాకముందు మీరు అంతరిక్ష పరిశోధనా సంస్థలో పని చేశారు కదా!.......అప్పటి మీ అనుభవం ఇప్పటి మీ కార్యక్రమాలకు ఉపయోగపడుతోందా?

జ: ఓ!! అంతరిక్ష పరిశోధనా సంస్థతో నా అనుభవం ఎంతో ఉపకరిస్తోంది..... నిజానికి....ఎవరికైనా ఏ సంస్థతోనైనా లభించే అనుభవం ఉత్తరోత్తరా ఏంతైనా ఉపకరిస్తుందన్నది నా నమ్మకం!

ప్ర: అంతరిక్ష పరిశోధనా సంస్థ మీకందిస్తున్న సహకారం ఎలాంటిది?

జ: అద్వితీయం!!

గెలీలియో 400 కోట్ల కిలోమీటర్ల ఆకాశయాత్ర జూపిటర్ గమ్యం!

అమెరికన్ రోదసి విమానం- స్పేస్‌షటిల్ అట్లాంటిస్ ద్వారా కక్ష్యలో ప్రవేశించిన మానవరహిత వ్యోమనౌక 'గెలీలియో' 'జూపిటర్' గ్రహానికి తన ఆరేళ్ల ప్రయాణాన్ని ప్రారంభించింది.

150 కోట్ల డాలర్ల ఖర్చుతో నిర్మింపబడ్డ గెలీలియో నౌక అణుశక్తితో నడుస్తున్నది. షటిల్ కార్గోబే నుంచి గెలీలియో బయటకు వెళ్లగానే 'అట్లాంటిస్' కమాండర్ డోనాల్డ్ విలియమ్స్ ఆ విషయాన్ని వెల్లడిస్తూ... "గెలీలియో మరొక ప్రపంచ మార్గంలో ప్రవేశించింది" అన్నారు.

సౌర కుటుంబంలోని అతిపెద్ద గ్రహమైన 'జూపిటర్'ని చేరుకోవడానికి ముందు గెలీలియో ఒకసారి వీనస్ మీదుగా, రెండుసార్లు భూమిపై నుంచి వెళుతుంది. ఇది మొత్తం 400 కోట్ల కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది.

1995 డిసెంబరులో జూపిటర్‌ని చేరుకున్న తర్వాత గెలీలియో 22 మాసాల పాటు ఆ గ్రహాన్ని చుట్టి దాని తాలూకు ఫోటోలను భూమికి ప్రసారం చేస్తుంది. ఈ ఫోటోలు ఇంతవరకు సంపాదించిన జూపిటర్ ఫోటోల కంటే 1,000 రెట్లు ఎక్కువ సవివరంగా వుంటాయని భావిస్తున్నారు.

అగ్నికైనా, దేనికైనా దేశరక్షణే లక్ష్యం!

ప్ర: డాక్టర్! అభివృద్ధి చెందిన దేశాలు......మొదట క్షిపణుల్ని అభివృద్ధి పరిచి, ఆ సాంకేతిక పరిజ్ఞానాన్ని, వారి అంతరిక్ష పరిశోధనలోనూ, ఉపగ్రహ వాహనాల తయారీలోనూ ఉపయోగించుకుంటారట కదా......మరి మనమేమో పూర్తి వ్యతిరేక పద్ధతిని ఎందుకని ఎంచుకుంటున్నాం?

జ: గుడ్..... మంచి ప్రశ్న.... (అంటూ సారస్వత్ ను చూస్తూ)... సారస్వత్.... ఏమంటారు?

సార: ఆ పద్ధతికి వారి అవసరాలు కూడా దోహదం చేసుండాలి. ఆయా ప్రదేశాల్లోని యుద్ధవాతావరణం వారిని ముందుగా క్షిపణుల్ని తయారు చేయడం కోసం ప్రేరేపించి ఉండాలి. ఆ సాంకేతిక పరిజ్ఞానాన్ని వారు అంతరిక్ష పరిశోధనకు ఉపయోగించుకుని ఉండాలి.

డా: యస్.....మనకలాంటి పరిస్థితులూ, వాతావరణమూ లేవు...మీరన్నట్టుగా ఏవో ఒకటి రెండు దేశాలు తప్ప, మిగతా దేశాలు అలాంటి పద్ధతిని అనుసరించడం లేదు.

ప్ర: మరో విషయం.....అదే రకమైన అభివృద్ధి చెందిన దేశాల్లో.....క్షిపణుల ప్రయోగాలూ, ఉపగ్రహ వాహక నౌకలూ ఒకే బేస్ (ప్రయోగ వాటిక) నుండి జరుగుతాయట కదా!? ఆ పద్ధతి వలన ఖర్చు కూడా పొదుపవుతుంది అని....

డా: ఆ పద్ధతికి......యీ రెండు ప్రయోగాలకూ అనువైన వాతావరణం, ప్రదేశం లభించాలి కదా......

సార: ఆ పద్ధతికి మరెన్నో ఫ్యాక్టర్స్ అనుకూలించాలి.... అప్పుడే అది సాధ్యం అయితే ఖర్చు విషయంలో ఏమంత వ్యత్యాసం ఉండదు.

డా: యస్... యస్...!

అయిదవ స్థానం.....

ప్ర: క్షిపణుల్ని తయారు చేసే దేశాల్లో పృథ్వి ప్రయోగంతో నాలుగవ స్థానాన్నీ.... అగ్ని ప్రయోగంతో మూడవ స్థానాన్నీ మన దేశం ఆక్రమించుకుందని వినికిడి..... ఈ స్థాన నిర్ణయాలకు కొలమానాలేవిటి?

జ: (నవ్వుతూ) అదేం లేదుగాని, మనది ప్రస్తుతం అయిదో స్థానం అనుకోవాలి. కాకపోతే, 'ఆకాశ్'ను ప్రయోగిస్తే మనం 5వ స్థానాన్ని బద్దలు కొట్టి, 'నాగ్' ప్రయోగంతో రెండో స్థానాన్ని ఆక్రమించుకోగలం.

ప్ర: సర్! ఒరిస్సాలోని ఛాందీపూర్-అగ్ని, అలాగే ఇతర పెద్ద క్షిపణులకు పర్మినెంటు ప్రయోగ కేంద్రం అవుతుందా?

జ: అగ్నికి మాత్రం ఛాందీపూరే!

ప్ర: మరి ఛాందీపూర్, బలాసోర్ ప్రాంత వాసులు మీ ఉనికినే సహించడం లేదనే వార్తలూ...

జ: ఓ! (నవ్వు...) వాళ్ళంతా మాకు ఫ్రెండ్సయిపోయారు.

సార: శ్రీహరికోట తీర ప్రాంత వాసులకు కూడా యిక్కడి కార్యక్రమాలు మామూలయి పోయాయి కదా..... అలాగే.

ప్ర : ఈ క్షిపణుల వలన దేశ భద్రత మినహా మరేమైనా ఉపయోగాలున్నాయా?

జ : యస్. ఇది మిశ్రమ ఉత్పాదన! ఈ టెక్నాలజీవలన స్పోర్ట్స్, ఆటోమొబైల్ మొదలైన విభాగాలెన్నో అభివృద్ధి చెందే అవకాశాలున్నాయి.



ఇంటర్వ్యూ : జగన్ మిత్ర

ప్ర : డిఫెన్స్ శాస్త్రజ్ఞులు 'హైపర్ ప్లేన్'ను మీ సహకారంతో తయారుచేయబోతున్నారనే వార్త...(సూపర్ సోనిక్ కంబర్షన్ జెట్.?)

జ : నిజం...ఆ లక్ష్యసాధనకోసం మా సైంటిస్టులు శ్రమిస్తున్నారు.

ప్ర : మీ కార్యక్రమాల సాధనకు ఎంత మంది సహకారం అందిస్తున్నారు?

జ : ఓ! ఇండస్ట్రీస్, అకడమిక్ ఇన్‌స్టిట్యూషన్స్, నేషనల్ లేబొరేటరీస్, డిఫెన్స్ లేబొరేటరీస్...ఇలా రమారమి 65 మంది పార్టనర్స్ సహకరిస్తున్నారు.

600 మంది సైంటిస్టులు

ప్ర : మీ సంస్థలో ఉద్యోగుల సంఖ్య...?

జ : రెండు వేలు...మరో 600 మంది సైంటిస్టులు. దేశ వ్యాప్తంగా 20 లేబొరేటరీలూ ఉన్నాయి.

ప్ర : ప్రభుత్వం మీకిచ్చే ప్రోత్సాహం?

జ : నూటికి నూరుపాళ్లు సహకరిస్తోంది.

ప్ర : మనం ఇతర దేశాలకు క్షిపణుల్ని అమ్మేస్థితికి చేరుకుంటామా?

జ : ఎందుక్కాదు? ప్రభుత్వం నిర్ణయిస్తే... 1991 నాటికి ఆ స్థితిని అందుకోగలం!

ప్ర : అంతరిక్ష పరిశోధనా సంస్థ వారి "ప్రొపెల్లెంట్" మొదలగు వాటిని ముందు ముందు కూడా మీరు ఉపయోగించుకుంటారా?

జ : మా సంస్థ నిర్ణయం ప్రకారం ఒక్క 'ఇస్రో'నే కాదు.... ఏ సంస్థ నుండయినా...మాకు అవసరమయ్యే ఉత్పత్తులను తప్పక తీసుకుంటాం. మాకు అవసరమయిన టెక్నాలజీ ఇప్పటికే అభివృద్ధి చెంది వుంటే... మళ్లీ దాని

పృథ్వికైనా, అగ్నికైనా, దేనికైనా దేశరక్షణే లక్ష్యం!

గురించి శ్రమనూ, కాలాన్నీ, ధనాన్నీ వృథా చేయడం అవివేకం.

ప్ర : ఈ క్షిపణుల్ని మన త్రిదళాల ఉపయోగార్థం ఎన్నాళ్లకు వాళ్లకు అందివ్వగలరు?

జ : 1991లో డిప్లాయ్‌మెంట్‌కు రెడీ అవుతాయి.

ప్ర : ఎన్నాళ్లు నిల్వ ఉంటాయి?

జ : ఐదేళ్లు !

ప్ర : యుద్ధకాలంలో వాటిని ఎంతసేపట్లో రెడీ చేసి, ఉపయోగించవచ్చును?

జ : రెడీనెస్‌కు ఇరవయి నిమిషాలూ... లక్ష్యాన్ని ఛేదించడానికి మరో పదిహేను సెకన్లు...

ప్ర : మన ప్రయోగాలపట్ల ఇతర దేశాల స్పందన...?

జ : (చిరునవ్వుతో) వారి కిష్టం లేదు.

ప్ర : క్షిపణి లక్ష్యం చెడితే వచ్చే ఫలితాలెలా వుంటాయి డాక్టర్?

సార : ఉపరితలంలోనే దాన్ని పేల్చేయడం జరుగుతుంది. దాని పోకడను ఎంతో నిశితంగా ఫాలో చేస్తాం.

డా. : ఆ భయం లేదు.. ప్రజల భద్రతే అత్యంత ముఖ్యమైన అంశం !

ప్ర : అగ్ని, పృథ్విల తయారీకయ్యే ఖర్చు...?

జ : అగ్నికి రెండు నుండి మూడు కోట్లు... పృథ్వికి ఒక కోటీ ఖర్చవుతుంది.

ప్ర : నాగ్, ఆకాశ్, పృథ్వి, అగ్ని, త్రిశూల్... యీ పేర్లు చాలా క్రిస్ప్‌గా పెలుసుగా...ఉన్నాయి.

జ : ....(నవ్వు)....

ప్ర : మనది సెక్యులర్ స్టేట్ కదా...ఈ పేర్లు వింటే అవి ఒక మతానికి చెందినవిగా ఉన్నాయని...?

డా : నో. నో. నో...ఆకాశ్ అంటే స్కై...!


సార : పృథ్వి అంటే భూమి !!

డా. : మనం అంతా బ్రతికేది యీ భూమ్మీదనే! (నవ్వు)... మనం ఏ భాషలో పిల్చినా అదే అర్థం! ఏ ఉద్దేశ్యంతో ఆయా పేర్లు వాటికి పెట్టడం జరిగిందనేది, వాటి నడతనూ, లక్ష్యాలను అర్థం చేసుకొనేవారు ఆనందపడతారు.

ప్ర : రెండవ పృథ్వి ప్రయోగం వాయిదాకు కారణం?

జ : వాయిదా అనే మాట సరైంది కాదు. ఇదో నిరంతర పరిశ్రమ... ఇటువంటి పృథ్విలను ఎన్నింటినో ప్రయోగించాల్సి వుంది. ఎన్నో సాంకేతిక సవాళ్లు... వాటిని ఎదుర్కొంటూ ముందుకు సాగిపోవాలి !

మే 22న ఛాండీపూర్ నుండి ప్రయోగింపబడిన 'అగ్ని'



ప్ర : ఇండోర్‌కు చెందిన ప్రొఫెసర్ శ్రీ వాత్సవ... శ్రీహరికోట మంచిరకం ప్రయోగ కేంద్రం కాదనీ...గురుత్వాకర్షణ శక్తి అధికమనీ... ఆ మధ్య విపరీతంగా ప్రచారం చేశారు - దీనిపై మీ కామెంటేమిటి?


జ : ప్రపంచంలోని మూడు అత్యంత ప్రధానమైన రాకెట్ ప్రయోగ కేంద్రాలలో శ్రీహరికోట ముఖ్యమైనదనేది నా అభిప్రాయం. మొదటిది కురు (ఫ్రెంచి గయానా)...అక్కడ పరిస్థితులు అన్ని రకాల ఉపగ్రహ వాహనాల ప్రయోగాలకు అనుకూలంగా ఉన్నాయి - ముఖ్యంగా 'జియోసింకరనైజ్డ్ శాటిలైట్స్'కు! రెండోది శ్రీహరికోట!! తతిమ్మా దేశాలన్నీ మూడో స్థానానికి చెందుతాయి!!!

ప్ర : ఇటీవల పాండిచ్చేరిలో....జస్టిస్ కృష్ణయ్యర్‌గారు పాల్గొన్న బహిరంగ సభలో భారత సముద్ర తీరప్రాంతాల జాలర్ల సమాఖ్య అధ్యక్షులైన ఫాదర్ థామస్ కొచ్చేరి మాట్లాడుతూ... ప్రస్తుతం తీర ప్రాంత వాసులకు కావాల్సింది మంచినీళ్లు...మిసైళ్లు (క్షిపణులు) కాదు... ఈ మిసైళ్లు జాలర్ల ఉనికికీ, భద్రతకూ ముప్పు తెస్తున్నాయి! అంటూ చెప్పారని వార్త...ఆ వ్యాఖ్యపై మీ వ్యాఖ్య....?

జ : దేశ పురోగతికి శాంతి అవసరం...అవునా? అయితే, శాంతిని పరిరక్షించుకోవాలనుకుంటే, బలం అత్యవసరం...!! (అంటూ లేచి నిలబడి) సారీ! నాకు మరో మీటింగుకు టైమయింది....తెలుగు పాఠకులందరికీ మా అభివందనలు అందజెయ్యండి... (అంటూ హడావుడిగా డా. కలామ్, శ్రీ సారస్వత్ వెళ్లిపోయారు.)

నా కనిపించింది....ఇటువంటి అంకిత స్వభావులూ, దేశభక్తిపరులూ అయిన శాస్త్రవేత్తలు పట్టుమని పదుల సంఖ్యలో వుంటే ... ముందు తరాల వారందరి భవిష్యత్తూ బంగారం కాకపోతుందా అని !!

○


ఆంప్రో మిల్క్ బేస్
బడిపిల్లల
బిస్కట్
ampro
Milk Base
Sista's-EIL-245/89 TEL
పాలలోని పౌష్టికత పరిపూర్ణంగా గలది.

ఆయుర్వేద వైద్య సలహాలు

శ్రీమతి కాలూరి సత్యాయమ్మ, వాల్తేరు.

ప్రశ్న: మోకాళ్ల నెప్పులు నివారణ.

జవాబు: చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ చింతలూరువారి మేహాంతకరసం 10 గ్రా.+ హేమసుందర రసం 10 గ్రా. + కాంతాభ్రక సిందూరం 10 గ్రా + శిలాజిత్తు 10 గ్రా కలిపి 81 మోతాదు. ఉదయం - సాయంకాలం ఒక్కొక్క మోతాదు చొప్పున మాదీఫలర సాయనంతో సేవించవలయును. ద్రాక్షరిష్టం 400 ఎం.ఎల్. ఉదయం 10 ఎం ఎల్ సాయంకాలం 10 ఎం ఎల్ మంచినీటితో కలిపి సేవించవలయును.

ఎం. సుబ్రమణ్యాం, యల్లందలి.

ప్రశ్న: బొర్లి నివారణ.

జవాబు: చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ చింతలూరువారి సిద్ధమకరధ్వజం 3 గ్రా.+ వ్యాధిహరణ రసం 10 గ్రా. కలిపి 51 మో. ఉదయం 1మో. సాయంకాలం 1మో. పంచదారతో సేవించవలయును. మధుస్నుహిరసాయనం 400 గ్రా. ఉదయం 10 గ్రా. సాయంకాలం 10 గ్రా నమిలి మ్రింగవలయును. ఖదిరారిష్టం 400 ఎం.ఎల్. ఉదయం 10 ఎం.ఎల్. సాయంకాలం 10 ఎం.ఎల్. మంచినీటితో కలిపి సేవించవలయును.

శ్రీనివాసమూర్తిగారు, దేనువకొండ.

ప్రశ్న:నత్తి నివారణ

జవాబు: చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ చింతలూరువారి సరస్వతీ లేహ్యం 400 గ్రా. ఉదయం 10 గ్రా. సాయంత్రం 10 గ్రా నమిలి మ్రింగవలయును రజితలో హరసాయనం 12 గ్రా 41 మోతాదులు. ఉదయం - సాయంకాలం తేనెతో సేవించవలయును.

బూనాయక్, నాగిరెడ్డిగూడెం.

ప్రశ్న: వీర్యనష్టం నివారణ.

జవాబు: చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ చింతలూరువారి రజితచంద్రోదయ మాత్రలు. 60 మా. ఉదయం 1 మాత్ర సాయంకాలం 1 మాత్ర నమిలి మ్రింగవలయును

దారి

శికెళ్ళ శివప్రసాద్



విశ్వనాధాన్ని పరిచయమయిన రోజు నుండి ఓ ప్రశ్న వేయాలను కుంటున్నాడు ముకుందం.

కానీ–

అడగాలంటే ఏదో భయం!

అయినా తనకి మొదట్నుండి తెలుసున్న వాళ్ళతో మాట్లాడాలంటేనే అదో రకమైన జంకు

కొంతమంది పరిచయమయిన కొద్ది క్షణాల కాలంలో నే గంటల కొలది 'బాగే'గా మాట్లాడేసు కుంటుంటారు అలాంటి వాళ్ళని చూసి చాలా సార్లు ఆశ్చర్యపోయాడు ముకుందం

విశ్వనాధం పరిచయమయి దాదాపు నెల దాటింది

పార్కులో పరిచయం

ఆ రోజు కూడా–

యింట్లో రివాజుగానే–

'ఓ మోస్తరు ప్రపంచ యుద్ధం లాంటిది జరిగింది ' తనకా వుద్యోగంలో సర్వీసు మూడేళ్ళు మించి లేదు సమస్యలు రోజు రోజుకి తెగ పెరుగుతున్నాయి అన్నీ చిక్కుముడుల్లాగే వున్నాయి !

తనకి నలుగురు సంతానం

మొదటి ఇద్దరు ఆడపిల్లలు , వాళ్ళు పెళ్ళి కెదిగి కూర్చున్నారు పెళ్ళి మాట ఎలా వున్నా, కనీసం పెళ్ళి చూపులకి రావడాన్కి కూడా చాలా మంది అంగీకరించడం లేదు

నలుగురి కాళ్ళు పట్టుకొని, 'పెళ్ళికొడుకు' వివరాలు కనుక్కొని, కష్టపడి, వెతుక్కుంటూ వెళ్తే– "అమ్మాయి ఎలా వుంటుంది?"

"ఎత్తు ఎంత?"

"నలుపా? తెలుపా?"

'చదువుకుందా? లేదా?"

"గ్రాడ్యుయేషనా పోస్టుగ్రాడ్యుయేషనా?"

"వుద్యోగం చేస్తోందా? లేదా?"

"ప్రైవేట్ కంపెనీయా? గవర్నమెంట్‌లో నా?"

ఇలా లక్ష ప్రశ్నలు

అన్నింటికి 'ముద్దాయి'లా జవాబు చెప్పినా–

"సారీ బిజీలో వున్నాను ఇప్పట్లో రావడాన్కి కుదర్దు " అని మొహమ్మీద ఖండి తంగా చెప్పేస్తున్నారు

ఆడపిల్లల సమస్య అందరికీ వున్నదే అని 'కాస్త' (తృప్తి కాదు!)

'సర్దు'కున్నా–

మగపిల్లలు కూడా చికాగ్గానే వున్నారు

మొదటి వాడు గ్రాడ్యుయేషన్ చదువుతున్నాడు పరీక్షలింకా నెలరోజులు లేవు కానీ–

వాడికున్న సబ్జెక్టులు ఎన్నో కూడా వాడికి సరిగ్గా తెలీదు

మొన్నో రోజు–

వాడి కాలేజీలో పని చేస్తున్నతను చెప్పాడు–

"మీ వాడు ఈ మధ్య కాలేజీకి రావడం లేదని–' తను ఆఫీసులో పర్మిషన్ అడిగి, యింటి దగ్గరున్న 'ప్లే గ్రౌండ్'లో 'క్రికెట్' వుద్ధరిస్తున్న పుత్రరత్నం మెడ పుచ్చుకొని; యింటికి లాక్కొళ్ళి, ఆ చెంపా ఈ చెంపా వాయించి– కాలేజీకి ఎందుకు వెళ్ళలేదని నిలదీస్తే–

వాడు పొగరుగా–

" కాలేజీ సరిగ్గా నడవడం లేదు నడిచినా వాళ్ళు 'పాఠాలు' చెప్పడం లేదు అయినా నాకు క్రికెటంటే యిష్టం " అన్నాడు వాడు

మాటా మాటా పెరిగింది

చిలికి చిలికి గాలివాన

ఫలితం!

పెళ్ళాం బిడ్డల మీద అసహ్యం చీకాకు విరక్తి! గుండెలో మండుతున్న అశాంతితో వుండలేక, రోడ్ల మీద 'పడి' కాళ్ళలో 'సత్తా' వున్నంత వరుకు తిరిగి– యిక నడవలేక– దగ్గర్లో వున్న పార్కుకి చేరుకున్నాడు

సరిగ్గా–

ఆ రోజే విశ్వనాధంతో పరిచయం!

అక్కడే ఆడుకుంటున్న చిన్నపిల్లలతో 'కేరిం తలు' కొడ్తున్నాడు విశ్వనాదం వాళ్ళతో మాట్లాడుతున్నాడు మాట్లాడుతూ నిర్మలంగా నవ్వుతున్నాడు!

"జీవితంలో ఏరకమైన బాదరబందీలు లేని మనిషి" అని అనుకున్నాడు విశ్వనాధాన్ని చూసి ముకుందం పిల్లలతో ఆటలయ్యాకా

అక్కడే కూర్చున్న ముకుందాన్ని పలకరించాడు విశ్వనాధం క్రమేణా పరిచయం పెరిగింది

రోజూ ఆఫీసు నుండి యింటికి వచ్చాకా, క్రమం తప్పకుండా పార్కుకి వెళుతున్నాడు ముకుందం

విశ్వనాధం ఎప్పుడూ సరదాగా, ఆనందంగా,

వుత్సాహంగా ఏదో ఒకటి మాట్లాడేవాడు !

అలా మాట్లాడే విశ్వనాధాన్ని చూసి ఆశ్చర్య పోయాడు ముకుందం

'ఏమిటీ విచిత్రం విశ్వనాధానికి అసలు సమస్య లే లేవా? దాదాపు తన వయస్సు్కడే మహాఅయితే రెండు మూడేళ్ళు పెద్ద కావొచ్చు తనకి లక్ష సమస్యలు ఇంత హాయిగా ఆనందంగా ఎలా వుండగల్గుతున్నాడు విశ్వనాధం?''

మొదటి సారి ఈ ప్రశ్న తనలో వుదయించి నప్పుడు–

''ఛ! అడిగితే ఏం బావుంటుంది'' అనుకున్నాడు

కానీ–

విశ్వనాధం రోజు రోజుకి చూపెడు్తన్న చనువు, ఆ ప్రశ్న గుండెల్లో ప్రతిధ్వనించేటట్టు చేస్తోంది ఇక వుండబట్ట లేకపోతున్నాడు ముకుందం

ఈ వుండబట్టలేక పోవడాన్కి కారణం మరొకటి కూడా వుంది అది నిజానికి ముకుందానికి కూడా తెలీదు

అదే

'మానవ నైజం!'

'తను కష్టపడు్తన్నాడు ఎదుటివాడు సుఖ పడు్తన్నాడు తనెందుకు కష్టపడాలి?వాడెందుకు సుఖపడాలి' అనే 'సహజ'మైన మానవగుణం లేకపోవడాన్కి ముకుందమేమి 'మానవాతీతుడు' కాడు! తను అడగవలసిన ప్రశ్నని నిముషానికి నూట ఇరవై సార్లు 'జపించి', ఆ రోజు ఎలాగైనా అడగాలని నిశ్చయించుకున్నాడు ముకుందం

సాయింత్రం తొందరగా పార్కు చేరుకున్నాడు సమయం ఆరు దాటింది.

రోజు ఈ సమయానికి వచ్చేవాడు విశ్వనాధం !

ఇవాళేమయ్యింది?

విశ్వనాధం రాక కోసం ఎదురు చూస్తున్నాడు ముకుందం రోజూ ఆడుకోవడాన్కి వచ్చే పిల్లలు కూడా ఆడుకొని వెళ్ళిపోయారు

తనకి తెలీకుండానే మరో గంట గడిచింది

మెల్లగా నక్షత్రాలు కళ్ళు విప్పుతున్నాయి. నీలాకాశంలో మరో అరగంట చూసి–

''ఇవాళ రాడేమో?' అని మెల్లగా బైటకి అడుగులు వేశాడు ముకుందం వీధి దీపంలో 'దారి' స్పష్టంగా కన్పిస్తోంది !

ఏదో ఆలోచిస్తూ నడుస్తున్న ముకుందం కాళ్ళకి 'బంధం' పడ్డట్టు ఆగిపోయాడు ఎదురుగా విశ్వనాధం వస్తున్నాడు !

విశ్వనాధం ముకుందం దగ్గర కొచ్చి మామూలు గానే నవ్వుతూ పలకరించాడు

రెండు నిముషాల తరువాత ఇక ఆపుకోలేక అడిగేశాడు

''జీవితంలో ఇంత హాయిగా ఎలా బ్రతుకు తున్నారు? అసలు మీకు సమస్యలే లేవా?' అని

విశ్వనాధం మెల్లగా నవ్వాడు

ముకుందం ప్రశ్న 'రిపీట్' చేశాడు

తన పరిస్థితిని గురించి క్లుప్తంగా చెప్పి, ''నా కన్నీ సమస్యలే'' అన్నాడు బాధగా–

క్షణం తరువాత–

''చూడు ముకుందం, జీవితమంటే ఒకరికి కష్టంగా ఒకరికి సుఖంగా వుండదు అందరికి రెండూ వుంటాయి ఇక ఆనందమూ? హాయీ అంటావా? అవి మన చేతుల్లోనే వున్నాయి నిజానికి నీ జీవన విధానం వేరు– నాది వేరు మనిద్దరివి విభిన్నమైన దారులు నువ్వు చెప్పిందానిబట్టి నా కర్థమయిం దేమిటంటే నీలో లేనిది నాలో వున్నది ఒక్కటే అదే శాంతం నాకూ వున్నాయి సమస్యలు కానీ నా కుటుంబ విషయానికొస్తే చిన్న సమస్య అయినా, పెద్దదైనా కుటుంబ సభ్యులందరం కూర్చొని సావధానంగా చర్చించుకొని పరిష్కారం కోసం ఆలోచిస్తాం నా బిడ్డలు ఈ తరానికి ప్రతినిధులైతే నేనూ, నా భార్యా అనుభవ తరానికి చెందినవాళ్ళం నిజమే అన్ని సమస్యలు పరిష్కరించలేం కానీ శాంతంగా ఆలోచిస్తే కనీసం సమస్యలని ఎదుర్కొనే ధైర్యమైనా వస్తుంది నా అభిప్రాయం ప్రకారం ఇదే నీ కుటుంబానికి, నా కుటుంబానికి వున్న తేడా '' అన్నాడు నిర్మలంగా నవ్వుతూ

ముకుందం రెండు క్షణాలు మాట్లాడలేదు అప్పటివరకు కళ్ళెదురుగా వున్నది కన్పించినట్టుగా వుంది అతనికి

విశ్వనాధమన్న ప్రతిమాటా అతని గుండెల్లో నాటుకుంది

శాంత్తానికంత మహత్యముందా ?

ఆలోచనలో పడ్డాడు ముకుందం

''ఆఁ నీ కొక విషయం చెప్పడం మర్చి పోయాను ''

విశ్వనాధం మాటలకి ముకుందం ఆలోచన చెదిరింది

''ఇవాళే మా అమ్మాయికి పెళ్ళి చూపు లయ్యాయి అందుకే ఇక్కడికి రావడం ఆలస్య మయ్యింది కట్నం కాస్త ఎక్కువగానే అడిగారు అయినా చూద్దాం అయితే ఈ సంబంధం కాకపోతే మరొకటి '' అన్నాడు చాలా తేలిగ్గావిశ్వనాదం

ముకుందం ప్రశ్నకి స్పష్టంగా జవాబు దొరికింది

కృష్ణపక్షపు వెన్నెలయినా 'దారి' అతనికి స్పష్టంగా కన్పిస్తోంది తన 'యింటికి' చేరుకోవడాన్కి! ●



ఉష-బంగారం

న్యూఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నవంబరు 15 నుంచి ఆరురోజుల పాటు జరిగిన ఎనిమిదవ ఆసియన్ ట్రాక్ అండ్ ఫీల్డ్ అథ్లెటిక్ పోటీలలో మనదేశం 22 పతకాలను చేజిక్కించుకొని రెండవస్థానాన్ని ఆక్రమించగా, చైనా 43 పతకాలతో ప్రథమస్థానాన్ని, జపాన్ 13 పతకాలతో తృతీయస్థానాన్ని సంపాదించాయి.

భారత్‌కు దక్కిన 22 పతకాలలో ఏడు స్వర్ణపతకాలు కాగా తొమ్మిది రజత పతకాలు, ఆరు కాంస్య పతకాలు.

మనదేశానికి అందిన ఏడు స్వర్ణ పతకాలలోను 4 స్వర్ణపతకాలను పరుగుల రాణి పి.టి. ఉష సంపాదించిపెట్టినవే.

35 దేశాల నుంచి వచ్చిన 600 మంది అథ్లెట్లు పాల్గొన్న పోటీలలో మనదేశం పి.టి. ఉషపై పెట్టుకున్న ఆశలు అడియాసలు కాకుండా ఆమె పతకాల పంట పండించింది.

హర్డిల్స్ లేని క్రీడావిజయం

మనదేశం నుంచి పాల్గొన్న 84 మంది క్రీడాకారులకు ఆధ్వర్యం వహించిన పి. టి. ఉష 400 మీటర్ల హర్డిల్స్‌లోను, 400 మీటర్ల ఫ్లాట్‌లోను, 200 మీటర్ల (ఫైనల్స్) పోటీలోను, 4X400 మీటర్ల మీట్ రిలే పందెంలోను స్వర్ణ పతకాలను గెలుచుకుంది.

100 మీటర్ల పరుగు పందెంలోను, 400 మీటర్ల రిలే పోటీలోను ఉషకు రజత పతకాలు లభించాయి.

గత మూడు పోటీలలోను తొమ్మిది స్వర్ణ పతకాలు సాధించిన ఉష 400 మీటర్ల హర్డిల్స్‌ను 56.14 సెకండ్లలో పూర్తి చేసి 1987లో నెలకొల్పిన 56.40 సెకండ్ల రికార్డును బ్రద్దలు కొట్టింది.

800 మీటర్ల పరుగుపందెంలో పరుగుల రాణి స్వర్ణాన్ని దక్కించుకోలేకపోయింది.

400 మీటర్ల ఫ్లాట్ పోటీలో 51.90 సెకండ్లలో నిర్ణయించిన దూరాన్ని పూర్తిచేసి గతంలో నెలకొల్పిన 52.31 సెకండ్ల రికార్డును అధిగమించింది.

200 మీటర్ల ఫైనల్స్‌లో ఉష 23.27 సెకండ్లతో మీట్ రికార్డు స్థాపించింది. సియోల్ ఆసియా క్రీడోత్సవాలలో యిదే దూరాన్ని ఉష 23.44 సెకన్లలో అధిగమించింది.

4X400మీటర్ల మీట్ రిలేను 3:3.95 సెకండ్లలో ఉష అధిగమించింది. ఈపోటీలో ఉషతో పాటు షైనీవిల్సన్, మెర్సీకుట్టన్, కె. సారమ్మలు పాల్గొన్నారు.

వ్యక్తిగతంగా అందరికన్నా ఎక్కువ పతకాలు సాధించిన పరుగుల రాణి పెళ్లి ప్రయత్నాల్లో వున్నందున భవిష్యత్తులో యిటువంటి పోటీల్లో పాల్గొనే అవకాశాలు వుండకపోవచ్చునట. ○

నెస్టమ్® బేబీ సిరియల్ – రైస్

మీ పాపాయి యొక్క ఆదర్శప్రాయమైన తొలి ఘన ఆహారం

వాడి చూడండి!

నెస్టమ్ బేబీ సిరియల్‌ని పాలలో కలిపినప్పుడు అది అన్నానికి గల తేలిగ్గా జీర్ణమయ్యే గుణం. పరిపూర్ణ పోషకాహారపు మంచితనం అందజేస్తుంది. 4 నెలలు వయసు వచ్చాకా పాపాయి ఆహారంలో మీరు ఘన పదార్థాలు ప్రవేశ పెట్టేటప్పుడు. నెస్టమ్‌తో ప్రారంభించండి. బియ్యంతో తయారు చేయబడిన నెస్టమ్. తేలిగ్గా జీర్ణయం అయ్యేందుకు ప్రత్యేకంగా రూపొందించబడింది. అంతేకాదు. నెస్టమ్. ఇనుము. విటమిన్‌లతో మరింత బల వర్ధకం చేయబడింది.



నెస్టమ్‌ని తయారు చేయడం ఎంతో సులువు దీనిని ముందుగా కాచిన వెచ్చటి పాలల్లో కలపండి అంతే. పాపాయికి తినిపించేందుకు ఆహారం తయారు!

నెస్టమ్ పాలు లేకుండా అందుబాటులో ఉన్న ఒకే ఒక సిరియల్. మీరు మీ పాపాయి ఆహారంలో వివిధ రుచులు తెచ్చేందుకు ముందుగా ఉడికించి యింట్లోనే తయారు చేసిన మెత్తటి గుజ్జుగా చేసిన కూర ముక్కలు. పప్పు. పండ్లు నెస్టమ్‌లో కలపండి.

కేవలం రూ 9/-* కే డబ్బాలో 200 గ్రా. సంచీ

* స్థానిక పన్నులతో సహా



ఉచితం !
నెస్టమ్ రెసిపి బుక్ లెట్
ఈ చిరునామాకు వ్రాయండి
నెస్టమ్
పోస్ట్ బాక్స్ నెం. 6016
న్యూ డిల్లీ 110 008

R K SWAMY FSL 5327 TEL

Nestlé®

ప్రస్తుతం ఒక్క ఆంధ్ర ప్రదేశ్ లోనే దొరుకుతోంది.

సీరియల్

శత్రుసంహారం

లల్లాదేవి

(గత సంచిక తరువాయి)

ఇంతవరకూ సాగిన కథ - *18* :వైమానిక దళ పైలెట్ రాహుల్ తల్లి, భార్య కారు ప్రమాదంలో మరణిస్తారు. ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలు రాహుల్ సేకరిస్తున్న తరుణంలో కారవెల్లీ విమాన ప్రమాదానికి సంబంధించిన క్రూబాక్స్‌లోని ఇండికేటర్‌ను దొంగిలించిన దుండగుల కోసం పోలీసులు దర్యాప్తు జరుపుతుంటారు. దుండగులు కిడ్నాప్ చేసిన తన కూతురు సుషుమ్నను రాహుల్ కాపాడుకుంటాడు. అరెస్టయిన తన సహచరులను విడిపించుకునేందుకు ఇబ్రహీం కమీషనర్ దగ్గరికి వస్తాడు. ఎదురు తిరిగిన ఇబ్రహీంని చంపబోయిన కమీషనర్‌ను ఎస్. ఐ. వర్ధని వారిస్తాడు.

'రాహుల్ నేనెవరో మీరింకా గుర్తించలేదు కదూ?"

"ఏదో కారణంవల్ల దేవిప్రసాద్ గణంలో పని చేస్తున్నావు. వారికి అనుకూలంగా నటిస్తున్నావని అర్థమయింది."

"కాని అసలు నేనెవరో నీకింకా అర్థం కాలేదు."

"అది యదార్థమే కావచ్చు. నువ్వు చెప్పరాదూ?"

"నేను సంపత్ మాష్టారి అమ్మాయిని" అంది పీయూష. రెండు క్షణాలు రెప్పవాల్చటం మరచిపోయాడు రాహుల్!

"నీ గురించి తెలుసుకోవాలని నేను ప్రయత్నించాను. కాని యిలా కన్పిస్తావని ఊహించలేదు" అన్నాడు. పీయూష కన్నులు వర్షించాయి. చెంపలమీదికి కారిన కన్నీరు తుడుచుకుంది.

"రాహుల్! అందరి జీవితాల్లోనూ అపశృతు లుంటాయి. కాని నా జీవితమే అపశృతిగా మారిపోయింది."

"మనం చేసే తప్పులకు ఒక్కొక్కసారి మనమే కారణం. ఒక్కోసారి పరిస్థితులు కారణం. కారణాలు ఏవయినా ఫలితాలు మనమే అనుభవించాలి. నిన్ను ఇలా చూస్తానని అనుకోలేదు"

"అవును రాహుల్! ఇలాంటి స్థితిలో నీ ముందు నిలబడాల్సి వచ్చినందుకు సిగ్గుతో తల దించుకుంటున్నాను. నేను దొరబిడ్డలా బ్రతకాలనుకున్నాను. కాని పరిస్థితులు నన్ను దొంగగా మార్చాయి."

"పీయూషా! ఎందు కిలా జరిగింది?" ఆకాశంలోంచి పెద్ద పెద్ద చినుకులు రాలి హుస్సేన్‌సాగర్‌లో పడుతున్నాయి. టాంక్‌బండ్‌మీదఈ వంకనించి ఆ వంకకు పోయేందుకు వీలుకాకుండా వాహనాలు రద్దీగా తిరుగుతున్నాయి. ఉరుములూ, మెరుపులు ప్రారంభమయ్యాయి.

"అన్నయ్య చనిపోయిన రోజు నా జీవితంలో చాల దురదృష్టాన్ని నింపింది రాహుల్! ఆ తరువాత నేను కసాయిగా మారాను. అన్నయ్యను ఆరోజు కిరాతంగా చంపుతూ ఉంటే కళ్లారా చూచాను.

నా మనసులో ప్రతీకారం చెలరేగింది. అగ్ని భుగభుగలు లేచాయి. వారి పతనం కోసమే వారితో కలిసి పని చేయటం ప్రారంభించాను. వాళ్ళు నన్ను నమ్మారు. వారితో కలిసి నేరాలు చేశాను.

కాని స్వార్థపరులు నిర్మించుకునే వ్యవస్థలు చాల బలీయంగా ఉంటాయి. వాటిని కూల్చటానికి నాలాంటి వారికి శక్తి చాలదు. వీరి విషయం నాకు అర్థమయేసరికి బురదలో కూరుకుపోయాను రాహుల్. స్వార్థపరుల యంత్రాంగంలో ఒక భాగంగా మారిపోయాను"

"దానికి నువ్వేమీ బాధపడకు. స్వార్థపరుల సామ్రాజ్యాలు ఎంత బలీయమయినవి అయినా అవి కూలిపోక తప్పదు. ఒకనాటికి వాస్తవాన్ని నేను నిరూపిస్తాను. నువ్వు నాతో ఉంటే ఆ వ్యవస్థని నేనే కూల్చేస్తాను"

"ప్రభుత్వము పోలీసులు చేయలేని పని అది"

"నేను సైనికుణ్ని! మరచిపోయావా?"

"నువ్వు సరిహద్దుల్లో పని చేయాలికదా!"

"ఈ భారతీయ సమాజానికి శత్రువులు ఎక్కడున్నా వారితో నేను పోరాడుతాను. ప్రస్తుతం మన శత్రువులు సరిహద్దుల అవతల కన్నా సరిహద్దుల లోపలే ఎక్కువగా ఉన్నారు.

వారికన్నా వీరే ఎక్కువ అపకారం చేస్తున్నారు. స్వచ్ఛందంగా నేను వారితో పోరాటానికి సిద్ధపడుతున్నాను. యుద్ధ రంగంలోకి దిగాక ఒక సైనికుడు మడమతిప్పటం అంటూ ఉండదు కదా!"

"రాహుల్ ఇంకెన్నడూ వారి ఊసు ఎత్తను. అది ప్రాణాపాయం అయినాసరే! మాట తప్పను. ఒకసారి ఆ దారిలోకి వెళ్ళి ప్రాణం మీద ఆశఉన్నవారు ఎవరూ తిరిగి రావాలనుకోరు.

కాని ఇంతకాలం నేను చేసిన పనికి ఫలితం శూన్యం అని తేలిపోయింది" అన్నది పీయూష.

"మీ అన్నయ్య ఎలా చనిపోయాడు?"

"రాహుల్! ఆ దృశ్యాన్ని వర్ణించాలంటే ఒళ్ళు జలదరిస్తుంది నాకు. అన్నయ్య రోహిత్ చాల నెమ్మది అయిన మనిషి. చదువుపూర్తి అయింతరువాత చాల రోజులు ఉద్యోగం కోసం స్ట్రగుల్ అయాడు. చివరికి అలయన్స్ కంపెనీలో ఉద్యోగం వచ్చిందనే శుభ వార్త చెప్పాడు. నాన్నగారూ నేనూ పొంగిపోయాం.

కొద్దిరోజులు గడిచాయి. అన్నయ్య ఓ రోజు తనతో పాటుగా ఓ ఇండికేటర్ తీసుకువచ్చాడు. దాన్ని యింట్లో భద్రంగా దాచాడు. దాని గురించి ఎవరోవచ్చి అడగటం మొదలెట్టారు.

ఉద్యోగం మానేశాడు. అయినా ఆ మనుషులు రావటం ఆగలేదు. ఆ తరువాత బెదిరింపులు మొదలయ్యాయి. నాన్నగారికి భయమేసి ఎన్నోసార్లు ఒత్తిడిచేసి అడిగారు.

రోహిత్ చెప్పటానికి నిరాకరించాడు. అంత వివాదాస్పదమయిన ఆ వస్తువు ఇంట్లో

ఉండేందుకు వీలుకాదని హెచ్చరించాడు.

మరునాడు దాన్ని తీసుకువెళ్ళేందుకు అన్నయ్య అంగీకరించాడు. కాని ఆ రాత్రికే దుండగులు దాడిచేశారు.

ఎవరూ సాయం రాకుండా ఉండేందుకు ఆ వీధి వీధి అంతా అల్లకల్లోలం చేశారు. హేండ్‌త్రో మిస్సయిల్స్ వాడారు. అంత భయంకర మయిన స్థితిలో అమాయకురాలయిన ఒకబాలికగా నేను చేయగలిగింది ఏమీ కన్పించలేదు.

నా కంగారు చూచి నాన్నగారు గదిలోకి పంపి తలుపులు మూసారు. నేను వెలుపలకు వచ్చాక కన్పించిన దృశ్యం గుండెల్ని చీల్చింది. అన్నయ్య రోహిత్ నెత్తురు మడుగులో పడి ఉన్నాడు.

ఇల్లంతా దోచుకున్నారు. మనసంతా తగులబడినట్లుగా అయింది. ఆ యిండికేటర్‌లో ఒక విమాన ప్రమాదం తాలూకు రహస్యాలు ఉన్నాయట! అది అన్నయ్య చేతికి దొరికింది.

దానితో దొంగల్ని పట్టియివ్వాలని ప్రయత్నించాడు. కాని ముందుగా పసికట్టి అన్నయ్యను అంతం చేసేశారు. దాన్ని తీసుకు పోయారు. ఒక మంచి పనికోసం ప్రయత్నించి అన్నయ్య బలిఅయాడు. ఈ విషయం తలుచుకున్న ప్రతిసారి ప్రతీకారంతో నాకు పిచ్చెక్కినట్లుగా అనిపించేది.

ఆ ప్రతీకారం కోసమే ఆ కంపెనీలో ఉద్యోగానికి ప్రయత్నించాను. మల్టీనేషనల్ స్థాయిలో ఉన్న శ్రీ మహాదేవి అలయెన్స్ సంస్థలో నాకు పని దొరకలేదు.

కాని దాని వెనుక ఉన్న ముఠాలో పని చేసేందుకు సులభంగానే అవకాశం దొరికింది. ఆ విధంగా వీరిమధ్యకు చేరాను. రోజు రోజుకీ వీరి దారుణాలు మితిమీరుతున్నాయి రాహుల్!

సుషుమ్ను కిడ్‌నాప్ చేయటం మా అన్నయ్య చనిపోవటం లాంటి సంఘటనే అని తెలుసునాకు. అందుకే పాపని కాపాడాను.

నేను రెప్పవాల్చి ఉంటే ఆమెను ఆ దుర్మార్గులు చంపేసేవారు. ఈ విషయం తెలియకనే నీవు నన్ను వెన్నాడావు. సరి అయిన సమయం చూచుకుని నీ దగ్గరకు వచ్చాను. పాపను తీసుకువచ్చాను. ఇవన్నీ నా గుండె విప్పి నేను చెబుతున్న మాటలు" అంటూ



"చెత్త" నుంచి "కొత్త"

పరిశ్రమలలో వ్యర్థ పదార్థా లనేవి లేకుండా చేసే సాంకేతిక పద్ధతులను కనుగొనేందుకు, వ్యర్థ పదార్థాలను వినియోగానికి పనికివచ్చే ఉత్పత్తులుగా మార్చే మార్గాలను గురించి అన్ని దేశాల్లోని శాస్త్రవేత్తలు భారీ యెత్తున అన్వేషణ జరుపుతున్నారు. ఈ కృషిలో వారు కొంతవరకు సఫలీకృతులయ్యారనే చెప్పాలి. ఈ రంగంలో హంగరీ శాస్త్రవేత్తలు సమర్థవంతమైన ఒక విధానాన్ని రూపొందించారట అది రసాయనిక పరిశ్రమలనుంచి, కాగితం పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థ పదార్థాలను ప్లాస్మా రియాక్టర్లలోకి పంపి వేగవంతంగా ఆక్సిజన్‌ను వదలటం ద్వారా హైడ్రోజెన్, కార్బన్ డయాక్సైడ్ వంటి వాయు పదార్థాలను పొందటం జరుగుతుందని, వాటిని పరిశ్రమల ఉత్పత్తికి తిరిగి ఉపయోగించుకోవచ్చునని హంగేరియన్ శాస్త్రవేత్తలు తెలియజేశారు

వ్యర్థ పదార్థాల ప్రాసెసింగ్ అవసరమైన పరిశ్రమలకు ఈ రియాక్టర్లను సులభంగా లారీలలో తీసుకు వెళ్లవచ్చునట కూడా.

ముగించింది పీయూష!

ఆమె దొరబిడ్డగా బ్రతకాలనుకుంది కాని పరిస్థితులు ఆమెను దొంగగా మార్చాయి ఆమెను ఓదార్చాలి! మంచిదారి చూచుకునే మరొక అవకాశాన్ని కల్పించాలి అని భావించాడు రాహుల్ రెప్పలు అరమోడ్చి రెండు క్షణాలు ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చాడు

"సమాజంలో యిలాంటి తీవ్రశక్తులు చెలరేగినప్పుడు పరిస్థితులు తారుమారు అవుతాయి దాని పరిణామాలు సెన్సిటివ్‌గా ఆలోచించే మనుషుల మీద ఎక్కువగా ప్రబావాన్ని చూపుతాయి

భవిష్యత్తు గురించి నువ్వు బాధపడకు బెంగపెట్టుకోకు నీకు తోడుగా నేనుంటానని మర్చిపోకు" అన్నాడు

వారి మద్య ఒక అవగాహన ఏర్పడింది అవగాహనకి మించిన అనుబంధం ఏదో ఏర్పడింది ఒకరి మీద ఉన్న అపార్థాలు తొలగినాయి పరస్పరం విశ్వాసం ఏర్పడింది

అంతసేపూ మౌనంగా ఉండిపోయిన చెన్నుడు కల్పించుకున్నాడు "మనం ముగ్గురమూ ఇప్పుడు మాస్టారి దగ్గరకు పోతున్నాం అన్నాడు అప్పట్టికి పీయూష ఇంటి ముఖం చూచి చాల రోజులు అయింది తిరిగి ధైర్యంగా యింటికి వెళ్ళే అవకాశం మిగిలి ఉందనే విషయం జ్ఞాపకం రాగానే ఆమెకు మనసులో ఉద్విగ్నత నిండి పోయింది తండ్రి తనను క్షమించడన్న అనుమానం మిగిలే ఉంది

యింటికి చేరుకున్నారు సంపత్ మాస్టారులో ఈ కొద్ది రోజులుగా చాల వేగంగా మార్పులు వచ్చినాయి కర్ఫ్యూ సమయంలో కూడ ఇంటికి తిరిగిరాని కూతుర్ని తలుచుకుని ఆయన కుమిలి పోతున్నారు అనుమానాలు మొలకెత్తినాయి

ఇంతకాలంగా తలకొక మాట అంటున్నా అందిస్తున్నా ఆయన మనసు చెదిరి పోలేదు ఇప్పుడు అనుమానాలు చెలరేగినాయి తనను తానే నమ్ముకోలేనంతగా బలహీనపడిపోయి ఉన్నారు నేరుగా యింటి లోపలకు వెళ్ళిపోయింది పీయూష!

రాహుల్ చెన్నుడు సంపత్ మాస్టారిక్కి చెరోవంకా కూర్చున్నారు చిన్నతనంలో వారు ఆయన దగ్గర చదువుకుంటున్న రోజుల్లో ఇలాగే చెరోవంకా కూర్చునే వారు పాఠాలు అప్పగించలేకపోతే కాలే ఇసుకలో అరచేతులు పెట్టించే వారాయన

వారి మనసుల్లో దాగున్న జ్ఞాపకాలు పైకి పొంగి వచ్చాయి అవి జీవితాంతం మరపురాని మదురమైన బాల్య స్మృతులు

"పీయూషని మీరు క్షమించాలి అన్నాడు రాహుల్! సంపత్ మాస్టారి బలహీనమయిన చూపులు మరింత బలహీనం అయాయి

"తన దారి తాను చూచుకున్న తరువాత యింకా ఆమెను క్షమించటానికి నేనెవరు? అన్నారాయన

"ఒక తండ్రి తన బిడ్డకు దూరంగా ఉండాలనుకోవటం, మానసిక అనుబందానికి దూరం కావటం కన్నా గొప్ప శిక్షమరేముంటుంది అన్నాడు

సంపత్ మాస్టారి కళ్ళు చెమరించాయి

"రెక్కలు వచ్చాక పక్షులు ఎగిరి పోతాయి అది ప్రకృతి దర్మం కాని నా కళ్ళముందే నా బిడ్డ దారుణంగా హత్య చేయబడ్డాడు అమ్మాయి ఎప్పుడు వెళ్ళిపోతుందో ఎప్పుడు వస్తుందో తెలియదు ఏం చేస్తుందో తెలియదు

ఇంకా ఇలాంటి స్థితిలో నేను బ్రతికి ఉండటం అవసరమంటావా రాహుల్? సమయం మించి పోయాక ఇంకా బ్రతకాలను కోవటం దురాశ! అన్నారు దిగులుగా

ఈ మాటలకు చెన్ను గుండెలు కరిగాయి

"మాస్టారూ! దురాశకుపోయి నేను చేతులు కాల్చుకున్నప్పుడు మానసికంగా కృంగి పోయాను చిన్నకోరికతో జీవితాన్ని ప్రారంభించాలని ఇటుక మీద యిటుక పేర్చితే కాని ఇల్లు కాదని నాకు పాఠం చెప్పిన నోటితో గుణపాఠం కూడ చెప్పారు

మీరు చెప్పినట్లుగా దురాశకు పోకుండా చిన్న వ్యాపారంతో క్రొత్త జీవితాన్ని ప్రారంబించాను యిప్పుడు సుఖంగా ఉన్నాను మీ తరం మనుషుల అవుసరం 'మా తరానికి ఎప్పుడూ ఉంటుంది పీయూష చేసినదాన్లో తప్పేమీ లేదు అన్నాడు

'తప్పు ఒప్పులు నిర్ణయించాలంటే అసలామె చేస్తున్న ఉద్యోగం ఏమిటో తెలియాలి కదా నాకు?

"అలయెన్స్ సంస్థలో పని చేస్తోంది

'ఆ విషయం నమ్మే దుస్థితిలో నేను లేను

"జరిగిన అన్యాయం మీద పోరాడుతోంది

'బాబూ! ఒక ఉపాద్యాయుడుగా నేను మీ తరానికి ఒక విషయం చెప్పదలుచు కున్నాను తనకు అన్యాయం జరిగిన పరిస్థితుల మీద పోరాడితే దాన్ని న్యాయంగా పోరాటం అంటారు

తనకు అపకారం చేసిన పరిస్థితుల మీదకాక ఆ వ్యక్తుల మీద పోరాడితే దాన్ని తిరుగుబాటు అంటారు

న్యాయ పోరాటం చేసేవారు గెలుస్తారు

కాని తిరుగుబాటు చేసేవారిని శత్రువులు దెబ్బతీస్తారు వారినించి బయటపడితే చట్టం పట్టుకుంటుంది ఇక్కడే మీ యువతరం దారితప్పిపోతూంది

వ్యవస్థమీద పోరాడాలి కాని వ్యక్తులమీద కాదు అమ్మాయి యిప్పుడు ఎంచుకున్న మార్గం ఏదో తెలియదు కాబట్టి నేను ఆమె గురించి బాదపడుతున్నాను అన్నారాయన

ఆ మాటలు చెప్పింది పీయూష గురించి అయినా వింటున్న రాహుల్ కళ్ళు తెరుచుకున్నాయి గురువుగారి ఉపదేశంతో అతని కళ్ళముందు క్రొత్త పూతలు కన్పించాయి

ఆయన సందేశంలోని వాస్తవం అతని గుండెల్ని తట్టి లేపింది తన బార్యనూ తల్లినీ చంపి, అయిదేళ్ళ పసిపాపను వెన్నాడుతున్న ఈ వ్యవస్థలోని ఒక బాగం మీద తాను ఎలా విజృంబించాలో అతనికి అర్థమయింది

చుట్టూ ఉన్న సమాజం దుఃఖబాజనం అయిపోవటానికి కారణమయిన సైతాన్‌లను ఎలా దారికి తీసుకు రావాలనే విషయం మీద అప్పటికప్పుడే మనసులో పథకాలు రూపుదిద్దుకున్నాయి

సంపత్ మాస్టారి సందేశం వల్ల మనసు స్ఫూర్తితో నిండింది

'మాస్టారూ! జరిగిన దంతా మీరు మర్చిపోవాలి ప్రస్తుతం సెలవు తీసుకుని కొంతకాలంపాటు నగరంలోనే ఉండిపోవాలని నేను అనుకుంటున్నాను

నేను కొన్ని కార్యక్రమాలు చేయాలను

కుంటున్నాను నా పనులు పూర్తి అయి తిరిగి నేను (ఫంట్‌కి వెళ్ళిపోయిందాకా పీయూష నా సెక్రటరీగా పని చేస్తుంది ఆమె బవిష్యత్తు కూడ నేను చూచుకుంటాను అన్నాడు రాహుల్

"చాల సంతోషం బాబూ! సంపత్ మాస్టారి కళ్ళు ఆనందంతో తరళించినాయి గొంతు పూడుకు పోయింది

"మరి మాకు సెలవా?

"వెళ్ళిరండి బాబూ!

"నమస్తే మాస్టారూ!

"దీర్ఘాయుష్మాన్‌భవ!

* * * * * * *

ఆయుర్దాయాన్ని పొడిగించి వచ్చావన్నమాట"

"బాస్! పీయూష మనల్ని మోసగించి చాల సురక్షితమయిన చోటుకి వెళ్ళిపోయింది రాహుల్‌కి పి ఎస్ గా పని చేస్తోంది

"ఎవడా రాహుల్? అంత మొనగాడా?

"బాస్! అతని తండ్రి ఆర్టిలరీలో (ఫంటియర్‌గా పని చేశాడు అతను మహావీరచక్ర అవార్డు పొందాడు ఇప్పుడీ రాహుల్ ఫ్లయిట్ లెఫ్టినెంట్‌గా పని చేస్తున్నాడు

వారిది సైనిక కుటుంబం సాహసవంతులు

"(ఫంట్‌లో ఉండాల్సిన సైనికుడు ఇక్కడెందుకున్నాడు? శ్రీ మహాదేవి అలయెన్స్ సంస్థ అధినేత దేవి(ప్రసాద్ కనుబొమ్మలు ముడిపడినాయి కంఠస్వరం తీవ్రమయింది

"బాస్! ఇండికేటర్ కోసం శివాలయం దగ్గర ఆ రోజు మనకూ శత్రువులకీ స్ట్రీట్‌వార్ జరిగింది ఆ గొడవ సందర్భంలో రాహుల్ బార్య తనూజ, అతని తల్లి ఆలయంలోనే ఉన్నారు అయిదేళ్ళ పసిపాప కూడ వారితో ఉంది

ఇండికేటర్ విచిత్ర స్థితిలో ఆ పాప చేతిలోకి వెళ్ళిపోయింది దాన్ని చేజిక్కించుకోవటానికి మనవాళ్ళు చేజ్ చేశారు ఆ ప్రయత్నంలో రాహుల్ బార్య తల్లి ప్రాణాలు కోల్పోయారు

పాప తప్పించుకు పోయింది దాన్ని తిరిగి తీసుకు రావాలనే మనవాళ్ళు ట్రై చేశారు కాని ఫలించ లేదు ఆ తరువాత పాపని కిడ్నాప్ చేశారు

ఆమెను మనవాళ్ళు వేటాడే ప్రయత్నంలో ఉన్నారని అర్థమయింది. అందుకే శలవుపెట్టి యిక్కడున్నాడు

తన కోట్ల రూపాయల వ్యాపారం చేసే మల్టీ నేషనల్ సంస్థ బవిష్యత్తు ఒక పాప చేతిలోకి పోయిందని తెలియగానే దేవి ప్రసాద్ కదిలి పోయాడు

దాన్ని తిరిగి తీసుకు వచ్చే ప్రయత్నంలో తాను రూపొందించిన అత్యంత శక్తివంతమయిన సైతానుదళం విఫలం కావటం మరింత బాధాకరం అన్పించింది

ఆ ప్రయత్నంలోనే సాటానిక్ రేస్ వాళ్ళు ఒక పోలీసాఫీసర్ని చంపాల్సి వచ్చింది. దాని ఫలితంగా తాను చెప్పినట్లు వినితీరాల్సిన స్థితిలో ఉన్న కమీషనరే స్వయంగా బలగాలతో కదిలి వచ్చాడు

సైతానుదళానికి ఆశ్రయంగా ఉన్న ప్రాంతాల మీద దాడి చేశాడు ఏమిటో విపరీతం ఎందుకిలా జరుగుతోంది? ఇంతకాలం ఎదురు లేకుండా అవిచ్ఛిన్నంగా సాగిపోతున్న తన ప్రతిభా పాటవాలు యిప్పుడు మొక్కపోతున్నాయా?


ఈ పరిస్థితిని మొక్కలోనే త్రుంచెయ్యాలి! ఒక ఆడపిల్ల తన దళం నించి బయటపడి ఇంకా బ్రతికుంది అయిదేళ్ళ పాప ఇండికేటర్‌ని తన బవిష్యత్తుని దాచుకుంది

కిడ్నాప్ చేస్తే తండ్రి పోలీసులతో వచ్చి విడిపించుకు పోయాడు అంటే ఎక్కడో పొరపాటు జరుగుతోంది తన ప్రతిభపూర్తిగా వాలిపోతోంది అని అర్థం చేసుకోవాలి

దేవిప్రసాద్ తల పంకించాడు

"ఇబ్రహీం ఎక్కడున్నాడు? అని అడిగాడు అది చివరి ఆశ!

"బాస్! తారనాకలో మనవాళ్ళంతా అరెస్ట్ అయారు కదా!? వారితో పాటుగా యిబ్రహీం అరెస్టు కాలేదు కాని తనంత తానుగా వెళ్ళి అరెస్ట్



నశ్యం అవశ్యం!

మనిషికుండే అనేక వ్యసనాల్లో నశ్యం పీల్చడం ఒకటి ఇది కూడ ఇతర వ్యసనాల వలె పాశ్చాత్య దేశాల నుండి మనకు సంక్రమించిన అంటువ్యాధి

నశ్యం పీల్చే అలవాటున్న పాశ్చాత్య ప్రముఖులలో సర్ విన్‌స్టన్ చర్చిల్ మొదటివాడుగా చెప్పుకోవచ్చు. ఈయన హౌస్ ఆఫ్ కామన్స్ సభ ముందు ఏకంగా పెద్ద ముక్కుపొడుం డబ్బా పెట్టించి దానిలో ఎపుడు ముక్కుపొడుం నింపుతుండే ఏర్పాటు గావించాడు. షేక్స్పియర్‌కు ముక్కుపొడుం పీల్చటం అలవాటుందో లేదో కాని అతనికిష్టమైన మల్బరీ చెట్టుపై అతని ముఖం చెక్కుతూ ఒక నశ్యం డబ్బా తయారు చేయబడింది.

శాస్త్రజ్ఞులు నశ్యం గురించి చేసిన పరిశోధనలో ఇది దుమ్ముతో కూడిన పరిసరాలలో పనిచేసే వారికి ఉపశమనం కల్గిస్తుందని తేలింది. వైద్య శాస్త్రవేత్తల మాటల ప్రకారం జలుబుకు ఇది మంచి ఉపశమనం. నశ్యాన్ని మరింత మేలు రకమైనదిగా రూపొందించేందుకు దీనిలో 'మెంథాల్' లాంటి ఇతర పదార్థాలను కలుపుతున్నారు పాశ్చాత్యులు నశ్యం డబ్బాలను అతి ఖరీదైనవి, బంగారపువి వాడతారు. పాశ్చాత్య దేశాలలో స్త్రీలలో కూడ ఈ అలవాటు ఎక్కువగానే వుంది ఒకామె తను చనిపోయిన తరువాత తన శరీరాన్ని మోసే వాళ్ళు తప్పనిసరిగా నశ్యం పీల్చే వాళ్ళయి వుండాలి అని కోరింది. ఇలా నశ్యాన్ని గురించి చెప్పుకోవాలంటే ఎంతో వుంది కాని అన్నింటివలే నశ్యాన్ని కూడ అతిగా పీల్చడం మంచిదికాదు.

\- మువ్వా శ్రీనివాసరావు

శత్రు సంహారం

అయాడు అంటూ సైతాన్‌దళం అనుచరుడు అసలు వార్త అందించాడు

దేవిప్రసాద్ పిచ్చెత్తిన వాన్ని లా చూచాడు కళ్ళలో పిశాచాలు నర్తించాయి ముఖంలో దయ్యాలు తాండవించినాయి!

"వ్యవహారం అంతదూరం వచ్చిందా? మరి మీరంతా ఏం చేస్తున్నారు? అని గొంతు చించుకుని అరిచాడు

ఉలిక్కిపడ్డాడు ప్రక్కనే కూర్చుని ఉన్న కైలాష్ ఛద్దా

"అతను కావాలనే అరెస్ట్ అయాడు అన్నాడు

"అంటే మన అసమర్థతని గుర్తు చేశాడు ఇబ్రహీం లేకుండా ఒక్క క్షణం కూడ గడవదు వెంటనే అతన్ని విడిపించే ఏర్పాట్లు చేయాలి' అంటూ ఆదేశించాడు దేవిప్రసాద్

"కమిషనర్‌కి సెక్రెటరీ చేత చెప్పించాను మంత్రిచేత ఫోన్ చేయించాను అతని దగ్గిర బంధువులచేత సలహా యిప్పించాను కాని అతను నరసింహావతారంలా ఉన్నాడు

తన జూనియర్ ఆఫీసర్‌ని హత్య చేయటం అతని గుండెని గాయపరిచింది డిపార్టుమెంట్ వ్యక్తులందరిని బాగా రెచ్చగొట్టాడు వారిలో పౌరుషం కలిగించాడు

ఎవరు చెప్పినా వినకుండా మొరాయిస్తున్నాడు

నగరంలో కర్ఫ్యూలు అల్లరులు ఎంతో దారిగా జరిగినా అతనికి బుద్ధి రాలేదన్నమాట! అవునూ! అతను తన అనుచరుల్లో పౌరుషం కలిగించా డంటున్నావు?

ఆ పని చేయటం నీవల్ల కాలేదా? మీ సైతానుదళం అంతా పౌరుషహీనంగా సిగ్గుమాలిన తనంగా ఉందా? మీ కోసం ప్రతి సంవత్సరం నేను ఎన్ని లక్షలు ఖర్చు చేస్తున్నానో గుర్తుందా? అంటూ రెచ్చిపోయి మాట్లాడాడు దేవిప్రసాద్

కైలాష్‌ఛద్దా ముఖం జేవురించింది

"అదే నేనూ ఆలోచిస్తున్నాను బాస్! నగరమంతా కర్ఫ్యూ పెట్టించి, కొన్ని వందల దోపిడీలు, కొన్నివేల గృహదహనాలు, ఎన్నో హత్యలూ చేయించినా రాజీపడలేదు కమీషనర్

ఈసారి అంతకన్నా భయంకరంగా ఏదో ఒకటి చెయ్యాలి! భయంతో జనం గుండె పగిలి చావాలి దాని గురించే నేను తీవ్రంగా ఆలోచిస్తున్నాను అన్నాడు కైలాష్‌చద్దా

"ఎంతకాల మిలా ఆలోచిస్తావు? తీవ్రంగా అడిగాడు దేవిప్రసాద్ ఉలికిపడినట్టు చురుకుగా చూచాడు చద్దా అతని నించి పొగడ్తలే కాని అవమానం ఎన్నడూ జరగలేదు

ఇప్పుడు యిలాంటి పరిస్థితి ఎదురు అయింది అతని కోట కూలిపోయినట్లుగా నవ నాడులు క్రుంగిపోయినట్లుగా అన్పించింది

"లేదు వెంటనే బయలుదేరు తున్నాను అన్నాడు

"దట్స్‌గుడ్! వెళ్ళి ఏం చేస్తావు?

"ఇబ్రహీంని విడిపించి తీసుకు వస్తాను

"నావించి ఏదయినా కావాలంటే అడుగు

"ఏమీ అక్కరలేదు నా పని నేను చేస్తాను

' ఏం చేస్తావో చెప్పు

"చేసి చూపిస్తాను నేను తీర్చి దిద్దిన సైతానుదళానికి ఎంత క్రమశిక్షణ ఉందో ఎంత శక్తి ఉందో నిరూపిస్తాను

దట్స్ గుడ్! వెళ్ళిరా! అన్నాడు దేవిప్రసాద్ కైలాష్ చద్దాతో పాటు వార్తలు చెప్పేందుకు వచ్చిన అనుచరుడు కూడ వెళ్ళిపోయాడు

దేవిప్రసాద్ ఎ సి మెషిన్‌లు పని చేస్తున్న తన చాంబర్‌లోకి వెళ్ళిపోయాడు తన కోసం అమర్చిన ఓ సింహాసనంలో కూర్చున్నాడు మనశ్శాంతి కావలసి వచ్చినప్పుడు అతడా చోటులో కూర్చోవటం అలవాటు

ఒక అమ్మాయి అది గ్రహించి పాదపీట అమర్చింది

ఆమెవంక తోడేలు కన్నులతో చూచాడు దేవిప్రసాద్

"ఒక అమ్మాయి నన్ను మోసగించింది అన్నాడు కళ్ళు మూసుకుని పాదపీట అమర్చేందుకు వచ్చిన అమ్మాయి ఉలికి పడింది

అయితే ఏమి చేయమంటారు బాస్ అంది దీనంగా

"ఆడదాని రక్తం చూస్తేకాని యిపుడు నా మనసు శాంతించదు

"అందుకు నన్నేం చేయమంటారు బాస్

"ఇంకా అర్థం కాలేదా? క్రూరంగా చూశాడు ఆ అమ్మాయి వొణికి పోతోంది ఒక పదునైన చాకు తీసి ఆమెను చేతిమీద కోశాడు మెడమీద గాయం చేశాడు నునుపైన చెంపల్ని చెక్కాడు

రక్తం దారలుగా కారుతున్నా ఆమె పెదవి విప్పలేదు పెదవి కదిపితే అలాంటి సమయంలో ప్రాణాలే పోతాయని తెలుసు

ఒక స్త్రీ శరీరం నించి కారుతున్న రక్తదారల్ని సంతోషంగా చూస్తున్నాడు దేవిప్రసాద్ పీయూష తనని మోసగించి సైతాన్‌దళం నించి తప్పుకోగలగటం అతనికి ఎంతో బాద కలిగించింది

వాస్తవంగా ఆమెను చంపాలని అతని కోరిక! ఆ అవకాశం ప్రస్తుతానికి లేదు అందుకే మరొక స్త్రీ శరీరాన్ని గాయపరిచి తన శాడిజాన్ని తృప్తి పరుచుకుంటున్నాడు

(ఇంకావుంది)

సార్లుదాకానైనా యస్. సి., ఎస్. టి. లకి కేటాయించాలని ఒక్కరైనా సవరణకు చిన్న సవరణగా సూచన ఎందుకు చేయలేదో అర్థంకాలేదు" అన్నాడో విద్యార్థి. "జగ్‌జీవన్‌రామ్‌ని వీళ్లు ఎందుకు ప్రధాన మంత్రి కానివ్వలేదు ?" అదీ అతని ప్రశ్న.

ఈ "విద్యార్థి" ఇవాళ్టి విద్యార్థులలో ఎందరికో ఒక ప్రతినిధి మాత్రమే. కాలేజీలకు వెళ్లటం మానేశారు వాళ్లు - వి. పి. సింగ్ ప్రధానమంత్రి అయినాడన్న ఆనందంలో కాదు. ప్రతిభకు పట్టం గట్టే రోజులు అసలు భారత భవిష్యదాకాశంలో మినుకుమంటున్న 'తార'గానైనా లేవేమో? అన్న ఆవేదనతో మళ్లీ స్టూడెంట్స్ రోడ్డుమీద పడ్డారు. **"స్ట్రయిక్"** ఇదీ *1989* ఏడాది చివర ప్రేలిన మాట !

విద్యార్థుల ప్రశ్నలు

"చట్టసభల్లో" రిజర్వేషన్ల విషయంలో విద్యార్థులకేమీ అభ్యంతరం లేదు. వి. పి. సింగ్ గారు, చెన్నారెడ్డిగారు తమ తమ స్థానాలలో ఎస్. టి., ఎస్. సి. సభ్యులను కూర్చోబెట్టినా మాకు అభ్యంతరం లేదు. వెల్‌కం ! ప్రతిభకు తగిన గుర్తింపు వచ్చేదాకా ఈ దేశంలో "అసమానతలు", 'వర్గవైషమ్యాలు తొలగిపోవు. ప్రతిభకు గుర్తింపు విద్యారంగంలోను, ఉద్యోగ రంగంలోను కావాలన్నదే మా ఉద్దేశం". రిజర్వేషన్‌లకి నిరసనగా ఉద్యమం సాగిస్తున్న ఒక 'విద్యార్థిని' అన్న మాటలివి ! గట్టిగా అరిచిందా అమ్మాయి యీ మాటలను.



సోవియెట్ యూనియన్‌లో ప్రతిష్ఠానికి జన్మనిచ్చిన నోబుల్ బహుమతి గ్రహీత స్వర్గీయ ఆంద్రో సఖరోవ్

(11 వ పేజీ తరువాయి)

"తరగతి గదుల్లో అడ్డు గోడలు కట్టేంది మేంకాదు - కాఫీ హోటళ్లు, సినిమా హాళ్లలో మేం అంతా కలిసే వుంటూనే ఉన్నాం. రైలు బండ్లలో, ఆటల మైదానంలో అందరం కలిసే ప్రయాణిస్తున్నాం - మమ్మల్ని కులాలు, షెడ్యూల్డు కులాలు, 'అగ్ర', 'నిమ్న', 'దళిత' అంటూ నిందిస్తున్నది రాజ్యాంగం- నాయకులు - మేం కాదు, మేమంతా ఒకటే"అంటూ మొన్ననే ఓటువేసిన ఒక సైన్సు విద్యార్థి అరిచాడు!

"రామ్‌విలాస్ పాశ్వాన్‌ని పి. ఎమ్. గా వేసుకోరాదా ? - ఏం కార్మిక సంక్షేమం మాత్రమే ఎందుకిచ్చారు ? తనదాకా వస్తేనేగాని తగవులు తెలియవు" అంటూ వేళాకోళ మాడాడో విద్యార్థి. మొత్తానికి తరగతులు లేవు. కొందరు ధ్వంసకాండలు, మరికొందరు మవున ప్రదర్శనలు చేస్తున్నారు. యు. పి., మధ్య ప్రదేశ్, ఆంధ్రాలలో ఈ ఉద్యమం బాగా పెట్రేగిపోతున్నది !

"నలభై సంవత్సరాల కాలం *64* సవరణలు తెచ్చినా కిమ్మనని రాజ్యాంగం, విద్యార్థులకు ఉద్యోగాలు కోరే యువకులకు మాత్రమే భగవద్గీత ఎందుకు కావాలి ?" బి. ఎ. చదువుతున్న ముద్దరాలు వేసిన ప్రశ్న ఇది !

మరో కొత్తరకం ప్రదర్శన

విజయవాడ బందరు రోడ్డులో శాంతియుతంగా వెనక్కి, వెనక్కి నడుస్తూ విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శనలు చేస్తున్నప్పుడు ఒక విలేఖరి అడిగాడు "గిన్నీస్ బుక్‌లోకా? మీ రెక్కుతారు ?" అని.

"కాదు - నలభై సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో కుల వర్గాల మధ్య కట్టిన రిజర్వేషన్ గోడల కారణంగా ఇలా వెనక్కి నడుస్తోంది "మనదేశం" అని చూపెడుతున్నాం బ్రదర్" అన్నారందులో కొందరు... "ఇహిహీ"మని వెక్కిరించి మరీ. **"నో"** ఇది అంటే ఈమాదిరి మానసిక నిస్పృహ యువతరం-వారే కుల మతానికి చెందినా నరే వారిలో **రాకూడదు.** కులం, మతం, వాటిమధ్య అంతరం పోవాలని సిన్సియర్‌గా కోరేవారంతా తలలు ఏకంచేసి - దీన్ని సమీక్షించాలి. దిక్కుమాలిన కమిటీలు సవాలక్ష వేశారు అన్ని విషయాలమీద - రిజర్వేషన్ల ప్రగతిమీద ఎందుకని సమీక్ష చేయరు - రాష్ట్రాల ఎన్నికలు వస్తున్నాయనా ? మీరు మీ ఎన్నికలు - గోటు హెల్ !

"దేవీలాల్‌గారేమన్నాడు ? ఇంటికో మనిషికి విద్యారంగంలోనో, ఉద్యోగాలలోనో రిజర్వేషన్ ఇవ్వండి" చాలు అనలేదా ? అతని 'నోరు' ఎవరు నొక్కేశారు ?" మళ్లీ మాట్లాడడేం ! అని ఆ విలేఖరిని విద్యార్థులు నిలదీస్తే - సమాధానంగా "అబ్ ఢిల్లీ దూర్ నహీ"- పోయి దేవీలాల్‌నే కలవండి" అంటూ తప్పించుకున్నాడా పెద్దమనిషి. విద్యార్థుల ప్రశ్నలకి జవాబులు చెప్పడం అతనికి రాదు. రిజర్వేషన్‌ల సమస్య కేవలం పార్టీల వారి ఓట్ల సమస్య కాదు, అది దేశ సమస్య - అది అందరి సమస్య ! ఇది చిలికి చిలికి గాలివాన కాకముందే కేంద్రం మేల్కోవాలి !" అన్న వారి హెచ్చరిక మాత్రమే ఆ విలేఖరిని వేధిస్తున్నది ! ఈశ్వర అల్లా తేరే నామ్, సబ్‌కో ఉన్‌కా ఉన్‌కా హక్ దే భగవాన్ !

రిజర్వేషన్లకి వ్యతిరేకంగా విద్యార్థులలో చెలరేగిన ఉద్యమం.



షూరిటీ

రాజేశ్రీనివాస్



వీధి మలుపు తిరుగుతూ చూశాడు శంకరం దూరంగా తన ఇంటి గుమ్మం ముందు దీనంగా కుటుంబరావు. ఈ వేళప్పుడు ఇతను తన దగ్గిరకెందుకొచ్చాడు? అనుకుంటూ నెమ్మదిగా ఇంటి వేపు నడిచాడు

కుటుంబరావు లోబడ్జెట్ సినిమాలో మధ్య తరగతి తండ్రిలా ఉంటాడు. అతని జీవితం ఏనాటికయినా ఇలా అవుతుందని ఏభై ఏళ్ళ క్రితమే ఊహించి ఆ పేరు పెట్టి ఉంటారు నిజానికి అతను పుట్టేసరికి కుటుంబరావు కుటుంబం ఇంత ఘోరమయిన స్థితి లోలేదు అతను పుట్టడం యువరాజులా పుట్టి తరవాత కొంత కళ తగ్గినా దొరబాబు లాగే పెరిగేడు. అతని తండ్రి ఏనాడూ పేక ముక్కలూ, మందూ లాంటి దుర్వ్యసనాల జోలికి మాత్రం పోలేదు. కానయితే అతనికి 'అమ్మాయి'ల సర్దా ఉండేది. తరవాత ఆసర్దాల కోసం అతను 'అప్పులు' చేసేడు. తరవాత అతను ఓ రోజు హడావుడిగా ఏదో పనున్నట్టు స్వర్గం ఉంటే స్వర్గానికీ, నరకం ఉంటే నరకానికీ వెళ్లిపోయేడు. అప్పటికి కుటుంబరావుకి ఇరవైమూడేళ్ళ వయసూ, పి.యూ సీ. సర్టిఫికెట్టూ, పెళ్లికెదిగిన ఇద్దరు చెల్లెళ్ళూ, అర్జెంటుగా పెంకులు మార్చవలసిన ఇల్లు మిగిలేయి. అప్పుడు అతని మేనమావ పూనకునిఇల్లు బేరం పెట్టి కుటుంబరావు తండ్రి చేసిన చిల్లరప్పులు తీర్చి, కుటుంబరావు చెల్లెళ్ళిద్దరికీ ఇద్దరు గంతకు తగ్గబొంతల్ని వెతికి తీసుకొచ్చి ఒగుళ్ళో వండి పెట్టేసేడు. తరవాత కుటుంబరావుకి పన్లోపనిగా తన కూతుర్నిచ్చి పెళ్ళి జరిపించేసేడు ఆ తర్వాత వాళ్ళ కాళ్ళూ వీళ్ళ కాళ్ళూ పట్టుకుని అతనికో గుమస్తా ఉద్యోగం వేయించేడు. ఇదంతా అతనికి ఏవో కలలో దృశ్యాల్లాగా, సినిమాల్లో ఫ్లాష్ బాక్ సీన్లలాగా తొందర తొందరగా జరిగిపోయేయి అంతవరకూ అతను జీవితాన్ని ఎవార్డ్ సినిమా ప్రేక్షకుళ్ళా చూసే వాడుగానీ అతనికి అదంతా అనుభవంలోకి వచ్చేసరికి అయోమయం అయిపోయింది అతనుఆ అయోమయంలోంచి తేరుకునేసరికి అతనికి ఇద్దరాడ పిల్లలూ, ఇద్దరు మగపిల్లలూ పుట్టేరు. అప్పటికి అతని పేరు పూర్తిగా సార్థకమయింది.

ఒకటో తారీఖు. .. మందులూ. . . అప్పులూ..... మళ్ళీ ఒకటో తారీఖు....

మందులూ...... అప్పులూ.... ఈలోగా పెద్దకూతురు 'పెళ్ళి' అలారం కొట్టింది తుళ్ళిపడిలేచిపడుతూ లేస్తూ ఏది సంబంధాలు వెతికి చివరికోటి ఖాయం చేసి చెయ్యగలిగినన్ని అప్పులు చేసి పెళ్ళి అయిందనిపించేడు. ఆ తర్వాత మరో మూణ్ణెల్లు పోయేక మందులు బిల్లు తగ్గిస్తూ భార్య పోయింది అప్పుడు తను దేవుళ్ళని శపించాడు. సంఘాన్ని తిట్టేడు. ఉద్యోగాన్ని అసహ్యంచుకున్నాడు. ఆబ్రతుకులోంచి పారిపోవడానికి మందునాశ్రయించేడు. మర్యాదలన్నీ వొదిలేసేడు. సరిగ్గా ఆ సమయంలో అల్లుడు అర్ధంతరంగా బతుక్కి గుడ్‌బై చెప్పెయ్యడంతో కూతురు తిన్నగా పుట్టిల్లు చేరుకుంది. అప్పట్నుంచీ కుటుంబరావు మనుషుల్లోలేడు. సరిగ్గా మూణ్ణెల్ల క్రితం పట్టపగలు తాగి ఆఫీసర్ని కొట్టినందుకు ఉద్యోగంలోంచి సస్పెండ్ చేసేరు. ఇప్పుడు ఆ ఊళ్ళో కుటుంబరావుకి డబ్బులేదు. పరపతి లేదు. మర్యాదలేదు. పరువు లేదు ఇక మిగిలిందల్లా విధవ కూతురూ, పెళ్ళికెదిగిన రెండో కూతురూ, జులాయిగా తిరుగుతున్న ఇద్దరు మగ పిల్లలూ, ఊర్నిండా అప్పులూ. .

శంకరానికీ కుటుంబరావుకీ పెద్ద స్నేహమేమీలేదు. ఒకే ఊరవడం వల్ల కుటుంబరావు అతనికి తెలుసు. ఇంట్లోకి వెళ్తూ-

"ఏవండీ కుటుంబరావుగారూ, నా కోసమేనా?" అన్నాడు శంకరం సందేహంగా.

"అవును బాబూ, నీతో కొంచెం పనుండి వచ్చేను" అన్నాడు మొహమాటంగా కుటుంబరావు.

ఈయన కొంపదీసి డబ్బులుగానీ అప్పు అడగడుగదా, తన పరిస్థితీ అంతంత మాత్రంగానే ఉంది అనుకుంటూ 'చెప్పండి' అన్నాడు.

"నువ్వే ఆదుకోవాలి బాబూ, నువ్వుకాదంటే మరో దారిలేదు ఉద్యోగం పోయింది. బతుక్కి మరో దారిలేదు సెంటర్లో తెలిసినాయన చిన్న షాపు ఇస్తానన్నాడు. పెట్టుబడి ఒక్కపది వేలుంటే సరిపోతుంది ప్రమాణపూర్తిగా చెప్తున్నాను బాబూ, తాగుడు మానేసాను. బాంకు మేనేజరుగారు పదివేలు లోను ఇస్తామన్నారు 'షూరిటీ' కావాలన్నారు. ఎవరన్నా 'గవర్నమెంటు ఎంప్లాయి' షూరిటీ ఇస్తే ఆ డబ్బు వస్తుంది. బాబూ నేను అప్పుతీర్చనన్న అపనమ్మకం మీకొద్దు ఎలాగోలా తీర్చేసుకుంటాను బాబ్బాబు నాకీ సాయం జేసి పెట్టేవంటే జన్మలో మీ మేలు మరిచిపోను ఊళ్ళో ఎందరినో అడిగాను ఎవరూ సంతకం పెట్టలేదు. నీ దయ ఏం చేస్తావో నీ ఇష్టం. అతి దీనంగా అని నమస్కారం చేసి కళ్ళు నీళ్ళే తక్కువగా నిలబడ్డాడు కుటుంబరావు. శంకరానికి జాలేసింది. కానీ తన పరిస్థితి...... అవుననడవా? కాదనడవా? తన కొచ్చే జీతం అలా బొటా బొటీగా సంసారం ఈదడానికి సరిపోతుంది. నెలనెలా వందా రెండు వందలు అప్పులు మరలాంటప్పుడు ఈయన ఒక వేళ అప్పు తీర్చకపోతే ఆ అప్పు నెత్తినబడదా? అందులో ఈ ఊళ్ళో తనేం చేసినా కాకుల్లా పొడుచుకుతినే బంధువులున్నారు. తనకిసాయం చెయ్యకపోగా ఇలాంటి గొడవల్లో ఇరుక్కున్నానంటే తలో రాయి వేస్తారు. అనుకుంటూ రేపు సాయంత్రం రండి, చూద్దాం అన్నాడు

"బాబూ, నువ్వేచూడాలి" నీ మీదే ఆశలు పెట్టుకున్నాను. నేను తాగుడు మానీసేను. తాగుడు మానకపోతే మొత్తం పిల్లలందరూ కట్టగట్టుకుని నూతిలో గెంతేస్తావని వార్నింగిచ్చేరు బాబూ, అదిగో అప్పట్నుంచీ నామీద నాకే అసహ్యం వేసి తాగుడు మానీసేను" అన్నాడు సంజాయిషీగా.

"సర్లెండి చూద్దాం రేపు రండి" అన్నాడు శంకరం కుటుంబరావు వస్తానని చెప్పి వెళ్ళిపోయేడు.

లోపలికెళ్ళేసరికి శంకరం భార్య సుమిత్ర తీవ్రంగా చూస్తూ అయితే 'షూరిటీ' ఇస్తారా? అంది తుపాకీ పేల్చినట్టు.

శంకరానికి చిరాకేసింది. మాట్లాడకుండా బట్టలు మార్చుకుని భోజనానికొచ్చున్నాడు 'సుమిత్ర'కి తనేదో శాపవశాన ఈ శంకరం అనే అభాగ్యుడి భార్యనయానని ఓ నమ్మకం. అవకాశం దొరికినప్పుడల్లా ఆ విషయం వెళ్ళ గ్రక్కుతూంటుంది "మీరు షూరిటీ ఇచ్చేరంటే నేను మా వాళ్ళింటికి పోతానంతే." అని అల్టిమేటం ఇచ్చి భోజనం వొడ్డించింది. శంకరం మౌనంగా భోజనం పూర్తి చేసేడు. మర్నాడు పొద్దుటే తయారయి ఆఫీసుకి వెళ్దామనేసరికి సుమిత్ర చుట్టం ఒకాయనొచ్చాడు. అతనూ ఆ ఊళ్లోనే వుంటున్నాడు. "రంద్రండి" అన్నాడు శంకరం. అతను కాసేపు ఆ కబురూ, ఈ కబురూ మాట్లాడి కాఫీ తాగి నెమ్మదిగా మొదలు పెట్టే చివరికి కుటుంబరావు పీ దగ్గరకి షూరిటీ కోసం వచ్చేట్ట కదా తొందరపడి సంతకంగానీ పెట్టీకండి, రోజులసలేబాగులేవు. అతను అసలే త్రాగుబోతు అంటూ అరగంట హెచ్చరించి వెళ్లిపోయాడు ఆ రోజు అతని ఆఫీసులో ఇద్దరు ముగ్గురు అన్యాపదేశంగా హెచ్చరించేరు గతంలో 'షూరిటీ'లిచ్చి ఆ డబ్బు కట్టుకున్న జాబితా అంతా చెప్పేరు అతని మేలు కోసమే అన్నారు మరొకరయితే ఇంతచెప్పనవసరంలేదన్నారు అతను అమాయకుడవడం వల్ల ఇంతచెప్పవలసొస్తుందన్నారు. శంకరానికి తల తిరిగి పోయింది. సాయంత్రం ఇంటికెళ్ళేసరికి దీనంగా కుటుంబరావు. వెనకాల పదిహేడూ, పద్దెనిమిది సంవత్సరాల కుర్రోడూ. "వీడు మా అబ్బాయి శంకరం, షాపులో వీడే ఉంటాడు. నువ్వైనా పిల్లల మొహం చూసయినా 'షూరిటీ' ఇవ్వాలి.

విద్యార్థులలో అశాంతి ఎందుకు?

సీట్లు రాక...



పై చదువులు చదువుకోవాలన్న విద్యార్థులకు కాలేజీలలో ఆర్థిక స్థోమత కారణంగా సీట్లు రాకపోవటం వారి అశాంతికి కారణమవుతోంది. ఎంతకష్టపడి చదివినా పై తరగతులలో సీటు గ్యారంటీ లేక విద్యార్థులు నిరాశకు గురవుతున్నారు.

విద్యా సంస్థలలో విద్యార్థి ఆశించిన

సీటు దొరకకపోవటం, సకాలంలో పుస్తకాలు లభించకపోవటం, బంద్‌లు, తరగతుల బహిష్కరణల వంటివి విద్యార్థులలో ప్రశాంతతను కోల్పేయేలా చేస్తున్నాయి.

-కె. కళ్యాణచంద్ర,
టెక్కలి.

★ ★ ★

ఎంత కష్టపడి చదివినా తోటి విద్యార్థులు డబ్బు ద్వారా కొందరు, ఎంట్రన్స్‌లు ద్వారా కొందరూ, రాజకీయ పలుకుబడిని ఉపయోగించి మరికొందరూ పైకి వచ్చేస్తుంటే విద్యార్థులలో అశాంతి ఏర్పడుతుంది.

మరికొంతమంది విద్యార్థులకు తమ ఇంట్లో ఆర్థిక పరిస్థితులను మాటి మాటికి తలచుకొని అటు ఆర్థిక పరిస్థితులను చక్కబెట్టుకోలేక ఇటు, విద్యలో నూ అశాంతికి గురి అవుతూ ఉంటారు.



తమ మీద ఆశలు పెట్టుకొన్న తల్లిదండ్రులకు సరైన న్యాయం చేకూర్చగలమో, లేదోననే భయంతో అశాంతికి గురి అయ్యే వారు మరికొందరైతే, డొనేషన్లు కట్టగలమో, లేదోననే భయం మరికొందరికి.

భవిష్యత్తుపై ఎన్నో ఊహాగానాలు చేసుకొని పరీక్ష ఫీజులు కూడా కట్టుకోలేని విద్యార్థులు ఏదో విధంగా కట్టగల్గినా ఇకముందు ఎదుర్కోబోయే పరిస్థితులను తలచుకొని అశాంతికి గురి అవుతూ ఉంటారు.

-అన్నారావు.


షూరిటీ

బతకడానికి నాకున్న ఆఖరి అవకాశం ఇది" అన్నాడు చేతులు జోడించి. కుటుంబరావు తాగుడు మొదలెట్టకముందు అందరిత్లోనూ మొహమాటంగా నెమ్మదిగా మంచిగా ఉండేవాడు. అయితే దెబ్బమీద దెబ్బ తిని తాగుడు మొదలెట్టేక మొండితనం, తెగింపూ, చొరవా అలవాటయ్యేయి. బతుకు బిడియాన్ని దూరం చేస్తుందేమో.

శంకరం బాగా సెన్సిటివ్. కుటుంబరావు చేతులు జోడించే సరికి కదిలిపోయి '-దయచేసి అప్పు సక్రమంగా తీర్చెయ్యండి' అంటూ సంతకం పెట్టేడు. కుటుంబరావు పొంగిపోయేడు. షాపు ఓపినింగ్‌కి దగ్గరుండి తీసుకెళ్లాడు. సుమిత్ర రెండు రోజులు అలిగింది. వూళ్ళో తెలిసిన అందరూ శంకరంమీద జాలిపడ్డారు. కుటుంబరావుకి స్థిరం ఎక్కడేడిసింది. శంకరం డబ్బుకి 'నువ్వు లొ'ది'లెయ్యడమే అన్నారు. ఆర్నెల్లు గడిచేయి, కుటుంబరావు ఎప్పుడు కనిపించినా శంకరాన్ని తన షాపుకి తీసుకెళ్ళి, దాని ఇబ్బందులూ, లాభాలూ అన్నీ చెప్తున్నాడు. ఇంకా ఒక్క వాయిదా కూడా కట్టలేదు. కొద్దిరోజుల్లో కొంచెం పెద్దమొత్తం అయ్యేక అప్పు కొంత చెల్లు వేస్తానని చెప్పేడు. ఒక రోజు శంకరానికి తెలిసింది. కుటుంబరావుకి కుటుంబం బాధ శాశ్వతంగా వొదిలిపోయిందని. 'హార్ట్ ఎటాక్' కుటుంబరావుని పొట్టన పెట్టుకుంది. కుటుంబరావు చావు నెవరూ సీరియస్‌గా తీసుకోలేదుగానీ శంకరం 'షూరిటీ' గురించి జాలి జాలిగా కథలు చెప్పుకున్నారు. మేం ముందే చెప్పేం అండీ అతను వింటేగా అని తమ దూరదృష్టిని చాటుకున్నారు. ఇంట్లో సుమిత్ర వెంటనే ముక్కు చీదుకుంటూ పుట్టింటికిపోయింది. శంకరానికి ఈ జనవందరికీ ఏదో అయినట్లనిపించింది. నిజానికి వాళ్ళందరూ ఆర్థికంగా తన కంటే మెరుగయిన వాళ్లే. ఏ ఒక్కరయినా 'షూరిటీ' సంతకం చెయ్యొచ్చు. వాళ్ళందరికీ స్థిరాస్తులు కూడా ఉన్నాయి. ఒకవేళ కుటుంబరావు బ్రతికి ఉండి అప్పుతీర్చేస్తే వీళ్ళెవరికీ 'మనశ్శాంతి' ఉండేది కాదేమో! ఒక మనిషి దుర్మార్గమయిన పరిస్థితుల ప్రభావానికి లొంగి తప్పు తెలుసుకుని బతుకు బాగు చేసుకుందామను కుంటే ఇంతవ్యతిరేకతా? ఒక్క మనిషికి మాత్రమే సాధ్యమయిన ఈ ప్రవర్తనని మార్చడం ఎవరితరం?

మూడో రోజు సాయంత్రం పెదబావ మరిది 'సుమిత్ర'ని తీసుకుని వచ్చేడు. "బావా, కొంచెం వెనుకా ముందూ చూసుకోవాలి కదా. అది బాధపడిందని కాదుగానీ మీకూ ఖర్చులు పెరుగుతున్నాయి. పిల్లలు పెరుగుతున్నారు. ఇటువంటి పనులు చేస్తే ఎలా అంటూ మొదలెట్టి బతుకెలా మెరుగుపరుచుకోవాలో చెప్పేడు. భవిష్యత్తులో మళ్ళీ ఇలాంటి పొరపాటు జరక్కుండా బాగానే గుణపాఠం జరిగిందన్నాడు. అన్నీ విని శంకరం మౌనంగా ఊరుకున్నాడు. ఎందుకంటే ఆరోజు ఉదయమే కుటుంబరావు కొడుకొచ్చి నమస్కారం చేసి చెప్పేడు. "నాన్నగారు పోతూ పోతూ అప్పు ఎలాగైనా తీర్చెయ్యమన్నారు సార్! నెమ్మదిమీద వచ్చేనెల నుంచీ అప్పు కొంచెం తీర్చేస్తాం. మీ పేరు చెప్పుకొని రెండు పూటలా అన్నం తింటున్నాం" అని చెప్పి వెళ్ళిపోయేడు.

శంకరం తృప్తిగా నవ్వుకున్నాడు. మనిషి నమ్మకాన్ని మించిన 'షూరిటీ' ఏముంది. అయితే అతను ఈ విషయం ఎవరితోనూ చెప్పదలచుకోలేదు. చెప్పి జనాల్ని కన్విన్స్ చెయ్యవలసిన అవసరం ఏముంది. అవునంత మాత్రమూ లేదు. ●



ఆంజనేయస్వామి దండకం చదువుతూ బ్యాటింగ్

ప్రతి పురుషుడి ఉన్నతి వెనుక ఒక స్త్రీ వుంటుందన్న లోకోక్తికి నిదర్శనం శ్రీమతి విద్యా శ్రీకాంత్, భారత్ క్యాప్టెన్ శ్రీ కృష్ణమాచారి శ్రీకాంత్ ఉన్నతికి ఆమె తన సాయశక్తులా చేయి అందిస్తూ అతని అర్ధాంగిగా పిల్లల తల్లిగా ఆదర్శ గృహిణిగా తృప్తిగా నిండైన జీవితం గడుపుతున్నానని ఆమె చెప్పనక్కర లేకుండానే ఆమె నగుమోమే చెప్తోంది.

సెంటిమెంటల్ శ్రీకాంత్

శ్రీకాంత్ (30)కి విద్యా (25)కి 1989 సెప్టెంబరు 30 మరువరాని మధురమైన రోజు, ఆరోజే ప్రతిష్ఠాత్మకమైన షార్జా కప్, జవహర్‌లాల్ నెహ్రూ సెంటనరీ కప్ క్రికెట్ ఛాంపియన్ షిప్ పోటీలలో పాల్గొనే భారత జట్టుకి కృష్ణమాచారి శ్రీకాంత్ కెప్టెన్‌గా నియమితుడయ్యాడు. విద్యా శ్రీకాంత్ మనసంతా ఆనంద డోలికలలో తేలిపోయింది. ఆ దంపతుల నోముల పంటలు ఆదిత్య (6), అనిరుధ (3)లు కూడా కేరింతలు కొట్టారు.

"మొట్టమొదట ఈ వార్త వినగానే మీరెలా ప్రతి స్పందించారు" అని అడిగితే "శ్రీకాంత్ ఈ వార్త వినడమే ఉద్వేగంతో అందరికీ ఈ వార్త తెలుపడానికై ఫోను అందుకున్నారు. మా ఆనందానికి హద్దులేదు. నేనయితే నా భర్తకి అంత పెద్ద గౌరవం ఇచ్చినందుకు దేవుడి గదిలోకి వెళ్ళి ఆంజనేయస్వామికి భక్తితో మొకరిల్లాను" అన్నారు శ్రీమతి విద్య.

"శ్రీకాంత్‌లో మీకు వచ్చిన గుణం ఏమిటి?" అని అడుగగా "సాధారణంగా వ్యక్తులలో కనుపించని అసాధారణ గుణం అతని నిరాడంబరత" అని భర్తని గూర్చి శ్రీమతి విద్యా గర్వంగా చెప్పుకున్నారు. "శ్రీకాంత్ క్రికెట్ జీవితం మీ సంసార జీవితాన్ని ఆటంక పరుస్తోందా" అనగా "అది సహజమే! ఆయన మాతో గడిపేది బహుకొద్ది కాలం. సంవత్సరంలో నాలుగైదు నెలలు ఇంట్లోనే వుండరు. తను ఇంట్లో లేని వెలితిని పూడ్చడానికై తరచూ ఆయన ఇంటికి ఫోను చేస్తుంటారు. ఆయనకి మా పిల్లలతో, బంధు మిత్రులతో గడపడమంటేనే ఇష్టం, సరదా!" అన్నారామె.

"ఇంట్లో క్రికెట్ గురించి ఎప్పుడైనా ముచ్చటించుకుంటారా" అంటే "అస్సలు లేదండీ. ఇంట్లో క్రికెట్ గురించి చర్చించడం ఆయనకి ఇష్టం వుండదు" అన్నారు.

శ్రీకాంత్‌గారు ఆధ్యాత్మిక వాదా? అనగా "అవునండీ ఆయనికి భక్తి ఎక్కువ. కొన్ని మతపరమైన నియమాలు పాటిస్తారు. ఆటలో పాల్గొనే ముందర ఆయన ఎప్పుడూ గడ్డం చేసుకోరు, నీలిరంగు ప్యాంటు ధరించరు. అదొక సెంటిమెంట్. మేచ్‌కి వెళ్లేముందు ఆదిత్యునిపై, హనుమాన్‌పై, గురుయ్యప్పన్ (కృష్ణ భగవాన్)పై శ్లోకాలు చెప్పుకుంటారు. క్రీడా స్థలంలోకి ప్రవేశించే సమయంలో ఆయన తన సహచరునికి కుడి ప్రక్కనే నడుస్తారు. ఆయనకి సంఖ్యా శాస్త్రం అన్నా నమ్మకమే."

"పెళ్లైన తరువాత ఆయన పేరులోని ఇంగ్లీషు అక్షరాలలో ఒక అక్షరం 'కె' ఎక్కువ చేర్చుకున్నారు. అదే అతని దశ మార్చేసింది. ఆయన ప్రతి సిరీస్ మేచ్ ముందు కేరళలోని గురవయ్యూరులోని కృష్ణ దేవాలయానికి వెళ్లి వస్తుంటారు. సత్ బ్రాహ్మణుడుగా రోజూ గాయత్రి జపిస్తారు. ఏ మేచ్‌కి వెళ్ళే ముందయినా ఆయన తల్లితండ్రుల ఆశీర్వాదం తీసుకోనిదే కదలరు. మొదట ఆయన బాధ్యతగల పుత్రుడు. తర్వాతే ప్రేమపూరితమైన భర్త, ప్రీతి పాత్రమైన తండ్రి" అన్నారామె.

"ఈరోజుకి ఆయన శాకాహారియేనా?" అనగా ఎందుకు కాదు? ఆయనే కాదు మేమంతా శాకాహారులమే. అన్నం, సాంబారు, రసం, కూరలతో కూడుకున్న దక్షిణాది భోజనమే నేటికీ ఆయన చేస్తారు.

"మీకు ఏమాత్రం స్వేచ్ఛని శ్రీకాంత్ యిస్తారు? మీ స్వంత నిర్ణయాలు తీసుకోవడానికి అంగీకరిస్తారా?" స్వేచ్ఛా! ఎందుకు? నా గురించి పట్టించుకోవడానికి ప్రేమించే భర్త, అభిమానించే అత్తమామలు వుండగా నాకు వేరే స్వేచ్ఛ ఎందుకు? నాకు ఈ జీవితం తృప్తిగావుంది. ఆయన ఆనందమే నా ఆనందం. నేనేమి చేయడానికైనా నాకు ఆయన స్వేచ్ఛ నిస్తారు కానీ బాధ్యతగల భార్యగా నా హద్దు లేమిటో నాకు తెలును అన్నారామె.

ఆఖరిగా "అన్నిటికన్నా మీ కిబ్బందికరమైన విషయం ఏమిటి?" అని ప్రశ్నించగా "పార్టీలలో పరిచయం లేని వ్యక్తుల ముందు నవ్వు ముఖంతో నిల్చోవడం. కానీ అది ఆ సమయంలో తప్పని సరి. ఈ ఒక్క విషయంలోనే కొంచెం నా కిబ్బంది" అన్నారు శ్రీమతి విద్యా శ్రీకాంత్.

శ్రీకాంత్ పేరు సంఖ్యాశాస్త్రం కోసం శ్రీక్కాంత్‌గా మారిపోయిందని చాలా మందికి తెల్సును. ●

శ్రీకాంత్‌కి ఏమేమి ఇష్టమో చెబుతున్నారు శ్రీమతి విద్య!



కీళ్ల నొప్పులు?
మూవ్‌తో నొప్పులన్నీ దూరం.



మోకాలు కీళ్ల నొప్పి?
వీపు కీళ్ల నొప్పి?

వయస్సు పైబడటం వల్ల, లేదా ఎక్కువ శారీరకశ్రమ వల్ల పదేపదే కీళ్లు నొప్పెడుతూంటాయి. కీళ్లలో కందెన నూనెలాంటి ద్రవం తగ్గి, రాపిడి కలగడం వల్ల ఇలాంటి నొప్పి, ఇబ్బంది కల్గుతుంది

కీళ్ల లోపలి దాకా చేరుతుంది

మూవ్‌లో ఆవిరైపోయే అతి చిక్కటి ప్రాకృతిక తైలాలున్నాయి. ఇవి చర్మంగుండా వెళ్లి కీళ్లలో నొప్పి కలిగే చోటును చేరుతాయి

త్వరగా పనిచేస్తుంది

మూవ్‌లోని ప్రాకృతిక తైలాలు బాధానివారణలో అధిక ప్రభావం గలవి. ఇవి వెంటనే రక్తప్రసారాన్ని పెంచి, కీళ్లలో కందెన నూనెను మళ్లీ సమకూర్చుతాయి. అందుచేత నొప్పి త్వరగా తగ్గిపోతుంది

అధిక కాల ఉపశమనం

'మూవ్' రుద్దగానే, దీనిలోని అనన్యమైన ఫార్ములాగల మూల పదార్థం చాలాసేపు ప్రాకృతిక తైలాలను విడుదల చేస్తూ నొప్పి గల చోటును వెచ్చగా ఉంచుతుంది. నొప్పి తగ్గి కీళ్ల కదలిక సజావుగా తిరిగి వస్తుంది. మీరు మళ్లీ హాయిగా తిరుగ గలుగుతారు

నిజమైన నివారణ, శీఘ్రమైన నివారణ

మూవ్
కీళ్లనొప్పి నివారిణి

PARAS PHARMACEUTICALS PVT LTD
Jitendra Chambers Ashram Road AHMEDABAD 380 014

Interact PPPL 169 Tel

శిసెర్వ టైలర్



అపలే పల్లెటూరు. దాని చివరి పెంకుటిల్లు ఆ యింటిలో ఒక పంచ. అందులో కుట్టుమెషిను పెట్టుకొని సుమారు నలభై ఏళ్లుంటాయ తనికి ఏకదీక్షగా బట్టలు కుట్టుకుంటున్నాడు. అతనిపేరు 'శివయ్య' అందరికీ తెలిసిందే.

అప్పుడే వర్షం కురిసి వెలిసింది. సాయింకాలం కావస్తుంది. అరవిర బూసిన నీలివర్ణపు కలువల సరోవరంలా నీలాకాశం ఎంతో అందంగా వుంది. ఎంతో ప్రశాంతమైన ఆ వాతావరణాన్ని అందరూ చూసి పరవశించే ఆ సమయంలో శివయ్య మనసుకు ఏమాత్రం శాంతి లేదు. ఎందుకంటే యింకో రెండు రోజుల్లో ఉగాది పండగ. తనపిల్లలు కనీసం ఈ ఉగాదికైనా కొత్త బట్టలు కుట్టిమ్మని అడిగారు. తను ఈ బట్టలు కుట్టి సంపాదించిన డబ్బు మూడు పూటలా పొట్ట పూజకే చాలదు. అలాంటిది వాళ్లకు బట్టలెలా కుట్టివ్వాలి? మూడు పూటలు తిండికరువైన శివయ్యకు పెంకుటిల్లు పంచ ఎలా వచ్చిందనుకున్నారేమో. అది సీతారామయ్యనే ఆసామి యిల్లు. శివయ్య పరిస్థితికి జాలిపడి పంచలో బట్టలు కుట్టుకోడానికి అనుమతిచ్చాడు- ఓ ఆరయిదు రూపాయలద్దె తీసుకుంటూ.

తన అదృష్టంకొద్దీ అనుకూల వతియైన భార్య దొరకబట్టిగాని లేకపోతే తనేమై పోయేవాడు. తమ యింటికి తీసుకు వెళ్తున్న ఈ చాలీచాలని డబ్బులతో ఆ యిల్లాలు రోజులెలా గడుపు కొస్తుందో ఆ భగవంతుడికే తెలియాలి. కాలాన్నీ, పరిస్థితులనూ అర్థం చేసుకుంది. కాబట్టే ఒక అమ్మాయి ఒక అబ్బాయి పుట్టగానే ఇద్దరితో సరిపుచ్చుకొని చక్కగా ఆపరేషన్ కూడా చేయించుకుంది. ఇద్దరు పిల్లలు ప్రభుత్వం వారిచ్చు ఉపకార వేతనంతో మెట్రిక్ చదువుతున్నప్పటికి ఈతరం కొందరి పిల్లల్లా కాకుండా తల్లిదండ్రుల్ని అర్థం చేసుకుంటూ మసలుకుంటారు. 'నాకే గనక డబ్బుంటే పిల్లలవసరాలు వాళ్లు నన్నడక్కుండానే తీర్చేవాడిని కదా. ఏమో అలా అంటున్నానేగాని ఈ సీతారామయ్య గారికి ఏం తక్కువని? ఎక్కువ లేకపోయినా తన కుటుంబానికి సరిపడ్డా ఆస్తివుంది.

కొటికి కుప్పల సూర్యారావు

భార్య, ముగ్గురు పిల్లలు- పెద్దవాడు గోపాలం స్కూలుకి పొమ్మంటే ఎక్కడికి పోతాడో... ఏం చేస్తాడో... వాడికే తెలియదు. క్రమశిక్షణ లేని జీవితం గాలిలో తేలియాడే 'బెలూన్'లాంటిది. ఎక్కడ నేలపై దిగుతుందో, ఎప్పుడు బద్దలౌతుందో తెలియదు. భూమికి కొన్ని లక్షలమైళ్ల దూరంలో నున్న 'కుజ గ్రహంపై అనుకున్నచోటున వాయేజర్'లను దింపగలిగాడు మానవుడు, కాని గోపాలం ఎక్కడ వుంటాడో ఎవ్వరూ చెప్పలేరు. 'అబ్బా! ఎలాంటి అలవాట్లున్నాయో, డబ్బు పోయినా బ్రతకొచ్చు! ఆరోగ్యం

పోయినా కోలుకోవచ్చుగాని, పరువుపోతే అమ్మో'!

అందుకే డబ్బుంటే ఒకబాధ, లేకపోతే ఒకబాధ, అసలు బాధలనేవి లేకుండా ఈ ప్రపంచంలో ఎవరూ ఉండరనుకుంటాను' అని ఇలా ఆలోచిస్తూ బట్టలు కుడుతూ చీకటి పడిందన్న సంగతి కూడా మరచి పోయాడు శివయ్య. ఇంతలో వాళ్లబ్బాయి 'అమ్మ భోజనానికి పిలుస్తుందని' చెప్పడానికి రాగానే కొడుకు గొంతువిని, ఉలిక్కిపడి తలెత్తి చూశాడు. 'అరే చాలా రాత్రయినట్లుందే! నా ఆలోచనల్లో గమనించనే లేదు' అనుకుంటూ లేచి ఎక్కడి సామాన్లు అక్కడ సర్ది కొడుకుతో సహా తన యింటికి బయలుదేరాడు. నడుస్తున్నాడేగాని, ఆలోచిస్తనే వున్నాడు. నేటి వరకు పిల్లలకు ఏం కావలసి వచ్చినా తల్లిచేత అడిగించే వారుకాని, యిప్పుడు స్వయంగా వాళ్లే తన దగ్గరకు వచ్చి ఈ ఉగాదికైనా మాకు బట్టలు కుట్టించమని ప్రాధేయంగా అడిగేటపుడు వాళ్ల మనసులో ఎటువంటి బాధననుభ విస్తున్నారో అర్థం చేసుకున్నాడు. అందుకే ఎలాగైనా కుట్టివ్వాలనే తలంపుతో నడుస్తున్నాడు ఇంతలో మెరుపులా ఒక ఆలోచన వచ్చింది. ఆలోచన రావడంతో దాన్ని అమలు పరచాలని ఎంతో హుషారుగా ఇంటికి చేరుకున్నాడు శివయ్య

భార్యపెట్టిన భోజనం ఎలా తిన్నాడో అతని మనసంతా వచ్చిన ఆలోచన ప్రకారం పని జరిగించాలనే ఉద్దేశ్యంతో గబ గబ చేతులు కడుక్కొని బయలుదేరాడు. "మళ్లీ ఎక్కడికి?" అనే భార్య మాటకు బదులుగా ఇప్పుడే వస్తానని చెప్పి తన మిషను దగ్గరకు చేరాడు. మొత్తానికి అనుకున్న పని ఎలాగో పూర్తిచేసి ఉగాదినాటికి పిల్లలిద్దరికీ బట్టలు కుట్టివ్వగలిగాడు.

ఆ బట్టలు చూసిన పిల్లలు అంతగా ఆనందించక పోయినా నిరుత్సాహం మాత్రం పొందకుండా వాటిని వేసుకుని, తోటి స్నేహితులతో పాటు ఊళ్లో షికారుకు వెళ్లిపోయారు. వాళ్లను చూసిన ప్రతి ఒక్కరూ, అరె ఎవరూ శివయ్య పిల్లలా? మీరు తొడుక్కున్న బట్టలు మీ నాన్న కుట్టినవె? అని ఆశ్చర్యంగా పలుకరించే వాళ్లు మరుచటిరోజు ప్రక్కనేవున్న పట్టణం స్కూలుకు వెళితే పిల్లలుకూడా ఎంతో ఆశ్చర్యపోతూ చూసేవాళ్లు ప్రతి ఒక్కరూ 'మేము బట్టలిస్తాం' మీకు కుట్టినట్టే మాకు కుట్టమని మీ నాన్నకు చెప్పండనడం మొదలు పెట్టారు.

అలా అలా అతని పేరు పట్నం వరకూ ప్రాకిపోయింది శివయ్య పిల్లలు పట్నంలో చదువుకోవడం వలన పదిమంది వాటిని చూసే అవకాశం కలిగి, ఆ రకంగా అతను చాలా 'పాపులర్' అవడమే కాకుండా డబ్బు కూడా బాగా సంపాదించడం ప్రారంభించాడు.

అంతటితో శివయ్య ఇంతకు ముందులా కాకుండా ఇప్పుడు అన్ని ఖర్చులకు సరిపడేలా భార్యకు ఇస్తుండేసరికి, ఆమె ఎంతో ఆశ్చర్యపడి భర్తనిలా అడిగింది "ఏమిటండీ- మన పిల్లల బట్టలు చూసి ప్రతి ఒక్కరూ ఆ మాదిరిగానే కుట్టమనడం అలా ఆదాయం మనకు అధికం కావడమే కాకుండా మీకు మంచి పేరురావడం, యిదంతా ఎలా సాధ్యమయిందో తెలుసు కోవాలనివుంది చెప్పండి."

దానికి శివయ్య 'అందరూ అంతలా ఆశ్చర్యపడే విశేషమేదీ నాకు కనపించటం లేదే, నా పిల్లలకు బట్టలెలాగైనా కుట్టివ్వాలనే పట్టుదలతో చుట్టూ చూసి, నా దగ్గర కొందరికి బట్టలు కుట్టగా మిగిలిన గుడ్డ ముక్కలుంటే అవి అతికి కుట్టాను. అలా కుట్టినా బట్ట సమంగా చాలక పోవడంతో, అమ్మాయికి చేతులు లేకుండా, మోకాలుపైకి గౌనులా కుట్టగలిగాను అదే ఈరోజు 'ఫ్యాషన్' అయిపోయింది. అబ్బాయికి ఆ కిరసనాయిల్ లాంతరు దగ్గర ప్యాంటు కత్తిరిస్తుంటే, 'క్రాస్'గా తెగింది. అది మార్చి కుడదామంటే బట్టలేదు కనుక అలాగే కుట్టేశాను. దానికే అందరూ 'బెల్ బాటమ్' నేరోకట్స్, జీన్‌పాంట్స్ వగైరా నామకరణం చేసి ఉన్న ప్యాంట్లు చింపించి. మరీ పిచ్చిగా ముక్కల తికించి కుట్టించుకోవడం మొదలు పెట్టారు.

'చూశావే- మన ఆగర్భదరిద్రం నన్ను ఎంత అదృష్టవంతున్ని చేసిందో..' అంతేకాక, వచ్చేవారం నన్ను పట్నంకు పిలిపించి 'రిసెర్చి టైలర్' అనే బిరుదు ఇచ్చి సన్మానం కూడా చేస్తారట'- అనే మాటలు అంతవరకూ చెవులు రిక్కించి వింటూ 'పనికిమాలిన ముక్కలన్నీ కలిపికుడితే ఈకాలం మనుషులు దాన్నొక 'ఫ్యాషన్'గా భావించి దండలువేసి గౌరవిస్తారా!' అని గుడ్లప్పగించి అమాయకంగా అడుగుతున్న తన భార్యామణిని చూసి నవ్వకుండా ఉండలేక పోయాడు శివయ్య. ●





ఫొటో వ్యాఖ్య పోటీ-31 ఫలితాలు

బహుమతి పొందిన వ్యాఖ్య

"చిట్టిరైక పట్టదాయె
పట్టుపైట గట్టిదాయె
గుట్టు బైటపెట్టదాయె" - భానుప్రసాద్ (వీలేశ్వరం)

"వంటినిండా నగలున్నా ఎబ్బెట్టే !
దానికి కారణము 'లేని' జాకెట్టే !!"
- నెల్లూరు మనోహరరెడ్డి (చిల్లకూరు)

"నగలు చూడు నగలందం చూడు
నగలను మించిన నా అందం చూడు !"
- ఆర్. రమేష్‌బాబు (సింగరాయకొండ)

"రయిక లేని సినిమాలైతే చూస్తవు,
రయికిడిసి నేనొస్తే బెంబేలయ్యేవు !"
- ఆర్. శ్రీజ్యోతి (ఏలూరు)

లక్కీ పేర్లు

ఎస్. శ్రీనివాసరావు (పొదిలి), బి. పాములరావు (చిన ఓగిరాల), కె. కామశాస్త్రి (మామిడికుదురు), జి. మహేశ్వరి (విజయవాడ), సి. సౌచ్. నాగేశ్వరరావు (సికింద్రాబాద్), ఆర్. మహమ్మద్ హుసేన్ (పాణ్యం), డి. లక్ష్మీబాయి (కర్నూలు), వి. జె. ప్రసాద్ (విశాఖపట్టణం), ఒ. శ్రీశాస్త్రి (చాగల్లు), బి. ధనలక్ష్మి (అనకాపల్లి). ○




రాజేష్‌ఖన్నా ప్రేమలో మూన్‌మూన్

హిందీ చిత్రరంగంలోని అందరిపైనా తన వలపుజల్లులు కురి పించేందుకు ప్రయత్నించి చివరికి రాజేష్‌ఖన్నామీద తన మన్మథబాణా లను ప్రయోగిస్తున్నదట మూన్‌మూన్ సేన్. రాజేష్‌ఖన్నా మాటల గారడీ తనను ప్రేమలో పడేసిందంటోంది మూన్‌మూన్.

ఏం (తంతు) జరుగుతోందో తెలియటం లేదు కాని, రాజేష్ చుట్టూ తిరుగుతోం దట. అప్పుడప్పుడు 'రమ్మని' బలవంతం చేస్తోందట కూడా. అంతేకాదు 'ఆ' వ్యవహా రంలో కూడా యిద్దరూ చాలా దూరం వెళ్లి పోతున్నారని పరిశ్రమలో అందరూ చెప్పుకుం టున్నారు. కాని రాజేష్‌ఖన్నా మాజీ ఫ్రెండు మాత్రం మూన్‌మూన్ మోహంలో రాజేష్ పడిపోడని భరోసా పలుకుతోందట. భరోసా మాటలు తర్వాత... ముందు సేన్ నుంచి మీ ప్రియుడిని కాపాడుకోమని ఆమెకు సలహా యిస్తున్నారట. ఏం చేస్తుందో మరి!

కథల వర్క్ షాప్-5 (వరదలొచ్చాయి) కథ-2

సంకల్పం



భూశిపెద్ది సత్యలక్ష్మి

వర్షం తగ్గేట్టులేదు ఎలాగోలా శాస్త్రి గారింటికెళ్లి చెప్పేసి రండి అంటూ గొడుగు అవధానిగారి కందించింది ఆదిలక్ష్మమ్మ.

ఊ... అంటూ నీరసంగా వాలుకుర్చీ లోంచి, తప్పదన్నట్టుగా లేచి, కండువా బుజా న్నేసుకుని, వర్షంకేసి చూసి, నిట్టూరుస్తూ, తలుపేసుకో వెళ్లొస్తా నన్నారు అవధానిగారు.

అరవై సంవత్సరాల వయస్సు అవధా నిగారికి. అంతకు ఓ అయిదు సం.రాలు తక్కువ ఆదిలక్ష్మమ్మగారికీ ఉంటాయి. రెండేళ్లక్రితమే అవధానిగారు మేస్త్రీ వృత్తి నుండి రిటైరై ఆ వూర్లో స్థిరపడ్డారు. శ్రోత్రి యమైన బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన కారణంచేత ఆయన పాత పద్ధతులకీ, పూజా పునస్కారాలకీ ఎక్కువ ప్రాధాన్యతనిస్తారు. త్రికాల సంధ్యావందనం. గీతా పారాయణం ఆయన నిత్య దైనందిన జీవితంలో ముఖ్య భాగాలు. అందుకు తగ్గట్టుగా, ఆదిలక్ష్మ మ్మగారుకూడా మడీ, తడీ, ఆచారాలన్నీ పాటిస్తారు.

అవధానిగారు తండ్రి ఆబ్దీకం ఆ రోజుకి సరిగ్గా మూడు రోజులుంది. అందుకోసం అవసరమైన సరంజామా అంతా కొనుక్కుని సిద్ధంగా వుంచుకున్నారు. ప్రక్కనున్న రామ చంద్రపురంనుండి భోక్తలుగా ఇద్దరు బ్రాహ్మల్ని పిలుచుకున్నారు. మంత్రానికి మాత్రం ఆ వూర్లోనే ప్రక్కవీధిలోనున్న శాస్త్రిగార్ని పిల వటానికి వర్షంలో బయల్దేరక తప్పలేదాయనకి.

అవధానిగార్ని శాస్త్రిగారు ఆనందంగా ఆహ్వానించారు. మంత్రానికి తప్పకుండా వస్తున్నట్లు మాట ఇచ్చారు. హమ్మయ్య ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి అనుకుంటూ వర్షంలో ఇంటిదారి పట్టారు.

తలుపు తీస్తూనే, శాస్త్రిగారున్నారా? మంత్రానికొస్తానన్నారా? అంటూ ప్రశ్నిం చారు ఆదిలక్ష్మమ్మగారు.

ఆయనొస్తానన్నార్లెగాని - వర్షంచూడు ఎలా పట్టుకుందో - కొంపదీసి ఎక్కడా వాయు గుండంగాని పెట్టలేదుకదా! అన్నారు.

అబ్బే! మామూలుముసురే అయుం టుంది - రేపటికి తెరిపిచ్చేస్తుంది లెండి అన్నారామె - ధైర్యం చెప్తున్నట్లుగా -

వాళ్లు అనుకున్నట్లు వర్షం తగ్గలేదు సరి గదా! ఆ రాత్రంతా ఉధృతంగా కురిసి, మర్నాటికి మరింత పెరిగి పోయింది. చుట్టు పట్ల కొన్ని ప్రాంతాలు ముంపుకి గురైన నట్లు వర్తమానాలుకూడా రాసాగాయి. ఆ రాత్రంతా దంపతులు నిద్రపోకుండా - తద్దినం ఎలా జరుగుతుందనే ఆలోచించసాగారు.

అవధానిగారి పరిస్థితి చెప్పనేవద్దు - తెల్ల వారితే తద్దినం - పరిస్థితి చూస్తే, వరద గ్రామాన్ని ముంచేసేట్టుంది. ఆ పరిస్థితుల్లో బ్రాహ్మలేంవస్తారు - తద్దినం అభాసయిపో తుందేమో! అని భయపడసాగారు.

ఆయన భయపడినంతా జరిగింది. అందరూ గ్రామం ఖాళీచేసి, ఎగువ ప్రాంతాలకి చేరు కోవల్సిందిగా కబురందింది. ఇంచుమించు గ్రామం అప్పటికే మూడొంతులు ఖాళీ అయిపోయింది. అందినంత సామగ్రి తీసు కుని అందరూ ఎగువ ప్రాంతానికి తరలిపో తున్నారు. అవధానిగోరూ - రండి - రండి - సామాన్లొగ్గేసి - ముందు ప్రాణాలచ్చిం చుకోండి - అంటూ కేకేసారు గ్రామస్థులు.

అప్పటికే ఆదిలక్ష్మమ్మ, రెండు గోనె సంచుల్లో సామాన్లు సర్దింది. మరికొన్ని అవ ధానిగారిచేతికందించింది - రెండు క్రోసుల దూరం చీకట్లో నడుచుకుంటూ మోయ లేని భారంతో వర్షంలో తడుసుకుంటూ మెట్ట ప్రాంతానికి చేరుకొన్నారు.

ఆ ప్రాంతం అంతా పిల్లలూ, పెద్దలూ, ముసలీ, ముతకలతో భయాందోళనతో - ఏడ్పులతో రాలేక పోయిన తమ బంధుజ నులకోసం గుండెలవిసేట్టు రోదిస్తూ కన్పిం చింది. అక్కడ అన్నిజాతుల ప్రజలూ ఉన్నారు. ఓ మూలన అవధానిగారు - అతని భార్య సామాన్లు దించుకున్నారు. రాత్రంతా అభాసుకాబోతున్న తండ్రి తద్దినాన్ని తలు చుకుని బాధపడ్డారు. తెల్లవారింది - దిగువ ప్రాంతాలన్నీ మునిగిపోయాయి. చుట్టూ జల మయం. అక్కడక్కడా హృదయవిదారకంగా, శవాలు తేలుతున్నాయి. కొన్ని జంతువులు ఈదుకుంటూ వడ్డుకి చేరుకుంటున్నాయి. వర్షం మాత్రం ఇంకా కురుస్తూనే వుంది. రక్షణ శిబిరంలో ఎవరికీ గత రాత్రినుండీ, తిండీ తిప్పలు లేవు - పిల్లలూ, ముసలివాళ్లూ ఆకలికి చుట్టుకుపోతున్నారు. కొందరైతే పొట్టలు పట్టుకుని ఆకలని ఏడ్వసాగారు.

ఆదిలక్ష్మమ్మకి ఆ దృశ్యం చూసి గుండె తరుక్కుపోయింది. భర్తని పిలిచింది. తద్దినం సామాన్లు, కర్రలూ, విస్తర్లతోసహా తెచ్చాను - అంతా కల్సి ఏభైమంది ఉంటారు. కలిగి నంత వండి వీళ్లకి పెట్టి మనం ఎంగిలిపడదాం. పితృదేవతలు తరిస్తారు. అంటూ వర్షంలో తడిసిన తడి చీరతో - మూడురాళ్లపేర్చి, పన్నెండు గంటలలోగా, చాలా మడిగా ఎంతో శ్రద్ధగా మూడు కూరలు - మూడు పిండి వంటలతో వంట పూర్తిచేసింది.

అవధానిగారు - అందరికీ విస్తర్లు వేశారు. దంపతులిద్దరూ వడ్డన చేసారు. ఆకలితో ఆవు రావురుమని తింటూన్న అన్నార్తులకు జాతి, మతాల తేడాలేదు.

అంతా మనుషులే! హాయిగా తిని త్రేవ్ మనిత్రేన్చారు. ఇలాంటి తద్దినం నభూతో నభవిష్యతి - అనుకున్నారా దంపతులు - తమకి తినటానికి ఒక్క మెతుకైనా మిగ ల్లేదన్న సంగతి తెల్సుకునేటందుకు వాళ్లకా ఆనందంలో ఆకలేస్తేగదా!

వీక్లీ పోస్ట్

కొత్త తార

హలో నేనండీ' అంటున్న కొత్త తార గిరిజ ముఖ చిత్రంతో వెలువడిన దీపావళి సంచిక నా అభిమాన సచిత్ర వార (వీర) పత్రిక ముగ్ధమనోహరంగా వుండి మా హృదయాలలో వెన్నెల దీపావళి నింపి ఆద్యంతమూ అలరించింది

నా ప్రియ పత్రిక ప్రతివారం నా చేతికందక పోయినా మనస్నేహం విడీ విడనిది అంటూ అప్పుడప్పుడూ నాకు కనిపించి నాలో స్నేహ స్మృతులు మీటే నా ప్రాణప్రియ పత్రికంటే నాకెంతో ప్రియం

ఈ వారం ప్రత్యేకంలో మహాత్ముని మదుర స్వప్నం సేవాగ్రాం వ్యాసంతో పాటు స్పీచ్ దెరపిస్టు డా పి డి మనోహర్‌తో శ్రీ టి యస్ రావు ఇంటర్వ్యూ ఎంతో చారిత్రాత్మకంగా వుండి పత్రికకే హైలెట్ అంటున్నాయి ఇందులోని ప్రతి శీర్షికా ఎంతో విజ్ఞానం, వినోదాన్నందిస్తూ ప్రతీసారి నూతన పథంలో మా కళ్లకు కనువిందు చేయిస్తున్న మా అభిమాన పత్రికా సంపాదకులకు శతకోటి అభినందనలు

ఎ నిర్మలా ప్రియదర్శిని
పోరుమామిళ్ల

నావెల్టీ?

సాహితీ ప్రమాణాలను ఏ మాత్రం దిగజార్చకుండా దీటుగా వెలువడుతున్న మన మంచి ఆంధ్రపత్రికలో కనీ కనపడని ముచ్చటైన మూడు "మట్టిలో- మాణిక్యాలు"న్నాయ్- అందరికి అవెంతో ఉపకరిస్తాయి'అవేంటో కనిపెట్టారా డియర్ రీడర్స్- లేదా ఐతే ఇవిగో (1) ఇండెక్స్‌లో కవర్ పిగర్‌పై కామెంట్ (2) ఎడిటోరియల్‌పై శ్లోకం (3) చివరి పేజీలో ఈ వారం సలహా!!! ఇదీ సంగతి!

వాటివ్వర్ టోటల్‌గా- "నావెల్టీ' కి "మారు-" పేరే గాకుండా 'మరో' పేరై విలసిల్లుతోన, విలక్షణమైన వీక్లీ- ఆంధ్రపత్రిక- ఓన్లీ'నో డౌట్!

ఏ శ్రీధరాచార్యజోషి
అయిజ(మం), మహబూబ్‌నగర్ (జి)

ముఖ్యగమనిక

ఎంపికైన ఈ రచనలన్నీ కూడా ఆంధ్రపత్రిక (వీక్లీ)లో పడ్డ తరువాత "టానా" వారి క్వార్టర్లీ మాగజైన్‌లో-అమెరికా తెలుగు వారి కోసం వరుసగా వెలువడుతాయి.

కనుక యిది ఆంధ్ర-అమెరికాల సాహితీ సమ్మేళనం!

అన్ని ప్రక్రియలకు ముగింపు తేదీ ▷ 16-1-'90

ఫలితాలు అతి త్వరలో వెలువడతాయి!

• నవలిక : ఇతివృత్తం ఆధునిక సామాజిక జీవితానికి సంబంధించి, ఉత్కంఠ భరితంగా, 7 భాగాలలో అనగా 7వారాలు సీరియల్‌కి సరిపోయే విధంగా వుండాలి.

• వ్రాతప్రతి 60-70 అరటావులకు మించకూడదు: కాగితానికి ఒకవైపే వ్రాయాలి. రచన సొంతమనీ, అనువాదం కాదనీ, పేజీలకు పూచీ తమదేనని పేర్కొంటూ హామీ పత్రం రాసి జత చేయండి:

• వ్రాతప్రతి త్రిప్పి పంపబడాలంటే తగినన్ని తపాలా స్టాంపులు అతికించిన కవరు పెట్టాలి! వ్రాతప్రతులు మధ్యే మార్గంలో గల్లంతైపోతే మా పూచీ లేదు.

• కథానికలు : ఆంధ్రసచిత్ర వారపత్రికలో 4 పేజీలకు అనగా 10, 12 అరటావులకు నిడివి మించరాదు.

• తెలుగు నుడికారంతో పాటు మంచి

నిబంధనలు : సూచనలు

ఇతి వృత్తం ఎన్నుకొని చకచకా చదివించే శైలిలో వ్రాయటం ముఖ్యం- దీనికి హామీ పత్రం ముఖ్యం- పూర్తి చిరునామా లేకపోతే పోటీకి పరిగణించబోము.

• మినీ కథలు : కథలో చమత్కారం కొసమెరుపు ముఖ్యం- వారపత్రికలో ఒక పేజీకి మించకూడదు. 2 నుంచి 3 అరటావులు రాయవచ్చును- హామీ పత్రం, పూర్తి పేరు, చిరునామా వగైరాలు ముఖ్యం.

• ముఖ్య గమనిక : మినీ కథలు, కథానికలు కూడా త్రిప్పి పంపబడవు. మీవద్ద ఒక కాపీ వుంచుకోవాలి- తపా స్టాంపులు వగైరాలు జత చేయరాదు.

కవితలు : ఆధునికంగా, మనో మాలిన్య ప్రక్షాళన చేసే వస్తువు; మనోహరమైన శైలి గల కవితలు వార పత్రికలో ఒక కాలమ్ మించని నిడివిలో పంపాలి! హామీపత్రం · పూర్తి చిరునామా ముఖ్యం- యింతకు పూర్వం పడ్డవి- ప్రసారమైనవి పంపరాదన్న షరా పై రచనలన్నింటికీ వర్తిస్తుంది.

• అచ్చులో, రేడియోలో, దూరదర్శన్‌లో వెలువడ్డ ఏ రచనా కూడా యీ పోటీకి పంపరాదు.

• గెలుపొందిన వారికి సమాచారం అందిన తరువాత వారు తమ ఫోటో (తప్పక యివ్వాలి) జీవిత విశేషాలు పంపాలి !

• ఈ ప్రాజెక్టుకి 'టానా' తరపున లయజాన్ ఆఫీసరుగా డా యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ వ్యవహరిస్తున్నారు

• పోటీల విషయంలో రచనల ఎంపిక-మార్పులు కూర్పులు వగైరా విషయంలో ఆంధ్రసచిత్ర వారపత్రిక ఎడిటర్‌దే తుది నిర్ణయం-

— ఎడిటర్

కవర్‌మీద : టానా, ఆంధ్రపత్రికల సాహితీ సంబరం పోటీకి అని వ్రాసి తీరాలి ! మీ రచనలను ఎడిటర్, ఆంధ్రసచిత్ర వారపత్రిక (వీక్లీ), గాంధీనగరం, విజయవాడ-520 003 కి 16-1-'90 లోగా పంపాలి.

సీరియల్స్ సూపర్బ్

13-10-89 ఆంధ్ర సచిత్ర వారపత్రిక నటి గిరిజ ముఖ చిత్రంతో అత్యంత ఆకర్షణీయంగా వుంది ప్రయాగ రామకృష్ణ గారి ద్రౌపది సీరియల్ అత్యంత ఆకర్షణీయంగా వుంది లల్లాదేవిగారి శత్రుసంహారం సీరియల్ సూపర్బ్ వజ్రసంకల్పం సీరియల్ అనూహ్యమైన మలుపులతో ఆసక్తికరంగా కొనసాగుతోంది కె రామలక్ష్మి గారి ప్రశ్నావళి టిట్ పర్ టాట్ శీర్షికలు బావుంటున్నాయి కవితా!యువతా! శీర్షిక వర్తమాన రచయితలకు ఉపయోగ కరంగా వుంటోంది ఫోటో వ్యాఖ్య పోటీకు ఫోటో ఇవ్వకపోవటం చాలా బాధగా వుంది సకాలంలో పత్రిక రాకపోవటం మరీ బాధగావుంది మన పత్రికలో ఈ మధ్య ప్రకటనలు అదికం కావటం ఇంకా బాదగావుంది కార్టూన్స్ బాగా తగ్గించటం మరీమరీ బాధగావుంది మా పాఠకుల బాదలు అర్థం చేసుకోపోతే మీకూ బాదగా వుంటుందని నా ఆశ

—మహ్మద్‌రఫీ,
శ్రీకాకుళం

సాహసమ్

ఈనాడు తెలుగునాట వెలువడుతున్న ప్రతి, దిన, వార, పత్రికా తమ కంటూ ఒక ప్రత్యేక రాజకీయాభిమానాన్ని ఏర్పరచుకుంటున్నాయి. అవి వ్రాస్తున్న సంపాదకీయాలలో మరితరత్రా రాజకీయరంగ వ్యాఖ్యానాలలో తమ రాజకీయ పక్షపు అభిమానం వ్యక్తమవుతుంటుంది. దీనికి సంబంధించిన వివిధ అంశాలలోనూ ఆ మేరకు సున్నితంగా తమ శ్రద్ధాసక్తులను చెప్పక చెపుతుంటాయి. కానీ ఈవార పత్రిక కేవలం సంపాదనను దృష్టిలో వుంచుకోక సంపాదకీయం రాయడంలోనూ, 'తాజాకాలమ్' రూపొందించుటలోనూ, నిష్పక్షపాత వైఖరి అవలంబించడం ఒక గొప్ప సుగుణంగా భావించవచ్చు. పార్టీలకతీతంగా రాజీవ్‌గాంధీని, రామారావును, విశ్వనాథుల వారిని సందర్భం వచ్చినప్పుడు విమర్శించడం, విపక్షను విడనాడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను దుయ్యబట్టడం నేటి కాలంలో సాహసోపేతమైన చర్యగా లెక్కించుకోవచ్చు!

మన్నెముత్తుల సిద్ధార్థ కుమార,
ఇందుకూరు పేట మండలం,
నెల్లూరు జిల్లా.

నాడు - నేడు

కథల కాణాచి శీర్షికన ముచ్చటైన మూడు దశాబ్దాలనాటి కథలను తిరిగి ప్రచురించడం ఎంతైనా ముదావహం. ఒప్పందం కథ చదువుతుంటే ముప్ఫయ్యేళ్లక్రితం నాటి కథలు, కథకులు కళ్లముందు కట్టినట్లయ్యింది అనాటి అపురూపమైన కథా సాహిత్యాన్ని ఈ నాటి పాఠకులు, రచయితలు తప్పక చదవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కథల వర్క్‌షాప్ పేరిట కొత్త రచయితలను ప్రోత్సహిస్తున్న ఆం.స.వారపత్రిక, ఈ కథల కాణాచి ద్వారా వారికి మరింత స్ఫూర్తి నివ్వగలదు. ప్రతివారం ఈ శీర్షికను కొనసాగిస్తూ నాడూ-నేడూ కూడా ఆం స.వారపత్రిక పాఠకులుగా వున్న మాబోటి వారికి మరింత ఆనందాన్ని కలిగిస్తారని ఆశిస్తున్నాను.

వక్కలంక రామారావు
అమలాపురం

కథల కాణాచి

కథల కాణాచి పాఠకులకు పత్రికందించిన అపురూపమయిన అమూల్యమయిన కానుక అని సగర్వంగా చెప్పకోవచ్చు. పత్రికాభిమానుల మనస్సుల్లో చిరకాలంగా నిలిచిపోయిన కోరిక నేటికి తీరింది. ఆ నాటి కథలు చదివే అవకాశాన్ని కోల్పోయిన ఈ తరం పాఠకులకు పత్రిక కల్పించిన ఈ అవకాశం కొనియాడతగినది.

బాణాల రమేష్‌బాబు
ఖమ్మం

★ ★ ★

నా అభిమాన అందాల సూపర్ హీరోయిన్ విజయశాంతి ముఖచిత్రం (15-9-89)తో వెలువడిన పత్రిక అందంగా ఉండి మమ్మల్ని అలరించింది. దేశభాషలందు

ఈవారం సలహా

తీసిన వస్తువు తీసిన దగ్గర పెట్టకండి- దానికోసం అత్యవసరంగా వున్నప్పుడే వెతుక్కోండి! దాంతో మీరు లావుగా వుంటే సన్నబడతారు- సన్నగా వుంటేలావెక్కుతారు!

వీక్లీ పోస్ట్

తెలుగు లెస్స అని గర్వంగా ప్రకటించుకొనే విధంగా ఈ సం. జ్ఞానపీఠ్ అవార్డు పొందిన పద్మశ్రీ డా. సింగిరెడ్డి నారాయణరెడ్డిగారు ధన్యులేకాక తెలుగువారందరికీ గర్వకారణం. అలాగే మనరాష్ట్రమాజీ పంచాయత్ శాఖామాత్యులు శ్రీ పోడిమిడి చంద్రశేఖర్ గారి 'అర్ధరాత్రి' కవిత మాకెంతో వచ్చింది. వారిలో ఉన్న సహజమైన కవిత్వం, బాధ, అబలలపై జరుగుతున్న అన్యాయాలు ఇవన్నీ తెలుసుకోవడమే కాకుండా అమాత్యులవారు వాటికి పరిష్కారం కూడా చేయాలని మనవి. ఈ మధ్య కవితలకు ప్రాధాన్యత నిస్తు న్నందులకు థాంక్స్. ఎన్నో కొత్త శీర్షికలు, ఎక్కువ పాఠకులు పాల్గొనేఅవకాశాన్ని కల్పిస్తున్న పత్రిక బహుశా ఇదొక్కటేనని చెప్పగలను.

అలాగే "ఒప్పందం" కథ రచయత శ్రీ వీరాజీగారు, ఈ పత్రిక ఎడిటర్ ఒక్కరేనని అనుకుంటున్నాను నిజమేనా!

-పోలోజు వెంకటాచారి
(బోడుప్పల్)

*** ఔను. నిజమే! (ఎ)**

మరోసారి

25-8-89 సంచికలో మాటకారుల పేజీలో ప్రియ అనే రెండక్షరాల మాట రెండుసార్లు ప్రచురించేరు. దానికి బదులు ఇంకొక కొత్త మాట ప్రచురించవచ్చుకద! అలాగే ది. 15-9-89 సంచికలో మూడక్షరాల మాటలో ప్రచురించిన ఆకలి అను మాట మీరిచ్చినదేకదా! అలా మీరిచ్చినవి కాకుండా వేరే మాటలు ప్రచురిస్తే ఇంకో పాఠకుడు (రాలు) కి అవకాశం కలిగేది, స్థలం కలిసి వచ్చేది. ఏమంటారు? ఇది లోపం కాదనుకోండి. లోపం అంటే మళ్లీ అభిమాన పాఠకులు నామీద ధ్వజమెత్తగలరు. జస్ట్ సలహా. అంతే.

ఎమ్. స్వయంప్రభ
రాజమండ్రి

*** మీరు మాత్రం అభిమానులుకారా?(ఎ)**

యువతా! కవితా!!

"శాతవాహన" గారి సీరియల్ 'వజ్ర సంకల్పం" మమ్మల్ని విశేషంగా ఆకట్టుకుంటుంది

ముఖ్యంగా "యువతా! కవితా!!" శీర్షిక అద్భుతంగా ఆకట్టుకుంది యింత మంచి శీర్షికలు అందిస్తూ పత్రికని నవనీత శోభతో తీర్చిదిద్దుతున్న సంపాదకవర్గానికి మా ప్రత్యేక "అభినందనలు"

-షేక్ రంజాన్‌షరీఫ్
పాలకొల్లు ○

'ఉత్తరాలు' శీర్షికకి రాసేవారు


తమపేరు, పూర్తి చిరునామా తెలుగు లిపిలో రాయాలని మనవి చేస్తున్నాము.

—సంపాదకుడు.

Editorial Adviser *S RADHAKRISHNA*, Editor *VEERAJI*,
Printed and Published by *S. NAGESWARARAO* for Nageswara Rao Estates Ltd.,
at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-520003.
Phones. Editorial: 75667, Business. 61247, 61248

మీ కోసం రూపొందించ బడిన ప్రత్యేక పథకం

హోమ్ లోన్ ఎకౌంట్ పథకం



నేషనల్ హౌసింగ్ బ్యాంకు అన్ని జాతీయ బ్యాంకుల ద్వారాను ఇతర షెడ్యూల్డ్ బ్యాంకుల ద్వారాను హోమ్ లోన్ ఎకౌంట్ (గృహ నిర్మాణ ఋణాల ఖాతా) పథకాన్ని అమలులోకి తెచ్చింది

సొంత ఇల్లు ఏర్పరచుకోవాలని నిర్ణయించు కొనేముందే తమకు తాముగ సహాయం చేసుకోవడానికి గాను వీలైనంత ఎక్కువ వనరులు సమకూర్చు కోవడానికి గాను ఈ హెచ్ ఎల్ ఎ పథకం రూపొందించబడింది

ఋణాన్నిచ్చే ముందు, ఏ సంస్థ అయినా మీ స్వంత వనరుల నుండి కొంత మొత్తాన్ని "మార్జిన్ మనీ గ చూపించ మంటుంది హెచ్ ఎల్ ఎ పథకం ద్వారా ఈ మార్జిన్ మనీను మీరు సమకూర్చండి

హెచ్ ఎల్ ఎ పథకం వల్ల లాభాలేమిటి



ఈ పథకం క్రింద ఖాతాదారుడు ఖాతా తెరచిన ఊరుతో ప్రమేయం లేకుండా మనదేశంలో ఏ ఊళ్ళోనైనా ఇల్లుగాని, ప్లేటుగాని కొనడానికి ఋణాన్ని అందుకోవచ్చు.

కనీసం 5 సంవత్సరాలు క్రమం తప్పకుండా ఖాతాలో పొదుపు చేసిన తర్వాత ఆదా చేసిన మొత్తంపై నిర్ణయించబడిన గుణకాలాలో ఋణం లభిస్తుంది ఉదాహరణకు మీరు నిర్మించుకోబోయే ఇంటి విస్తీర్ణం 40 చదరపు మీటర్లు (430 చ అ) ఉన్నట్లయితే మీ ఖాతాలో జమ చేసిన మొత్తానికి 4 రెట్లు ఋణం తీసుకోవచ్చు

పొదుపు చేసే మొత్తం నెలకు రూ 30లు లేదా ఏడాదికి రూ 360లకు తక్కువ కాకుండ ఉండాలి అయితే ఆదా చేయదలచుకున్న మొత్తంపై గరిష్ఠ పరిమితి లేదు

ఖాతాలో జమ చేసిన మొత్తాలపై ఏటా 10% వడ్డీ లభిస్తుంది. కాగా ఈ పథకం క్రింద పొందే ఋణాలపై రూ 50 000 వరకు 10,5 శాతం రూ 2 00,000ల నుండి రూ 3 00 000ల వరకు 14 5 శాతం వడ్డీ మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది అంటే మామూలుగ బ్యాంకులు గృహ నిర్మాణానికి ఇచ్చే ఋణాల మీద వడ్డీ కంటే ఈ పథకం ద్వారా పొందే ఋణాల మీద వడ్డీ 1 5 శాతం నుండి 2 0 శాతం వరకు తక్కువ

ఈ పథకం ద్వారా ఋణాన్ని పొందినప్పటికి మరే ఇతర సంస్థ నుండి గాని బ్యాంక నుండి గాని మామూలు షరతులపై అదనపు ఋణాన్ని కూడా పొందవచ్చు

ఈ పథకం ద్వారా మాత్రమే మీరు

- ఎంత మొత్తం కావాలనుకుంటే అంత మొత్తాన్ని;
- ఎంత క్రమ బద్ధంగ చేయిగలిగితే, అంత క్రమంగానూ,
- ఎంత కాలం పాటు పొదుపు చేయాలను కుంటే అంతకాలం పాటు పొదుపు చేసుకోవచ్చు

అదనపు లాభాలు -



ఒక వేళ 5 సం లకు ముందే ఏ పబ్లిక్ సంస్థగాని సహకార సంస్థగాని మీకు స్థలాన్ని గృహాన్ని కేటాయించడానికి రిజిస్ట్రేషను ఫీజు అడ్వాన్సు ఇవ్వమని అడిగితే అందుకు గాను మీరు ఖాతాలో జమ చేసిన మొత్తంలో 90 శాతం వినియోగించుకోవచ్చు

ఒక వేళ ఈ పథకం ద్వారా లభించే ఋణం చాలని పక్షంలో అదే బ్యాంకు నుండి అదనపు ఋణాన్ని (మామూలుగా అమలులో ఉన్న వడ్డీ రేట్లుతో) పొందడానికి అర్హులు అవుతారు

5 సం తర్వాత ఋణం అవసరం లేదనిపిస్తే మీ ఖాతాలోని సొమ్ము ను గృహ సంబంధ ఖర్చులకై వాపసు తీసుకోవచ్చు


హెచ్ ఎల్ ఎను ఎవరు ప్రారంభించవచ్చు?

స్వదేశంలోని స్వంత ఇల్లు లేని భారతీయులు ఈ హెచ్ ఎల్ ఎ పథకంలో



చేరవచ్చు అయితే ఇళ్ళున్నవారు తమ మైనర్ పిల్లల పేర ఎకౌంట్ ప్రారంభించవచ్చు

రాయితీ లాభాలేమిటి?



హెచ్ ఎల్ ఎ పథకంలో మీ పేరునగాని, మీ మైనర్ కూతురు లేదా కొడుకు పేరునగాని జమచేసిన సొమ్ముకు ఆదాయం పన్ను చట్టం 80-సి సెక్షన్ ప్రకారం బీమా ప్రీమియం, ప్రావిడెంటుఫండ్ లకు లభించే రాయితీ లభిస్తుంది

నేషనల్ హౌసింగ్ బ్యాంక్

(రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్వంత సంస్థ)
హిందుస్తాన్ టైమ్స్ హౌస్ (6వ ఫ్లోర్)
18 20 కస్తూర్బా గాంధీ మార్గ్ న్యూ ఢిల్లీ 110 001

మీ ఖాతా ఎక్కడ తెరవచ్చు?

అలహాబాద్ బ్యాంకు ఆంధ్రా బ్యాంకు బ్యాంకు ఆఫ్ బరోడ బ్యాంకు అఫ్ ఇండియా బ్యాంకు ఆఫ్ మహా రాష్ట్ర కనరా బ్యాంకు సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా కార్పొరేషన్ బ్యాంక్ దేనా బ్యాంక్ ఇండియన్ బ్యాంకు ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు న్యూ బ్యాంకు ఆఫ్ ఇండియా ఓరియంటల్ బ్యాంకు ఆఫ్ కామర్స్ పంజాబ్ నేషనల్ బ్యాంకు పంజాబ్ & సింద్ బ్యాంకు స్టేట్ బ్యాంకు ఆఫ్ బికనేర్ & జైపూర్ స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాద్ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండోర్ స్టేట్ బ్యాంకు ఆఫ్ మైసూర్ స్టేట్ బ్యాంకు ఆఫ్ పటియాలా స్టేట్ బ్యాంకు ఆఫ్ సౌరాష్ట్ర స్టేట్ బ్యాంకు ఆఫ్ ట్రాటా స్కూల్ సిండికేట్ బ్యాంకు యురో బ్యాంకు యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా యునైటెడ్ బ్యాంకు ఆఫ్ ఇండియా విజయ బ్యాంకు

బ్యాంకు ఆఫ్ కరాడ్ లిమిటెడ్ బ్యాంకు ఆఫ్ మదుర లిమిటెడ్ బ్యాంకు ఆఫ్ రాజస్తాన్ లిమిటెడ్ బరేలి కార్పొరేషన్ బ్యాంకు లిమిటెడ్ బెనాగరస్ స్టేట్ బ్యాంకు లిమిటెడ్ భారత్ ఓవర్సీస్ బ్యాంకు లిమిటెడ్ క్యాథలిక్ సిరియన్ బ్యాంకు లిమిటెడ్ సిటి యూనియన్ బ్యాంకు లిమిటెడ్ ధనలక్ష్మి బ్యాంకు లిమిటెడ్ ఫెడరల్ బ్యాంకు లిమిటెడ్ జమ్ము & కాశ్మీర్ బ్యాంకు లిమిటెడ్ కర్ణాటక బ్యాంకు లిమిటెడ్ కరూర్ వైశ్యా బ్యాంకు లిమిటెడ్ లక్ష్మీ విలాస్ బ్యాంకు లిమిటెడ్ లార్డు కృష్ణా బ్యాంకు లిమిటెడ్ నైనిటాల్ బ్యాంకు లిమిటెడ్ నెడుంగడి బ్యాంకు లిమిటెడ్ పంజాబ్ కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ రత్నాకర్ బ్యాంకు లిమిటెడ్ సాంగ్లీ బ్యాంకు లిమిటెడ్ సవుత్ ఇండియన్ బ్యాంకు లిమిటెడ్ తమిళనాడు మర్కెంటైల్ బ్యాంకు లిమిటెడ్ యునైటెడ్ వెస్టరన్ బ్యాంకు లిమిటెడ్ వైశ్యా బ్యాంకు లిమిటెడ్

అభ్యుదయ కోపరేటివ్ బ్యాంకు లి డెవలప్‌మెంటు కోపరేటివ్ బ్యాంకు లి కాలుపూర్ కమర్షియల్ కోపరేటివ్ బ్యాంకు లి సారస్వత్ కోపరేటివ్ బ్యాంకు లి సాంగ్లి అర్బన్ కోపరేటివ్ బ్యాంకు లి షామ్‌రావ్ విఠల్ కోపరేటివ్ బ్యాంకు లి సూరత్ పీపుల్స్ కోపరేటివ్ బ్యాంకు లి బొంబె మర్కెంటైల్ కోపరేటివ్ బ్యాంకు లి కేరళ స్టేట్ కోపరేటివ్ బ్యాంకు లి ఒరిస్సా స్టేట్ కోపరేటివ్ బ్యాంకు లి ఉత్తర ప్రదేశ్ కోపరేటివ్ బ్యాంకు లిమిటెడ్

CHAITRA—D NHB 989 TEL

“ఎయిడ్స్” క్రీడారంగంలో నా?

ఇప్పుడు 'ఎయిడ్స్ అంటే అందరికీ తెల్సు మనిషి ప్రాణం తీయగల యింతకంటే ఘోర వ్యాది లేదు దీనికి చికిత్స యింతవరకు కనుగొనబడలేదు క్రీడారంగంలో ఎయిడ్స్ ప్రమాద బయం వున్నదని వినికిడి ముఖ్యముగా బాక్సింగ్ ఫుట్‌బాల్ ఎథిలిటిక్స్ మొదలగు ఉగ్రమైన క్రీడల్లో ఎయిడ్స్ వ్యాది గాయము వలన, రక్తము గాయముల వలన సోకగల ప్రమాదము వున్నదని వైద్య నిపుణులు అంటున్నారు

1980 లో 'ఎయిడ్స్' వ్యాది గుర్తించినప్పటి నుండి హ్యూమన్ యిమ్మినోడెఫెషెన్సీ వైరస్ క్రీడలలో పాల్గొనుట వలన సోకినట్లుగా ఆదారాలు లేవు అంతేగాక నిపుణులు పోటీలకు ముందు క్రీడాకారులకు వైద్య పరీక్ష చేయుట మంచిదికాదు అనే అబిప్రాయం తెల్పారు

న్యూయార్క్, న్యూజెర్సీలలో బాక్సింగ్ పోటీల సమయములో రిఫరీలు కార్నర్‌మెన్ తప్పక 'గ్లవుసులు దరించాలి అని బాక్సింగ్ అదినేతలు నిర్దేశించారు అంతర్జాతీయ యూరోపియన్ ఫుట్‌బాల్ సమాఖ్య అదినేతలు పోటీ సమయములో ఆటగాళ్ళు తప్పక 'షిన్‌గార్డ్స్' ఉపయోగించాలి అన్నవి దీనితో అంతర్జాతీయ పోటీ సమయములో ఆటగాళ్లలో ఒక విదమైన బయం కలుగుచున్నది దీనితో ప్రపంచం ఆరోగ్య సంస్ధ అంతర్జాతీయ క్రీడా వైద్య సమాఖ్య (ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ స్పోర్ట్స్ మెడిసిన్) కొద్ది కాలం క్రితం జెనీవాలో 'ఎయిడ్స్-క్రీడలు అనే విషయముపై చర్చ జరిపినది ఆస్ట్రేలియా బెల్జియం తూర్పు, పశ్చిమజర్మనీలు, హంగేరి ర్వండా స్కాట్‌లాండ్ అంతర్జాతీయ ఒలింపిక్ సమాఖ్య (10సి) కుస్తీ రగ్బి సమాఖ్య ప్రతినిదులు పాల్గొన్నారు వరల్డ్ హెల్త్ ఆర్గనైజెషన్ గ్లోబల్ ప్రోగ్రామ్ ఆన్ ఎయిడ్స్ సంస్ధ డైరెక్టర్ డా జోనాదన్‌మాన్ క్రీడల వలన ఎయిడ్స్ వ్యాది వచ్చే ప్రమాదం లేదని సమావేశం నిర్ణయించినట్లు చెప్పారు క్రీడాకారులను, జట్లను ఎయిడ్స్ వ్యాది యున్నది లేనిది తెలుసుకొనుటకు పరిశిలించవలసిన అవసరం వైద్య, ప్రజా ఆరోగ్యము కొరకు అంతగా అవసరం లేదని కూడా దృవీకరించారు

కాని పోటీ సమయములలో గాయపడిన క్రీడాకారుడు రక్తము ప్రవహించుచుండగా, చెక్కుకొని పడిన గాయముతో ఆట సమయములో అదే పరిస్థితిలో యున్న మరొక ఆటగానితో 'డీ'కొన్నప్పుడు రోగ సంబందమైన, విషపు నీరు రసి వలన ప్రమాదము యున్నది అందుకు పోటీ సమయములలో గాయములను వెంటనే చికిత్స చేయుటకు, అంటీ సెప్టిక్ ఉపయోగించాలి ఆట సమయములో గాయము వలన రక్తము ప్రవహించుచున్న ఆటగానిని అనుమతించుట మంచిదికాదు సరి అయిన చికిత్స పొందిన తర్వాత, రక్తప్రవాహము ఆగిన తర్వాత ఆటలో అనుమతించాలి ఏది ఏమైన కొంత శాతం 'ఎయిడ్స్' సోకే ప్రమాదం క్రీడారంగంలో యున్నది

-ముకరమ్

పుస్తకాల పేజీ

★ ఓ అమ్మ కథ

రచయిత: అరిశనపల్లి మల్లిఖార్జునరావు, పుటలు: 152, వెల: ఇరవై రూపాయలు, ప్రతులకు: నాగశశి పబ్లికేషన్స్, హెచ్ నెం 7-4-32/1, మేదర్ బజార్, ఖమ్మం-507 002.

సాంప్రదాయకుటుంబంలో పుట్టిన పిల్లలు దేశ ద్రోహులుగా మారటం, యిది సహించలేని తల్లి వారిని హతమార్చటమే ఈ నవలలోని సారాంశం. జాతీయ సమైక్యతను, క్రమశిక్షణను ఈ నవల చాటి చెప్తుంది.

★ వేదాంతం

వ్యాసాలు. రచయిత: జి.యస్.ప్రకాశ రావు, పుటలు: 47, వెల: నాలుగు రూపాయలు, ప్రతులకు: విశ్వసాహితి, న్యూబోయిగూడ, సికింద్రాబాద్-3

★ శ్రీ మృత్యుంజయ శతకము

రచయిత: పరిటి సూర్యసుబ్రహ్మణ్యం, పుటలు: 27, వెల. ఆరు రూపాయలు. ప్రతులకు: కర్రా ఈశ్వరరావు, 2-14-130/2, రెండవ లైన్, శ్యామలానగర్, గుంటూరు-6

★ వీడియో భూమి

వీడియో, టి.వి., ఆడియో మాసపత్రిక. వెల. నాలుగు రూపాయలు, ప్రతులకు: 8-79 ఎ, కోర్టు రోడ్డు, అనంతపురం-515001.

వీడియో పరిశ్రమ సదుద్దేశాలను, సత్ప్రవర్తనను ప్రజలకు, ప్రభుత్వానికి, చలన చిత్ర నిర్మాతలకు నచ్చ చెప్పడమే ఈ పత్రిక ప్రధానోద్దేశ్యం.

★ సామాజిక గీత

రచయిత: రామకృష్ణ, పుటలు. 61, వెల. ఐదు రూపాయలు, ప్రతులకు: రామకృష్ణ, 73-2-1, పటమట, తోటవారి వీధి, విజయవాడ-6.

ఆస్తి హక్కుగల సమాజంలోని దుష్ఫలితాలను తెలియజేస్తూ నూతన సామాజిక స్పృహ కలిగించేందుకు ప్రయత్నించారు ఈ పుస్తకం ద్వారా రచయిత.

★ భారత భారతి

రచయిత. విద్వాన్ వేదము చంద్రశేఖరయ్య, పుటలు: 72, వెల: ఎనిమిది రూపాయలు, ప్రతులకు. విద్వాన్ వేదము చంద్రశేఖరయ్య, 44, గంగురెడ్డి వీధి, ఎగ్మూరు, మద్రాసు-8.

★ మంచుపందిరి

రచయిత్రి: జ్యోతిరాణి, పుటలు: 56, వెల: ఐదు రూపాయలు, ప్రతులకు: జ్యోతిరాణి, 6-79/1, పోచమ్మబాగ్, సరూర్‌నగర్, హైదరాబాద్-500 035

★ లోగుట్టు

రచయిత: వేముల పెరుమాళ్లు, పుటలు: 66, వెల: పది రూపాయలు, ప్రతులకు: వేముల పెరుమాళ్లు, అధ్యక్షుడు, మండల ప్రజాపరిషత్, రాయికల్-505460, కరీంనగర్ జిల్లా లేదా విరాట్ పబ్లికేషన్స్, బి-225, వనస్థలిపురం, హైదరాబాద్-500 661.

నాగార్జున ఫైనాన్స్ వారి 80,000 పెట్టుబడిదార్లలో మీరు ఒకరు ఎందుకు కాకూడదు?



ఆంధ్రప్రదేశ్‌లోని పారిశ్రామిక రంగంలో అతి పెద్దదైన నాగార్జున గ్రూపులో నాగార్జున ఫైనాన్స్ ఒక బాగము

డిపాజిటుదార్ల కొరకు నెలసరి ఆదాయ పథకము ద్వారా పోస్టు డేటెడ్ మెచ్యూరిటీ వారంట్లు ప్రారంబించిన మొట్టమొదటి ఫైనాన్స్ కంపెనీ

మొట్టమొదటిసారిగా బారతదేశపు దిగుమతి లీజు అమలు చేయటమే కాక ఫైనాన్షియల్ సూపర్ మార్కెట్ అనే నూతన ప్రక్రియకు అంకురార్పణ చేసిన కంపెనీ – నాగార్జున ఫైనాన్స్ ఈ ఆలోచన ఆర్థిక రంగంలోని అన్ని విబాగాలకు సమర్థవంతమైన అనుకూలమైన వివిధ రకాల ఆర్థిక సంబంధ వుత్పత్తులు సేవలు అందించడంలో నాగార్జున ఫైనాన్స్ యొక్క అబిరుచిని ప్రజ్ఞా పాటవాలను బహుముఖంగా విస్తరింపచేసింది

సురక్షితం విశ్వసనీయం దృఢనమ్మకం లాబదాయకం అన్నిటికీ ఒకే మారుపేరు నాగార్జున ఫైనాన్స్ అందుకే 80 000 పెట్టుబడిదారులు తమ చెక్కు చెదరని నమ్మకముతో నాగార్జున ఫైనాన్స్ ఉచ్చితమైన ఆదాయం సత్వర సేవలు అందించి అబివృద్ధి చెందటానికి దోహదపడుతున్నారనటంలో అతిశయోక్తి లేదు

పథకము-I	కాలము	కనిష్ఠ డిపాజిట్	వడ్డీ రేటు
నెలసరి ఆదాయ పథకము	25 నెలలు	రూ 5,000/-	14 శాతం
	36 నెలలు	రూ 5,000/-	14 శాతం
	48 నెలలు	రూ 5,000/-	14 శాతం
	60 నెలలు	రూ 5,000/-	14 శాతం

● అదనపు మొత్తములు రూ 1000/ గుణకములందు అంగీకరించబడును ● 25 మాసములకు పైబడి 60 మాసములలోపు పూర్తి మాసముల కాలమునకు నెలసరి ప్రాతిపదికన కూడా డిపాజిట్లు అంగీకరించబడును ● మొదటి సంవత్సరపు వడ్డీ ప్రమాణ పత్రములు డిపాజిట్ ప్రారంభ తేదీ నుండి మార్చి మాసము వరకు ఫిక్స్‌డ్ డిపాజిట్ రశీదుతోపాటుగా ఇవ్వబడును ● తరువాతి ఆర్థిక సంవత్సరమునకు (ఏప్రియల్ మార్చి) పన్నెండు నెలసరి వడ్డీ ప్రమాణ పత్రములు ప్రతి ఆర్థిక సంవత్సర ప్రారంభమునందు పంపబడును

త్రైమాసిక పథకము, రికరింగ్ డిపాజిట్ పథకములు కూడా కలవు

పథకము-II	కాలము	కనిష్ఠ డిపాజిట్	కాలపూర్తి పిదప చెల్లించు మొత్తము	సంవత్సర ఆదాయం●
క్యుములేటివ్ డిపాజిట్ పథకము	25 నెలలు	రూ 2,000/-	రూ 2 672/-	16 13 శాతం
	36 నెలలు	రూ 2,000/-	రూ 3,036/-	17 27 శాతం
	48 నెలలు	రూ 2,000/-	రూ 3,490/-	18 62 శాతం
	60 నెలలు	రూ 2,000/-	రూ 4,008/-	20 11 శాతం

● అదనపు మొత్తములు రూ 1 000 గుణకములందు అంగీకరించబడును ● 25 మాసములకు పైబడి 60 మాసములలోపు పూర్తి మాసముల కాలమునకు నెలసరి ప్రాతిపదికన కూడా డిపాజిట్లు అంగీకరించబడును ● 14 శాతం వడ్డీతో నెలసరి వడ్డీలకు కూడా తిరిగి పెట్టుబడి పెట్టినట్లుగా భావించితే.

PARTICULARS AS PER THE NON BANKING FINANCIAL COMPANIES AND MISCELLANEOUS NON BANKING COMPANIES (ADVERTISEMENTS) RULES 1977 AS AMENDED

a Name of the Company NAGARJUNA FINANCE LIMITED

b Date of Incorporation 24th March 1982

c Business carried on by the Company and its subsidiaries with details of branches

Hire purchase Financing Equipment leasing Investments and Industrial financing

The Company has no subsidiaries

The Company has its branches/offices at Bombay Madras Madurai Trichy Vizag Vijayawada and Coimbatore

d Brief particulars of the Management

The Company is managed by the Board of Directors supported by a team of qualified and experienced professionals

e Names addresses and occupations of the Directors

Name & Address	Occupation
Shri R K Talwar Chairman Thiruvinai 2nd floor 13 Perumal Covil Street Pondicherry 605 001	Banker
Shri Minoo R Shroff 75 Ashoka Apartments Napean Sea Road Bombay 400 006	Financial Consultant
Shri Nimesh N Kampani 51 Persepolis Apts 100 Cuffe Parade Colaba Bombay 400 005	Financial Consultant
Shri C D Menon Ayman 8 2 334/1 1 Road No 5 Banjara Hills Hyderabad 500 034	Consultant
Shri C Satyanarayana Plot No 1142 Jubilee Hills Hyderabad 500 084	Consultant
Shri K S Raju 6 Nagarjuna Hills Panjagutta Hyderabad 500 482	Industrialist

f Profits and Dividends

Period	Profit before tax Rs lacs	Profit after tax Rs lacs	Equity Dividend Amount Rs lacs	Rate
31st March 1989	234 39	197 64	85 31	35%
30th September 1987	159 42	134 27	56 06	23%
30th September 1986	143 07	133 72	56 06	23%

g Summarised financial position of the Company as appearing in the last two audited Balance Sheets

Liabilities	As at 31 3 89 (Rs lacs)	As at 30 9 87 (Rs lacs)
Share Capital	242 56	241 80
Reserves and Surplus	378 00	269 88
Secured Loans	2559 51	2322 71
Unsecured Loans	1319 08	956 27
Deferred Payment Credit from Suppliers	–	40 84
Current Liabilities & Provisions	1645 79	1820 97
TOTAL	6142 94	5652 47

Assets	As at 31 3 89 (Rs lacs)	As at 30 9 87 (Rs lacs)
Fixed Assets	1014 12	824 65
Investments	52 75	37 75
Current Assets Loans & Advances	5043 48	4731 70
Miscellaneous Expenditure Preliminary and Share Issue Exps	11 66	15 40
Fixed Deposit Expenses	4 58	18 32
Debenture Issue Expenses	16 35	24 65
TOTAL	6142 94	5652 47

Contingent Liabilities	(Rs in lakhs)	
i) Counter Guarantees in respect of Bank Guarantees	2 65	48 25
ii) Bills discounted	32 68	219 40
iii) Income tax matters	42 71	0 51

h Amount which the Company can raise by way of deposits under the Non Banking Financial Companies (Reserve Bank) Directions 1977 as amended to date — Rs 5859 70 lakhs

Aggregate deposits actually held as at 31 3 1989 — Rs 1284 45 lakhs

As on the date of this advertisement the Company has no overdue deposits other than unclaimed deposits

j The Company hereby declares

i) that the Company has complied with the provisions of the directions applicable to it

ii) that the compliance with the directions does not imply that the repayment of deposits is guaranteed by the Reserve Bank of India and

iii) that the deposits accepted by the Company are unsecured and rank pari passu with other unsecured liabilities

This advertisement is issued on the authority and in the name of the Board of Directors and the same has been approved by the Directors at their meeting held on 1 07 89

A copy of the advertisement has been filed with RBI Bangalore

For & on Behalf of
NAGARJUNA FINANCE LTD

V RAMACHANDRAN
VICE PRESIDENT &
COMPANY SECRETARY

Place Hyderabad
Date 3 08 1989

నాగార్జున ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డ్ ఆఫీసు నాగార్జున హిల్స్ పంజాగుట్ట హైదరాబాద్-500 482 ఫోన్ 37389

ఫైనాన్స్ కంపెనీలలో అగ్రగామి

దయచేసి వివిధ పథకముల వివరాలకు ఈ క్రింది చిరునామాకు పంపగలరు

పేరు ________________

చిరునామా ________________

ఫోన్ నం ________________

శాఖలు విజయవాడ వెంకటేశ్వరా కాంప్లెక్స్ కాందారి హోటల్ వద్ద బందరు రోడ్ లబ్బీపేట ఫోన్ 475440 విశాఖపట్నం 48-8 11 ద్వారకానగర్ ఫోన్ 51994 55573 కాకినాడ 7-4 19 రామారావు పేట కాకినాడ 533 004 ఫోన్ 74167 76804

డిపాజిట్లు అంగీకరించబడును హైదరాబాదు జిఎమ్ఎవిఐసిఎస్ లి 242877 242878 ★ సిఐఎస్ఎల్ 234612 ★ ఇంటిగ్రేటెడ్ ఎంటర్ ప్రైజెస్ 242767 ★ ఎస్ ఇన్వెస్ట్‌మెంట్ కన్సల్‌టెంట్స్ 387 3వ అంతస్థు ఛినాయ్ ట్రేడ్ సెంటర్ సికింద్రాబాద్ 824458 240891 ★ ఆల్ఫా ఫైనాన్షియల్ కన్సల్‌టెన్సీ సర్వీసెస్ 236580 ★ రాట ఇన్వెస్ట్‌మెంట్ 553837 41903

Imageads/NFL/89

అవీ-ఇవీ-అన్నీ



1988 సంవత్సరానికి ఇంటర్నల్ మార్కెట్ అభివృద్ధికి విశేష కృషి సల్పిన గోదావరి ఫెర్టిలైజర్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎం. గోపాలకృష్ణకు శ్రీ ఎన్. టి. రామారావు ప్రతిష్ఠాత్మకమైన డి. పి. అగర్వాల్ రోలింగ్ ట్రోఫీని బహూకరిస్తున్న చిత్రం.



ఇటీవల కళాసాగర్ (మద్రాసు) సమర్పణలో 'నవకళా వాణి' వారు ప్రదర్శించిన 'నిజమా...నీ ఖరీదెంత?' నాటకంలో ఒక దృశ్యం.





"లెగసీ" రెడీమేడ్ దుస్తులు

ప్రఖ్యాత విమల్ వస్త్రాల సంస్థ ఆధ్వర్యంలో "లెగసీ" బ్రాండ్ రెడీమేడ్ దుస్తులు ఆంధ్రప్రదేశ్ మార్కెట్లోకి ప్రవేశించాయి.

కొనుగోలు దారులకోసం మన రాష్ట్రంలో తమ మొట్ట మొదటి షోరూంను యిటీవల హైదరాబాద్ లోని అబిడ్స్‌లో ఆ సంస్థ ప్రారంభించింది.

గత ఏడాది ప్రారంభంలో గుజరాత్‌లో ఈ దుస్తుల మార్కెటింగ్ విజయవంతం కావటంతో సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో దేశంలోని వివిధ ప్రాంతాలలో 50 పైగా షోరూంలు ప్రారంభించ బడినాయి.

మగవారికి సంబంధించి పైజమాలు, చొక్కాలు, జీన్సు, టీ షర్టులు, కుర్తాలు, టైలు, చేతిరుమాళ్ళు సాక్సులు మొదలైన రెడీమేడ్ దుస్తులు వివిధ రంగుల్లో లభిస్తుండగా ఆడవారికి కావలసిన కమీజ్‌లు, చోళీలు, పైజమాలు, జీన్సు, జాకెట్లు, షర్టులు మొదలైనవి లభిస్తున్నాయి.

కాగా ఈతకు, క్రీడలకు ఉపయోగించే దుస్తులు, సఫారీ సూట్లు, జాకెట్లు, పిల్లలు ధరించే దుస్తులు కూడా త్వరలో ఈ సంస్థ మార్కెట్లోకి ప్రవేశపెట్టబోతోంది.

దక్షిణాదిలో డిసెంబరు ఆఖరు నాటికి యిటువంటివి దాదాపు మరో 10 షోరూంలు ప్రారంభింప బడతాయని ఆ కంపెనీ తెలియజేసింది.

ఈ విధంగా కొనుగోలు దార్లను సంతృప్తి పరచే దుస్తులను అందజేసేందుకు విమల్ సంస్థ చేస్తున్న కృషి ప్రశంసనీయం.

భీశెట్టికి అవార్డు

ఇరవై అయిదు సంవత్సరాలుగా సినీ జర్నలిస్టుగా పని చేస్తున్న శ్రీ భీశెట్టి లక్ష్మణరావుకు 1989 సంవత్సరానికి 'దాసరి ఫిలిం జర్నలిస్టు' అవార్డు లభించింది. వంశీ ఆర్ట్ థియేటర్స్ అంతర్జాతీయ సంస్థ యిచ్చే ఈ అవార్డు క్రింద శ్రీ భీశెట్టికి (సినిమారంజని) స్వర్ణ పతకం బహూకరింప బడుతుంది.

విశాఖజిల్లా ఎలమంచిలిలో జన్మించిన శ్రీ భీశెట్టి "అలనాటి చిత్రాలు- విచిత్రాలు" శీర్షికన ప్రసిద్ధ నటీ నటుల ఇంటర్వ్యూలను అందజేసి సినిమారంజని పాఠకులను రంజింప చేస్తున్నారు. సినిమారంజని సబ్ ఎడిటర్‌గానే కాకుండా అనేక తెలుగు, తమిళ, కన్నడ, హిందీ చిత్రాలకు కథలు వ్రాయడం ద్వారా చిత్రరంగంలో మంచి పేరు సంపాదించుకున్నారు. ఈ అవార్డు హైదరాబాద్‌లో ప్రదానం చేస్తారు.

○

కిసాన్ వికాసపత్రం
"5 1/2 సంవత్సరాల్లో మీ సొమ్ము రెట్టింపు"



ఒకే వ్యక్తిగాని, సంస్థకుగాని జారీచేసే సర్టిఫికెట్స్

ఏ వ్యక్తిఅయినా తన స్వంతానికి గాని లేదా మైనర్ తరఫునగాని లేదా వేరుగా మైనర్ పేరునగాని ఈ సర్టిఫికెటును కొనుగోలుచేయవచ్చు.

అమలులో ఉన్న చట్టం పరిధిలో రిజిస్టరు చేయబడిన:
[1] బ్యాంకింగ్ కార్యకలాపాలు సాగించే కంపెనీ పేరున గాని, [2] సంస్థ పేరున గాని, [3]సంఘం పేరునగాని [4] వ్యవస్థ పేరునగాని, [5] భాగస్వామి సంస్థలుగాని, [6] స్థానిక సంస్థలు తరఫున గాని కొనుగోలు చేయవచ్చును.

సంయుక్తంగా జారీచేసే 'ఎ' టైపు సర్టిఫికెట్లు:

సంయుక్తంగా ఇద్దరు మేజర్లు కొనుగోలు చేయవచ్చు. చెల్లింపు సంయుక్తంగాగాని లేదా వారిద్దరిలో బ్రతికి ఉన్నవారికిగాని జరుగుతుంది.

సంయుక్తంగా జారీచేసే 'బి' టైపు సర్టిఫికెట్లు:

సంయుక్తంగా ఇద్దరు మేజర్లు కొనుగోలుచేసిన సందర్భంలో నగదు చెల్లింపులు ఆ ఇద్దరిలో ఏఒక్కరికిగాని లేదా బ్రతికిఉన్న వారికిగాని జరుగుతుంది.

ముఖ్యాంశాలు

1. కొనుగోలుపై పరిమితి లేదు.
2. సర్టిఫికెట్లు రు. 500/-, రు. 1000/-, రు. 5000 /- మరియు రు. 10,000/-లలో లభిస్తాయి.
3. గుర్తింపు పత్రం సౌకర్యముకలదు.
4. ఈ సర్టిఫికెటు పోగొట్టుకున్న / దొంగిలించబడిన / నాశనమైన / లేక పూర్తిగాపాడైపోయిన సందర్భంలో డూప్లికేటు సర్టిఫికెటు జారీచేస్తారు
5. ఈ సర్టిఫికెటును వాణిజ్యబ్యాంకులందు కుదువపెట్టి రుణ సౌకర్యమును పొందవచ్చు.

గడువుకుముందే నగదు చేసుకొనే సౌకర్యం కలదు.

ఉదా: రు.500/-లకు


2 1/2 సంవత్సరాల తరువాత	రు. 640-00
3 సంవత్సరాల తరువాత	రు. 690-00
3 1/2 సంవత్సరాల తరువాత	రు. 725-00
4 సంవత్సరాల తరువాత	రు. 795-00
4 1/2 సంవత్సరాల తరువాత	రు. 845-00
5 సంవత్సరాల తరువాత	రు. 940-00
5 1/2 సంవత్సరాల తరువాత	రు.1000-00 చెల్లిస్తారు.

కమిషనర్
చిన్నమొత్తాల పొదుపు సంస్థ
తిలక్‌రోడ్డు, ఆబిడ్స్ హైదరాబాద్
ఫోన్ నెం.232939 అండ్ 234412

ఇతర వివరాలకు
మీ సమీపంలోగల కలెక్టరు కార్యాలయంలోని తాసిల్దార్ని లేదా జాతీయ పొదుపు సంస్థ ప్రాంతీయ కార్యాలయాన్ని లేదా జిల్లా పొదుపు అధికారిని లేదా ఈ సంస్థ అధీకృత ఏజంట్లను సంప్రదించండి.

సాహితీ పజిల్ — గెల్చుకోండి రు.200/-

గళ్లనుడికట్టు-21



ఆధారాలు

నిలువు

1 ముందు నుయ్యి
2 గొప్ప ఆత్మ కలిగినవారు
3 తిలలతో ఉత్తమ దేవతా స్త్రీ
4 వినాయకచవితి-లో స్త్రీని వెదకండి
7 భర్త పేరు మొదటి అక్షరం గల స్త్రీ భారత యుద్ధానికి మూలం
9 శల్యసారథ్యం
11 ముఖము మీద శాల వరండా
12 కుటుంబానికి ఇది ముఖ్యం
14 విధిగా దీన్ని ఈ కూపను మీదే పంపాలి
15 పాడి న్యాయం అవుతుంది

అడ్డం

2 నారదుని వీణ
5 వెనుక గొయ్యి
6 తోలు తిత్తి ఇది తూటులు తొమ్మిది
7 ఈ నిలువుకు భర్తలు
8 గొప్పదశ
10 కుచముగాదు
12 గౌతమబుద్ధుడు-లో శతానందుని తండ్రి
13 ఒకరు గాంచనిచో మరొకరు గాంచునె కదా-
15 పాముకు పాలు పోయటం వశం గాదు
16 పెండ్లికి ఇది పెడతారు

ఆధారాలున్నాయి నుడికట్టు గళ్ళు నింపండి! ఈ కూపన్ కత్తిరించి మీ చిరునామాతో పంపండి! ఆల్ కరెక్ట్ సొల్యూషన్ పంపినవారికి రు 200/- లు బహుమతి లభిస్తుంది- ఒకరికన్నా ఎక్కువమంది కరెక్టు అన్సర్‌లు పంపితే వారికి బహుమతి మొత్తం పంచడం జరుగుతుంది తుది నిర్ణయం సంపాదకునిదే!

\- ఎడిటర్

ఆంధ్రప్రభ సచిత్రవారపత్రిక

పంపినవారి పేరు

పూర్తి చిరునామా

పిన్‌కోడ్..

ముగింపు తేదీ: 20-1-'90

_కూర్పు పింగళి వి కృష్ణారావు

గళ్ల నుడికట్టు-19 ఫలితాలు: బహుమతులు

వందలాది మంది పాఠకులు అత్యంత ఉత్సాహంతో ఈ పోటీలో పాల్గొన్నారు. వారందరికీ మా అభినందనలు. ఐతే సరైన సమాధానం ముగ్గురు మాత్రం పంపగలిగారు. బహుమతీ మొత్తం రు 200/-లను ఈ ముగ్గురికి పంచి రు. 67/-లు చొప్పున పంపిస్తున్నాము. ఈ బహుమతులను త్వరలో నగదు రూపంలో వారికి పంపే ఏర్పాట్లు జరుగుతున్నాయి. పజిల్ ఒకరు ఎన్ని కూపన్‌లైనా పంపవచ్చు. కాని ఒక్క బహుమతికే అర్హులు. తెల్ల కాగితం మీద వ్రాసిన కూపన్‌లు చెల్లవు. పత్రికలో కూపన్‌నే తీసి నింపి పంపాలి మీరు పంపిన జవాబులు మావద్దగల సీలు చేసిన జవాబుకు సరిపోవాలి. ఒకే పజిల్‌లో ఒకరికి ఒక బహుమతి కంటె ఎక్కువ రాదు అని ప్రకటించినా ఒకే అన్సరుతో 2,3 కూపన్‌లు పంపుతున్నవారున్నారు. ఆశ్చర్యంగా వుంది. ఈసారి ఒక తప్పుతో 104మంది వ్రాశారు. యింత మంది ఒక తప్పుతో పంపగలగడం యిదే మొదటిసారి.

\-ఎడిటర్

■	1 భా	ర	2 తి	■	3 మా	గ	ధి	■
4 ధ	■	■	వా	■	న	■	■	5 మా
రి	■	■	6 సి	7 డ	ము	■	■	గ
8 త్రి	భు	9 జం	■	బ్బు	■	10 ర	గ	డ
■	■	11 భా	ర్య	■	12 వ	స	■	■
13 పో	ట	రి	■	14 ప్ర	■	15 ము	త్య	16 ము
త	■	■	17 మృ	త్తి	18 క	■	■	క్కం
న	■	■	డా	■	లు	■	■	టి
■	19 భూ	జా	ని	■	20 వ	ని	త	■

సరైన జవాబులు పంపినవారి పేర్లు

టి. శ్రీలక్ష్మి (తెనాలి), ఎం.శ్రీవల్లి (ఏలూరు), ఎ.వెంకటేశ్వరరావు (వందివెలుగు).

ప్రకృతి మాత వాత్సల్యంతో బ్రనోలా

ఉత్తేజమైన రుచి, ఉత్తమమైన పుష్టి,
ఒద్దికైన పొదుపు, నిండిన వంటనూనె







బ్రనోలా మీ వంటకి సరికొత్త సొంపు చేకూరుస్తుంది. ప్రతి చుక్కలోను చక్కని పుష్టి, చక్కని ఆరోగ్యం. బ్రనోలా మీ శరీరానికి బి.ఇ.యఫ్ విటమినులు చేకూరుస్తుంది. బ్రనోలా 'కొలెస్టరాల్' సమపాళ్ళలో ఉంచుతుంది. బ్రనోలాతో వండినదంతా ఆరోగ్యంతో నిండిన వంట. బ్రనోలాతో వండిన వంటకాలు నూనె తక్కువగా పీల్చుకోటంవల్ల పొదుపు ఎక్కువ.

బ్రనోలా ప్రకృతిమాత వాత్సల్యంతో.

బ్రనోలా 1 కిలో పొదుపు ప్యాక్‌లోను
2 మరియు 5 కిలోల కంటైనర్స్‌లో కూడా లభించును.

Branola
SUPER REFINED AND
VEGETABLE OIL



"చిలిపి కాపురం"లో భానుప్రియ, భాగ్యరాజా

సినిమా... సినిమా...

"స్వాతంత్ర్యం మా జన్మహక్కు"

"నల్లదొరలు విజమైన స్వాతంత్ర్యాన్ని అట్టడుగు ప్రజలకు అందుబాటులోనికి రానీయకుండా తమ గుప్పిట్లో పెట్టుకుని, రైతుని కూలీగా, పేదవాణ్ని నిరుపేదగా మార్చి, తమ ఉక్కు పాదాలకింద నలగదొక్కుతున్నారు. అణగారిన ప్రజ తమ కర్మ అనుకొని ఛిన్న వదనులై ఉన్న తరుణంలో వారిని అక్షరజ్ఞానంతో చైతన్యవంతుల్ని చేయడానికి యువత నడుంకట్టింది. దాంతో దొరలు వేసే హింసాత్మక ఎత్తులను అహింసతో ఎదుర్కొని విజయం సాధిస్తారు గ్రామీణులు... పోతవరం, కిష్టాయగూడెం, అనంతపల్లి పరిసరాలలో ఒకే షెడ్యూల్లో షూటింగ్ ముగించాం," అన్నారు యేలేటి రామారావు. ఈయన కథ, దర్శకత్వంలో ప్రముఖ పారిశ్రామికవేత్త పెంట్యాల వెంకటేశ్వర్లు 'హెచ్'లో బడ్జెట్‌లో నిర్మించిన అరుణతార ఆర్ట్స్ "స్వాతంత్ర్యం మా జన్మహక్కు" ప్రబోధాత్మక చిత్రంలో హరీష్, సుఫల, మధుబాల, 'ఆహుతి' ప్రసాద్, వల్లం నరసింహారావు, నల్లూరి వెంకటేశ్వర్లు, లక్ష్మీప్రియ, రమోలా, శైలజ, సమత, రజనీష్, అనంతరామ్, ప్రతిభ, జయ, గంటా, బుచ్చి రామయ్య, చలపతిరావు, పరమేశ్వరశర్మ, ముక్కురాజు నటించారు. బొర్లిముంత మాటలు, బి. గోపాలం స్వరకల్పనలో జాలాది, గోపి, వంగపండు పాటలు రాశారు. సి. విజయకుమార్ ఛాయ, కె. సతీష్ సంయుక్త దర్శకత్వం, ముక్కురాజు నృత్యాలు, గౌతంరాజు కూర్పు నిర్వహించారు.

యండమూరి దర్శకత్వంలో "అగ్నిప్రవేశం"

"ధనం, విద్య ఉన్నంతమాత్రాన అనుకున్నది సాధించలేం. పట్టుదల ఉన్నవాడు ఏ మహిళ అయినా ఏదైనా సాధించగలదన్నదే ఈ హీరోయిన్ ఓరియెంటెడ్ చిత్రం ఇతివృత్తం," అన్నారు యండమూరి వీరేంద్రనాథ్. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో కె.ఎస్. రామారావు సమర్పించే ప్రమోదా ఆర్ట్ పిక్చర్స్ "అగ్ని ప్రవేశం"లో సీత, సుధాకర్, సుమిత్ర, దేవదాస్ కనకాల, హైదరాబాద్ కళాకారులు పాత్రధారులు. ఎం.వి.ఎస్. హరనాథరావు మాటలు, వేటూరి పాటలు, నల్లూరి సుధీర్ సంగీతం, శరత్ ఛాయ, కె. అజయ్‌కుమార్ సంయుక్త దర్శకత్వంలో కె. బెనర్జీ నిర్మాత.

కోడిరామకృష్ణ, సుమన్‌ల "20వ శతాబ్దం"

"ఇరవయ్యో శతాబ్ది తాలూకు అవాంఛనీయమైన పరిణామాల మీద చిత్రకథ నడుస్తుంది. సుమన్ సరసన మలయాళ నటి లిజీ, కన్నడనటి సుమారంగనాథ్ నాయికలు. మార్చిలో షూటింగ్ పూర్తవుతుంది," అన్నారు కోడి రామకృష్ణ. ఈయన స్క్రీన్ ప్లే, దర్శకత్వంలో ఆర్.వి. విజయకుమార్ నిర్మిస్తున్న శ్రీ సాయిరాం ఫిలిమ్స్ "20వ శతాబ్దం" చిత్రంలో గోపి, దేవరాజ్ తతిమా పాత్రధారులు. గణేష్‌పాత్రో మాటలు, సి. నారాయణరెడ్డి గీతాలు, జె. వి. రాఘవులు సంగీతం, సూర్య శిల్పం, రావుశ్రీ సహ దర్శకత్వం, కోడి వెంకటరమణ- డి.జి. నాయుడు ప్రొడక్షన్, డి. రామాచారి నిర్వహణ, ఎన్. కృష్ణారెడ్డి కూర్పు తెరవెనుక హంగులు.

చిరంజీవితో రమాఫిలిమ్స్ చిత్రం

"తనకోన, చెంగల్పట్టు వద్ద నిర్మించిన బ్రహ్మాండమైన టౌన్ సెట్‌లలో షూటింగ్ జరిగాక రాజస్థాన్ ఎడారిలో ఔట్‌డోర్ షూటింగ్," అన్నారు కె. నాగేశ్వరరావు. ఈయన నిర్మాతగా కైకాల సత్యనారాయణ సమర్పించే రమాఫిలిమ్స్ కౌబాయ్ చిత్రం సినిమాస్కోప్- స్టీరియోఫోనిక్ సౌండ్ సిస్టమ్‌లో తయారవుతోంది- చిరంజీవి సరసన రాధ, సోనమ్, వాణీ విశ్వనాథ్ నాయికలు. సుజాత, అన్నపూర్ణ, సత్యనారాయణ, గొల్లపూడి మారుతీరావు, రంగనాథ్, హిందీ నటుడు ప్రాణ్, అల్లురామలింగయ్య, కన్నడ ప్రభాకర్, మోహన్‌బాబు, సుధాకర్, ప్రసాద్‌బాబు వగైరా తారా సందోహం. పరుచూరి సోదరుల స్క్రీన్ ప్లేకు సత్యానంద్ సంభాషణలకర్త. వేటూరి గీతాలకు రాజ్- కోటి బాణీలు కూర్చారు. కె.ఎస్. హరి ఛాయ, సుందరం నృత్యాలు, రాజు సాహసాలు, జి.ఎస్.ఎన్. మూర్తి- శాయికృష్ణ సంయుక్త దర్శకత్వం, భాస్కరరాజు శిల్పం, నాగేశ్వరరావు- సత్యం కూర్పుతో కె. లక్ష్మీనారాయణ, కె.వి. రామారావు సహ నిర్మాతలు. కె. మురళీమోహనరావు దర్శకుడు.

"ఘటన"

"ఒక మనిషి జీవితంలో ఏదైనా జరిగిందనుకోండి. దానికి సంబంధించి ఒకదాని వెంబడి మరొకటి వంతున ఎన్నో ఘటనలు ఉత్పన్నమవుతున్నాయి. ఆయా ఘటనల సారమే ఈ ఫ్యామిలీ సెంటిమెంట్‌తో పాటు యాక్షన్ కూడా మిళితమైన చిత్రం. 'సింధూర పువ్వు' హీరో రాంకీ సరసన యమున నాయిక," అన్నారు తరణి. ఈయన దర్శకత్వంలో బి. కృష్ణారెడ్డి నిర్మించే శ్రీ సరస్వతీ ఫిలింస్ డివిజన్ "ఘటన" చిత్రంలో లక్ష్మి, అన్నపూర్ణ, శ్రీలక్ష్మి, బేబి విజయ, కోట శ్రీనివాసరావు, బ్రహ్మానందం, ప్రదీప్‌శక్తి, నారాయణరావు, బెనర్జీ, శివాజీరాజా, సిహెచ్. కృష్ణమూర్తి, విజయకుమార్ నటిస్తున్నారు. ఆంజనేయ పుష్పానంద్ కథ, సత్యమూర్తి మాటలు, మనోజ్ సంగీతం, మహీధర్ ఛాయ, బాలు శిల్పం, షిండే సంయుక్త దర్శకత్వం, గౌతంరాజు కూర్పు నిర్వహిస్తున్నారు.

-జి.వి.జి.





రాష్ట్రంలో నవశకానికి నాంది

ఆంధ్రప్రదేశ్ ప్రజల విశ్వాసాన్ని చూరగొని, గౌరవాభిమానాలను అందుకుని, ఇటీవలి ఎన్నికల్లో అఖండ విజయం సాధించి, రాష్ట్ర పరిపాలనా బాధ్యతలు స్వీకరించిన నూతన ప్రభుత్వం

డాక్టర్ మర్రి చెన్నారెడ్డి గారి

సమర్థవంతమైన సారథ్యంలో

రాష్ట్ర ప్రజల సర్వతోముఖ వికాస వైభవాలకు, బడుగు జనుల సంక్షేమ, సేవలకు, రాష్ట్ర ప్రగతికి పూర్తిగా అంకితమై నిర్మాణాత్మక కార్యక్రమాలతో కార్యాచరణకు నడుం బిగించింది.

అభివృద్ధి, సంక్షేమాలనేవి ప్రగతి రథానికి రెండు చక్రాల వంటివని, ఈ రెండూ సక్రమంగా, సమానంగా కదిలినప్పుడే అభ్యుదయ పథంలో పురోగమనం నిరాటంకంగా కొనసాగి, ఆశించిన లక్ష్యాన్ని అనుకున్న వేళకు చేరుకోగలమన్నది రాష్ట్ర ప్రభుత్వ అభిమతం. అందుకే -



రాష్ట్రాభివృద్ధికి అత్యవసరమైన వ్యవసాయం, నీటిపారుదల, విద్యుచ్ఛక్తి పరిశ్రమల వంటి కీలక రంగాలను మెరుగు పరచి ఇతోధికంగా సత్ఫలితాలను సాధించడానికి -

బలహీన వర్గాలకు, మహిళలకు, అల్పసంఖ్యాక వర్గాలకు, వికలాంగులకు సంక్షేమ సేవలను విరివిగా అందించడానికి -

అత్యధికప్రాధాన్యం యిచ్చి ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దే కృషిలో రాష్ట్ర ప్రభుత్వం నిమగ్నమై వుంది.

రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికై స్వయం ఉపాధి పథకాలకు ప్రాధాన్యమిచ్చి, సత్వరం వాటిని అమలు జరిపే కృషిలో రాష్ట్ర ప్రభుత్వం యిప్పటికే ముందడుగు వేసింది.

ముఖ్యమంత్రి డా॥ మర్రి చెన్నారెడ్డి గారి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుఖ శాంతులకు నిలయమై, సంపద సమృద్ధికి ఆలవాలమై, అభ్యుదయ పురోగమన కార్యక్రమాలకు నిలయమై రాష్ట్రం సర్వతో ముఖంగా అభివృద్ధి చెందడానికి రంగం సిద్ధమైంది.

